వాకిలి
గత వారం రోజుల పై విశ్లేషణ

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

గుంటూరు : fb.com/vaartha

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

13-2-2025 గురువారం సంపుటి: 31 సంచిక: 12 పేజీలు: 12 వెల: 6.50



ఇంగ్లండ్‌తో వన్డేసిరీస్‌లో టీమిండియా క్లీన్‌స్వీప్

2లో



## ఎన్నికల్లో 'ఉచితాలు' అనుచితం: సుప్రీం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12:** ఉచిత పథకాలను ఉద్దేశిస్తూ సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఎన్నికల సమయంలో ఆయా రాజకీయ పార్టీలు వీటిని ప్రకటించే పద్ధతి మంచిది కాదని వ్యాఖ్యానించింది. పట్టణ ప్రాంతాల్లో నిరాశ్రయులకు ఆశ్రయం కల్పించాలని దాఖలైన పిటిషన్‌పై విచారణ చేపట్టిన న్యాయస్థానం ఉచితాలపై ఈ వ్యాఖ్యలు చేసింది. ఉచిత పథకాలు మంచివికావు. దురదృష్టవశాత్తూ వీటి కారణంగా ప్రజలు కష్టపడి పని చేసేందుకు ఇష్టపడడం లేదు. ఉచితంగా రేషన్, డబ్బులు అందుతున్నాయి. ఎలాంటి పని చేయకుండానే డబ్బులు వస్తుండటంతోనే ఇలా జరుగుతోంది. ప్రజలకు సౌకర్యాలు అందించాలన్న ప్రభుత్వాల ఉద్దేశం మంచిదే. కానీ, వారిని దేశ అభివృద్ధిలో భాగం చేయాలి. ఉచితాల ద్వారా అలా జరుగుతోందా? ఎన్నికల్లో ఉచిత పథకాలు ప్రకటించే పద్ధతి సరైంది కాదు అని జస్టిస్ బిఆర్ గవై, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మాసిహ్‌తో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది. కేంద్ర >>2



## అవినీతిమయ దేశాల్లో భారత్ 96వ స్థానం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12:** ప్రపంచంలోనే అత్యంత అవినీతి ఉన్న దేశాల జాబితాను కరప్షన్ పర్సెప్షన్స్ ఇండెక్స్ పేరిట ట్రాన్స్‌పరెన్సీ ఇంటర్నేషనల్ విడుదలచేసింది. మొత్తం 180 దేశాలకు సంబంధించిన అవినీతిసూచీలో భారత్ 96వ స్థానంలో నిలిచింది. ఈ సూచీలో 100 స్కోరు సాధించిందంటే అవినీతి రహితమైన దేశంగా పరిగణిస్తారు. వీటిలో డెన్మార్క్ మొదటిస్థానంలో 90 పాయింట్లతో నిలిచింది. డెన్మార్క్ తర్వాత 88 పాయింట్లతో ఫిన్లాండ్ రెండోస్థానంలోను, 84 పాయింట్లతో సింగపూర్ మూడోస్థానంలోను, 83 పాయింట్లతోన్యూజిలాండ్ నాలుగోస్థానంలోను 81 పాయింట్లతో లక్సెంబర్గ్ ఐదోస్థానంలోను నిలిచాయి. కాగా ఈ జాబితాలో భారత్ 38 పాయింట్లతో 96వ స్థానంలోనిలిచింది. గతంతోపోలిస్తే భారత్ మరోమూడుస్థానాలు పడిపోయింది. 2023లో 39 పాయింట్లతో 93వ స్థానంలో ఉన్న భారత్ ఈసారి మరింత దిగజారింది. 2022లో 40 పాయింట్లతో 85వ స్థానంలో >>2



బుధవారం అగస్త్య మహర్షి ఆలయంలో డిప్యూటీ సిఎం పవన్ ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

### మొక్కులు తీర్చడానికే
# ఆలయ సందర్శనం

**కేరళ చొట్టనిక్కరలోని అగస్త్య మహర్షి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన డిప్యూటీ సిఎం పవన్**

**మూడు రోజుల పర్యటనలో అనంత పద్మనాభస్వామి, మధుర మీనాక్షి ఆలయాలను కూడా సందర్శించనున్న పవన్**

**ఆయన వెంట కుమారుడు అకిరా నందన్, టిటిడి సభ్యుడు ఆనంద్ సాయి**

**విజయవాడ.ఫిబ్రవరి12,ప్రభాతవార్తప్రతినిధి:** కేరళలోని కొచ్చి సమీపంలో ఉన్న అగస్త్య మహర్షి ఆలయానికి పవన్ కల్యాణ్ వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. దక్షిణ భారతదేశ ఆలయాల పర్యటనకు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ శ్రీకారం చుట్టారు. బుధవారం ఉదయం కేరళ రాష్ట్రంలోని కొచ్చి విమానాశ్రయానికి చేరుకున్నారు. అక్కడి నుంచి నేరుగా చొట్టనిక్కరలోని అగస్త్య మహర్షి ఆలయానికి చేరుకున్నారు. పవన్ కళ్యాణ్ పాటు ఆయన తనయుడుఅకిరా నందన్, టిటిడి బోర్డు సభ్యుడుఆనంద్ సాయి ఉన్నారు. అగస్త్య ఆలయం ట్రస్ట్ బోర్డు >>2

# సంపద సృష్టించే కొత్త బడ్జెట్

### 'సూపర్ సిక్స్'కు తగినట్లుగా ప్రత్యేక తరహాలో బడ్జెట్ రూపకల్పన

**కేంద్ర పథకాలతో లింక్ అయ్యేలా కేటాయింపులు**

### సంక్షేమం, అభివృద్ధి మధ్య సమన్వయంతో పద్దులు: సిఎం చంద్రబాబు

### ఆర్థిక మంత్రి పయ్యావుల, ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష



బుధవారం బడ్జెట్ రూపకల్పనపై సమీక్షిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

**విజయవాడ,ఫిబ్రవరి12,ప్రభాతవార్తప్రతినిధి:** సంక్షేమాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యతను ఇస్తూ, సంపద సృష్టికి అవకాశం కల్పించే రీతిలో ఈ ఆర్థిక సంవత్సరంలో బడ్జెట్ రూపకల్పనకు చర్యలు తీసుకోవాలని సిఎం చంద్రబాబు సూచించారు. ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన సూపర్ సిక్స్ కార్యక్రమాలు ఈ ఏడాదే అమలు చేద్దామన్నారు.ఈ విషయంలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకుందామన్నారు. ఎపి అసెంబ్లీ సమావేశాల్లో వార్షిక బడ్జెట్ ప్రవేశపెట్టేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఈ నెల 24వ తేదీ నుంచి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్నాయి.

ఈనెల 28వ తేదీన శాసనసభలో రాష్ట్ర ఆర్థిక ప్రణాళికను ప్రవేశపెడతారు. బడ్జెట్‌పై ఆర్థిక శాఖలో సిఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ఉండవల్లిలోని చంద్రబాబు నివాసంలో నిర్వహించిన సమీక్షలో ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరం బడ్జెట్ రూపకల్పనపై కసరత్తు.బడ్జెట్ రూపకల్పనపై సిఎం చంద్రబాబుతో మంత్రి పయ్యావుల, ఆర్థిక శాఖ ఉన్నతాధికారులు భేటీ అయ్యారు.బడ్జెట్ రూపకల్పన చేపడుతోన్న విధానాన్ని సిఎం చంద్రబాబుకు మంత్రి పయ్యావుల వివరించారు.ఇప్పటికే వివిధ శాఖల మంత్రులతో ప్రీబడ్జెటరీ సమావేశాలు నిర్వహిస్తోన్నామని మంత్రి కేశవ్ తెలిపారు.ఇరిగేషన్, ఎక్సైజ్, మైనింగ్, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖలతో ప్రీబడ్జెటరీ సమావేశాలు ముగిసినట్టు సిఎంకు చెప్పిన ఆర్థిక మంత్రి.కేంద్ర పథకాలతో లింక్ అయ్యేలా పథకాలకు బడ్జెట్ కేటాయింపులు జరిపేలా కసరత్తు చేస్తోన్నట్టు వివరించిన పయ్యావుల.ప్రభుత్వ ప్రాధాన్యతా రంగాలకు బడ్జెట్ కేటాయింపుల్లో లోటు లేకుండా జాగ్రత్తలు తీసుకుంటోన్నట్టు సమావేశంలో పయ్యావుల వెల్లడించారు.కూటమి ప్రభుత్వం ఏర్పాటైక పూర్తి స్థాయిలో ప్రవేశపెడుతోన్న తొలి బడ్జెట్ కావడంతో కూటమి ఇమేజ్ పెంచేలా బడ్జెట్ రూపకల్పన చేస్తోన్నట్లు ఎపి ఆర్థిక శాఖ అధికారులు సిఎంకు వివరించారు. ఈ ఏడాది నుంచి సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయాలని ఇప్పటికే ప్రకటించి >>2

# నదుల అనుసంధానమే లక్ష్యం

### ఎన్నికల మేనిఫెస్టోలోని హామీలన్నీ నెరవేరుస్తున్నాం

### 5 స్కిల్‌సెంటర్ల ఏర్పాటుకు కేంద్రం ఆమోదం

**మహిళలకు వర్క్‌ఫ్రం హోం విధానం ప్రారంభించేందుకు చర్యలు: సిఎం చంద్రబాబు**

**విజయవాడ,ఫిబ్రవరి12,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ఆర్థికేతర హామీలు అన్నింటిని త్వరితగతిన పూర్తిచేస్తామని సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు.పోలవరం నుంచి బనకచర్ల నదుల అనుసంధానం తమ ప్రభుత్వం యొక్క తొలి ప్రాధాన్యత అని అన్నారు పోలవరం నుంచి బనకచర్లకు కార్పొరేషన్ ఏర్పాటు చేయండన్నారు. నాలుగు నెలల్లో ఈ ప్రాజెక్టు ప్రారంభించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం నుండి వెంటనే ఆమోదం తీసుకోవాలని సిఎం అధికారులను ఆదేశించారు. హంద్రీనీవ, వెలుగొండతో పాటు అన్ని ప్రాజెక్టు మెయింటెనెన్స్ చెక్ చేసుకోవాలని వచ్చే ఏడాదికి రిజర్వాయర్లు అన్ని నింపాలని దానికై ఇప్పటి నుంచి ప్లాన్ చేయాలి అన్నారు. వచ్చే ఏడాది నాటికి మొత్తం రిజర్వాయర్లు వంద శాతం నీళ్లు నింపాలి అన్నారు. వివిధ ప్రభుత్వ విభాగాల అధికారులతో సిఎం చంద్రబాబు సమీక్షలను నిర్వహించారు.ఇందుకు సంబంధించిన వివరాలను సమాచార.పౌర సంబంధాల శాఖ వెల్లడించి. ఆయా శాఖల్లో నిర్దేశిత పనుల నిర్వహణకు నిధులు లేవని పనులు ఆపవద్దని చెప్పారు. కేంద్రం నుంచి నిధులు రాబట్టడానికి అధికారులు కృషి చేయాలని పేర్కొన్నారు. ఉగాది రోజున పీ4 విధానాన్ని ప్రారంభిస్తామని సిఎం తెలిపారు. జగన్ పాలనా విధ్వంసంతో ఆర్థిక ఇబ్బందులు ఉన్నా కూటమి ప్రభుత్వం రూ.22,507 కోట్ల రూపాయల పాత బకాయిలను చెల్లించిందని వివరించారు. క్రమశిక్షణతో బకాయిలు తీర్చేలా ఆర్థికశాఖ పని చేయడాన్ని ముఖ్యమంత్రి ప్రశంసించారు. ఇన్ని ఇబ్బందుల్లోనూ ప్రతినెలా ఒకటో తేదీనే ఉద్యోగులకు జీతాలు, పింఛన్లు చెల్లిస్తున్నామని చంద్రబాబు చెప్పారు. ఆరోగ్య సూచీలో ఎపి దేశంలో ఏ స్థానంలో ఉందో చూడాలి. అల్టిమేట్‌గా ప్రజలు ఇబ్బందులకు గురి కాకుండా చూడాల్సిన బాధ్యత మనది. డిజిటల్ హెల్త్ కార్డులను వాట్సాప్‌లో లింక్ చేయాలి. మెడికల్ కాలేజీలు టైం బౌండ్ పెట్టుకొని పూర్తి చేయాలి. మెడికల్ ఇన్సురెన్స్‌ను వీలైనంత త్వరగా చేపట్టాల్సి ఉంది. టాటా మోడల్ చిత్తూరులో విజయవంతం అయితే బిల్ గేట్స్ కూడా మనతో కలిసి పని చేసేందుకు ముందుకు వస్తామన్నారు. ప్రజలు అనారోగ్య బారిన పడి చికిత్స చేయించుకోవడానికి ఇబ్బందులు పడటానికి వీల్లేదు. ప్రభుత్వ అసుపత్రులు సైతం ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉండేలా చూసుకోవాలి.

గ్రామ స్థాయిలో సైతం గర్భిణీలకు ఇబ్బందులు రాకుండా టెలీ కన్సల్టేషన్ ఏర్పాటు చేశాం. ఎన్టీఆర్ వైద్య సేవ పథకం ద్వారా 11.45 లక్షల మంది చికిత్స పొందారు. అన్ని ఆసుపత్రుల్లో ఎలక్ట్రానిక్ హెల్త్ కార్డ్ ఏర్పాటు దిశగా అడుగులు వేస్తున్నాం. నేషనల్ హెల్త్ మిషన్‌లో భాగంగా కేంద్రం రూ.1,416.94 కోట్లు రాష్ట్రానికి రానున్నాయి.5 స్కిల్ సెంటర్లు ఏర్పాటుకు కేంద్రం ఆమోదం తెలిపింది. 9 క్యాన్సర్ కేర్ ఆసుపత్రులకు కేంద్రం అనుమతి ఇచ్చింది. మెడిసిటీ ద్వారా మెడికల్ టూరిజానికి ప్రాధాన్యత ఇస్తున్నాం. అందుకు 200 ఎకరాలు కావాల్సి ఉంది.

పీఎంజేవైలో భాగంగా కేంద్రం నుంచి రూ.520 కోట్లు రావాల్సి ఉంది. ప్రతి కుటుంబానికి 25 లక్షలు భీమా ఇవ్వాలని ప్రభుత్వం కార్యచరణ రూపొందించింది. ప్రతి పౌరుడికి డిజిటల్ హెల్త్ కార్డు ఇవ్వనున్నాం. గుండెకు భరోసా పేరుతో గుండె జబ్బులు ఉన్న వారిని ఆదుకుంటున్నాం. గ్రామాల్లో రహదారుల మరమ్మతులు, నిర్మాణ ప్రక్రియను వేగవంతం చేయాలని పంచాయతీరాజ్ శాఖ అధికారులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు >>2

### ఆ మహిళ కుటుంబానికి రూ. 9 కోట్లు
# పరిహారం

**సుప్రీం సంచలన తీర్పు**

**విజయవాడ.ఫిబ్రవరి12,ప్రభాతవార్తప్రతినిధి:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2009 జూన్ 13న ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో మృతి చెందిన ఓ మహిళ కుటుంబానికి మొత్తం రూ.9,64,52,220 పరిహారాన్ని ఆ మహిళ కుటుంబానికి ఎపిఎస్‌ఆర్టీసీ చెల్లించాలని సుప్రీం కోర్టు సంచలన తీర్పునిచ్చింది. లక్ష్మి నాగళ్ల అనే మహిళ అప్పట్లో తన ఇద్దరు కూతుళ్లతో కారులో అన్నవరం నుంచి బయలుదేరి రాజమహేంద్రవరానికి వెళ్తున్న సమయంలో వారిని ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. దీంతో లక్ష్మి ప్రాణాలు కోల్పోగా ఆమె భర్త శ్యాంప్రసాద్ కేసు వేశారు. తన భార్య అమెరికాలో కంప్యూటర్ సైన్స్ విభాగంలో మాస్టర్స్ చేశారని, అంతేగాక, యూఎస్ శాశ్వత నివాసిగా ఉన్నారని చెప్పారు. ఆమె అమెరికాలో నెలకు తన భార్య మృతికి కారణమైన ఆర్టీసీ నుంచి రూ.9 కోట్ల పరిహారం ఇప్పించాలని చెప్పారు. సికింద్రాబాద్ మోటార్ యాక్సిడెంట్స్ ట్రైబ్యునల్లో మొదట విచారణ జరిగింది. ఆ ట్రైబ్యునల్ వాదనలు విన్న తర్వాత లక్ష్మి కుటుంబానికి రూ.8.05 కోట్ల పరిహారం చెల్లించాలని ఆర్టీసీని ఆదేశించింది. 2014లో ట్రైబ్యునల్ ఆదేశాలు రాగా, ఈ తీర్పును ఆర్టీసీ సవాలు చేస్తూ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించింది.దీంతో తెలంగాణ హైకోర్టు విచారణజరిపి రూ.5.75 కోట్లు చెల్లించాలని తీర్పునుఇచ్చింది. తెలంగాణ >>2

### బర్డ్‌ఫ్లూతో 5 లక్షల
# కోళ్లు మృతి

### పరిస్థితి అదుపులోకి వచ్చేదాకా కోళ్ల రవాణాపై నిషేధం: మంచి అచ్చెన్నాయుడు



**విజయవాడ,ఫిబ్రవరి12.,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో కొన్ని ప్రాంతాల్లో బర్డ్ ఫ్లూ వల్లే కోళ్లు చనిపోయాయని రాష్ట్ర వ్యవసాయ, పశు సంవర్ధక శాఖ మంత్రి కె. అచ్చెన్నాయుడు వెల్లడించారు. ఏపీలో బర్డ్‌ఫ్లూ వ్యాప్తి నేపథ్యంలో బుధవారం సీఎం చంద్రబాబు అత్యావసర సమావేశం నిర్వహించారు.ఈ సమావేశ వివరాలను మీడియాకు అచ్చెన్ననాయుడు తెలిపారు.రాష్ట్రంలో చనిపోయిన కోళ్లను.. మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లోని ల్యాబ్‌కు పంపగా.. అవి బర్డ్ ఫ్లూ వల్లే చనిపోయినట్లు నివేదికలో స్పష్టమైందని చెప్పారు. ఈ వ్యాధి వల్ల ఏలూరు జిల్లా బాదంపూడిలో 2 లక్షల కోళ్లు, ఎన్టీఆర్ జిల్లా గంపలగూడెంలో 7 వేల కోళ్లు చనిపోయినట్టు సమాచారం ఉందన్నారు.బుధవారం రాత్రి మంత్రి అచ్చెన్నాయుడు మీడియా మాట్లాడుతూ. పౌల్ట్రీలలో ఉన్న గుడ్లను కూడా పూడ్చి వేయించామని చెప్పారు. ఈ బర్డ్ ఫ్లూ కారణంగా దాదాపు 5 లక్షల కోళ్లు చనిపోయినట్లు సమాచారం ఉందని.. కానీ 40 లక్షల కోళ్లు చనిపోయినట్లు ప్రచారం అయితే జరుగుతోందన్నారు. స్వల్ప ఉష్ణోగ్రతలో ఇలాంటి పరిస్థితి వస్తుందని తెలిపారు. ఈ బర్డ్ ఫ్లూ ప్రబలిన ప్రాంతాల్లో 10 కిలోమీటర్ల పరిధిలోని షాపులను మూసి వేశామన్నారు. ఇక బర్డ్ ఫ్లూ వల్ల ఆందోళన చెందాల్సిన పని లేదని స్పష్టం చేశారు. ఉష్ణోగ్రతలు ఎంత వేగంగా పెరిగితే అంతే వేగంగా ఈ వ్యాధి తగ్గుతుందన్నారు. పౌల్ట్రీలలో శానిటేషన్ సరిగ్గా లేకపోవడం వల్ల ఈ వ్యాధి వచ్చిందన్నారు. రాష్ట్రంలో 10 కోట్లకు పైగా కోళ్లు ఉన్నాయని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. >>2

### తొక్కిసలాటపై సిబిఐ
# విచారణకు హైకోర్టు 'నో'

**విజయవాడ,ఫిబ్రవరి12,ప్రభాతవార్తప్రతినిధి:** వైకుంఠ ఏకాదశి సందర్భంగా స్వామి వారి టికెట్ల జారీకి ముందు జరిగిన తొక్కిసలాట ఘటనపై సిబిఐ విచారణకు ఆదేశించాలంటూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని ఎపి హైకోర్టు బుధవారం కొట్టివేసింది. ఈ సంఘటనపై ఇప్పటికే ఎపి ప్రభుత్వం జ్యుడీషియల్ విచారణకు ఆదేశించిందని కోర్టుకు ప్రభుత్వ న్యాయవాది తెలియజేశారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవడంతో.. వేరే విచారణ అవసరం లేదని హైకోర్టు బుధవారం స్పష్టం చేసింది.

ఈ నేపథ్యంలో సిబిఐ విచారణ జరపాలంటూ దాఖలైన పిల్‌ను కొట్టివేసింది. ఇక ఇదే అంశంపై ఈ రోజు మరో పిల్ దాఖలు చేసింది. దీనిని సైతం హైకోర్టు కొట్టివేసింది. టికెట్ల కోసం జరిగిన తొక్కిసలాటపై సిబిఐ విచారణ జరపాలంటూ.. కర్నూలుకు చెందిన ప్రభాకర్ రెడ్డి ఎపి హైకోర్టులో గతంలో ప్రజా ప్రయోజన వ్యాజ్యం వేశారు.

2025, జనవరి 10వ తేదీ ముక్కోటి ఏకాదశి. ఈ నేపథ్యంలో తిరుమలలో 10 రోజుల పాటు శ్రీవారి వైకుంఠ ద్వార దర్శనం భక్తులకు కల్పించాలని టిటిడి నిర్ణయించింది. ఆ క్రమంలో జనవరి 9వ తేదీ తెల్లవారుజాము నుంచి టోకెన్లు జారీ చేయనున్నట్లు టిటిడి ప్రకటించింది.

అందుకోసం తిరుపతిలోని ఎనిమిది ప్రాంతాల్లో 94 టోకెన్ జారీ కేంద్రాలను ఏర్పాటు చేసింది. అందుకోసం దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పిల్లాపాపలతో సహా భారీగా తిరుపతికి వచ్చి చేరుకున్నారు. అయితే బైరాగి పట్టెడ వద్ద ఏర్పాటు చేసిన కేంద్రంలో సిబ్బంది ఒకరు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. దీంతో అతడిని ఆస్పత్రికి తరలించేందుకు క్యూ లైన్ గేట్‌ను తెరిచారు. దాంతో టోకెన్లు జారీచేసేందుకు క్యూలైన్లు తెరిచారని భావించిన భక్తులు ఒక్కసారిగా >>2

# ఆదాయవనరుగా సముద్రతీరం



### ముఖ్య ఓడరేవుల సమీపంలో అదనపు పోర్ట్ టర్మినళ్లు

### కొత్త పోర్ట్ నగరాలకు రూపకల్పన

### పారిశ్రామిక క్లస్టర్‌ల అభివృద్ధికి ప్రణాళికలు

### రూ. 5,155 కోట్ల వ్యయంతో మచిలీపట్నం పోర్టు అభివృద్ధి

**విశాఖపట్నం, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:** అప్పుల కుప్పగా మారిన ఆంధ్రప్రదేశ్‌ను మళ్లీ ధనిక రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో ప్రస్తుత ప్రభుత్వం అడుగులు ముందుకు వేస్తోంది. ఇందుకు అనువైన మార్గాలను కూడా అన్వేషిస్తోంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి ఇప్పటివరకు ఈ రాష్ట్రాన్ని పాలించిన నాయకులకు రాని ఆలోచన ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి వచ్చింది. రాష్ట్రంలో సుమారు 974 కిలోమీటర్ల సుదీర్ఘ సముద్రతీరాన్ని వినియోగించుకొని తద్వారా ఆదాయాన్ని సమకూర్చుకోవాలన్న ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా రాష్ట్రంలోని పోర్టులను అభివృద్ధి చేసి తద్వారా ఆదాయాన్ని రాబట్టుకునే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఈ రంగంలో పెట్టుబడులను ఆకర్షించే ఆలోచనలో కూడా ప్రభుత్వం ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. దీనికి సంబంధించిన >>2

13-02pg2exHMNWJQE.qxd:13-02pg2exHMNWJQE.qxd 01/01/01 9:45 AM Page 1






బుధవారం గుంటూరులో కిమ్స్ శిఖర ఆసుపత్రిని పారంభిస్తున్న సిఎం చంద్రబాబు

## గుంటూరులో కిమ్స్ శిఖర హాస్పిటల్‌ను ప్రారంభించిన సిఎం చంద్రబాబు

**గుంటూరు క్రైమ్,ఫిబ్రవరి 12,ప్రభాతవార్త :** గుంటూరు మంగళగిరి రోడ్డులోని కిమ్స్ శిఖర హాస్పటల్‌ను బుధవారం సిఎం చంద్రబాబు నాయుడు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృష్ణయ్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సస్ (కిమ్ స) ఆస్పత్రి ప్రస్తుతం ఐదు రాష్ట్రాల్లో 5వేల పడకలతో సేవలందిస్తుందని సిఎం చంద్రబాబు నాయుడు వెల్లడించారు. 2000 ఏడాదిలో ఈ ఆస్పత్రిని తానే ప్రారంభించానని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు. ప్రపంచాన్ని ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) శాసిస్తుందన్నారు.రాబోయే రోజుల్లో డేటానే సంపద అవుతుందని ఆయన పేర్కొన్నారు.హెల్త్‌లో డేటా కింగ్‌గా కిమ్ స చైర మన్ బి.భాస్కరరావు తయారవుతారని ఆయన స్పష్టంచేశారు.క్రమశిక్షణతోనే ఉన్నతస్థాయికి ఎదిగారన్నారు.సంస్థ బాగుండాలంటే అందులో పనిచేసే వాళ్ల భాగస్వాములు కావాలని ఆయన అభిప్రాయపడ్డారు.1995లో తాను ఐటి గురించి చెప్పాన న్నారు. ఇప్పుడు ఏఐ గురించి చెబుతున్నానని పేర్కొన్నారు. భవిష్యత్తులో భారతీయులు అద్భుతాలు సృష్టించనున్నారని సిఎం తెలిపారు. జెనిటికల్ పరీక్షలు ద్వారా ఎటువంటి రోగాలు రాబోతున్నాయో కూడా భవిష్యత్తులో తెలియనుందన్నారు.అయితే హెల్త్ కాస్ట్ తగ్గాలని ఆయన పేర్కొన్నారు. ఆయుష్మాన్‌భవలో భాగస్వాములమవుతామన్నారు.నేచురల్ ఫుడ్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని నెంబర్ వన్ చేస్తున్నామని చెప్పారు.దేశంలో ఉత్పత్తి అయ్యే గ్రీన్ ఎనర్జీలో 1/3ఏపిలో చేయబోతున్నామన్నారు.ప్రతి ఒక్కరూ ఎలక్ట్రిక్ వెహికల్స్ వాడే రోజు రావాలని ఆయన ఆకాంక్షించారు.ఇక వాట్సాప్‌లోనే అన్ని సర్టిఫికేట్లు పొందవచ్చున్నారు.2019లో తెలుగుదేశం పార్టీ గెలిచి ఉంటే ఇంత విధ్వంసం జరిగి ఉండేదా? అని సిఎం ఈ సందర్భంగా ప్రశ్నించారు. ప్రాధాన్యత తెలియని వ్యక్తులు పాలన చేస్తే...ఎలా ఉంటుందో ఎయిమ్స్‌కి నీళ్ల ఇవ్వలేక పోవడమే అందుకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు.ప్రతి నియోజకవర్గంలో 300పడకలతో స్పెషాలిటి హస్పటల్ ఏర్పాటు చేసే దిశగా తాము ఆలోచన చేస్తున్నామని చెప్పారు.పేదలకు అందుబాటులో మెరుగైనపాలన ఇచ్చేలా తాము ముందుకు వెళుతున్నా మని తెలిపారు.15శాతం ఆర్థిక వృద్ధినే లక్ష్యంగా పెట్టుకున్నామని వివరించారు. రాబోయే బడ్జెట్‌ను అందుకు అనుగుణంగా రూపకల్పన చేస్తున్నామని సిఎం చంద్రబాబు తెలిపారు.

## ఫ్రాన్స్‌లో అమరవీరులకు ప్రధానిమోడీ నివాళి

**పారిస్, ఫిబ్రవరి 12:** ఫ్రాన్స్‌లోనిమార్సె యిల్లేలో భారత కొత్త కాన్సులేట్ కార్యాలయాన్ని ప్రధానిమోడీ ఫ్రాన్స్ అధ్యక్షుడు మేక్రాన్‌లు సంయుక్తంగా ప్రారంభించారు. అంతకుముందుమేక్రాన్‌తోకలిసి భారత అమరవీరులకు మోడీ నివాళులర్పించారు.మొదటిప్రపంచ యుద్ధంలో ప్రాణాలుక ఒల్పోయిన భారత సైనికుల త్యాగాలకు గుర్తుగా గతంలో ఫ్రాన్స్ ప్రభుత్వం మార్సెయిల్లే ప్రాంతంలోయుద్ధ స్మారకం నిర్మించింది. కామన్‌వెల్త్‌వార్‌గ్రేవ్స్ కమిషన్ ఈ నిర్వహణ బాద్యతలు తీసుకుంది. ఈక్రమంలో ఇరుదేశాలమధ్య ద్వైపాక్షిక చర్చలుజరిగినట్లు ప్రధాని కార్యాలయం ప్రకటించింది. ద్వైపాక్షిక సంబంధాలు అంతర్జాతీయ ప్రాంతీయ సమస్యలపై చర్చలుజరిపినట్లుపేర్కొంది. సాంకేతికత రక్షణ, పౌర అణుఇందనం అంతరిక్షం తదితర రంగాల్లో పరస్పరం సహకరించుకోవాలని అంగీకారానికి వచ్చినట్లు సమాచారం. ఫ్రాన్స్ పర్యటనలోమోడీ కృత్రిమమేధ ఇంటెలిజెన్స్ యాక్షన్ కమిటీ సమావేశానికి సహ అధ్యక్షుడుగా ఉన్నారు. పలుదేశాల అధినేతలు, టెక్‌రంగ నిపుణులనుద్దేశించి ప్రసంగించారు. సాయంత్రం అమెరికాకు చేరుకుంటారు. అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్‌తో భేటీ అవుతారు. ట్రంప్‌రెండోసారి అమెరికా బాధ్యతలుచేపట్టిన అనంతరం తొలిసారి భేటీకానున్న ప్రధానిమోడీ పలు అంశాలపై చర్చిస్తారని సమాచారం.

# సంపద సృష్టించే కొత్త బడ్జెట్

>> నందున బడ్జెట్‌లో అందుకు తగ్గ నిధుల కేటాయింపులుండాలని సమావేశంలో సిఎం చంద్రబాబు సూచించారు. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఉచిత బస్సు వంటి పథకాలను ఈ ఏడాది నుంచి అమలు చేసేందుకు వీలుగా నిధుల కేటాయింపు జరగాలన్నారు.. అటు పథకాలు, ఇటు అభివృద్ధి కార్యక్రమాలను సమన్వయం చేసుకుంటూ బడ్జెట్ కేటాయింపులు చేయాలన్నారు. సవాళ్లను అధిగమించాల్సిన అంశాలపై అధికారులకు సిఎం చంద్రబాబు దిశానిర్దేశం చేసారు.. గత వైఎస్సార్సీ ప్రభుత్వ విధ్వంస విధానాలతో ఆర్థిక ఆరోగ్యసూచిలో రాష్ట్రం అట్టడుగున ఉందనే అంశమూ ప్రస్తావన సందర్భంలో జగన్ ప్రభుత్వం గత ఐదేళ్లలో భవిష్యత్ ఆదాయాలను కూడా వాడేయడం వల్లే ప్రతికూల పరిస్థితులు ఏర్పడ్డాయనే అభిప్రాయానికి వచ్చారు.

కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ఉచిత ఇసుక వంటి పాలసీతో ప్రభుత్వం ఆదాయం వదులుకున్న విషయాన్ని గుర్తు చేసుకున్నారు. అధికారంలోకి వచ్చిన మొదటి నెల నుంచే పింఛన్ల పెంచడంతోపాటు నెలకు రూ.2,720 కోట్లు ప్రభుత్వం వెచ్చిస్తోందనే విషయం ప్రస్తావనకు వచ్చినట్లు తెలుస్తోంది. పోలవరం, అమరావతి వంటి ప్రాజెక్టులకు కేంద్ర సాయంతో కొంత ఊరట లభించిందని ప్రభుత్వ వర్గాలు అంచనా వేస్తున్నాయి.రాష్ట్ర అర్థిక స్థితిగతుల దృష్ట్యా ప్రత్యేక సాయం అధించాలని 16వ ఆర్థిక సంఘాన్ని సిఎం ఇప్పటికే కోరామన్నారు. సంక్షేమం ఇస్తూ అభివృద్ధి పనులను కొనసాగించాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నందున అందుకుతగ్గట్లుగా బడ్జెట్ కూర్పు సాగుతోంది. నీటి ప్రాజెక్టులకు రూ.32 వేల కోట్లు కేటాయించాలని జల వనరుల శాఖ ప్రతిపాదించిందని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ సిఎం చంద్రబాబుకు వివరించారు. అంత పెద్దమొత్తంలో కేటాయింపులు అసాధ్యమని, ఈ ఏడాదికి రూ.21 వేల కోట్లతో సర్దుకోవాలని ఆ శాఖా మంత్రి నిమ్మల రామానాయుడికి పయ్యావుల సూచించినట్లు వివరించారు, ఇందులో పోలవరం ప్రాజెక్టుకు రూ.9,000 కోట్లు, గాలేరునగరి, హంద్రీనీవాకు చెరో రూ.4,500 కోట్లు, వెలిగొండకు రూ.1,800 కోట్లు ఇస్తామన్నారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి, ఇతర చిన్న, మధ్యతరహా నీటిపారుదల ప్రాజెక్టుల యాజమాన్య నిర్వహణకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని ఆర్థిక మంత్రికి సిఎం చంద్రబాబు సూచించారు. సమావేశంలో ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఒకటో తేదీనే ఉద్యోగులకు వేతనాలు, పింఛన్లు చెల్లిస్తున్నామని, ఇప్పటి వరకు ఈ పద్దు కింద రూ.85,445 కోట్లు చెల్లించామని ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్ కుమార్ తెలిపారు. ఎన్టీఆర్ వైద్య సేవ, ఎన్టీఆర్ భరోసా, దీపం 2.0 పథకాలకు ఇప్పటి వరకు రూ.31,613 కోట్లు ఖర్చు చేశామన్నారు. స్థానిక సంస్థల బలోపేతం కొరకు పంచాయతీలకు రూ.2,488 కోట్లు విడుదల చేసినట్లు వెల్లడించారు. మొత్తం 95 సెంట్రల్ స్పాన్సర్డ్ పథకాల్లో 74 పథకాలను రివైవ్ చేశామని వెల్లడించారు.ఈ దశలో సిఎం చంద్రబాబు కలుగచేసుకుని గత పాలకుల నిర్వాకం వల్ల ఇంకా చెల్లించాల్సి పాత బకాయిలు చాలా ఉన్నాయని చెప్పారు. గత ప్రభుత్వం చేసిన పనికి ఆ ఇబ్బందులు ఇప్పటికీ మనల్ని వెంటాడుతన్నాయి, అయినప్పటికీ మనం ఇంకా మన పనితీరు పెంచుకుని వాటిని అధిగమించాలన్నారు. ఇన్ని ఇబ్బందుల్లోనూ మనం ప్రతి నెలా ఒకటో తేదీనే ఉద్యోగులకు జీతాలు, పింఛన్లు చెల్లిస్తున్నామని చెప్పారు. భవిష్యత్తులోనూ ఎన్ని కష్టాలున్నా సరే, ఉద్యోగులకు ఒకటో తేదీన జీతాలు, పింఛన్లు చెల్లించాల్సిందేనని స్పష్టం చేశారు. రాష్ట్ర అభివృద్ధికి 'స్వర్ణ ఆంధ్ర 2047' విజన్‌ను అనుసరించి 15 వృద్ధి రేటును సాధించడానికి, తలసరి ఆదాయం 42,000 డాలర్లకు పెంచే దిశగా ఎటు వంటి చర్యలు చేపట్టాలో మేథోమథనాన్ని తీవ్రతరం చేసి పటిష్టమైన ప్రణాళికలతో ముందుకు వెళ్లాలని ఆదేశించారు. 2047 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను 2.4 ట్రిలియన్ డాలర్ల జీఎస్‌డిపి ఆర్థిక వ్యవస్థగా మార్చాలని, తలసరి ఆదాయం 42,000 డాలర్లకు పెంచాలనే సంకల్పంతో 2025- 26 బడ్జెట్ రాష్ట్ర సమగ్రాభివృద్ధికి దోహదపడేలా రూపొందించాలని సూచించారు. తెలంగాణతో పోలిస్తే జీఎస్‌డిపిలో రూ. 87,000 కోట్ల లోటు ఉందని, కొనుగోలు శక్తిని పెంచాలని పేర్కొన్నారన్నారు. జీఎస్‌డిపి టార్గెట్‌ను చేరుకోవడానికి వ్యూహాత్మక విధానం అవసరమనే విషయాన్ని బడ్జెట్ రూప కల్పన సందర్భంగా దృష్టిలో ఉంచుకోవాల న్నారు. రాష్ట్ర స్థాయిలో విజన్ మానిటరింగ్ యూనిట్ ను ఏర్పాటు చేసి జిల్లాల ద్వారా నియోజకవర్గ స్థాయిలో ప్రణాళికలు రూపొందించాలని, జీఎస్‌డిపి వృద్ధికి దోహదపడే ప్రాజెక్టులను గుర్తించి, వాటిని ప్రత్యేక పోర్టల్ ద్వారా ట్రాక్ చేసే విధంగా ఆలోచన చేయాలన్నారు.

## రంజి ట్రోఫీలో రెండవ సారి సెమీ ఫైనల్‌లో కేరళ

**హైదరాబాద్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:** దేశవాళి క్రికెట్‌లో మొదటి ప్రాధాన్యం కలిగిన రంజి ట్రోఫిలో దక్షిణాది జట్టు కేరళ చరిత్ర సృష్టించింది. రంజి చరిత్రలో రెండవసారి సెమీ ఫైనల్‌లో ప్రవేశించింది. పూణెలోని మహారాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ గ్రౌండ్స్‌లో జమ్మూ కాశ్మీర్‌తో బుధవారం ముగిసిన క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో మొదటి ఇన్నింగ్స్‌లో లభించిన ఒక రన్ ఆధికత్యతతో కేరళ సెమీస్‌కు దూసుకు వెళ్లింది. వాస్తవానికి కేరళ, జమ్మూ కాశ్మీర్ మ్యాచ్ మొదటి నుంచి హోరా హోరీగా సాగిం ది. మొదట బ్యాటింగ్ చేసిన జమ్మూ కాశ్మీర్ 280 పరుగులు చేయగా దీనికి బదులుగా కేరళ 281 పరుగులకు ఆలవుట్ అయ్యింది. రెండవ ఇన్నింగ్స్‌లో జమ్మూ కాశ్మీర్ జట్టు 399 పరుగులకు తొమ్మిది వికెట్లు కోల్పోయిన తరువాత డిక్లేర్ చేసింది. దీంతో కేరళకు గెలిచేందుకు 399 పరుగుల టార్గెట్‌ను జమ్మూ కాశ్మీర్ విధించింది. భారీ టార్గెట్‌ను చేధించేందుకు రంగంలో దిగిన కేరళ చివరి రోజైన బుధవారం నాడు ఆరు వికెట్లకు 295 పరుగులు చేసింది. ఆరవ వికెట్‌కు అజరుద్దీన్, నైజర్‌లు వం ద రన్‌ల భాగస్వామ్యం నెలకొల్పడంతో పాటు మ్యాచ్‌ను చివరి వరకు తీసుకువెళ్లారు. కేరళ జట్టును అవుట్ చేసేందుకు జమ్మూ కాశ్మీర్ జట్టు ఎనిమిది మంది బౌలర్లను రంగంలో దించినా ప్రయోజనం లేకుండా పోయింది.



బుధవారం ఫ్రాన్స్‌లో మార్స్‌ఇల్లేలో ప్రవాస భారతీయులతో ముచ్చటిస్తున్న ప్రధాని మోడీ

# బర్డ్‌ఫ్లూతో 5 లక్షల కోళ్లు మృతి

>> ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో బర్డ్ ఫ్లూ కలకలం రేపుతోంది. బర్డ్ ఫ్లూ కారణంగా లక్షల సంఖ్యలో కోళ్ల మృత్యువాత పడుతున్నానే కథనాలు ప్రచారంలోకి వచ్చాయి. మన రాష్ట్రంలో ఉభయ గోదావరి, ఉమ్మడి కృష్ణా జిల్లాల్లో ఈ వైరస్ ఎఫెక్ట్ మరింత ఎక్కువగా ఉంది. ఎన్టీఆర్ జిల్లా గంపలగూడెం మండలం అనుమ్మోలంకలోని ఓ పౌల్ట్రీ ఫామ్ లో మూడు రోజుల్లో 11 వేల కోళ్ళు మృతి చెందాయి. ఈ క్రమంలో బర్డ్ ఫ్లూ నేపథ్యంలో వ్యవసాయ, పశుసంవర్ధక శాఖ మంత్రి అచ్చెన్నాయుడు పశుసంవర్ధక శాఖ ఉన్నతాధి కారులు, జిల్లా అధికారులతో ఈరోజు టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. వెటర్నరీ వైద్యులు క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉండాలని ఈ సందర్భంగా ఆయన ఆదేశించారు. చనిపోయిన కోళ్లను పరిశీలించి శాంపిల్స్ ను ల్యాబ్ కు పంపించాలని ఆదేశాలు జారీ చేశారు. అన్ని జిల్లాల్లో అధికారులు అప్రమత్తంగా ఉండాలని అచ్చెన్నాయుడు చెప్పారు. పౌల్ట్రీల వద్ద బయో సెక్యూరిటీ మెజర్స్ అమలు చేయాలని అన్నారు. పౌల్ట్రీల వద్ద రవాణా వాహనాలు సంచరించకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పరిస్థితి అదుపులోకి వచ్చేంత వరకు సంబంధిత ప్రాంతాల నుంచి కోళ్ల రవాణా నిషేధించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ క్రమంలో సీఎం చంద్రబాబు పశు సంవర్ధక శాఖాధికారులతో సమీక్ష నిర్వహించి, పశువైద్యులను అప్రమత్తం చేసారని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.

# భారత్ 96వ స్థానం

>> నిలిచింది. తాజాగా 96వ స్థానంలో నిలవడం గమనార్హం. భారత్‌పొరుగుదేశాలయిన పాకిస్థాన్ 27 పాయింట్లతో 135వ ర్యాంకు, శ్రీలంక 32 పాయింట్లతో 121వ ర్యాంకు, బంగ్లాదేశ్‌లు 149వ ర్యాంకులో నిలిచాయి. తాలిబన్‌పాలనలో ఉన్న ఆఫ్ఘనిస్తాన్ 17 స్కోరుతో 165వ స్థానంలో ఉంది. ఇక ఈ జాబితాలోచైనా 76వ స్థానంలో ఉంది. ఈ జాబితాలో అత్యంత అవినీతిమయమైన దేశంగా సౌత్ సూడాన్ నిలిచింది. ఈ జాబితాలో సౌత్ సూడాన్ 180వ ర్యాంక్‌తో 08 స్కోరు సాధించింది. ఆ తర్వాత సోమాలియా 9 స్కోరుతోను, వెనిజులా పదిస్కోరుతోను, సిరియా 12, యెమెన్ 13, లిబియా 13, ఈక్వటోరియల్ గునియా 13, నికార్వా 15తోఅత్యంత అవినీతిమయ దేశాలుగా నిలిచాయి.

## హైకోర్టు 'నో'

>> తోసుకురావడంతో ఈ తొక్కిసలాట ఘటన జరిగింది. ఈ తొక్కిసలాట ఘటనలో ఆరుగురు మృతి చెందారు. పలువురు తీవ్రంగా గాయ పడ్డారు. ఈ ఘటనపై టిటిడి చైర్మన్ సైతం క్షమా ఐలు చెప్పారు. మృతులకు ఎక్స్ గ్రేషియా ప్రకటిం చారు. క్షతగాత్రులకుసైతం నష్ట పరిహారం అందిం చారు. ఈ నేపథ్యంలో ఈ తొక్కిసలాట ఘటనపై సీబీఐతో దర్యాప్తు చేయించాలంటూ ఇద్దరు వ్యక్తులు ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. ఇప్పటికే ఈ ఘటనపై న్యాయ విచారణకు ఏపీ ప్రభుత్వం ఆదేశించింది. దీంతో ఈ ఘటనపై సిబిఐ దర్యాప్తు అవసరం లేదని హైకోర్టు అభిప్రాయపడింది.

## అనుచితం

>> ప్రభుత్వం పట్టణ పేదరిక నిర్మూలన మిషన్‌ను పూర్తి చేసే పనిలో ఉందని నిరాశ్రయులకు ఆశ్రయం కల్పించడంతో పాటు పలు సమస్యలను పరిష్కరించేందుకు యోచిస్తున్నట్లు అటార్నీ జనరల్ ఆర్.వెంకటరమణి ఈ సందర్భంగా ధర్మాసనానికి తెలిపారు. దీనిపై న్యాయస్థానం స్పందిస్తూ ఈ నిర్మూలన మిషన్ ఎంతకాలం పాటు పని చేస్తుందో తెలియజేయాలని కేంద్రాన్ని ఆదేశించింది. ఈ పిటిషన్‌ను మరో ఆరు వారాల తర్వాత విచారిస్తామని వాయిదా వేసింది.

## పరిహారం

>> హైకోర్టు ఇచ్చిన తీర్పును శ్యాంప్రసాద్ సవాలు చేస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. విచారణ జరిపిన సుప్రీంకోర్టు లక్ష్మీ కుటుంబానికి రూ.9,64,52,220 చెల్లించాలని ఏపీఎస్ఆర్టీసీని ఆదేశించింది.

# మొక్కులు తీర్చడానికే ఆలయ సందర్శనం

>> అధ్యక్షులు డాక్టర్ యోగిదాస్, ఇతర సభ్యులు పవన్ కళ్యాణ్‌కు స్వాగతం పలికారు. కేరళ సంప్రదాయంతో ఆలయ పండితులు పవన్ కళ్యాణ్ పూర్ణకుంభ స్వాగతం పలికారు. తర్వాత ఆయన ఆలయ సంప్రదాయాలను అనుసరించి ప్రదక్షిణ చేశారు. అనంతరం అగస్త్య మహర్షికి పవన్ కళ్యాణ్ సంప్రదాయబద్ధంగా మొక్కులు చెల్లించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ఆలయ ఆవరణలో ఉన్న ఇతర మహా ఋషుల ఆలయాలను దర్శించుకున్నారు. ఆలయ ఆకృతిని, కట్టడాలను ఆసక్తిగా పరికించారు. ఆశ్రమ వివరాలను ఆసక్తిగా తెలుసుకున్నారు.

అనంతరం అగస్త్య ఆశ్రమంలో ఆయుర్వేద వైద్యంలో ఉపయోగించే మూలికలు, మొక్కల గురించి ఆశ్రమ వైద్యులు విష్ణు యోగి, మణి యోగి వివరించారు. అగస్త్య మహర్షి పురాణాల్లో, వేదాల్లో చెప్పినట్లుగా కీలకమైన మర్మ చికిత్సకు మూలికలు ఎలా ఉపయోగపడతాయి అన్నది కూడా అడిగి తెలుసుకున్నారు. కలరిపయట్టు యుద్ధకళ గొప్పదనం గురించి, ఆశ్రమం ఆవరణలోనే ఉన్న శివలింగం ప్రాసస్త్యాన్ని కూడా పవన్ కళ్యాణ్ తెలుసుకున్నారు. లింగ శక్తి, శ్రీ శక్తి గురించి వివరించే పటాలను, చిత్రాలను పరికించారు. శివలింగం చెంతనే ఉన్న అఖండ జ్యోతికి నమస్కరించారు. ఆశ్రమంలోనే ఉన్న గోశాలకు వెళ్లారు. ఆయుర్వేద చికిత్సలో గోవుల గొప్పతనాన్ని కూడా ఆశ్రమ నిర్వాహకులు పవన్ కళ్యాణ్ వివరించారు.

ఆయుర్వేద వైద్యం గురించి అడిగి తెలుసుకున్న పవన్ కళ్యాణ్ సుదీర్ఘంగా పవన్ కళ్యాణ్ బాధపెడుతున్న నడుము నొప్పి, స్పాండిలైటిస్ సమస్యకు ఆయుర్వేదంలో అవలంబించే చికిత్స విధానాలను పవన్ కళ్యాణ్ ఆశ్రమ వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అగస్త్య మహర్షి దర్శనం అనంతరం ఆశ్రమంలో ప్రత్యేకంగా అందించే చికిత్సాలయాన్ని సందర్శించారు. అగస్త్య ఆశ్రమానికి సుదూర ప్రాంతాల నుంచి వివిధ ఆరోగ్య సమస్యలకు చికిత్స నిమిత్తం ప్రతి రోజు 200 మందికి పైగా వస్తుంటారు. సుమారుగా 100 పడకల ప్రత్యేక వైద్యశాల వీరికి ఉంది. దీనికోసం 12 మంది వైద్యులతోపాటు సిబ్బంది ఇక్కడ పని చేస్తుంటారు. వివిధ దీర్ఘకాలిక నొప్పులు అలాగే ఎముకలకు సంబంధించిన ఇబ్బందులు ఉన్నవారికి వీరు ప్రత్యేకంగా ఆయుర్వేదంతోపాటు మర్మ చికిత్సను చేస్తారు. ఆయుర్వేదం మనిషిపై ప్రభావం చూపడానికి కాస్త సమయం తీసుకుంటుందిగాని, కచ్చితంగా దీర్ఘకాలంలో ఆరోగ్యానికి మంచిదని వైద్యులు పవన్ కళ్యాణ్‌కు చెప్పారు. దీంతోపాటు ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, ఆయుర్వేదంలో ఉన్న చికిత్స పద్ధతులను వివరించారు. అగస్త్యమహర్షి వేదాల్లో వివరించిన చికిత్స పద్ధతులు, సంప్రదాయాల గురించి ఆశ్రమ వైద్యులు పవన్ కళ్యాణ్‌కు వివరించారు. ఈ రోజు సాయంత్రం తిరువనంతపురంలోని పరశురామస్వామి ఆలయాన్ని పవన్ సందర్శించనున్నారు. డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ దక్షిణాది రాష్ట్రాల పర్యటన కొనసాగుతోంది. ఆయన అక్కడ ప్రముఖ ఆలయాలు, ఆధ్యాత్మిక కేంద్రాలను సందర్శించ నున్నారు. వైరల్ జ్వరం నుంచి కోలుకున్న పవన్ సనాతన ధర్మపరిరక్షణలో భాగంగా ఈ పర్యటన చేపట్టారు. మూడు రోజులపాటు కేరళ, తమిళనాడు రాష్ట్రాల్లోని దేవాలయాలను సందర్శిస్తారు.

**ఇది నా వ్యక్తిగత పర్యటన**

అగస్త్య మహర్షి ఆలయంలో పవన్ ప్రత్యేక పూజల అనంతరం మీడియాతో మాట్లాడుతూ దక్షిణాది రాష్ట్రాల ఆలయాల సందర్శన అనేది పూర్తిగా నా వ్యక్తిగత అంశమన్నారు.. రాజకీయాలకు సంబంధం లేదు. సుమారు నాలుగున్నర సంవత్సరాల క్రితం చెల్లించుకోవలసిన మొక్కుల నిమిత్తం నా ఆరోగ్యం సైతం అంతగా సహకరించకున్నా రావాల్సి వచ్చిందన్నారు. కేరళతో పాటు తమిళనాడులో ఉన్న ఆలయాలను దర్శించుకుంటున్నాను. ఎర్ర చంద నాన్ని అక్రమ రవాణా చేస్తున్నప్పుడు పోలీసులు స్వాధీనం చేసుకుం టున్నారు. ఎర్రచందనం అమ్మకం విషయంలో దేశం మొత్తానికి నూతన విధానం తీసుకురావాలని కేంద్రాన్ని కోరాము' అని చెప్పారు. తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డు కల్తీ వ్యవహారంపై ఏర్పాటు అయిన ప్రత్యేక దర్యాప్తు బృందం - ఈ వ్యవహారంలో పాత్ర ఉన్న వాళ్లని అరెస్టు చేయడం కేసు దర్యాప్తులో భాగం. సంతోషించదగిన విషయం. భవిష్యత్తులో కూడా తిరుమల తిరుపతి దేవస్థానం విషయంలో జాగ్రత్తలు పాటించాలి. వెంకటేశ్వర స్వామి ప్రసాదాల్లో కానీ, ఇతర వ్యవహారాల్లో తగు జాగ్రత్తలు పాటించాలి.

## ఇంగ్లండ్‌తో వన్డేసిరీస్‌లో టీమిండియా క్లీన్‌స్వీప్
### 142 పరుగుల తేడాతో భారత్ విజయం

**అహ్మదాబాద్, ఫిబ్రవరి 12:** ఇంగ్లండ్‌తోజరిగిన మూడే వన్డేలో టీమిండియా 142పరుగుల తేడాతో ఘనవిజయం సాధించి మూడువన్డేల సిరీస్‌ను 3-0తో క్లీన్‌స్వీప్‌చేసింది. కీలక బ్యాటర్లంతా రాణించడంతో తొలుత భారత్ 50 ఓవర్లలో 356 పరుగులుచేసి ఆలౌట్ అయింది. శుభ్‌మన్‌గిల్ 102 బంతుల్లో 14ఫోర్లు, మూడు సిక్స్‌లతో 112 పరుగులుచేసాడు. భారీ లక్ష్యఛేదనలో ఇంగ్లండ్‌కు బోణీ దక్కినా తర్వాత చతికిలపడింది. ఆ జట్టు 34.2 ఓవర్లలో 214 పరుగులకు ఆలౌట్ అయింది. టామ్ బాంటన్38, ఆట్కిన్సన్ 38 పరుగులుచేసి వీరుమాత్రమే టాప్‌స్కోరర్లుగా నిలిచారు. ఓపెనర్లు ఫిల్‌సాల్ట్ 23, బెన్‌డకెట్ 34పరుగులుచేసారు. జోరూట్ 24, హ్యారీబ్రూక్ 19, బట్లర్ ఆరు, లివింగ్‌స్టన్ తొమ్మిది పరుగులేచేసి నిరాశపరిచారు. చివరిలో ఆట్కిన్సన్ పోరాటంతో ఇంగ్లండ్ తన స్కోరును 200కిపైగాచేయగలిగింది. భారత బౌలర్లలో అర్ష్‌దీప్, హర్షిత్‌రాణా, హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్ రెండేసి వికెట్లు తీయగా వాషింగ్టన్ సుందర్, కుల్దీప్‌యాదవ్‌కు తలోవికెట్ దక్కింది. భారత్ బ్యాటర్లలో గిల్ సెంచరీతోపాటు శ్రేయస్ అయ్యర్ 78 పరుగులుచేసాడు. 64 బంతుల్లో ఎనిమిది ఫోర్లు,రెండుసిక్స్‌లుసాధించాడు. విరాట్‌కోహ్లీకూడా 55 బంతుల్లో ఏడుఫోర్లు ఒకసిక్స్‌తో 52పరుగులు చేసి ఫామ్‌లోకి వచ్చాడు. రోహిత్‌శర్మ ఒకే ఒక్కపరుగుచేసి నిరాశకు గురిచేసాడు. కెఎల్‌రాహుల్ 20 బంతుల్లో మూడు ఫోర్లు ఒకసిక్స్‌తో 40 పరుగులతోరాణించాడు. హార్దిక్ పాండ్య తొమ్మిది బంతుల్లో రెండుసిక్స్‌లుబాది 17 పరుగులుచేసినా ఎక్కువసేపు క్రీజులో నిలవలేదు. ఇంగ్లండ్ బౌలర్లలో ఆదిల్ రషీద్‌నాలుగు, మార్క్‌వుడ్ రెండు, సకిబ్ ఆట్కిన్సన్,జోరూట్ ఒక్కో వికెట్ తీసారు. ఈ సిరీస్‌లో చెలరేగిన శుభ్‌మన్‌గిల్‌ప్లేయర్ ఆఫ్‌ది సిరీస్‌గా ఎంపికయ్యాడు. గిల్ తొలివన్డేలో 87, రెండో వన్డేలో 60 పరుగులుచేసాడు. ఇక మూడో వన్డేలో సెంచరీచేయడంతో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డుకూడా అందుకున్నాడు.

# నదుల అనుసంధానమే లక్ష్యం

>> నాయుడు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు ఒక సవాల్ వంటిదన్నారు. పంచాయతీరాజ్ శాఖ ప్రజంటేషన్‌పైన ఆయన స్పందిస్తూ నరేగా నిధులు సమర్థవంతంగా వినియోగించుకోవాలన్నారు. ఈ నెల, వచ్చే నెల ఎంతమేర పనులు చేస్తారో ఆ మేరకు పూర్తి చేయాలన్నారు. వచ్చే సంవత్సరం టార్గెట్స్‌ను మరింత పెంచుకుని పనిచేయాలని సూచించారు. డ్వాక్రా సంఘాలు గత ప్రభుత్వ నిర్వాకం వల్ల నిస్తేజంగా మారాయని తెలిపారు. మూడు దశాబద్దాల చరిత్ర మన డ్వాక్రా సంఘాలకుందని వివరించారు. ఒకప్పుడు మన డ్వాక్రా సంఘాల మహిళలు హిందీ భాష రాకపోయినా ఇతర రాష్ట్రాలకు వెళ్లి డ్వాక్రా ఫిలాసఫీ బోధించి వచ్చిన సందర్భాలున్నాయన్నారు., అయితే ఇప్పుడు ఆ స్ఫూర్తి సంఘాల్లో లోపించిందన్నారు. డ్వాక్రా సంఘాలు తీసుకుంటున్న రుణాలు ఫలితాలు ఇచ్చేలా ఉండాలన్నారు. వివిధ పథకాల కింద డ్వాక్రా సంఘాలకు రూ.50 వేల కోట్ల లింకేజీ పెడుతున్నామని, అలాంటప్పుడు ఈ సంఘాల పనితీరు మెరుగుపరిచేలా ప్రణాళికతో ముందుకెళ్లాలన్నారు. ఆయా డ్వాక్రా సంఘాల్లో ఏఏ నైపుణ్యాలున్నాయి, వారు చేసే వ్యాపారం ఎలా ఉంది తదితర అంశాలన్నీ బేరీజు వేసి వారిలో మళ్లీ చైతన్యం తీసుకొచ్చి సత్ఫలితాలు సాధించేలా చూడాలన్నారు. డ్వాక్రా సంఘాల మహిళలు అభివృద్ధి చెందాలన్నారు. టూరిజంలో పాలసీ తెచ్చామని ఇంప్లిమెంటేషన్ వేగవంతం చేయాలని సీఎం అన్నారు.ఏటికొప్పాక బొమ్మల కాన్సెప్ట్ తో తయారు చేసిన శకటానికి గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జాతీయ స్థాయిలో మూడవస్థానం వచ్చిందని అలాంటి వాటికి మరింత ప్రచారం కల్పించాలి అన్నారు. పాలసీ ఇచ్చాం. కానీ దానికి అనుగుణంగా పెట్టుబడులు రావాలి.మనం సైట్లు ఇవ్వడానికి అనుకూలం అంత మూమెంట్ లేదు. చాలా మంది రూమ్స్ కట్టడానికి సిద్ధంగా ఉన్నారు. ఇలాంటి చాలా అవకాశాలున్నాయి. క్రియెటివ్, ప్లానింగ్ ప్రకారం అధికారులు వెళ్లాలి. అన్ని గ్రూపులు ఏపీకి రావాలని సిద్ధంగా ఉన్నాయి. రిసోర్సెస్ బిల్డ్ చేసుకోవాలి. పర్యాటక అంటే మనీ కాదు క్రియోటివిటీ కావాలి. సెంట్రలైజడ్ ప్రాజెక్టులకు కేంద్ర మందుకు వస్తున్నాయి. హోటల్స్ను పిపిపి పద్ధతిలో నడపించాలి.. పర్యాటకాభివృద్ధికి క్రియోటివిటీతో ముందుకు వెళ్లాలి. టూరిజం మంత్రి పరిశ్రమల హోదా ఇవ్వడంతో చాల మందికి ముందుకు వస్తున్నారని తెలిపారు. లక్ష ఇళ్లను ఒకేసారి ప్రారంభిద్దాం. అర్బన్, రూరల్ హౌసింగ్ శాఖలు కలిసి ఐదేళ్లల్లో మొత్తం ఇళ్లు పూర్తి చేయాలి.ఇళ్లు లేనివారికి అర్బన్లో రెండు సెంట్లు, రూరల్లో 3 సెంట్లు కచ్చితంగా ఇవ్వాలని సిఎం అన్నారు. స్వంత స్థలం ఇవ్వడంతో పాటు ఇళ్లు కట్టుకోవడానికి డబ్బులు కూడా ప్రభుత్వం ఇస్తుందన్నారు. ఇళ్ల విషయంలో ప్రభుత్వానికి స్పష్టమైన ఆలోచన ఉందన్నారు. గత ప్రభుత్వంలో ఇళ్లు కట్టారు. కానీ ఎవ్వరూ వెళ్లడం లేదు. అవ్వన్నీ అగ్గిపెట్టేలా ఉన్నాయి. కాబట్టి మొత్తం డేటా తీసుకోవాలని ఆదేశించారు. వ్యక్తిగత ఇళ్లను జియోట్యాగింగ్ చేయాలని సూచించారు. వైకాంగ్రెస్ పార్టీ వాళ్లు ఇచ్చిన ఇళ్లు నిర్మాణం జరిగి ఉంటే వాటినే లబ్దిదారులకు ఇవ్వాలన్నారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి ఇళ్లు ఉండాలి. లేని వారికి ఐదేళ్లల్లో ఇళ్లు కట్టిస్తాం.

# ఆదాయవనరుగా సముద్రతీరం

>> పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. రాష్ట్రంలోని ప్రముఖ ఓడరేవుల సమీపంలో అదనపు పోర్ట్ టెర్మినల్స్, పారిశ్రామిక క్లస్టర్‌లను అభివృద్ధి చేయడం ద్వారా, రెండు దశాబ్దాలలోపు దేశవ్యాప్తంగా ఉన్న మొత్తం కార్గోలో హ్యాండ్లింగ్ 20 శాతం నిర్వహణను ఆంధ్రప్రదేశ్ నుంచి జరగాలన్న లక్ష్యంగా పెట్టుకుంది. ముఖ్యంగా ఎపిలో పోర్టు ఆధారిత ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి సిద్ధమైంది. రాష్ట్రంలో మచిలీపట్నం, మూలపేట, రామాయపట్నం ఓడరేవుల పనులు వేగవంతం చేయడంతో పాటు, కొత్త పోర్ట్‌నగరాలను సృష్టించడానికి, పారిశ్రామిక క్లస్టర్‌లను అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఇవి 23 సంవత్సరాలలో కార్యకలాపాలు ప్రారంభించే అవకాశం ఉంది. ప్రభుత్వ అంచనాల ప్రకారం, ఈ పోర్టులలో 16,000 కోట్లకు పైగా పెట్టుబడులు ఉన్నాయి. ఇందులో దేశంలోనే తలమానికంగా ఉన్న విశాఖపట్నం పోర్టు నిర్వహణ బాధ్యతను విశాఖపట్నం పోర్ట్ అథారిటీ తీసుకుంది. రాష్ట్రంలో 974 కి.మీ తీరప్రాంతాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకుని రాష్ట్రానికి ఆదాయం వచ్చేలా ప్రణాళికలు రూపొందిస్తు న్నారు. రాష్ట్ర స్థాయి డ్రైవ్‌లో భాగంగా విశాఖపట్నం పోర్టు ప్రధాన అప్‌గ్రేడే షన్‌కు సిద్ధమవుతోంది . ఇందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు, పరిశ్రమలు, పెట్టుబడులు (ఓడరేవులు) శాఖతో కలిసి, 2030 నాటికి 75 శాతం పోస్టులను వినియోగంలోకి తీసుకురావాలని ఎపి ప్రభుత్వం భావిస్తోంది. 2028 నాటికి రాష్ట్రవ్యాప్తంగా ఒక మ్యారీటైం యూనివర్సిటీ, నైపుణ్య అభివృద్ధి కేంద్రాలను ఏర్పాటు చేయడం ద్వారా 5,000 మంది నిపుణులకు శిక్షణ ఇవ్వాలన్న ఆలోచన కూడా ప్రభుత్వం ముందు ఉన్నట్టు తెలుస్తోంది. పోర్టు టెర్మినల్స్, పారిశ్రామిక క్లస్టర్‌లను స్థానిక ప్రయోజనాలకు అనుగుణంగా అభివృద్ధి చేస్తారు. అదెలాఅంటే మచిలీపట్నం ఓడరేవు పొగాకు, గ్రానైట్ ఇతర సహజ రాళ్ళు, ఫార్మా వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతి, దిగుమతికి అనుగుణంగా మార్గాలను సుగమం చేయనున్నారు.

రూ .5,155 కోట్ల వ్యయంతో మచిలీపట్నం పోర్టును అభివృద్ధి చేస్తున్నారు. దీని ద్వారా 35 మిలియన్ టన్నుల సామర్థంతో నాలుగు బెర్త్‌లు (సాధారణ వస్తువులకు మూడు, బొగ్గు కోసం ఒకటి) నిర్మించనున్నారు.ప్రకాశం జిల్లాలోని వాడరేవు పోర్టు, గుంటూరు జిల్లాలోని నిజాంపట్నం ఓడరేవును ప్రభుత్వప్రైవేట్ భాగస్వామ్య విధానంలో బి.వో.ఓ.టి ప్రాతిపదికన నిర్మించాలన్న ప్రతిపాదన ప్రభుత్వ ముందు ఉంది.

ఆంధ్రప్రదేశ్ కొత్త మారీటైం విధానం, పెద్ద టెర్మినల్స్ ద్వారా ఓడరేవు సామర్థ్యాన్నిపెంచడం, ఓడరేవులలో నౌకానిర్మాణంలో పెట్టుబ డులను ఆకర్షించడంపై ప్రత్యేక దృష్టి పెట్టడం ద్వారా ఓడరేవు ఆధారిత ఆర్థిక అభివృద్ధికి త్రిముఖ వ్యూహాన్ని రూపొందిస్తుంది. ఇతర మార్గాల కంటే జల రవాణా చౌకగాఉందనే వాస్తవాన్ని దృష్టిలోఉంచుకుని, పారిశ్రామిక పెట్టుబడు లను ఆకర్షించడానికి సహాయపడే భారీ ఓడరేవులను అభివృద్ధి చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో గంగవరం, కాకినాడ, కృష్ణపట్నంతో సహా ఏడు ఓడరేవులు ఉన్నాయి. ప్రధాన పోర్టులతో వీటిని అనుసంధానం చేసి రాష్ట్రంలో గ్లోబల్ షిప యార్డ్ మోడల్‌ను అభివృద్ధి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

## వారం - వర్జ్యం

తేది : 13-02-2025, గురువారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మాఘమాసం, ఉత్తరాయణం,
శిశిర ఋతువు, కృష్ణపక్షం,
కృ.పాడ్యమి రా.8.22
మఖ రా.9.06
వర్జ్యం : ఉ.5.47-7.31
దు.ఉ.10.35-11.21, 2) మ.3.11-3.57
శుభసమయం : ఉ.11.15-12.00,
సా.6.30-7.30
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం :** నూతన ప్రయత్నాలు అనుకూలిస్తాయి. వస్తు, వస్త్రాలాభాలు పొందుతారు.

**వృషభం:** గృహ నిర్మాణ ఆలోచనలు అమలు చేస్తారు. పుణ్యక్షేత్రాలు సందర్శనం.

**మిథునం:** ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. వస్తు కొనుగోలు.

**కర్కాటకం :** కుటుంబసభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. మిత్రుల కలయిక.

**సింహం:** రుణాల కోసం అన్వేషిస్తారు. బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకొంటారు.

**కన్య :** ముఖ్యమైన నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం. ప్రయాణాలు.

**తుల :** మిత్రులతో ఏర్పడిన వివాదాలు నిదానంగా పరిష్కరించుకొంటారు. ఆహ్వానాలు.

**వృశ్చికం:** వృత్తి, వ్యాపారాలలో అనుకోని లాభాలు పొందుతారు. వాహనసౌఖ్యం.

**ధనుస్సు:** బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకొంటారు. స్వల్పధనలాభం.

**మకరం:** ఆరోగ్యం పట్ల అతిజాగ్రత్త అవసరం. చోరభయం వుంటుంది.

**కుంభం:** అనుకోని సమస్యలు ఎదురై చికాకు పెడతాయి. సేవకార్యక్రమాలలో పాల్గొంటారు.

**మీనం :** రాబడి పెరుగుతుంది. రుణాలు తీరుతాయి. శుభవార్తలు వింటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

13-02Pg3exHMNWJQEKTR11111GNT.qxd:13-02Pg3exHMNWJQEKTR.qxd 01/01/01 10:24 AM Page 1



## రాష్ట్రంలో 26వేల సీవీడ్ కల్చర్‌ర్యాఫ్ట్‌ల ఏర్పాటు

**విజయవాడ ఫిబ్రవరి 12 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో సీవీడ్‌ను పెంచేందుకు అవసరమైన 26వేల ర్యాఫ్ట్‌లు ఏర్పాటుచేసినట్లు కేంద్ర మత్స్యశాఖ మంత్రిరాజీవ్ రంజన్‌సింగ్ తెలిపారు. బదులిచ్చారు. దీనివల్ల 1513 మంది ప్రయోజనం పొందుతారని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో నాలుగేళ్లలో 501827 మంది క్రియాశీల కూలీల జాబ్‌కార్డులు తొలగించినట్లు కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయమంత్రి కమలేష్ పాసవాన్ తెలిపారు. 2021-22 లో 10654 , 2022-23లో 256678, 2023-24లో 154658 , 2024-25లో కార్డులు తొలగించినట్లు చెప్పారు. అయితే 2024 జనవరి 1 నుంచి 2025 ఫిబ్రవరి 2 మధ్య కాలంలో కొత్తగా 308475 జాబ్ కార్డులు జారీ చేసినట్లు వెల్లడించారు. ప్రధానమంత్రి సడక్ యోజన కింద ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన రహదారుల్లో ఇంకా 1950 కి.మీ పొడవైన 380 రోడ్లు, 92 వంతెనల నిర్మాణం పెండింగ్‌లో ఉన్నట్లు కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయమంత్రి కమలేష్ పాసవాన్ లోక్‌సభలో ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ఈ పథకం కిందరాష్ట్రానికి 20413 కి.మీ. పొడవైన 5416 రహదారులు, 375వంతెనలు మంజూరుకాగా ఇప్పటివరకు 17873 కి.మీ పొడవైన 5036 రహదారులు, 283 వంతెనల నిర్మాణం పూర్తయినట్లు తెలిపారు. ఆయన లోక్‌సభలో తెలుగుదేశం పార్టీ ఎంపీ అప్పలనాయుడు అడిగిన ప్రశ్నకు ఆంధ్రప్రదేశ్ జైళ్లలో 15 మంది మరణశిక్ష పడ్డ ఖైదీలు ఉన్నట్లు కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ తెలిపారు. ఆయన లోక్‌సభ ప్రశ్నకు సమాధానమిచ్చారు.




## ఆ నలుగురు కస్టడీలో ఏం చెబుతారో?

### - కల్తీనెయ్యి సరఫరాపై మరింత కూపీలాగుతున్న సిబిఐ సిట్

**తిరుమల,ఫిబ్రవరి 12ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల లడ్డూలకు కల్తీ నెయ్యి సరఫరా చేసిన పాపంలో రిమాండ్‌లో ఉన్న నలుగురు నిందితుల్ని సిబిఐ సిట్ అధికారులు కస్టడీకి తీసుకుంటే, సరపరాకు సంబంధించి ఎలాంటి వివరాలు వెల్లడిస్తారనేది ఇప్పుడు కీలకంగా మారింది. బోలేబాబాడైరీ, ఏఆర్‌డైరీ, వైష్ణవి డైరీలకు సంబంధించి మరో పదిమందివరకు సిబ్బంది సిట్ అదుపులోనే ఉండటంతో కీలక వివరాలు రాబట్టినట్లు తెలుస్తోంది. ఈ డైరీలకు చెందిన మేనేజర్ల నుండి అధికారులు, ల్యాబ్ సిబ్బంది, ట్యాంకర్ల డ్రైవర్లు సిట్ అదుపులో ఉన్నవారే. ఇప్పటికే కొంతమంది వ్యక్తుల ఇళ్ళలోనూ సిబిఐ సిట్ బృందాలు తనిఖీలు చేసి కీలక ఆధారాలు సేకరించడంతో ఇప్పుడు కస్టడీకి తీసుకునే నలుగురు ప్రధాన పాత్రదారులు సిబిఐకి ఏం చెప్పనున్నారనేది పలువురిలో గుబులురేకెత్తిస్తోంది. టిటిడికి గత మూడు నాలుగేళ్ళలో నెయ్యిసరఫరాకు సంబంధించి అనుమతిలిచ్చిన అసలు సూత్రధారులు ఎవరనేది తేల్చాలనేది సంచలనంగా మారింది. గత ఐదేళ్ళలో కనీసం నెయ్యితయారీ అర్హతలేని డైరీలు టెండర్లు దక్కించుకోవడం వెనుక టిటిడి పెద్దలు, అధికారుల పాత్ర తేల్చేపనిలో భాగంగా ఆ నలుగురినీ లోతుగా విచారణ చేస్తే తప్పు నిజం బయటకు రాదనేది సిబిఐ సిట్ అధికారుల ఆలోచన. ఇప్పటికే రిమాండ్‌లో ఉన్న నిందితులు ఏఆర్ డైరీ యాజమాన్యం ఎండి రాజశేఖరన్‌తోబాటు సరఫరా దారులు ఉత్తరప్రదేశ్‌కు, ఉత్తరాఖండ్ రూర్కే బోలేబాబాడైరీకి చెందిన అప్పటి డైరెక్టర్లు విపిన్‌జైన్, షోమిల్‌జైన్, వైష్ణవీడైరీ (పెనుబాక)సిఇఒఅపూర్వవినయ్‌కాంత్‌చావ్డాల కస్టడీ కోరుతూ సిబిఐ కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దేవునికే మోసం చేసి కల్తీనెయ్యి పంపిన కేసులో కీలకంగా ఉన్న తమిళనాడు ఏఆర్ డైరీ, వైష్ణవీడైరీ, బోలేబాబాడైరీలు మూడింటిని కూడా శాశ్వతంగా మూసివేసే పరిస్థితులు లేకపోలేదనేది తెలుస్తోంది. అతి పెద్ద ధార్మికసంస్థ టిటిడినే ఇలా మోసం చేశారంటే ప్రజలకు విక్రయిస్తున్న పాలు, పెరుగు, నెయ్యి ఎంతవరకు నాణ్యతతో కూడినవనేది ఇప్పుడు ఆందోళనకలిగిస్తున్న విషయం. తిరుపతి,తిరుమలలో టిటిడికి సంబంధించి నెయ్యి కొనుగోళ్లకు టెండర్లు పిలవడం, టెండర్లలో పాల్గొన్న పాలడైరీ యజమానులు, కాంట్రాక్టర్లు, పాలడైరీల సామర్థ్యం, నెయ్యిట్యాంకర్లు సరఫరా, టిటిడి మార్కెటింగ్ గిడ్డంగులు తనిఖీ తదితర అంశాలపై కూడా ఆదారాలుసేకరించడంతో బాటు టిటిడిలో సంబంధిత విభాగం అధికారులు, ఉద్యోగులను విచారణ చేసి కీలకమైన సమాచారం కూడా రాబట్టారు. అసలు ఈ డైరీలకు కాంట్రాక్టు ఎలా కేటాయించారు, నెయ్యిసరఫరాలో ఏదేని మతలబు చేశారనేది ఈ కల్తీ పాపంలో కీలక సూత్రధారులను తేల్చే పనిలో సిబిఐ సిట్ అధికారులు వ్యూహాత్మకంగా ముందుకు కదులుతున్నారు. లోపాయికారి ఒప్పందం, తప్పిదాలు చేశారనేది సిబిఐ విస్తు పోయే నిజాలు సేకరించింది. గత ఐదేళ్ళలో ఉన్నటువంటి టిటిడి అధికారులు, గత ధర్మకర్తల మండలికి ఈ వాస్తవాలు తెలియవా?!తెలిసినా కమీషన్ల కోసం కక్కుర్తిపడి నోరుమూసుకుని పాలనసాగించారా అనేదిసిబిఐ సేకరించిన ఆధారాల్లో కీలకంగా మారాయి. గత ఏడాది జూన్‌లోనే లడ్డూలకు కల్తీనెయ్యి వాడారనేది గుజరాత్‌లోని ఎన్‌డిడిబి ల్యాబరేటరీ (పరిశోధనశాల) నుండి ఆధారాలు సేకరించారు. ఈ ఫలితాల్లో నెయ్యికల్తీ అయిన మాట వాస్తవమేనని, అయితే కొన్ని రకాల ఆహార పదార్థాల నూనెలు కలిపారని టిటిడి అధికారులు కూడా నివేదికలు వెల్లడించారు. కల్తీనెయ్యి కేసులో ఇప్పుడు అసలు సూత్రధారుల అరెస్టు తప్పవనేది తెలుస్తోంది.

# తిరుమల సమాచారం

## నామస్మరణ, సంకీర్తనతో మోక్షప్రదం

### - త్రైమాసిక మెట్లోత్సవంలో వక్తలు



**తిరుమల,ఫిబ్రవరి 12ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగంలో భగవంతుని నామస్మరణ, సంకీర్తనతోనే మోక్షానికి అవసరమైన జ్ఞానాన్ని ప్రసాదిస్తుందని టిటిడి బోర్డు సభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డి తెలిపారు. కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి అనుగ్రహంతో ఆధ్యాత్మిక క్షేత్రం తిరుపతిలో శ్రీవారి త్రైమాసిక మెట్లోత్సవం నిర్విఘ్నంగా సాగుతుందోని తెలిపారు. మానవులు శ్రద్ధతో, భక్తితో దైవనామం స్మరణచేస్తే జీవనం సుఖమయవుతుందన్నారు. బుధ వారం వేకువజామున త్రైమాసిక మెట్లోత్సవంలో భాగంగా అలిపిరి పాదాలమండపం వద్ద దాససాహిత్యప్రాజెక్టు ఆధ్వర్యంలో 3,500మంది భజనమండళ్ల సభ్యులతో కలసి తిరుమలకు భజనలు చేసుకుంటూ కాలినడకన చేరుకున్నారు. టిటిడి దాససాహిత్యప్రాజెక్టు ప్రత్యేక అధికారి పిఆర్ ఆనందతీర్థాచార్య, సభ్యులు పాల్గొన్నారు.

## మాఘపౌర్ణమి - వైభవంగా రామకృష్ణతీర్థ ముక్కోటి పూజలు



**తిరుమల,ఫిబ్రవరి 12ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలంకొండల్లోని తిరుమలగిరుల్లో రామకృష్ణతీర్థముక్కోటి వేడుకలు బుధవారం మాఘమాసం పౌర్ణమి సందర్భంగా జరిగాయి. తీర్థంలో కొలువై ఉన్న శ్రీరామచంద్రమూర్తి, శ్రీకృష్ణభగవానుల విగ్రహాలకు పాలు, పెరుగు, తేనె,చందనం తదితర సుగంధద్రవ్యాలతో విశేషంగా అభిషేకం చేశారు. ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యం సమర్పించారు. దారిపొడవునా భక్తులకు సకల సౌకర్యాలు, భద్రత,అన్నప్రసాదాలు కల్పించారు. నడకమార్గాలు సౌకర్యవంతంగా తీర్చిదిద్దారు.

## నిండుపున్నమిన గరుడునిపై మలయప్ప

**తిరుమల,ఫిబ్రవరి 12ప్రభాతవార్తప్రతినిధి:** మాఘమాసం బుధవారం రాత్రి నిండపున్నమి వెలుగుల్లో కలియుగ ప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తి మలయప్ప గరుడునిపై అభయమిచ్చాడు. ప్రతినెలా పౌర్ణమిన ఈ తిరుమలలో గరుడసేవ జరుగుతుంది. బుదవారం రాత్రి 7గంటలకు అమూల్యమైన ఆభరణాలు ధరించిన మలయప్పస్వామివారు ఆలయ మాఢవీధుల్లో భక్తులకు కటాక్షించారు. 108 వైష్ణవదివ్యదేశాలలో గరుడసేవకు విశిష్టత ఉంది. ఆలయ అధికారులు, భక్తులు గోవిందనామస్మరణలతో కర్పూరహారతులిచ్చారు. తిరు మలలో మాఘమాసంతో భక్తుల రద్దీ పెరిగింది. సాయంత్రానికి వైకుంఠమ్‌లో కంపార్టుమెంట్లునిండిపోయి దర్శనానికి 15గంటలు సమయం కేటాయించారు.



## సద్యోముక్తితో భక్తులు పునీతం: శివరాత్రికి శ్రీకారం

## త్రిశూల స్నానంతో స్వర్ణముఖి కళ కళ



త్రిశూలాన్ని స్వర్ణముఖి నదిలో నిర్వహిస్తున్న దృశ్యం

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 12 ప్రభాతతవార్త** శ్రీకాళహస్తీశ్వ రాల యం లో నిర్వ హించే ఉత్స వాల్లో మాఘమాస పౌర్ణమి సందర్భంగా సద్యో ముక్తి వ్రతం ఆచ రించ టం ఆనవా యితి. ఈ ఏడాది ఆలయంలో నిర్వ హించే మహ శివరాత్రి బ్రహ్మో త్సవాల సందడి చోటు చేసుకుంది. బుధవారం త్రిశూల స్నానంతో ఈ హడావిడి చోటు చేసుకుంది. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు ముందు మాఘ పౌర్ణమి సందర్భంగా నిర్వహించే ఉత్సవాన్ని సద్యోముక్తి వ్రతం అని, ఏటి ఉత్సవం,చక్రస్నానం అని చెబుతారు. ఈ సందర్భంగా త్రిశూలాన్ని స్నానమాచరిస్తారు కాబట్టి త్రిశూల స్నానం అని ప్రఖ్యాతి చెందింది. ఈ ఉత్సవం ఈ ఏడాది ఆలయ సంప్రదాయాలు, ఆచారాల మేరకు ఆలయార్చకులు, స్థానిక బ్రహ్మణ పెద్దలు నిర్వహించారు. ఆలయంలో ఓ వైపు శివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు హడావిడి మరో వైపు ఉత్సవాల సంబరాలు చోటు చేసుకున్నాయి. సద్యోముక్తి ఉత్సవం సందర్భంగా స్వర్ణముఖి నది నిండిపోయింది. అయితే గతంతో పొల్చుకుంటే ఈ ఏడాది ఇట టి. బాపిరెడ్డి స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి ఆదేశాలతో ఏర్పాట్లు అద్భుతంగా చేపట్టారు. ప్రతి ఏడాది స్నానానికి భక్తులు, మహిళా భక్తులు తోసులాట తొక్కిసలాట చోటు చేసుకునేది అయితే ఈ సారి అలాంటి సమస్య లేకుండా ప్రత్యేకంగా చలము ఏర్పాటు చేసారు. అధికారులు ఎలాంటి విమర్శలు ఆరోపణలు చోటు చేసుకోకుండా ముందు జాగ్రత్తలు తీసుకున్నారు. ఆలయంలో రెండు కాలాలకు సంబంధించి దేవస్థానమే అభిషేకాలు నిర్వహించారు. ఉత్సవర్ల విగ్రహాలైన సోమా స్కంద మూర్తి, జ్ఞాన ప్రసూ నాం బదేవి, వళ్ళి సుబ్ర మణ్యం స్వామి, వినాయ కుడు, భక్తకన్నప్ప, చండీ కేశ్వరుల విగ్రహాల్ని అలంకార మం డపంలో అలం కార గురుకుల్ రాజేష్ చక్కగా ముస్తాబు చేసి బోయిలు మోసుకొస్తుండగా శాసనసభ్యుని సతీమణి బొజ్జల రిషితారెడ్డి, ఇట డి. బాపిరెడ్డి ఆల యాధి కారు లు, సిబ్బంది మేళ తాళాలు మంగళ వాయి ద్యాలతో సన్నిధివీధి గుండా జలవినాయకుని ఆలయం నుంచి సువర్ణముఖి నదిలోకి తీసుకొచ్చారు.

ఆలయ ప్రధానార్చకులు డాక్టర్ స్వామినాధన్ గురుకుల్ సంకల్పంతో పంచమూర్తులకు పూజలు అభిషేకాలు,

హోమాలు ప్రారంభించారు. ఆలయ వేద పండితులు సద్యోముక్తి ఉత్సవానికి సంబంధించి స్థలపురాణంలోని కథను చదివి భక్తులకు వినిపించి పరవశింపజేశారు. తరువాత త్రిశూలాన్ని నదీ స్నానానికి తీసుకెళ్ళారు, త్రిశూలాన్ని వెంట వేదపండితులు మంత్రాల్ని ఘోషిస్తూ నదిలో స్నానమాచరింపజేశారు.

## విజయవాడ సితార సెంటర్‌లో భారీ అగ్నిప్రమాదం



**విజయవాడ,ఫిబ్రవరి12,ప్రభాతవార్తప్రతినిధివిజ**యవాడ సితార సెంటర్‌లో బుధవారం మధ్యాహ్నం భారీ అగ్నిప్రమాదం జరిగింది. సితార సెంటర్ వద్ద కశ్మీర్ జలకన్య ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసారు. ఎగ్జిబిషన్‌లో బుధవారం మధ్యాహ్నం అగ్ని ప్రమాదం జరిగింది. భారీగా మంటలు ఎగసి పడ్డాయి. దీంతో ఆ చుట్టుపక్కల ప్రాంతాలలో నివశిస్తున్న ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. అగ్ని ప్రమాదం గురించి సమాచారం అందుకున్న వెంటనే అగ్ని మాపక సిబ్బంది మూడు ఫైరింజన్లతో ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఫైరింజన్ల సాయంతో మంటలను అదుపులోకి తీసుకు వచ్చారు. మంటలు ఎగసిపడటానికి షార్ట్ సర్క్యూట్ కారణమని కొంతమంది, సిలిండర్ పేలుడు కారణమని మరికొంతమంది భావిస్తున్నారు.

## కేంద్రమంత్రి నితిన్‌గడ్కరీని కలిసిన ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్‌ఇఆర్



కేంద్రమంత్రి నితిన్‌గడ్కరీని కలిసిన ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్‌ఇఆర్

**రణస్థలం (శ్రీకాకుళం జిల్లా), ఫిబ్రవరి 12ప్రభాత వార్త** బీజేపీ రాష్ట్ర అధ్యక్షు రాలు, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరితో కలిసి ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు బుధవారం కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖమంత్రి నితిన్‌గడ్కరీని డిల్లీలో కలిశారు. ఎచ్చెర్ల నియోజకవర్గంలో అవసరమైన రహదార్లు, బ్రిడ్జీల నిర్మాణానికి నిధులు కేటాయించి నియోజకవర్గం అభివృద్ధికి సహకరించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎన్‌ఇఆర్ కేంద్రమంత్రిని కోరారు. నియోజకవర్గం అభివృద్ధికి సహకారం అందిస్తానని ఎమ్మెల్యేకు మంత్రి హామీ ఇచ్చారు. అనంతరం అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిచిన ఎన్‌ఇఆర్‌ను ఆయన అభినందిస్తూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించి పార్టీకి, ప్రభుత్వానికి మంచి పేరును తీసుకురావాలని ఎమ్మెల్యే ఎన్‌ఇఆర్‌కు కేంద్రమంత్రి సూచించారు.

## ఉత్సవాల విజయమే లక్ష్యంగా ఢిల్లీలో ఆహ్వానాలు

### కేంద్ర మంత్రుల సహకారంతో అతిధుల అపాయింట్‌మెంట్లు



పార్లమెంట్ స్పీకర్ ఓం ప్రకాష్ బిర్లాను ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 12 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరుని ఉత్సవాల నిర్వహణలో శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి కీలకంగా మారారు. గత నెల రోజులుగా ఆయన మహ శివరాత్రి బ్రహ్మోత్స వాల నిర్వహణలో ఎంతో అప్ర మత్తంగా వ్యవహరిస్తున్నారు. పరిపాలనలోనే కాదు ధార్మిక చింతనలోనూ ఆయన రూటే సపరేటు. ఏదైనా కొత్తదనం కోరుకుంటూ ఆకట్టుకునే రీతిలో చర్యలు తీస ుకుంటున్నారు. ఏ కార్యక్రమం చేపట్టినా జనం నుంచి స్పందన రావాలని ఆశ పడతారు. శివరాత్రికి సంబంధించి ఆయన అధికారులు,అర్చకులు,సిబ్బంది, వివిధ శాఖల అధికారులతో పలుమార్లు సమావేశాలు నిర్వహించారు. సమన్వయంతో పని చేయని అధికారులకు సూచించారు. అంతేకాక ఎక్కడ విమర్శలు, ఆరోపణలు తలెత్తకుండా ముందుజాగ్రత్త చర్యలు తీసుకుంటున్నారు. గత శివరాత్రి నిర్వహణ అనుభవంతో ఈ సారి ముందుజాగ్రత్త చర్యలు తీసుకుంటున్నారు. ఆయనే రోజులో ఏదో ఒక సమయంలో అధికారులతో, ఆలయానికి సంబంధించిన పూర్తి సమాచారం తెలిసిన సిబ్బందితో చర్చిస్తున్నారు. ఏ రోజు కా రోజు ఉత్సవాలకు సంబంధించిన ఏర్పాట్లును సమీక్షించుకుంటున్నారు. అతిధులకు స్వాగతం చెప్పటానికి పరుగులు తీస్తున్నారు. ఇక 13రోజుల పాటు జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల నిర్వహణ విజయవంతం కోసం పరి తపిస్తున్నారు. శ్రీకాళహస్తిలో నిర్వహించే ఉత్సవాల్లో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు కీలకం. గంగా హరతులతో ఆకట్టుకున్నారు. అదే స్పూర్తితో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో తనదైన మార్కు ప్రదర్శించారు. ఓ వైపు సామాన్యభక్తులు మరో వైపు విఐపిలకు సుదర్శనం కల్పించటంలో కీలకంగా మారారు. వచ్చిన భక్తుల్ని ఆకట్టుకునే రీతిలో ప్రణాళికలు రూపొందించుకుంటున్నారు.

## రైల్వే బడ్జెట్ కోసం ఎదురు చూస్తున్న ఆశావహులు



**గుంతకల్లు రైల్వే,ఫిబ్రవరి 12,ప్రభాతవార్త** భారతీయ రైల్వేలో ఏటా ఆర్థిక సంవత్సరం బడ్జెట్‌లో కేటాయించే నిధుల వివరాలకు సంబంధించిన బడ్జెట్ రైలు బండి (పింక్ బుక్‌ను)రాక కోసం ఆశావాహులు,రైల్వే యంత్రాంగం ఆతృతగా ఎదురు చూస్తోంది. ఈ ఏడాది పింక్ బుక్ ఇప్పటివరకు విడుదల చేయకపోవడంపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ఏప్రిల్ నుండి అమలులోకి రానున్న 2025-26ఆర్థి ఆర్థిక సంవత్సరంలో ఆయా రైల్వే జోన్‌లు,ఉత్పత్తి కార్మాగారాలకు,నూతన రైలు మార్గాలు,నూతన రైలు మార్గాల సర్వేలు,డబ్లింగ్,విద్యుదీకరణ రైలు మార్గాల పునర్నిర్మాణం,ట్రాఫిక్ సదుపాయాల కల్పన,ప్రయాణికుల,సిబ్బంది విభాగాలకు సంబంధించిన మౌలిక సదుపాయాల కల్పన ఇతరాత్ర ప్రాజెక్టులకు కేటాయించిన నిధుల మంజూరుకు సంబంధించిన సమగ్ర వివరాలు గల పింక్ బుక్‌ను రైల్వే మంత్రిత్వ శాఖ ప్రస్తుతం కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి(గతంలో రైల్వే మంత్రి)బడ్జెట్ ప్రవేశపెట్టిన కొద్దిరోజుల్లోనే విడుదల చేసేది. కానీ ఈ ఏడాది ఫిబ్రవరి 1న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రవేశపెట్టి 12రోజులు అయినా ఇంతవరకు పింక్ బుక్ ఊసే లేకపోవడం అందర్నీ ఆశ్చర్యపరుస్తోంది. ఈ విషయమై రైల్వే బోర్డు అధికార వర్గాలతో ప్రస్తావించగా ఈ ఆర్థిక సంవత్సరంలో విశాఖ కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్‌తో పాటు,రాయగడ రైల్వే డివిజన్‌లు ఏర్పాటు కానున్న నేపథ్యంలో వాటికి సంబంధించిన కేటాయింపుల వివరాలను,పాలనాపరమైన ఇతరాత్ర అంశాల కారణంగా పింక్ బుక్ రూపొందించడంలో రైల్వే బోర్డు యాజమాన్యం సంస్కరణల విభాగం అధికారులు నిమగ్నమై ఉన్నందున కొంతవరకు ఆలస్యం అవుతుందని,ఏమైనా ఏప్రిల్ నాటికి పింక్ బుక్‌ను విడుదల చేయనున్నట్లు తెలిపారు.


**నివాస్ హౌసింగ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్**

NIWAS HOUSING FINANCE

(పూర్వపు) ఇండోస్టార్ హోమ్స్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌గా తెలిసినది, NHFPLగా ఇటుపై రిఫర్ చేయబడును)
నమోదిత కార్యాలయం : యూనిట్ నం.305, 3వ అంతస్తు, వింగ్ 2/E, కార్పొరేట్ ఎవెన్యూ అంధేరి ఘట్‌కోపర్ లింక్ రోడ్, చాకల, అంధేరీ (ఈస్ట్), ముంబై-400093
ఇ-మెయిల్ :- connect@niwashfc.com CIN Number:- U65990MH2016PTC271587 సంప్రదించవలసిన నం:- శ్రీ దేవేంద్రబాబు-9700003700 , కాగిత కిషోర్- 9966111777

[ అనుబంధం-IV-A] స్థిరాస్తుల యొక్క అమ్మకానికి విక్రయ ప్రకటన [8(6) నిబంధనకు ఏర్పాటు చూడండి]

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం 2002 సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క నిబంధన 8(6)కు ఏర్పాటుతో చదువబడే దాని క్రింద స్థిరాస్తుల యొక్క అమ్మకానికి ఇ-వేలం విక్రయ ప్రకటన.
సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం 2002 క్రింద NHFPL అధీకృత అధికారిచే ఋణగ్రహీత(లు) నుండి ఋణబకాయి మొత్తం వసూలు కొరకు ఇక్కడ క్రింద పేర్కొనబడిన సెక్యూర్డ్ ఆస్తిని స్వాధీనంలోకి తీసుకొనుట విషయమై సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు)కు ఇందుమూలముగా ప్రకటన జారీచేయడమైనది. దిగువ సంతకందారునిచే క్రింద ఇక్కడ వివరించబడిన విధంగా స్థిరాస్తి కొనుగోలు నిమిత్తం మా సేల్స్ & మార్కెటింగ్ మరియు ఇ-వేలం సర్వీస్ భాగస్వామి M/s ఇన్వెంటన్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (INVENTON) అనగా https://auctions.inventon.in యొక్క వెబ్ పోర్టల్ పైన ఆన్‌లైన్ దాఖలుకు ఆఫర్‌లు కోరబడుతున్నవి.
సెక్యూర్డ్ ఆస్తులు తిరిగి పొందడానికి సమయ లభ్యతకు సంబంధించి చట్టం యొక్క 13 సెక్షన్ యొక్క ఉప-సెక్షన్ (8) యొక్క ఏర్పాటు విషయం ఋణగ్రహీత దృష్టికి తీసుకురావడమైనది. 'ఏది ఎక్కడ ఉన్నదీ అక్కడ అలా', ప్రాతిపదికన 'ఏది ఎలా ఉన్నవీ అలా ప్రతిపాదికన అక్కడ ఉన్నది అలా' ప్రాతిపదికన, సహాయంపై ఆధారపడకుండా ప్రాతిపదికన సదరు ఆస్తి భౌతికంగా స్వాధీనం చేసుకోబడింది. దాని వివరాలు ఇక్కడ క్రింద పేర్కొనబడిన విధంగా.

| ఋణగ్రహీత(లు) వివరాలు | డిమాండ్ నోటీసు 13(2) యొక్క మొత్తం మరియు తేదీ | రిజర్వ్ ధర బయానా బిడ్ పెంపు మొత్తం | ఇ-వేలం యొక్క తేదీ మరియు సమయం |
|---|---|---|---|
| LNGUNOHL-03210016273 బ్రాంచ్ : గుంటూరు-అరుండల్‌పేట ఋణగ్రహీత: లక్ష్మి కొనంకి సహ-ఋణగ్రహీత(లు): ఏడుకొండలు కొనంకి | 14/06/2024 రూ.8,07,258/-(రూపాయలు ఎనిమిది లక్షల ఏడు వేల రెండు వందల యాభై ఎనిమిది మాత్రమే) 13/06/2024 నాటికి తిరిగి చెల్లింపు వరకు ఆపై తదుపరి వడ్డీ మరియు ఛార్జీలతో సహా | రూ.7,20,000/- రూ.72,000/- రూ.10,000/- | 04/03/2025 సమయం : ఉ.10.30గం. నుండి మ.12.30గం.కు 5 నిమిషాల యొక్క అపరిమిత పొడిగింపుతో |

ఆస్తి కలిగి వున్నది : గుంటూరు జిల్లా, భయ్యవరం గ్రామం, బయ్యవరం గ్రామ పంచాయత్, క్రోసూరు మండలం, వద్ద వున్న RCC ఇల్లుతో 108.9 చ.గజాలు. M యొక్క స్థలం యొక్క విస్తీర్ణం, ఇం.నం.2-72/ఏ కలిగి వున్న, ఇం.నం.43-1ఎ ఆస్తి యొక్క మొత్తం అదంతా. నాలుగు సరిహద్దులు:- ఉత్తరం : గల్లీ బజార్, 70 లింక్‌లు, దక్షిణం : చెన్నవరపు రామయ్య యొక్క ఇల్లు 70 లింక్‌లు, తూర్పు: శివాలయానికి 6 అడుగుల వెడల్పు దారి మార్గం, 33 లింక్‌లు, పడమర : గల్లీ బజార్, 31 లింక్‌లు.

ఇ-వేలం యొక్క నియమాలు మరియు నిబంధనలు :
1. విక్రయం యొక్క సవివరమైన నియమాలు మరియు నిబంధనలకు దయచేసి www.niwashfc.com పై ఏర్పాటు చేయబడిన లింక్‌కు రిఫర్ చేయండి మరియు మా సేల్స్ & మార్కెటింగ్ మరియు ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్, https://auctions.inventon.in NHFPL యొక్క వెబ్‌సైట్‌కు.
2. మా పోర్టల్‌పై https://www.niwashfc.com/Auction-Notices లింక్ క్రింద అవన్నీ ప్రచురింపబడినవి.
3. కాబోయే బిడ్డర్‌లు ఇ-వేలానికి సంబంధించి ఏ విచారణకైనా, ఆస్తి యొక్క సమాచారం & తనిఖీకి, సపోర్ట్, విధానం మరియు ఆన్‌లైన్ శిక్షణకు మా సేల్స్ & మార్కెటింగ్ విభాగం మరియు ఇ-వేలం సర్వీస్ భాగస్వామి యొక్క క్లైంట్ సర్వీస్ డెలివరీ (CSD) విభాగాన్ని సంప్రదించవచ్చును. M/s. InventON సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ టెలి.నం. +91 9833478748/9029086321 మరియు ఇ-మెయిల్ ID: care@inventon.net లేదా manoj.das@inventon.net లేదా NHFPL, యొక్క అధీకృత అధికారి శ్రీ దేవేంద్రబాబు- 9700003700/కాగిత కిషోర్-9966111777 ద్వారా.
* గమనిక :- NHFPL విక్రయ ప్రకటనను ఋణగ్రహీత(లు) అందరికీ స్పీడ్/రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా జారీ చేస్తున్నారని దయచేసి గమనించ కోరుతున్నాము. ఎవరైనా పార్టీలకు అవి అందని పక్షంలో ఈ విక్రయ ప్రకటన యొక్క ప్రచురణ సర్వీస్ యొక్క పద్ధతికి ప్రత్యామ్నాయంగా పరిగణించబడుతుందని ఇందుమూలముగా ప్రకటించడమైనది.
ప్రదేశం : గుంటూరు, ఆంధ్రప్రదేశ్ సం/- అధీకృత అధికారి
తేదీ : 13.02.2025 నివాస్ హౌసింగ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ తరపున



pnb Housing Finance Limited Ghar Ki Baat

**అనుబంధం-IV-A - స్థిరాస్తి/లు యొక్క ఇ-వేలం బహిరంగ విక్రయ ప్రకటన**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 యందు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క నిబంధన 8(6)కు ఏర్పాటుతో చదువబడే దాని క్రింద స్థిరాస్తుల యొక్క విక్రయం కొరకు ఇ-వేలం-విక్రయ ప్రకటన
నమోదిత కార్యాలయం: 9వ అంతస్తు, అంతరిక్ష్ భవన్, 22 కస్తూర్బా గాంధీ మార్గ్, న్యూఢిల్లీ-110001. ఫోన్: 011-23357171, 23357172, 23705414, వెబ్: www.pnbhousing.com
బ్రాంచి కార్యాలయం: GB ప్రైమ్ 31-4-363, 1వ అంతస్తు, అరండల్‌పేట్, 4వ లేన్, గుంటూరు-522002

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి ప్రత్యేకించి కాలమ్ నెం.A మరియు పేర్కొనబడిన రుణగ్రహీత(లు) మరియు హామీదారు/లు)లకు నోటీసు జారీ చేయునది ఏమనగా సెక్యూరిటీ క్రెడిటార్ వద్ద తనఖా పెట్టబడిన/ఛార్జ్ చేయబడిన కాలమ్ నెం.D మరియు తెలుపబడిన స్థిరాస్తు(ల)ను (కాలమ్ నెం.C యందు పేర్కొనబడిన) వానిని M/s. PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్/సెక్యూర్డ్ క్రెడిటార్, నిర్మాణాత్మకంగా/భౌతికంగా స్వాధీనం చేసికొని ఉన్నారు. మరియు క్రింద పేర్కొన్న వివరాల ప్రకారం "ఏది ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా ఏది ఎలా ఉన్నవి అక్కడ ఏది ఉందో అది అలా" ప్రాతిపదిక అమ్మివేయబడుతుంది. సెక్యూరిటీ ఇంట్రెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యందు ఇట్టి తేదీ నాటికి సవరింపబడిన విధంగా గల రూల్ 8(6) మరియు 9 ప్రకారంగా కాలమ్ నెం.A యందు తెలిపిన విధంగా కేసును బట్టి రుణగ్రహీతలు/తనఖాదారులు (మృతి చెంది ఉన్నట్లయితే) వారి యొక్క రుణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/చట్టబద్ధవారసులు, చట్టబద్ధ ప్రతినిధులు (తెలిసినవారు లేదా తెలియనివారు), ఎగ్జిక్యూటర్లు, పాలనాధికారులు, సక్సెసర్లు, అసైనీలకు నోటీసులు ఇవ్వబడుచున్నవి. మరిన్ని సవివరమైన నియమ నిబంధనల కోసం (వేలానికి సంబంధించిన) M/s. PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ యందు ఇవ్వబడిన లింకును, సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క వెబ్‌సైట్‌ను అనగా www.pnbhousing.com చూడవచ్చును.

| రుణం నెం./రుణగ్రహీత పేరు/ సహ-రుణగ్రహీత/హామీదారు/ చట్టబద్ధ వారసులు (A) | డిమాండ్ మొత్తం & తేది (B) | స్వాధీనతా యొక్క స్వభావం (C) | తనఖాపెట్టబడిన ఆస్తుల వివరణ (D) | రిజర్వు వెల (RP) (E) | బయానా (RP యొక్క 10%)(F) | బిడ్ సమర్పణకు చివరి తేదీ (G) | బిడ్ ఇంక్రిమెంట్ రేట్ (H) | ఇన్‌స్పెక్షన్ తేదీ మరియు సమయం (I) | వేలం తేదీ మరియు సమయం (J) | తెలిసిన అభ్యంతరాలు/ కోర్టుకేసులు ఉన్నట్లయితే (K) |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| HOU/GNTR/0319/ 660296 కొచ్చర్ల అనిల్ కుమార్ / కొచ్చర్ల దయా మణి B.O: గుంటూరు | రూ. 36,20,750.21 & 10.07.2023 | సింబాలిక్ | ఆస్తి వివరాలు: ఆంధ్రప్రదేశ్, ఇండియా-522007, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్, గుంటూరు జిల్లా, కొరిటిపాడు SRO, కొరిటిపాడు గ్రామం, (కామన్ ఏరియా మరియు కార్‌పార్కింగ్ ఏరియా కలుపుకొని ప్లింత్ ఏరియా 1100 చ.అ) శివం (గ్రీన్ వ్యాలీ), 3వ అంతస్తు (షెడ్యూల్ 'B' ఆస్తి) ఫ్లాట్ నం.401 మరియు స్థలం యొక్క అనిర్దేశిత వాటా మరియు అవిభాజ్యం యొక్క 48.28 చ.గజాలు (షెడ్యూల్ 'A' ఆస్తి) సర్వే నెం.303/A2. 'A' షెడ్యూల్ సరిహద్దులు: తూర్పు: 30' వెడల్పు రోడ్, దక్షిణం: ఇతరులకు చెందిన ఆస్తి, పడమర: 30' వెడల్పు రోడ్, ఉత్తరం: దోగిపర్తి మీరా సాహెబ్ వగైరాలకు చెందిన స్థలం. 'B' షెడ్యూల్ సరిహద్దులు: తూర్పు: బహిరంగం, దక్షిణం: బహిరంగం, పడమర: బహిరంగం, ఉత్తరం: కామన్ కారిడార్. | రూ. 24,06,000 | రూ. 2,40,600 | 27.02.2025 | రూ. 10,000 | 20.02.2025 ఉ.11.00 గం. నుండి సా.5.00 గం. | 28.02.2025 మ.02.00 గం. నుండి మ.3.00 గం. | *నిల్ / తెలియవు |

* దీనికి తదుపరి వడ్డీ, @ 18% P.A. వర్తించే తగు వ్యయములు, ఇన్సిడెంటల్ ఖర్చులు, ధర, ఛార్జీలు మొ॥నవి చెల్లింపు తేదీ వరకు మరియు/లేదా రియలైజేషన్ వరకు అయినవి. **PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి యొక్క ఎరుక మరియు సమాచారం మేరకు పైన తెలుపబడిన స్థిరాస్తి పై కాలమ్ నెం.K యందు తెలుపబడినవి తప్పించి మరెటువంటి ఇతర అభ్యంతరములు/క్లెయిమ్‌లు గానీ లేవు. తదుపరి అట్టి అభ్యంతరములు ఉన్నచో, అట్టి వానిని సఫలీకృతుడైన కొనుగోలుదారు/బిడ్డరు చెల్లించవలసి ఉంటుంది. ఆసక్తి గల కొనుగోలుదారు/బిడ్డర్లు తెలుపబడిన విధంగా ఏవైనా అభ్యంతరములు ఉన్నచో అట్టి వాని నిజాలను తామే స్వయంగా తెలుసుకోవలసి ఉంటుంది.
1) పైన తెలుపబడిన స్థిరాస్తులు/సెక్యూర్డ్ ఆస్తులపై ఈ తేదీ వరకు PNBHFL/PNBHFL యొక్క అధీకృత అధికారి సదరు ఆస్తి విక్రయించేందుకు, కేటాయించేందుకు, మరియు/లేదా అమ్మివేయుటకు ఎటువంటి ఆటంకపరిచే ఆర్డరుగానీ, మరియు కోర్టువారి ఇంజక్షన్ గానీ లేదు. 2) కాలమ్ నెం.కెలో తెలిపిన విధంగా ఆసక్తి గల కొనుగోలుదారు/బిడ్డరు మరియు ఆసక్తిగల పార్టీలు స్వతంత్రంగా ఏవేని అభ్యర్థనలు వగైరాలు ఉన్నచో వానిని సర్వేక్షించుకొనగలరు. కానీ టైటిల్ యొక్క డాక్యుమెంట్‌ల పరిమితిలో కాదు ఇందుకు సంబంధించిన టైటిల్ PNBHFL కార్యాలయం యందు బిడ్డింగ్‌లో పాల్గొనే ముందు టెండరు/బిడ్ దరఖాస్తునకు ముందు లేదా ఆఫర్లు ఇచ్చేముందు అన్ని విధాలుగా పరిశీలించి సంతృప్తి చెందేందుకుగాను లభ్యంగా గలదు. బిడ్డర్లు బిడ్ ఫారముతోపాటుగా ఈ వేలానికి సంబంధించిన అన్ని నియమ నిబంధనలపై సంతకం చేయవలసి ఉంటుంది. 3) సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యందలి రూల్ 9(3) నిబంధనలను అనుసరించి, బిడ్డర్లు/కొనుగోలుదారు అమ్మకపు మొత్తం (బయానా ధరావత్తును ఒకవేళ డిపాజిట్ చేసినట్లయితే దానితోసహా) అమ్మకపు విలువలో 25% మొత్తాన్ని చట్టబద్ధంగా జమ చేయవలసి ఉంటుంది. అట్టి దానిని అదే రోజున లేదా తదుపరి పని దినాన జమ చేయవలెను. సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నిబంధన 9(2) ప్రకారం సెక్యూర్డ్ క్రెడిటార్ ద్వారా నిర్ణయించిన విధంగా అమ్మకపు విలువలో 25% మొత్తాన్ని జమచేసిన మీదట మాత్రమే సేల్ బిడ్డరు(లు) యొక్క పేరిట నిర్ధారించబడుతుంది. విక్రయ పరిగణన మొత్తం యొక్క మిగతా 75% మొత్తం కొనుగోలుదారునిచే విక్రయ నిర్ధారణ పత్రం యొక్క ఎక్నాలెడ్జ్‌మెంట్ తేదీ నుండి 15 రోజులలోగా జమ చేయవలసి ఉంటుంది. విఫలమైతే ఆస్తి/సెక్యూర్డ్ చేయబడిన ఆస్తి సర్ఫాసీ చట్టం యొక్క ఏర్పాట్లు ప్రకారం పునర్ విక్రయించబడుతుంది. 4) ఇట్టి ఇ-వేలం ద్వారా అమ్మకం విషయంలో తన కార్పొరేట్ కార్యాలయం ప్లాట్ నం.68, 3వ అంతస్తు, సెక్టార్-44, గుర్‌గావ్, హర్యానా 122003 యందు గల M/s. C1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ అధీకృత అధికారికి సహాయం చేస్తోంది. వెబ్‌సైట్ www.bankeauction.com ఆస్తి యొక్క పరిశీలనకు సంబంధించి ఎటువంటి సహాయం కోసమైనా లేదా బిడ్ డాక్యుమెంట్లను పొందేందుకైనా మరియు ఏదేని ఇతర సందేహ నివృత్తి లేదా రిజిస్ట్రేషన్ కొరకైనా, PNBHFL యొక్క అధీకృత అధికారి అయిన Mr. మాధవ్ / పల్లూర్ ఉదయ్ భాస్కర్ / విజయ్ సుంద్రియాల్, మొబైల్ నంబర్: 9948562888/9703801419/7428193765, ఇ-మెయిల్: auction@pnbhousing.com లేదా www.pnbhousing.com సంప్రదించగలరు.
ప్రదేశము: గుంటూరు, తేదీ: 12.02.2025 సం/- అధీకృత అధికారి, PNB హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

వార్త

యువకులుగా ఉన్నప్పుడు తప్పులు చేయడం,
పెద్దవారయ్యాక జీవనపోరాటం, వృద్ధాప్యంలో విచారం,
ఇదే సాధారణంగా అందరి జీవితం.

-డిస్రాలీ

# అవినీతి వలయంలోనే?

భారతీయుల్లో అవినీతి పాలు ఏమాత్రం తగ్గలేదని గతంకన్నా మిన్నగా ఒక అడుగుముందు కేసామని, అవినీతిలో మన వాళ్ళు ఒక ఆకు ఎక్కువే చదివారని పలుసర్వేలు బహిర్గతపరుస్తుంటే ఏంచేయాలో తెలియని పరిస్థితిలో పాలకులు తలలు పట్టుకుని కూర్చోవడం వేరే పరిస్థితి లేదు. అవినీతిఅంటే ఇప్పటికిప్పుడు వచ్చిన తమాషాకాదు భారతదేశం అవినీతిలో కూరుకుపోయి చాలాకాలం అయింది. అయితే ఎన్నో స్థానంలో ఉన్నామనేది ఇప్పుడు కరప్షన్ ఇండెక్స్‌లో ట్రాన్స్పరెన్సీ ఇంటర్నేషనల్ చేసిన నివేదికలు తేటతెల్లం చేస్తున్నాయి. కన్యాశుల్కంలో గిరీశం పాత్ర చెప్పినట్లు మనవాళ్లు ఒట్టి వెధవాయిలోయ్! అని అనుకుని సరి పెట్టుకునేందుకు అసలే లేదు. ఎందుకంటే దేశ విదేశాల్లో కూడా మనం అవినీతికిపాల్పడగలం, అక్కడ వారిని అవినీతిలో ముంచేయగలం, అక్కడ వారికి లంచాలు అలవాటు చేయగలం, ప్రలోభ పెట్టగలం అని ఎన్నో సందర్భాల్లో రుజువు అయింది. మొన్నటికి మొన్న ఒక భారతీయ సంపన్నుడు తనస్వలాభం కోసం అమెరికా అధికారులని ప్రలోభ పెట్టారని, పెట్టాలని చూసిన విషయాలు మనం విన్నాం. ఆయన మీద కేసుల గురించి తెలుసుకున్నాం. ఆనక అక్కడి ప్రభుత్వం ఏకంగా ఆ సంపన్న భారతీయుని కోసం యాభైఏళ్ల నాటి విదేశీ లంచాల చట్టాన్నే చుట్టపెట్టేసింది. అసలు విషయానికొస్తే 20 ఏళ్లలో రెండు మిలియన్ డాలర్ల లాభాన్ని పొందేలా అధిక ధరకు సౌర విద్యుత్ కొనుగోలు చేసేలా ఆంధ్రప్రదేశ్, ఒడిశా రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన ఉన్నతస్థాయి వర్గాలకు లంచాలు ఇచ్చినట్లు ఆయనపై కేసు నమోదు చేసిన విషయం విదితమే. ఆ మొత్తం రూ.2029 కోట్ల మేరకు లెక్క కట్టారు. ఈ అవినీతి పురాణం గూర్చి చెప్పాలంటే ఇందుగలదందు లేదని సందేహము లేదన్న రీతిలో నూటికి నూరుపాళ్లు అవినీతి మహమ్మారివ్యాపించేసింది. గత ఏడాది దాదాపు 180 దేశాలకు సంబంధించిన అవినీతి సూచిలో (కరప్షన్ పర్సెప్షన్స్ ఇండెక్స్)లోభారత్ 96వ స్థానంలో నిలిచిందని ట్రాన్స్పరెన్సీ ఇంటర్నేషనల్ విడుదల చేసిన నివేదిక పేర్కొంది. భారతదేశంలో అవినీతి ఏటా పెరుగుతుందన్నది గత ఐదేళ్ల సూచీలు పరిశీలిస్తే తెలుస్తుంది. ఈ సర్వేలో పాయింట్లు వేరు సూచీలో వేరు. తక్కువ పాయింట్‌లు సాధించిన దేశాల్లో ఎక్కువ అవినీతి ఉన్నట్లు లెక్క. నిపుణులు, వ్యాపారవేత్తల దృష్టిలో ఆయా దేశాల్లో అవినీతి ఏస్థాయిలో ఉందన్న అంచనాల ప్రాతిపదికన ఈ సూచీ రూపొందించినట్లు వారు వివరించారు. సున్నా నుంచి 100 వరకూ స్కోరు ఉండే ఈ సూచీలో సున్నాస్కోరు కలిగిన దేశం పూర్తి అవినీతిమయమైన దేశాన్ని 'జీరో' గా, 100 స్కోరు పొందిన దేశం అవినీతి రహితమైనది గా గుర్తిస్తారు. ఈ మధ్యలో కొట్టుమిట్టాడుతూ, 2020, 21,22 సంవత్సరాల్లో వరుసగా 40 స్కోరు నిలబెట్టు కుంటూ వచ్చిన భారత్, 2023లో 39 స్కోర్ సాధించి 93ర్యాంక్‌కి దిగజారింది. 2024లో 38ర్యాంక్‌సాధించి 96వ స్థానానికి దగ్గరలో ఆగింది. ఇవన్నీ అంటే భారత్‌లో సంవత్సర కాలంలో అవినీతి ఒక మెట్టు పెరిగిందని అర్థం. ఇక ఈ సూచీలో పాకిస్థాన్ 135వ స్థానంలో, శ్రీలంక 121వ స్థానంలో నిలిచాయి. డెన్మార్క్ మొదటి స్థానం దక్కించుకుంది. అంటే ఆ దేశంలో అవినీతి అతి తక్కువ స్థాయిలో ఉందన్న మాట. అవినీతి అంతులేని అగాథం వంటిదని ఏనాడో తేలిపోయింది. మన దేశంలో అవినీతిని అరికట్టేందుకున్న చట్టాలు తక్కువేమీ కాదు. అవినీతి నేరానికి వేసే శిక్ష కూడా కఠినంగా పదేళ్లకు పైమాటే. అవినీతి నిరోధక చట్టం 1988 కింద పెద్ద మొత్తంలో జరిమానాలు కూడా అవకాశం ఉంది. అయినా ఎవరూ భయపడడం లేదు. అవినీతిపరులను శిక్షించదగిన చట్టాలలోని లొసుగులే వారు సంవత్సరాల తరబడి తప్పించుకునేం దుకు అక్కరకొస్తున్నాయి. దేశమంతటా ఇదే పరిస్థితి ఉన్నప్పుడు ఏవిధంగా అవినీతికి అడ్డుకట్ట వేయగలం!?అవినీతికి రాజకీయ కష్మలం అంటుకోవడమూ విశేషంగా చెప్పుకోద గినదే. ఏసీబి,సీబీఐ సోదాల్లో పెద్ద ఎత్తున దొరకుతున్న నోట్ల కట్టలు, వెండి, బంగారాలు, ఖాళీస్థలాల పట్టాలు,ఆస్తుల దస్తావేజులు ఇవన్నీ అవినీతి స్థాయిని చెప్పకనే చెబుతున్నాయి. ఇన్ని ఆస్తులు అక్రమంగా కూడ బెట్టేందుకు ఉన్న దారులన్నీ చట్టాల లోపాలను, ప్రభుత్వపాలనా వైఫల్యాలను బయట పెడుతున్నాయి. అవినీతి రహిత సమాజం కోసం ప్రభుత్వాలిచ్చే నినాదాలు, వాగ్దానాలు శుష్కప్రియాలే! అవినీతికి ఇప్పుడున్న చట్టాలుచాలవంటూ కొత్తగా తెచ్చే సవరణలతో ఊదరగొట్టే ప్రభుత్వాలకు ఆ తర్వాత రోజువారీ వచ్చే సాధక బాధకాలు, బంధు ప్రీతి, ఆశ్రిత పక్షపాతం, రాజకీయ అలసత్వాలు కారణంగా అవినీతిపరులు చట్టాలకు దొరకకుండా రక్షణ పొందుతున్నారని విషయం ఎవరికీ తెలియంది కాదు. రెండు చేతులా ఎడాపెడా సంపాయిస్తే తప్ప తన కుటుంబాన్ని పోషించుకోలేమన్న బలహీనత లంచాల వైపు దృష్టి మరలుస్తుంది. ఉన్న అవకాశాల్ని వినియోగించుకుని రానున్న మూడు తరాలకు అవసరమైన ఆర్థిక వనరులను సంపాదించే యావ మరికొందరిని బల్ల కింద చేయిపెట్టే పరిస్థితులకు ప్రోధి కొలుపుతుంది. ఏదిఏమైనా ఎదుటివారి బలహీనతలను, అవసరాలని ఆసరాగా తీసుకొని మనది కాని రూపాయిని మన సొంతం చేసుకోవాలని ఆశించడం ధర్మం కాదని తెలుసుకున్న రోజున భారతీయులు అవినీతి లేని స్వచ్ఛ మానవులుగా కీర్తించబడతారు. అలాంటప్పుడే అవినీతి రహిత సమాజాన్ని చూడగలుగుతాం.

నేను మాట్లాడుతున్నప్పుడు నా దేశం మాట్లాడుతున్నదనే భావం ధ్వనించేలా మాట్లాడాలి.



స్వామి రామానందతీర్థ

మనం ఎంత నిజాయితీపరులం అయి ఉంటే, ప్రభుత్వం పరిపాలన అంత చక్కగా సాగుతుంది.



జఫర్సన్

# ఎస్సీ వర్గీకరణ ప్రభుత్వాల ఉమ్మడి బాధ్యత

**తెలంగాణలో ఈ ఎస్సీ వర్గీకరణను అసెంబ్లీ ఆమోదించింది. అయినా ఎమ్మార్పీఎస్ ఇంకా తన అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నది. వాస్తవంగా, వర్గీకరణను ప్రకటించే ముందు వర్గీకరణ కోసం ఇన్నేళ్లు పోరాడిన, వర్గీకరణ జరగటంపై ఆందోళన పడుతున్న పక్షాలతో ప్రభుత్వ బాధ్యులు ఒక కమిటీగా సమావేశమై, వర్గీకరణ డ్రాఫ్ట్‌ను వారి ముందు ఉంచి వారి అభిప్రాయాలను కూడా తీసు కుంటే ఆ కొద్ది అసంతృప్తికి కూడా అవకాశం లేకుండా ఉంటుంది. ఇక, ఇప్పుడు వర్గీకరణ జాతీయ స్థాయిలో కూడా జరగాలి. అలాగే ప్రైవేటు రంగంలో కూడా అమలు కావాలి. అందుకు కేంద్రమే తగిన చట్టాలు చేయాలి.**

డా ఎస్. తిరుపతయ్య

ఒక కుల ప్రాతిపదికన తప్ప 'పీడిత కులాలు' అనే ప్రాతిపదికన సర్దుబాటు స్వభావంతో ఆయా కులాలు ఐక్యమవటం అంత సులభం కాదని ఎస్సీ వర్గీకరణ నేర్పుతున్న మరో పాఠం. రాజకీయ నాయకులకు ఓట్ల లెక్కలు తప్ప న్యాయాన్యాయ విచక్షణ లేకపోవడాన్ని ఈ ఉద్యమం తేటతెల్లం చేస్తుంది. శాంతియుత పోరాటాల్లో లక్ష్యసాధన ఆలస్యమైనా, ఒక్కొక్కసారి ఓటమిపాలైనా, ప్రాణ నష్టం అతి తక్కువ అనేది కూడా వర్గీకరణ ఉద్యమం మరోసారి నిర్ధారిస్తున్నది. అదే సమయంలో, ఒక వివాదాన్ని పరిష్కరించుకోవటానికి ఇరుపక్షాల మధ్య ప్రజాతంత్ర చర్చలలేమి, రాజకీయ పార్టీల అవకాశవాదం, కోర్టుల నిర్లక్ష్యపూరిత తీర్పుల పర్యవసానాలేమిటో ఈ సమస్య ప్రస్థానం ఎత్తి చూపుతున్నది. ప్రజాస్వామికంగా సామాజిక, రాజకీయ, న్యాయస్థానాల స్థాయిలో పరిష్కరించాల్సిన ఒక సమస్య అక్కడ పరిష్కారం కానప్పుడు, అది తన పరిష్కారం కోసం చేరగూడని వారి దగ్గరికి కూడా చేరుతుంది. ప్రజల అభివృద్ధి ప్రమాణంగా కాక, సెంటిమెంట్ల ద్వారా మాత్రమే మనుగడ సాగించే ఫాసిజం ఆయాచితంగా కలిసివచ్చే వర్గాలను తనలో సంతోషంగా కలుపుకుంటుందని ఈ ఉద్యమం సంకేతం ఇస్తున్నది. ఎస్సీకులాల వర్గీకరణ ఆకాంక్షకుకనీసం 50 ఏళ్లు ఉంటాయి. ఉమ్మడి తెలుగు రాష్ట్రంలో ప్రధానంగా ఈ రెండు కులాల మధ్య కాలక్రమంలో రాజకీయ, ఆర్థిక, విద్యా, ఉద్యోగ రంగాలలో అవకాశాలను అందుకోవటంలో తేడాలు ప్రస్ఫుటంగా బయటపడ్డాయి. ఎస్సీలు తమ వాటా తమకు కావాలని కోరుతూ, తామే కాదు తమ కంటే ఇంకా వెనుకబాటులో ఇతర ఆశ్రితకులాలు ఉన్నాయని, దీనికి పరిష్కారంగా ఎస్సీ రిజర్వేషన్లలో వర్గీకరణ చేయాలనే డిమాండ్‌తో ఎమ్మార్పీఎస్ ఉద్యమం ప్రారంభించారు. ఆ ఉద్యమ ఫలితంగా 2000 సంవత్సరం నుండి 2004 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టం అమలైంది. అనంతరం ఈవీ చిన్నయ్య కేసులో సుప్రీంకోర్టు ఐదుగురు జడ్జిల ధర్మాసనం, ఆంధ్రప్రదేశ్లో ఎస్సీ వర్గీకరణ కోసం చేసిన చట్టం రాజ్యాంగ విరుద్ధమని కొట్టివేసింది. ఇదే తీర్పు ప్రకారం పంజాబ్‌లో 1975 నుండి ఎస్సీ కేటగిరీలో వర్గీకరణ జరిగి అమలవుతున్న చట్టం కూడా చెల్లకుండా పోయింది. 2004లో సుప్రీంకోర్టులో తమకు వ్యతిరేకంగా తీర్పు వచ్చిన తర్వాత ఎమ్మార్పీఎస్ కానీ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కానీ ఆ తీర్పుపై రివ్యూ పిటిషన్ వేయలేదు. పంజాబ్ ప్రభుత్వం పిటిషనర్‌గా 2010 నుండి సుప్రీంకోర్టులో పోరాడుతున్న ఫలితంగా ఎస్సీవర్గీకరణ కేసు 2014లో ఐదుగురు న్యాయమూర్తుల మరో ధర్మాసనానికి చేరి, 2020లో ఎస్సీ/ఎస్టీలు అనే స్థూల వర్గాల్లో ఉప వర్గీకరణలను రాష్ట్రాలు చేసుకోవచ్చనే తీర్పువచ్చింది. అయితే గతంలో అంతే సంఖ్యలో గల ఐదుగురు జడ్జిల ధర్మాసనం అందుకు విరుద్ధంగా తీర్పు చెప్పి ఉన్నందున కేసును ఏడుగురు జడ్జిల ధర్మాసనానికీ బదిలీ చేయాలని 2020 నాటి బెంచ్, అదే తీర్పు ముగింపులో కోరింది. ఇదిలా జరుగుతుండగా 2009 ఎన్నికల నుండే బిజెపి దృష్టి తెలుగు రాష్ట్రాల్లో లక్షలాది ఓటర్ల బలం ఉన్న ఎమ్మార్పీఎస్ మీదపడింది. ఎమ్మార్పీఎస్ కూడా రాజ్యాంగంలోని 341 ఆర్టికల్‌కి సవరణ ద్వారానే ఈసమస్య పరిష్కారం అవుతుందనే ఆలోచనతో కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీలను ఒప్పించే పనిలో ఉంది. 2009 సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా మేం కేంద్రంలో అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఎస్సీ వర్గీకరణ చేస్తామని బిజెపి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యవర్గం తీర్మానం చేసింది. 2016 నవంబర్లో హైదరాబాదు పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగిన ఎంఆర్పీ



ఎస్ సభకు హాజరైన బిజెపి కేంద్ర మంత్రి వెంకయ్య నాయుడు తాను మందకృష్ణను నరేంద్ర మోడీకి పరిచయం చేశాననీ, వర్గీకరణ కోసం రాజ్యాంగ సవరణ బిల్లును పార్లమెంటులో పెడతామనీ సభాముఖంగా ప్రకటించారు. అయితే, ఇన్నేళ్లపాటు అటువంటి ప్రయత్నమేదీ చేయకపోగా 2024 జులైలో ఒక పార్లమెంట్ సభ్యుడు అడిగిన ప్రశ్నకు సమాధానంగా వర్గీకరణ విషయమై బిల్లు పెట్టే ఆలోచన ఏదీ తమకు లేదని ప్రకటించారు. ఈ కాలంలో, పంజాబ్ ప్రభుత్వం 2010లోనే వేసిన రివ్యూ పిటిషన్ కేసు వివిధ దశలు దాటుతూ నాలుగేళ్లుగా విస్తృత ధర్మాసనానికైకేంద్రం విజ్ఞప్తి కోసం ఎదురుచూస్తున్నది. 2022లో తాను పదవి విరమణ చేసే సమయానికి కొద్దిరోజులు ముందు ఎన్.వి. రమణ రెండేళ్ల కిందటే ఐదుగురు సభ్యుల బెంచి కేసును విస్తృత ధర్మాసనానికి బదలీ చేయాలని సూచించినా కేంద్ర ప్రభుత్వం ఇప్పటిదాకా ఎందుకు స్పందించలేదని సాలిసిటర్ జనరల్‌ని ప్రశ్నించవలసి వచ్చింది. అయినా కూడా వారు ఆ కేసును అలాగే సుప్తచేతనావస్థలో ఉంచారు. ఎస్సీల న్యాయమైన, ప్రజాస్వామిక ఆకాంక్ష అయిన ఎస్సీ వర్గీకరణ అంశాన్ని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ప్రాంతీయ, జాతీయ రాజకీయ పార్టీలన్నీ తమ అవసరాలకే వాడుకున్నాయి. ఎస్సీలకు చేకూర్చిన ప్రయోజనంకంటే, వీరిఓట్ల ద్వారా వారు పొందిన ప్రయోజనమే ఎక్కువ. పదేళ్ల కేంద్రంలో అధికారంలో ఉండి ఆ విషయంలో ఏ పనీ చేయని బిజెపి తాజా కీలక ఎన్నికల సమయంలో ఎమ్మార్పీఎస్ ద్వారా తమ శిబిరంలోకి ఎస్సీల బదలాయింపు జరుగుతుందని నిర్ధారించుకున్న తర్వాత మాత్రమే 2024 ఫిబ్రవరిలో, ఈ కేసు ఏడుగురు జడ్జిల ధర్మాసనానికి బదలీ చేయించింది. రాజ్యాంగబద్ధంగా నిర్వహించాల్సిన చిన్న పనిని సకాలంలో నిర్వహించకుండా, అందులో తమకవసరమైన రాజకీయ, సామాజిక ప్రయోజనాలు నెరవేరుతాయని నిర్ధారించుకున్న తర్వాతనే ఆ మాత్రం పని చేశారు. ఈ దేశంలో వందలకొద్దీ ఫ్రంటల్ ఆర్గనైజేషన్లు కలిసి దేశాన్ని హైందవ రాజ్యాం (హిందూ రాష్ట్ర) గా మార్చాలని దీర్ఘకాలిక లక్ష్యంతో పని చేస్తున్న విషయం తెలిసిందే. అటువంటి హైందవ రాజ్యంలో సనాతన ధర్మంను సమాజంలో పునఃప్రతిష్ఠించటం వారిలక్ష్యం. అందుకు సహాయకారిగా ప్రాచీన రాజ్యాంగం మనుస్మృతి ఉంటుంది. ఆ హైందవ రాజ్యంలో వర్ణ వ్యవస్థ ఉంటుంది, కుల వ్యవస్థ ఉంటుంది. ఎవరి వర్ణ, కుల ధర్మాలను వారు నిర్వర్తిస్తూ వారి కర్మానుసారం పని చేసుకుంటూ జీవించాల్సి ఉంటుంది. అందులో హక్కులు అడగటం (సామాజిక న్యాయంతో సహా) అనేది ఏదీఉండదు. అసలు హక్కులనేవే ఉండవు. ధర్మాలు, అంటే పౌరులు నిర్వర్తించాల్సిన కర్తవ్యాలు మాత్రమే ఉంటాయి. ఎస్సీ కులాల ప్రజలకు సంబంధించి కేంద్రం వేసిన ఈ చిన్న ముందడుగు తప్పకుండా వారి కల నెరవేరటానికి సహాయపడుతుంది. అయితే ఈ పని ప్రజాస్వామ్య పరిపాలన విధానంలో భాగంగా సహజంగా జరిగి ఉంటే మరింత బాగుండేది. అలాగే కేంద్రంలో ఉన్న పార్టీ, దానిని నడిపే శక్తులు దేశంలోని అట్టడుగు వర్గాల పట్ల పాటిస్తున్న వివక్షపూరిత వైఖరిని కూడా దృష్టిలో ఉంచుకోవాలి. ఇప్పటివరకు, ఎమ్మార్పీఎస్ ఉద్యమం రాజకీయ పార్టీల నుండి చాలా వరకు స్వతంత్రంగానే నడిచింది. ఆయా పార్టీలు వర్గీకరణకు సహాయపడినా, పడకపోయినా ఎస్సీ జాతికి అదనంగా వచ్చిన నష్టం ఏమీ లేదు. ఇప్పుడిప్పుడే అణగారిన కులాల ప్రజలు ఆత్మగౌరవ జెండా ఎత్తుకుంటున్నారు. ఈ సందర్భంలో ఎస్సీప్రజలు, ఎమ్మార్పీఎస్ నాయకులు, మేధావులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. తెలంగాణలో ఈ ఎస్సీ వర్గీకరణను అసెంబ్లీ ఆమోదించింది. అయినా ఎమ్మార్పీఎస్ ఇంకా తన అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నది. వాస్తవంగా, వర్గీకరణను ప్రకటించే ముందు వర్గీకరణ కోసం ఇన్నేళ్లు పోరాడిన, వర్గీకరణ జరగటంపై ఆందోళన పడుతున్న పక్షాలతో ప్రభుత్వ బాధ్యులు ఒక కమిటీగా సమావేశమై, వర్గీకరణ డ్రాఫ్ట్‌ను వారి ముందు ఉంచి వారి అభిప్రాయాలను కూడా తీసు కుంటే ఆ కొద్ది అసంతృప్తికి కూడా అవకాశం లేకుండా ఉంటుంది. ఇక,ఇప్పుడు వర్గీకరణ జాతీయ స్థాయిలో కూడా జరగాలి. అలాగే ప్రైవేటు రంగంలో కూడా అమలుకావాలి. అందుకు కేంద్రమే తగిన చట్టాలు చేయాలి. ●

# పేద విద్యార్థుల ఉన్నత విద్యకు మార్గం 'విద్యాశక్తి'


వి.వి రమణ

విద్య కోసం చేసే సంస్కరణలు,ప్రణాళికలు అనేవి భవిష్యత్ తరాలకు పెట్టుబడి లాంటివి. ఏప్రభుత్వమైనా తమ రాష్ట్రాలను మనస్ఫూర్తిగా అభివృద్ధి వైపు నడిపించాలంటే అక్కడ తలపెట్టే ప్రణాళిక అనేది రాబోవు భవిష్యత్ తరానికి పెద్ద భరోసాగా ఉండాలి అనేది సత్యవాక్కు. మరి ఈ మార్గాన్నే అనుసరించి ఆర్థిక బలహీనత కలిగిన అనగా ప్రభుత్వ కళాశాలలో అభ్యసిస్తున్న విద్యార్థులకు ఉన్నత విద్యకు మార్గాన్ని సులభతరం చేయడానికి కృషి చేసే ఏ ప్రభుత్వమైనా రాష్ట్ర భవిష్యత్తుకు పునాది వేసినట్లేననే అభిప్రాయం కలగక మానదు. ఈ విధంగానే నేడు మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వం రూపకల్పన చేసిన విద్యాశక్తి అనే ప్రణాళిక నిర్ణయం అనేది అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదర్శప్రాయమైనదనే అభిప్రాయం కలుగుతుంది. రాబోవు మన భవిష్యత్ తరాలైన మన విద్యార్థులు ఈ విద్యాశక్తిని ఆసరాగా తీసుకొని ఉన్నత సాంకేతిక విద్యవైపు పరుగులు తీయడానికి ఎంతో ఉపయోగకరమైనదని భావించవచ్చు. పేద, దిగువ మధ్యతరగతికి చెందిన విద్యార్థులు ఉన్నత సాంకేతిక విద్యలో చేరడానికి విద్యాశక్తి రూపకల్పన అనేది గొప్ప నిర్ణయం అని, విద్యావేత్తలు భావించే పరిస్థితి నెలకొన్నది. ఇప్పటివరకు కూడా దిగువ మధ్య తరగతి వారు పేదవారికి ఉన్నత విద్య అయినా బీటెక్, ఐఐటి,కొన్ని టెక్నికల్ కోర్సులు అనేవి అందని ద్రాక్షగా ఉన్న విషయం తెలిసిందే. దీనికి ప్రధాన కారణం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదివే విద్యార్థులు ప్రభుత్వ కళాశాలలో చేరిన పిదప వారికి ఉన్నత విద్యకు ఎటువంటి కోచింగ్ కూడా అక్కడ దొరకని పరిస్థితి ఉండేది. అంతేకాకుండా సంవత్సరం చివర పబ్లిక్ పరీక్షలు అయిన తర్వాత వారు ఒక నెల కోసం కోచింగ్‌కు వెళ్లాలంటే అది దూరభారంతోపాటు ఆర్థిక భారంగా ఉండే పరిస్థితులున్న సందర్భాలు ఆ విద్యార్థులకు ఎదురయ్యే సమస్యలుగా భావించాల్సిన పరిస్థితిని గమనించవచ్చు. అప్పటికి వారుశక్తిని కూడగట్టుకుని ఒక నెలపాటు ప్రైవేట్ కోచింగ్‌కు వెళ్లినప్పటికీ ఆ నెల రోజులు అన్నదివారి ఎంట్రన్స్ పరీక్షలకు ఎంతమాత్రం ప్రాక్టీస్‌కు సరిపోదుఅనేది సత్యం. ఇలాంటి పరిస్థితుల వలన పేద విద్యార్థుల భవిష్యత్తు అంతా ఉన్నత విద్య అయినా టెక్నికల్ కోర్సులకు దూరంగా ఉండిపోవాల్సి వస్తున్నట్లుగా అర్థమవుతుంది. ముఖ్యంగా ఇలాంటి పరిస్థితులు పట్టణాలకు దూరంగా ఉన్నవారికి గిరిజన ప్రాంతాల వారికి ఎదురయ్యే ప్రధాన సమస్యగా చూడాల్సిన పరిస్థితి అని అభిప్రాయపడాలి. ఇలాంటి సమస్యలను అధిగమించడానికి రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించి విద్యాశాఖ సంస్కరణలో భాగంగా నేడు విద్య, ఐటీ శాఖ వారు పేద విద్యార్థులపై తమ ప్రత్యేక దృష్టి సారించి ప్రభుత్వ కళాశాలలో అభ్యసిస్తున్న విద్యార్థులు ఇక మీదట ఉన్నత విద్యకు చేరువ అవ్వాలనే ఉద్దేశంతో వారికి, వారి కళాశాలలోనే ఉన్నత విద్య కోసం 'విద్యాశక్తి' అనే నామకరణంతో కోచింగ్ తరగతులను అందుబాటులోకి తీసుకురావడం అనేది గొప్ప నిర్ణయంగా విద్యావేత్తలు భావించాల్సిన తరుణమిది. ఇందులో భాగంగా మొదటగా వివిధ ప్రాంతాలలో సుమారుగా 1800 మంది విద్యార్థులకు చెన్నైలోని ఐఐటి ప్రొఫెసర్లతో ఆన్లైన్ క్లాసులు చెప్పించడం జరుగుతుంది. ఇది గత కొద్ది నెలలుగా స్థానిక అధ్యాపకుల పర్యవేక్షణలో నిత్యం తరగతులు నిర్వహిస్తున్నారు. ఈ కోచింగ్ విధానాన్ని విద్యాశాఖ వారు విద్యార్థుల భవితకు భరోసా ఇస్తున్నట్లుగా ఉన్నదని విద్యావేత్తలకు అభిప్రాయం కలుగుతుంది. అనగా రాబోయే రోజులలో మనం ఏ విద్యార్థి కూడా దూరాభారంతోగాని లేక ఆర్థిక పరిస్థితుల వలన గాని ఉన్నత సాంకేతిక విద్యను అందిపుచ్చుకోలేని పరిస్థితులు లేకుండా ఉండటానికి అవకాశం కలదని భావించవచ్చు. అంతేకాకుండా ఈ తరగతుల వలన ప్రభుత్వ అధ్యాపకులకు కూడా మంచి అవగాహన పెంపొందింపగా, రాబోవు రోజుల్లో మన అధ్యాపకుల ద్వారా అకాడమీ సంవత్సరం మొదలయ్యే రోజు నుండి వారివారి విద్యార్థులకు కోచింగ్ తరగతులు నిర్వహించుకోవడానికి అవకాశం ఏర్పడనున్నది. ఈ విధంగా చూసుకుంటే విద్యాశక్తి అనేది భవిష్యత్ తరానికి పెట్టుబడిగానే భావించాల్సిందే. ప్రస్తుత కాలంలో సాంకేతిక పరిజ్ఞానం లేనివారు నిరక్షరాస్యులతో సమానం అనేదినానుడి. ఈవిధంగా చూస్తే ఆంధ్రాలో టెక్నికల్ కోర్సులకు విద్యార్థుల సంఖ్య పెరిగి వారి స్కిల్స్‌ను డెవలప్మెంట్ చేసుకోగలరని, దానితో వారికి ఉపాధి పెరిగి నిరుద్యోగ సంఖ్య తగ్గుముఖం పట్టవచ్చు అనిపిస్తుంది. ●

# ఆధ్యాత్మికంలో మృత్యుదారులు మార్చలేరా?

జయసూర్య

ప్రస్తుత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆధ్యాత్మిక పర్యటనలకు ప్రచారం కల్పించి ప్రాధాన్యత యిస్తున్నాయి. అన్ని మతాలు సామాన్య జనావళిని పాప, పుణ్యాల విశ్వాసం మరింత పటిష్టపడే విధంగా ఆకట్టుకొంటున్నాయి. సమాజంలో ధార్మిక నైతికత పతనంచెందే స్థితిగతులలో, అత్యాధునికత, భగవదాశ్రయ ఉత్తేజంతో సమాజంలో అడుగులు వేస్తోంది. చారిత్రక, సాంస్కృతిక పర్యాటకం కంటే ప్రజలు ఆధ్యాత్మిక పర్యటనలకు మొగ్గుచూపుతున్నారు. కాటికి కాళ్లు చాచుకొనే వృద్ధులకే ఒకప్పుడు ఆధ్యాత్మికత పరిమితం అయ్యే అవకాశాలుండేవి. ఇప్పుడు మహిళలు, యువత అత్యధిక సంఖ్యలో తీర్థయాత్రలకు పవిత్రస్నానాలకు, దేవాలయ సందర్శనలకు తమ సమయాన్ని, ధనాన్ని లెక్కచేయకుండా వినియోగిస్తున్నారు. ప్రస్తుత కేంద్రప్రభుత్వం 'ఒకే దేశం, ఒకే ప్రజ' లక్ష్యం సాధించే దిశలో అడుగులు వేస్తూ 'స్పిరిచ్యువల్ టూరిజం'ను ప్రోత్సహిస్తోంది. అయోధ్య శ్రీ రామమందిర ఆవిర్భావం నుంచి భారతజనావళి హృదయాలలో ఆధ్యాత్మిక ఉత్తేజం పెల్లుబుకుతోంది. రాష్ట్రప్రభుత్వాలు పుష్కరాలు, పండుగలు, వేడుకలు, మేళాలు వంటి ప్రత్యేక సందర్భాలలోనే కాకుండా, ఏటికి ఏడాది జనాన్ని కదిలించే విధంగా నదులకు హారతులు వంటి ఆలోచనలు అవలంబిస్తున్నాయి. ఉత్తర, దక్షిణ భారతావనిలో యాత్రాస్థలాలకు, ఆధ్యాత్మిక పర్యటన కేంద్రాలకు కొదువలేదు. కేంద్రప్రభుత్వం, రైల్వేశాఖ అతి వేగవంతమైన రైలు ప్రయాణ సౌకర్యాలు కల్పించి ఆదాయం దండుకొంటోంది. పేదలు, మధ్య తరగతి ప్రజలు బస్‌లు, రైళ్ల ఆశ్రయిస్తుంటే, కొత్తగా సాంకేతికత సృష్టించిన సంపన్నత విమానయానం అందుకొంటోంది. ప్రభుత్వ ప్రోత్సాహం కారణంగా ఆధ్యాత్మిక ఆకర్షణలకు లోబడి కదులుతున్న పర్యాటక కుటుంబాలు ప్రైవేట్ వాహనాలు, లాడ్జిలు ఇతర వ్యాపారాభివృద్ధికి దోహదంగా ఉన్నాయి. మనదేశంలో దేవాలయాలు, పవిత్ర క్షేత్రాలు సహజంగా నదీతీరాలలో నెలకొని వుంటాయి. నదులు పవిత్ర స్నానాలకు, పాప పరిహారానికి, దైవ సందర్శనాలకు పూజనీయంగా విశ్వసించబడుతున్నాయి. వాహరాకపోకలలో రోడ్డుప్రమాదాలు శృతిమించుతున్నాయి. వినోద పర్యాటక ఆసక్తితో జలాశయాలలో, సముద్ర తీరాల బీచ్‌లలో, జలప్రవాహాలలో యువత కొట్టుకుపోతున్న ప్రమాద దుర్ఘటనలు తరచు సంభవిస్తున్నాయి. సరదాగా స్నానాలకు దాగిన యువకులు, విద్యార్థులు లోతు తెలియక, ఈతరాక తల్లిదండ్రులకు కడుపుకోత మిగులుస్తున్నా రు. అపమృత్యు దుర్ఘటనలకు ఎందరో బలి అవుతున్నారు. హిందూమతానికి సంబంధించి ఎందరో దేవుళ్లు, దేవతలు,అమ్మవార్లు, ఏడాది పొడుగునా పర్వదినాలు, జాతరలు యాత్రాస్థలాలు కిక్కిరిసి



పోతున్నాయి. ప్రాచీన పురాణ ఆధ్యాత్మిక సంస్కృతి, ప్రత్యేకంగా పండుగలు, పర్వదినాలలో ఇహపరలక్ష్యసాధన, మొక్కులు తీర్చుకోవడం, పుణ్యక్షేత్ర సందర్శనం వ్యయభరితమైనా కొంత సులువైంది. ప్రస్తుత దైవవిశ్వాసం క్రమశిక్షణాయుత జీవితాన్ని ప్రసా దించి ప్రశాంతత, ఆధ్యాత్మిక చింతన, దైవభీతితో సమాజ కల్యాణానికి దోహదపడాలి. కాని 21వ శతాబ్దంలో, మాన వాళి ఎదుర్కొంటున్న ప్రకృతి వైపరీత్యాలు సామూహిక అపమృత్యు దుర్ఘటనలు, చార్ ధామ్ అనుభవాలు ఏం నేర్పుతున్నాయి? ఉత్తరాఖండ్ జలప్రళయాలలో వేలాది సంఖ్యలో యాత్రికులు మృత్యువాత పడటం, దైవసందర్శనం కోసం వెళ్లిన కుటుంబ సభ్యులు తిరిగి ఇల్లు చేరకపోవడం ఆ కుటుంబాలకు రంపపుకోత మిగులుతోంది. అదే విధంగా శబరిమలై, పుష్కరాలు, కుంభమేళాలు, పర్వదినాలలో దేవాలయ సందర్శనలలో తరచు తొక్కిసలాటలో నిస్సహాయంగా ప్రాణాలు కోల్పోతున్నారు. పవిత్ర పుణ్యక్షేత్రాలు కేవలం విహారస్థలాలుగా భావిస్తూ ప్రకృతి, దైవంపట్ల విచ్చలవిడి స్వేచ్ఛగా వ్యవహరించడం, దైవంపట్ల అపరాధంగా భావించే అవగాహన కల్పించడంలో ప్రస్తుత సమాజం ఘోరంగా విఫలమవుతోంది. భగవంతుని పట్ల విశ్వాసాన్ని హృదయాలలో ఆవిష్కరించుతోంది. కాలానుగుణంగా నాగరిక ప్రపంచంలో మధ్యతరగతి కుటుంబాలలో ఆర్జనావకాశాలు పెరగడంతో,పర్యాటక ఉత్సాహం పెల్లుబుకుతోంది. యాత్రికుల సౌకర్యాలు, జీవనసంక్షేమం కోసం ప్రభుత్వాలు కోట్లు వినియోగిస్తున్నా అపమృత్యు సంక్షోభం తప్పడంలేదు. ఇటీవల తిరుపతి దుర్ఘటనలోను, మహాకుంభమేళాలో తొక్కిసలాటలో నిస్సహాయంగా అమాయక భక్తులు ప్రాణాలు కోల్పోయారు. పవిత్ర పర్వదినాలలోని ము హూర్త ఘడియలలో నదిలోమునిగి పాపప్రక్షాళన చేసుకోవాలనే ప్రభుత్వప్రచారం కారణంగా భక్త్యావేశం, కుంభ మేళాలో కట్టలు తెంచుకుంది. మృతుల కుటుంబాలకు నష్ట పరిహారంగా ఆర్థికసహాయం అందించి చేతులు దులుపుకోవడం తప్పకేంద్రం లేదా రాష్ట్ర ప్రభుత్వాలు ఏమీ చేయలేకపోవడం ప్రతి మృత్యు సంక్షోభ విషాద దుర్ఘటనలో స్పష్టమ వుతోంది. ప్రస్తుత సమాజంలో నేరప్రవృత్తి స్వేచ్ఛగా తాండవిస్తోంది. కుటుంబాలలో అత్యంత క్రూరంగా, మహిళలు హత్యలకు గురిఅవుతున్న పలుకథనాలు వినవస్తున్నాయి. యువతలో ఆత్మహత్యల శాతం పెరిగింది. వ్యక్తిగత, కుటుంబపరమైన ఘోరమరణాలతో ప్రభుత్వానికి సంబంధం అంటకట్టడం న్యాయంకాదు. కానిపవిత్ర పుణ్యస్నానాలకో, దైవసందర్శనానికో అత్యంత భక్తిప్రపత్తులతో తరలి వెళ్ళిన భక్తులు శవాలుగా మారటం, ఈ అపమృత్యు దుర్ఘ టనలకు రాష్ట్రప్రభుత్వం బాధ్యత వహించక తప్పదు. రైలు ప్రమాదం సంభవిస్తే నైతికబాధ్యతగా కేంద్ర మంత్రి పదవికి రాజీనామా యిచ్చే లాల్‌బహదూర్ శాస్త్రీజీ వంటి వారు నేడులేరు. కాని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్య నాథ్, సాక్షాత్తు దైవాంశసంభూతునిగా రాజకీయాలలో కొనసాగుతున్నారు. స్పందించవలసిన నైతిక ఆదర్శనీయత కనుమరుగైందని భావించక తప్పదు. ●

# ప్రజావాక్కు



## కేంద్రపాలన సాగడమే మంచి మార్గం

**మణిపూర్** ముఖ్యమంత్రి నోంగ్‌తోంబమ్ బీరెన్ సింగ్ రాజీనామా చాలా ఆలస్యమైంది. మే2023లో రాష్ట్రంలో మైతీస్, కుకీల మధ్య జాతి హింస చెలరేగిన తర్వాత అతని అసమర్థతపై ఎన్ని విమర్శలు వచ్చినా అతను 21 నెలల పాటు తన పదవికి వదలుకోవడానికి ఇష్టపడలేదు. చిట్టచివరకుప్రతిపక్షాలు రాష్ట్రప్రభుత్వంపైఅవిశ్వాస తీర్మానానికి ఒక రోజుముందు మాత్రమే అతను ఇక గత్యంతరంలేక రాజీనామా చేసాడు. మణిపూర్‌లో రెండు ప్రధాన వర్గాలమధ్య అసమ్మతి జ్వాలలను చల్లార్చకుండా, బీరెన్ సింగ్ తన మైతీ కమ్యూనిటీకి బహిరంగంగా మద్దతు తెలుపుతూ ఈ వివాదంలో పక్షపాత పాత్ర పోషించాడు. ఇరువర్గాల అభిప్రాయాలను విని అర్థం చేసుకోగల నాయకుడిని ఎన్నుకునే వరకు గవర్నర్‌లో కేంద్రపాలన సాగడమే మంచి మార్గం.

-సి.హెచ్.ప్రతాప్, కోటి వీధి, శ్రీకాకుళం

## పొగాకు బోర్డును సాధించుకోవాలి

**తెలంగాణ** ప్రగతి వ్యవసాయ రంగంలోనే ఉందని పిస్తోంది. ఎందుకంటే తెలంగాణలోఎర్రభూములునల్ల భూముల మిశ్రమంగా తెలంగాణ భౌగోళి కథ ఉంది. అయితే ఈ భూముల మిశ్రమానికి పత్తి పొగాకు వంటి వాణిజ్య పంటలు కూడా ఆలావాలంగా ఉన్నది. జనగామలోని చాలా మండలాల్లో గత 40 సంవత్సరాలుగా పొగాకు సాగు చేస్తున్న నేపథ్యం ఉంది. తెలంగాణ కేంద్రంను అడగకుండానే ఎన్నికల ద్వారా పసుపు బోర్డ్ సాధించుకున్నట్లే పొగాకు బోర్డ్‌ను కూడా సాధించుకోవాలి.

-భారత అవినాష్, జనగామ

## పూజారులను గౌరవించడం

**చిలుకూరి** బాలాజీ దేవాలయ అర్చకులు రంగరాజన్ మీద రామరాజ్యం సైనికులు వచ్చి ఆర్థికసహాయం చేయాలని, అందుకు ఆయన దేవాలయ నిబంధనల ప్రకారం మాత్రమే తన ధర్మాన్ని నిర్వహిస్తానని చెప్పిన మీదట ఆసైనిక నాయకుడు చేయి చేసుకోవడం అమానుషం. ముఖ్యమంత్రితోబాటు ఇతరనాయకులు మిక్కిలి విచారం వ్యక్తం చేసారు. ఆలయ పూజారులు భక్తులకు భగవంతునికి అనుసంధానం చేసే మధ్య వర్తులు. వారిని గౌరవించడం మన సనాతన ధర్మం.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## అవినీతిని అరికట్టాలి!

**రాష్ట్ర** ప్రభుత్వం ఐవిఆర్ఎస్ విధానంలో సేకరిస్తున్న అభిప్రాయాల ద్వారా రెవిన్యూ శాఖలో వేళ్లూనుకున్న అవినీతి, అక్రమాలుబహిర్గతం అవుతున్నాయి. ఇటీవల ఎన్‌టిఆర్‌జిల్లా, కంచికచర్లలో లంచంతీసుకుంటూ తహసీల్దార్,విఆర్‌ఓ పట్టుబడ్డారు. రెవెన్యూ శాఖలో అవినీతికి రైతులు బెంబేలెత్తుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి అర్జీల ద్వారా వస్తున్న ఫిర్యాదుల్లో సింహభాగం రెవెన్యూ అక్రమాలపైనే! క్షేత్రస్థాయిలో అవినీతిని అరికట్టకపోతే ప్రభుత్వం ప్రజావిశ్వాసం కోల్పోవడంఖాయం. రెవెన్యూ మంత్రి గారు క్షేత్రస్థాయి పర్యటనలు చేస్తూ రైతుల ఫిర్యాదులపై చర్యలు తీసుకోవాలి! పార్టీ కార్యాలయంలో ఫిర్యాదులు స్వీకరించినంత మాత్రాన సమస్యలు పరిష్కారం కావు.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు,ఏలూరు జిల్లా

## కఠినంగా శిక్షించాలి

**కళ్లు** చెదరే ఉద్యోగం త్యాగం చేసి, దేవ సేవాకార్యాలకే జీవితాన్ని అంకితం చేసి, గుళ్ల లాభాల కోసం, వ్యాపారాల కోసం జరుతున్న ఈ రోజుల్లో హుండీలే తీసి, విఐపిలను సైతం క్యూలోనే నిలబెట్టి చిలుకూరి దేవుని పవిత్రతను దేవాలయ ప్రశస్త్యాన్ని కాపాడుతోన్న చిలుకూరి ప్రధాన పూజారిశ్రీ రంగరాజన్ గారి మీద దౌర్జన్యం చాలా అమానుషం. మతం,ధర్మం,దేవుని పేరుతో సౌమ్యాన్ని, సమరస్యాన్ని, ప్రేమను పంచే బదులు హింసను, దౌర్జ్యాలను ప్రోత్సహించే వారిని కచ్చితంగా కఠిన శిక్ష వేయవలసిందే. ఈ విషయంలో పార్టీ రహిత, మత రహిత, రాజకీయ రహిత, వ్యాపార రహిత ఏక కంఠంతో ఖండించి ఎటువంటి వాటిని సమూలంగా పెకిలించి వేయాలి. సమయం వచ్చినప్పుడు, తప్పనిసరి ఐయినప్పుడు దేవుని కొరకు ధర్మ సంస్థాపన కొరకు భక్తులే శిక్షింపవచ్చుననునది అందరి మనసులో మాట.

-గార్లపాటి సీతారామయ్య, హైదరాబాద్

## పుస్తకాలపై ఆసక్తి పెంచాలి

**ఈ రోజుల్లో** యువత పుస్తకాలు చదవడం లేదు. విద్యార్థులు వ్యక్తిత్వ వికాసం కొరకు ఇకిగై,ద సీక్రెట్, దిఅల్ కెమిస్ట్, ఆటమిక్ హేబిట్స్, కాంపౌండ్ ఎఫెక్ట్ వంటి పుస్తకాలు చదవాలి తెలుగు గీక్స్, తెలుగు బడి వంటివి చానల్స్ చూడాలి. గొప్ప వ్యక్తుల ఆత్మకథలు చదవాలి పుస్తకాలు చదవడం వలన తెలివి తేటలు పెరుగుతాయి. ఆత్మ విశ్వాసం పెరుగుతుంది.

-పుట్లూరి రాంనర్సింహారెడ్డి, నల్లగొండ జిల్లా

మన వి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# సిఎం చంద్రబాబుకు ఘనస్వాగతం పలికిన ఎమ్మెల్యే మాధవి



**గుంటూరు క్రైమ్,ఫిబ్రవరి 12,ప్రభాతవార్త :** స్థానిక మంగళదాస్‌నగర్‌లోని కిమ్స్ శిఖర హాస్పటల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి హెలిప్యాడ్‌వద్ద ఎమ్మెల్యే గళ్లా మాధవి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవిని చంద్రబాబు ఆప్యాయంగా పలకరించారు.అనంతరం హాస్పటల్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే మాధవి పాల్గొన్నారు.

**-సమ్మక్క సారక్క దేవస్థానంలో ప్రత్యేకపూజలు నిర్వహించిన ఎమ్మెల్యే గళ్లా మాధవి**

గుంటూరు పశ్చిమ నియోజకవర్గం 28వ డివిజన్ సీతమ్మ కాలనీలో ఉన్న సమ్మక్క-సారక్క దేవస్థానంలో ఎమ్మెల్యే మాధవి ప్రత్యేకపూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవి మాట్లాడుతూ సమ్మక్క సారక్కల కృప మనందరిపై ఉండాలని,రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు ఎమ్మెల్యే మాధవి తెలిపారు.కార్యక్రమంలో అప్పారావు యాదవ్ (ఏపి యాదవ్),మామిడి రామారావు,కసుకుర్తి హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

# కోటప్పకొండ తిరునాళ్ళ ఏర్పాట్లపై మంత్రులతో కలసి సమీక్షలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట,ఫిబ్రవరి12,ప్రభాతవార్త:** మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా కోటప్పకొండ తిరునాళ్ల ఏర్పాట్లపై బుధవారం రాష్ట్ర సచివాలయంలో అసౌకర్యాలు కలుగకుండా అన్నిశాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని పలువురు సూచించారు. ఈ కార్యక్రమంలో



దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి కార్యాలయంలో జరిగిన సమీక్ష సమావేశంలో మాజీమంత్రి, శాసనసభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొన్నారు. సమీక్ష సమావేశంలో కోటప్పకొండ శివరాత్రి ఏర్పాట్లలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రజలకు, భక్తులకు విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, నరసరావుపేట యంపి లావు శ్రీకృష్ణదేవ రాయలు, నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు, పెదకూరపాడు శాసనసభ్యుడు భాష్యం ప్రవీణ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జిందాల్ ప్లాంటును పరిశీలించిన పంచాయితీ రాజ్ కమిషనరు

**యడ్లపాడు, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త :** మండల పరిధిలోని కొండవీడు రెవిన్యూ పరిధిలోని కొత్తపాలెం పంచాయితీలోగల జిందాల్ వేస్ట్ ఎనర్జి పవర్ ఫ్లాంటును పంచాయితీ రాజ్ కమీషనర్ ఐఎఎస్ మైలవరపు కృష్ణతేజ బుధవారం క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించారు. ఈ సందర్భంగా ఫ్లాంట్ నిర్వాహకులు అయనకు మున్సీపాలిటీల నుండి సేకరించుతున్న తడిపొడి వ్యర్దాల నుండి విద్యుత్ ఉత్పత్తి చేసే విధానాన్ని వివరించి ఫ్లాంటులోని అన్ని విభాగాలను వాటి పనితీరు రోజు వారీ విద్యుత్ ఉత్పత్తి తదితర అంశాలపై వివరించారు. అనంతరం ఫ్లాంటు అవరణలో మొక్కలను నాటారు. అయనతోపాటు పల్నాడు జిల్లా ప్రత్యేకాధికారి అనంద్‌కుమార్, గుంటూరు సిఇవో జ్యోతిబసు, గుంటూరు డిపివో సాయికుమార్, పల్నాడు డిజిపివో భాస్కరరెడ్డి, డాక్టర్ సూర్యసాయి డిపివో, డిపిఆర్‌సి కో-అర్డినేటర్ ఎస్ పద్మారాణి, ఎంపీడివో జి హేమలతదేవి తదితరులు పాల్గొన్నారు.



# భక్తుల మనోభావాలు కాపాడాలి అన్నదే నా ఆవేదన : పవన్ కల్యాణ్

**గుంటూరు క్రైమ్,ఫిబ్రవరి 12,ప్రభాతవార్త :** తిరుమల బాలాజీకి దేశవ్యాప్తంగా కోట్లాదిమంది భక్తులున్నారు.తిరుమలకు వచ్చే భక్తులుఎంతో నమ్మకంగా,ఆధ్యాత్మిక చింతనతో వస్తుంటారు. అలా వచ్చేవారి మనోభావాలు గాయపడకూడదన్నదే నా ఆవేదన,తిరుమల లడ్డూలో కల్తీ జరగడం నిజంగా దురదృష్టకరం,ఇలాంటి ఘటనలు మళ్ళీ భవిష్యత్తులో జరగకూడదన్నదే నా బలమైన ఆకాంక్ష అని ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ చెప్పారు.దక్షిణ భారతదేశ ఆలయాల యాత్రకు శ్రీకారం చుట్టిన పవన్‌కళ్యాణ్ కేరళలోని చొట్టనిక్కరలో ఉన్న శ్రీ ఆగస్త్య మహార్షి ఆలయం,ఆగస్త్య ఆశ్రమం సందర్శన అనంతరం మీడియాతో మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డు కల్తీ వ్యవహారంపై ఏర్పాటైన ప్రత్యేక దర్యాప్తు బృందం ఈ వ్యవహారంలో పాత్ర ఉన్న వాళ్ళని అరెస్టు చేయడం కేసు దర్యాప్తులోభాగం సంతోషించదగిన విషయం,భవిష్యత్తులో కూడా తిరుమల తిరుపతి దేవస్థానం విషయంలో జాగ్రత్తలు పాటించాలి.శ్రీవేంకటేశ్వర స్వామి ప్రసాదాల్లో కానీ



ఇతర వ్యవహారాల్లో తగు జాగ్రత్తలు పాటించాలి.

-ఇది నా వ్యక్తిగత పర్యటన :దక్షిణాది రాష్ట్రాల ఆలయాల సందర్శన అనేది పూర్తిగా నా వ్యక్తిగత అంశం.రాజకీయాలకు సంబంధంలేదు. సుమారు నాలుగున్నర సంవత్సరాల క్రితం చెల్లించుకోవాల్సిన మొక్కుల నిమిత్తం...నా ఆరోగ్యం సైతం అంతగా సహకరించకున్నా రావాల్సి వచ్చింది.కేరళతోపాటు తమిళనాడులో ఉన్న ఆలయాలను దర్శించుకుంటున్నాను. ఎర్రచందనాన్ని అక్రమ రవాణా చేస్తున్నప్పుడు పోలీసులు స్వాధీనం చేసుకుంటున్నారు. ఎర్రచందనం అమ్మకం విషయంలో దేశం మొత్తానికి నూతన విధానం తీసుకురావాలని కేంద్రాన్ని కోరాము అని చెప్పారు.

# ట్రైనీ జూనియర్ సివిల్ జడ్జీలకు శిక్షణా తరగతులు

**గుంటూరు వైద్య.ఫిబ్రవరి12,ప్రభాతవార్త:** గుంటూరు ప్రభుత్వవైద్యశాలలో బుధవారం పలు రకాల కేసులపై జ్యుడీషియల్ అకాడమిలో ట్రైనింగ్ పొందుతున్న60మంది ట్రైనీ జూనియర్ సివిల్ జడ్జీలనురోడ్డు ప్రమాదాలు,వివిధ రకములైన కేసులకు సంబంధించి శిక్షణ నిమిత్తం గుంటూరు ప్రభుత్వ వైద్యశాలలోని వైద్యులు అనేక విధములైన శిక్షణ ఇవ్వటం జరిగింది మొదటగా




ట్రామా,ఎమర్జెన్సీ విభాగంనందు ఆక్సిడెంట్ మరియు ట్రామాకి సంబంధించిన కేసులు పైన అవగాహన కొరకు ఆసుపత్రిలోని ఎమర్జెన్సీ విభాగం నందు వచ్చేకేసులు వాటి పూర్వాపరాలను ట్రైనీ జడ్జిలకు ఎమర్జెన్సీమెడిసిన్ విభాగాధిపతిడాక్టర్ రాధికారాణి వివరించారు తదుపరి ఆర్థోఅసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ అలేఖ్య ఆక్సిడెంట్ కి ఎముకలకు సంభంధించి ఆసుపత్రికి వచ్చే వివిధ రకములైన కేసులకు సంబంధించిన వివరాలను ట్రైనీజడ్జీలకువివరించారు తదుపరి మెడికల్ రికార్డు ఆఫీసర్ ఎమ్మార్వో రామరావు ఎంయల్‌సి,నాన్ ఎం.యల్.సి కేసులకు సంబంధించిన రికార్డులు భద్రపరిచే విధానాలను ట్రైనీలకు తెలియజేసారు.తదుపరి ఫోరెన్సిక్ నిపుణులుడాక్టర్ జాఫర్‌పోస్ట్ మార్టం చేసి ప్రక్రియలను దానికి సంబంధించిన న్యాయపరమైన అంశాలనుట్రైనీ జడ్జిలకు వివరంగా తెలియజేసారు.ఈకార్యక్రమంలో సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్.ఎస్.వి.రమణ,ఆక్సిడెంట్ ఎమర్జెన్సీ మెడిసిన్,ఆర్థోఫోరెన్సిక్ విభాగ వైద్యులు,జ్యుడిషియల్ అకాడమి సభ్యులు పాల్గొన్నారు.

# లెదర్‌పార్క్ ఏర్పాటుకు స్థల పరిశీలన

**మాచర్ల, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:** మాచర్ల మండలం రాయవరం, కొత్తపల్లి గ్రామాల్లో లెదర్‌పార్క్ నిర్మాణం స్థల పరిశీలన చేశారు ఏపీఐఐసీకి రాయవరం గ్రామంలో కేటాయించిన 151 ఎకరాలు, కొత్తపల్లి గ్రామంలో కేటాయించిన 450 ఎకరాల భూమిని పరిశీలించేందుకు కొరియాకు చెందిన నిపుణుల బృందం బుధవారం సందర్శించారు. ఏపీఐఐసీ బృందం వారు ప్రతిపాదించిన నీటి వసతి, గ్రామం నుంచి దూరం, విద్యుత్తు, నీటివసతి గురించి ఆరా తీశారు. కార్యక్రమంలో నిపుణుల బృందం వెంట డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్ సుధాకర్, ఆర్‌డీఓ వి.మురళీకృష్ణ, మాచర్ల తహాశీల్దారు కిరణ్‌కుమార్, ఆర్ఐ అనిల్‌కుమార్, సర్వేయర్ రఘుపతి, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.



# గుంటూరు వార్త



# దారికి అడ్డంగా విద్యుత్తు స్తంభం



**కారంపూడి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:** మండలంలోని పేటసన్నెగండ్ల పరిధిలోని పోతురాజు గుట్టలో పాఠశాలకు వెళ్లే రహదారిలో విద్యుత్తు స్తంభం అడ్డంగా ఉండటంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. పోతురాజు గుట్టలోని మండల పరిషత్ పాఠశాలలో ఒకటి నుంచి 5వ తరగతి వరకు విద్యార్థులు అంగన్‌వాడీ కేంద్రం ఉంది. పాఠశాలకు రాకపోకలు సాగించే క్రమంలో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విద్యుత్తు శాఖ అధికారులు తక్షణమే స్పందించి విద్యుత్తు స్తంభాన్ని తొలగించాలని పేర్కొన్నారు. అదేవిధంగా పాఠశాలకు వెళ్లే రహదారిలో చెట్లు తొలగించి చెట్లు తొలగించి, సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని గడిపర్తి రమాదేవి పూర్ణయ్య తెలిపారు.

# గుంటూరులో కిమ్స్ శిఖర హాస్పటల్‌ను ప్రారంభించిన సిఎం

**గుంటూరు క్రైమ్,ఫిబ్రవరి 12,ప్రభాతవార్త :** గుంటూరు మంగళగిరి రోడ్డులోని కిమ్స్ శిఖర హాస్పటల్ ను బుధవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృష్ణయ్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సస్ (కిమ్స్) ఆస్పత్రి ప్రస్తుతం ఐదు రాష్ట్రాల్లో 5వేల పడకలతో సేవలందిస్తుందని సిఎం చంద్రబాబు నాయుడు వెల్లడించారు.2000ఏడాదిలో ఈ ఆస్పత్రిని తానే



ప్రారంభించానని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేసుకున్నారు.ప్రపంచాన్ని ఏఐ (ఆర్టీఫిషియల్ ఇంటెలిజెన్స్) శాసిస్తుందన్నారు. రాబోయే రోజుల్లో డేటానే సంపద అవుతుందని ఆయన పేర్కొన్నారు.హెల్త్‌లో డేటా కింగ్‌గా కిమ్స్ చైర్మన్ బి.భాస్కర రావు తయారవుతారని ఆయన స్పష్టం చేశారు.క్రమశిక్షణతోనే ఉన్నతస్థాయికి ఎదిగారన్నారు.సంస్థ బాగుండాలంటే అందులో పనిచేసే వాళ్ళు భాగస్వాములు కావాలని ఆయన అభిప్రాయ పడ్డారు.1995లో తాను ఐటి గురించి చెప్పానన్నారు.ఇప్పుడు ఏఐ గురించి చెబుతున్నానని పేర్కొన్నారు.భవిష్యత్తులో భారతీయు అద్భుతాలు సృష్టించనున్నారని సీఎం తెలిపారు. జెనిటికల్ పరీక్షలు ద్వారా ఎటువంటి రోగాలు రాబోతున్నాయో కూడా భవిష్యత్తులో తెలియనుందన్నారు. అయితే హెల్త్ కాస్ట్ తగ్గాలని ఆయన పేర్కొన్నారు. ఆయుష్మాన్‌భవలో భాగస్వాముల మవుతామన్నారు .నేచురల్ ఫుడ్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని నెంబర్ వన్ చేస్తున్నామని చెప్పారు. దేశంలో ఉత్పత్తి అయ్యే గ్రీన్ ఎనర్జీలో 1/3ఏపిలో చేయబోతున్నామన్నారు.ప్రతి ఒక్కరూ ఎలక్ట్రిక్ వెహికల్స్ వాడే రోజు రావాలని ఆయన ఆకాంక్షించారు.ఇక వాట్సాప్‌లోనే అన్ని సర్టిఫికేట్లు



పొందవచ్చన్నారు.2019లో తెలుగుదేశం పార్టీ గెలిచి ఉంటే ఇంత విధ్వంసం జరిగి ఉండేదా? అని సీఎం ఈ సందర్భంగా ప్రశ్నించారు. ప్రాధాన్యత తెలియని వ్యక్తులు పాలన చేస్తే...ఎలా ఉంటుందో ఎయిమ్స్‌కి నీళ్ళు ఇవ్వలేక పోవడమే అందుకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు.ప్రతి నియోజకవర్గంలో 300పడకలతో స్పెషాలిటి హస్పటల్ ఏర్పాటు చేసే దిశగా తాము ఆలోచన చేస్తున్నామని చెప్పారు.పేదలకు అందుబాటులో మెరుగైన పాలన ఇచ్చేలా తాము ముందుకు వెళుతున్నామని తెలిపారు.15శాతం ఆర్థిక వృద్ధినే లక్ష్యంగా పెట్టుకున్నామని వివరించారు. రాబోయే బడ్జెట్‌ను అందుకు అనుగుణంగా రూపకల్పన చేస్తున్నామని సీఎం చంద్రబాబునాయుడు తెలిపారు.

# విసి గంగాధరరావుతో పిసెట్ కన్వీనర్ భేటీ

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,ఫిబ్రవరి 12,ప్రభాతవార్త :** వర్సిటీ ఇన్‌చార్జ్ విసి ఆచార్య కె.గంగాధరావుతో పిసెట్ 2025 కన్వీనర్ వ్యాయామ విద్య ఇన్‌చార్జీ డైరెక్టర్ ఆచార్య పిపిఎస్ పాల్‌కుమార్ భేటీ అయ్యారు.పిసెట్ కన్వీనర్‌గా నియమించి నందుకు విసికి ధన్య వాదాలు తెలిపారు. విశ్వ విద్యాలయం ఇప్పటి వరకు 20సార్లు పిసెట్ బాధ్యతలు నిర్వహించిందని తాను కన్వీనర్‌గా ఆరోసారి బాధ్యతలు నిర్వహిస్తున్నట్లు విసి దృష్టికీ పాల్‌కుమార్ తీసెకెళారు.ఈ సందర్భంగా పాల్ కుమార్‌ను విసి అభినందించి పిసెట్ నిర్వహణ వర్సిటీకి గర్వ కారణంగా మారిందన్నారు.20సార్లు నిర్వహణ చేస్తున్న వర్సిటీగా మన విశ్వ విద్యాలయం నిలవడం గొప్ప విషయమన్నారు .పీసెట్ నిర్వహణ వర్సిటీ పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని పాల్‌కుమార్‌కు విసి సూచించారు.అనంతరం పాల్ కుమార్ ఇన్‌చార్జీ రెక్టార్ ఆచార్య రత్న షీలా మణి,ఇన్‌చార్జీ రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం లను కలిశారు.



# నరసరావుపేటలో పర్యటించిన జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్

**నరసరావుపేట టౌన్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :** నరసరావుపేట పట్టణంలో బుధవారం జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్ పర్యటించారు. పట్టణ ప్రముఖులు ఆయనకు స్వాగతం పలికారు. దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి గొట్టిపాటి లక్ష్మి, రాష్ట్ర టిడిపి



డాక్టర్ సెల్ ఉపాధ్యక్షులు డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు, పల్నాడు జిల్లా టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్‌సాగర్ వారి వెంట ఉన్నారు.

# రాష్ట్ర పండుగ హోదాపై మంత్రులతో ఎమ్మెల్యే అరవింద్‌బాబు భేటీ

**నరసరావుపేట, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :** మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన కోటప్పకొండలో నిర్వహించే రాష్ట్ర పండుగ నిర్వహణపై శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు రాష్ట్ర మంత్రులతో భేటీ అయ్యారు. దేవాదాయశాఖామంత్రి కార్యాలయంలో కోటప్పకొండ తిరునాళ్ళ మహోత్సవంపై సమీక్ష నిర్వహించారు. దేవాదాయశాఖామంత్రి ఆనం రామ్‌నారాయణరెడ్డి, పల్నాడు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్ సమావేశంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు మాట్లాడుతూ ప్రతిష్ఠాత్మకంగా కోటప్పకొండ తిరునాళ్ళ ఫిబ్రవరి 28వతేదీన జరుగుతుందన్నారు. 20 లక్షల మంది భక్తులు ఇతర రాష్ట్రాల నుండి సైతం జాతరకు హాజరౌతారన్నారు. ఇప్పటికే వివిధశాఖల ఆధ్వర్యంలో ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. మరో వారం పది రోజుల్లో క్యూలైన్లు, స్వామివారి ప్రసాదాలు, మంచినీరు, ఇతర ఏర్పాట్లు కల్పిస్తామన్నారు. ట్రాఫిక్‌కు సంబంధించి పోలీస్ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తెలియజేశారు.



# విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

## - నగరపాలక కమిషనర్ పులి శ్రీనివాసులు ఐఏఎస్

**గుంటూరుకార్పొరేషన్,ఫిబ్రవరి12,ప్రభాతవార్త:** గుంటూరు నగరంలో పారిశుధ్య పనుల్లో మార్పురావాలని,వార్డ్ సచివాలయం వారీగానూరు శాతం ఇంటింటి చెత్త సేకరణ,డ్రైన్లశుభ్రం తప్పనిసరిగా జరగాలని.ఇప్పటికే పారిశుధ్య పనులపై పలు ఫిర్యాదులు అందుతున్నాయని విధుల్లో నిర్లక్ష్యంగా ఉండే కార్యదర్శులు,



ఇన్స్పెక్టర్లపై కఠినచర్యలు తీసుకుంటామని నగరపాలక సంస్థ కమిషనర్ పులిశ్రీనివాసులు ఐఏఎస్‌స్పష్టంచేశారు.బుధవారం నగరపాలక సంస్థ కౌన్సిల్ సామవేశ మందిరంలో ప్రజారోగ్య విభాగ అధికారులు కార్యదర్శులతో పారిశుధ్య పనులు,ట్రేడ్ లైసెన్స్‌లపై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వార్డ సచివాలయాల వారీగా పారిశుధ్యపనులు పక్కాగా జరిగేలా కార్యదర్శులు, ఇన్స్పెక్టర్లు భాధ్యత వహించాలన్నారు.ఇప్పటికి ప్రజల నుండి పారిశుధ్యపనులపై అనేకఫిర్యాదులు వస్తున్నాయని,విధుల్లో నిర్లక్ష్యంగా ఉండే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఉదయం మస్టర్ అనంతరం మెయిన్ రోడ్ల శుభ్రం,ఇంటింటి చెత్త సేకరణ జరగాలని మధ్యాహ్నం గ్యాంగ్‌వర్క్ చేపట్టాలన్నారు.ఇప్పటికే నూతనంగా డంపర్ బిన్లను, పుష్‌కార్ట్స్‌ని అందించామని,డివిజన్ల వారీగా అవసరం మేరకు అదనపు ట్రాక్టర్లను కూడా ఏర్పాటు చేసుకోవడానికి అనుమతి ఇచ్చామన్నారు.802మైక్రోప్యాకేట్స్ వారీగా మెరుగైన పారిశుధ్యం కోసం కృషి చేయాలని,విధుల్లో నిర్లక్ష్యంగా ఉండే వారిని విధుల నుండి సస్పెండ్ చేస్తామని హెచ్చరించారు. నగరంలో డి.ఓ.ట్రేడ్ లైసెన్సు ఉండాల్సిన సంఖ్యకన్నా తక్కువగా ఉన్నాయని,ఈనెల 15లోపు వార్డ సచివాలయాల వారీగా ట్రేడ్ లైసెన్స్‌లపై సమగ్రనివేదిక ఇవ్వాలన్నారు. 15వ తేది అనంతరం కార్యదర్శి, ఇన్స్పెక్టర్, సూపర్వైజర్లు, ప్రస్తుతం ఉన్నట్రేడ్ లైసెన్స్‌లు, రెన్యువల్ చేసుకున్నవి, నూతనంగా తీసుకోవాల్సినదానిపై సంతకాలు చేసిననివేదిక ఇవ్వాలన్నారు.అనంతరం నగరంల ట్రేడ్ లేకుండా కమర్షియల్ సంస్థలు ఉండానికి వీలులేదని,పర్యవేక్షణకు ప్రత్యేక బృందాలను ఏర్పాటుచేస్తామని తెలిపారు. ఈసమావేశంలో సిఎంఓహెచ్ఓ డాక్టర్ పిజె అమృతం,ఎంహెచ్ఓ రవిబాబు,సిటిప్లానర్ రాంబాబు,ఈఈలు సుందర్రామిరెడ్డి, కోటేశ్వర రావు,వెటర్నరీ సర్జన్ డాక్టర్ వెంకటేశ్వర్లు, ఏఎంహెచ్ఓ ఆనందకుమార్ శానిటరీ సూపర్వైజర్లు ఆయుబ్ ఖాన్,సోమశేఖర్, ప్రజారోగ్య విభాగసూపరిండెంట్ పోలేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# 14న వేణుగోపాలస్వామి కల్యాణం

**రెంటచింతల, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:** రెంటచింతలలోని వేణుగోపాలస్వామి ఆలయం తృతీయ వార్షికోత్సవం సందర్భంగా ఈ నెల 14న స్వామివారి కల్యాణం కనులపండువగా నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకుడు గొట్టిపాళ్ల కృష్ణమాచార్యులు చెప్పారు. ఆ రోజు ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు చెప్పారు. కన్నయ్యను పెళ్లికుమారుడిగా, రుక్మిణీదేవి, సత్యభామలను పెళ్లికుమార్తెలుగా చేసి కారంపూడి కృష్ణ కాంత్ ఆచార్యుల ఆధ్వర్యంలో కల్యాణ క్రతువు నిర్వహించనున్నారు. మాచర్ల ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి పాల్గొననున్నట్లు ఆలయ కమిటీ పేర్కొంది. వార్షికోత్సవానికి భక్తజనం తరలిరావాలని ఆలయ కమిటీ కోరారు.



# ఉత్సవమూర్తులకు ఊరేగింపు

**సత్తెనపల్లి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :** సత్తెనపల్లి పట్టణంలోని నరసరావుపేటరోడ్డులో వేంచేసియున్న శ్రీలక్ష్మి తిరుపతమ్మతల్లి - గోప్పయ్యస్వామి వార్ల 31వ కళ్యాణ వార్షికోత్సవాన్ని బుధవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఉత్సవమూర్తులకు ఊరేగింపు జరిగింది. దారి వెంట కోలాటాలు, భజనలతో భక్తులు స్వామివారు, అమ్మవారు నామస్మరణ చేస్తూ పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.



## లక్ష తులసి దళాలతో వాసవి అమ్మవారికి ప్రత్యేక అలంకరణ

సత్తెనపల్లి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త : నాగపౌర్ణమిని పురస్కరించుకొని కన్యకా పరమేశ్వరి అమ్మవారికి లక్ష తులసి దళాలతో ప్రత్యేక అలంకరణను బుధవారం నిర్వహించారు. పట్టణంలోని మెయిన్‌రోడ్డులో వేంచేసియున్న వాసవి అమ్మవారికి విశేష అలంకరణ, ప్రత్యేక కైంకార్యం జరిగాయి. దేవస్థాన అధ్యక్షులు వెంకటేశ్వర్లు, గోశాల ప్రెసిడెంట్ పెండ్యాల కాశీ మల్లేశ్వరరావు పాల్గొని మాట్లాడారు. గత 15 సంవత్సరాలుగా అమ్మవారికి ప్రత్యేక అలంకరణకు సహకరిస్తున్న కొప్పురావూరి కుటుంబసభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.




# కృష్ణానదిలో వైభవంగా నృసింహుని తెప్పోత్సవం

**మంగళగిరి,ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :** ఉండవల్లి కరకట్ట వద్ద కృష్ణానదిలో మాఘ పౌర్ణమి పర్వదినాన్ని పరిష్కరించుకొని బుధవారం మంగళగిరి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి తెప్పోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. తొలుత ఉదయం శ్రీ స్వామి వారు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానం వద్ద నుంచి ప్రత్యేక వాహనంపై స్వామివారు మేళ తాళాలతో గ్రామోత్సవంగా సీతానగరం శ్రీ ఆంజనేయ స్వామి వారి దేవస్థానంకు చేరుకున్నారు. అనంతరం దేవస్థాన ప్రధాన అర్చకులు దివి అనంత పద్మనాభచార్యులు, మాల్యవంతం శ్రీనివాస దీక్షకులు వైఖానస ఆగమానుసారంగా స్వామివార్లకు విశేష అభిషేకములు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్న ప్రసాద వితరణ జరిగింది. అనంతరం సాయంత్రం దేవస్థానం వద్ద నుంచి స్వామివారు ఊరేగింపుగా ఉండవల్లి కరకట్ట వద్ద కృష్ణానది వరకు చేరుకున్నారు. అనంతరం కృష్ణానదిపై దేవస్థానం అధికారులు ఏర్పాటు చేసిన పంటు (బోటు)పై స్వామివార్లను అధిష్టింపజేసి రంగు రంగు పూలమాలతో శోభాయమానంగా అలంకరించారు. బంగారు గరుడ వాహనంపై శ్రీదేవి భూదేవి సమేతుడైన నృసింహున్ని భక్తులు దర్శించుకుని తరించారు. ఉండవల్లి కరకట్ట వైపు నుండి ప్రారంభమైన స్వామివార్ల తెప్పోత్సవం, విజయవాడ దుర్గా ఘాట్ వరకు వెళ్లి, తిరిగి కరకట్టకు చేరుకోంది. అనంతరం స్వామివార్లను ప్రత్యేక వాహనంలో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానంకు చేరుకున్నారు. దేవస్థానం ఏసీ అండ్ ఈవో అన్నపురెడ్డి రామకోటి రెడ్డి పర్యవేక్షించారు.



# గ్రామాల్లో ఆధ్యాత్మిక శోభ వెల్లివిరియాలి

### -ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్

**పొన్నూరు, ఫిబ్రవరి 12,ప్రభాతవార్త:** గ్రామాల్లో ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసేందుకు దాతలు ముందుకు వచ్చి విరాళాలను అందించి నూతన దేవాలయాలను నిర్మాణం చేయడంతోపాటు



పురాతన దేవాలయాలను పునర్నిర్మాణం చేయడం వంటి కార్యక్రమాలు చేపట్టాలని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. మండల పరిధిలోని బ్రాహ్మణకోడూరు గ్రామంలో శ్రీ కోదండ రామస్వామి దేవాలయాన్ని పునర్నిర్మిస్తున్నారు. ఈ కార్యక్రమానికి అదే గ్రామానికి చెందిన యడ్లపల్లి భారతి రూ.5లక్షలు విరాళాన్ని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ చేతుల మీదుగా ఆలయ నిర్వాహకులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధూళిపాళ్ళ మాట్లాడుతూ గతంలో ప్రతి గ్రామంలో దేవాలయం ఉండాలన్న ఉద్దేశంతోనే నాటి మన పూర్వీకులు గ్రామాల్లో ఏదో ఒక ఆలయాన్ని నిర్మాణం చేయడం జరిగిందన్నారు. దేవాలయాలు ఆధ్యాత్మిక శోభకు నిలయాలన్నారు. మనసు ప్రశాంతతకు మన పూర్వీకులు దేవాలయాలను ఎంచుకున్నారన్నారు. దేవాలయాలన్నీ ఆగమశాస్త్రం ప్రకారం నిర్మాణం చేస్తారు కాబట్టి దేవాలయానికి వెళ్ళడంతోనే మనసుకు ప్రశాంతత చేకూరుతుందన్నారు. దేవాలయ నిర్మాణానికి యడ్లపల్లి భారతి విరాళాన్ని అందజేయడం అభినందనీయమన్నారు. యడ్లపల్లి భారతిని తక్కినవారు కూడా ఆదర్శంగా తీసుకొని దేవాలయ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరారు. ఎమ్మెల్యే వెంట గ్రామ మాజీ సర్పంచి రామినేని శ్రీనివాస్, టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు బండ్లమూడి బాబూరావు, మాదల వెంకటేశ్వరరావు తదితరులున్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బాసట ఆధ్వర్యంలో ప్రతిభా పరీక్ష

**యడ్లపాడు, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త :** మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదివే విద్యార్థులకు బాసట(సామాజిక, సాంస్కృతిక వేదిక) ఆధ్వర్యంలో ప్రతిభా పరీక్ష నిర్వహించటం జరుగుతుందని, ఇందులో భాగంగా ప్రతిభ కనపర్చిన వారికి 1.20లక్షల ఉపకార వేతనాలు అందించటానికి కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసినట్లు బాసట అధ్యక్షులు నూతలపాటి కాళిదాసు తెలిపారు. యడ్లపాడు గ్రామంలోని పీఆర్ విజ్ఞాన కేంద్రంలో బుధవారం నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో అయన తెలిపారు. ఈ సందర్భంగా అయన వివరిస్తూ



ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహించే ఉద్దేశంలో స్థానిక లూథరన్ ఉన్నత పాఠశాలలో ఈనెల 22వ తేది ఉదయం 10.30గంటల నుంచి 12గంటల వరకు ప్రతిభ పరీక్ష నిర్వహించటం జరుగుతుందన్నారు. బాసట విద్యా కమిటీ ఛైర్మన్ కల్లూరి శ్రీనివాసరావు, కార్యదర్శి సామినేని శ్రీనివాసరావు వివరిస్తూ పరీక్షలో తొలి ఐదు ర్యాంకులు సాధించిన విజేతలకు వరుసగా 50వేలు, 30వేలు, 20వేలు, 11వేలు, 9వేలు స్కాలర్‌షిప్‌లు అందజేస్తామని తెలిపారు. మొదటి మూడు ర్యాంకులకు ప్రవాసాంధ్రుడు అలోకం చంద్రశేఖర్, తదుపరి 4,5ర్యాంకులకు రావి సురేష్‌బాబు స్కాలర్‌షిప్ నగదు వితరణ చేసినట్లు తెలిపారు. పరీక్ష పూర్తయిన తర్వాత కారుచోల జడ్పీ పాఠశాల హెచ్‌ఎమ్ టి సుగంధరావుతో విద్యార్థులకు ప్రేరణ తరగతి నిర్వహించటం జరుగుతుందని, కావున ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగ పర్చుకోవాలన్నారు. పూర్తివివరాలకు 9490099991, 8247001265నంబర్లకు ఫోన్ చేసి వివరాలు తెల్సుకోవచ్చునన్నారు. కార్యక్రమంలో బాసట కోశాధికారి కేతా రామబ్రహ్మం, దాత రావి సురేష్‌బాబు పాల్గొన్నారు.


# పింఛన్ పొందటానికి అర్హతలు ఉన్న దివ్యాంగులను పరిశీలించిన న్యాయవాదులు, వైద్య బృంధం

**యడ్లపాడు, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త :** మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామంలో ఏపీ లీగల్ సర్వీసెస్ అథారిటీ అదేశాల మేరకు 0-19 ఏళ్ళ వయసు కలిగిన దివ్యాంగుల ఇళ్లను న్యాయవాదుల బృందం మరియు వైద్య సిబ్బంది బుధవారం సందర్శించారు. పింఛన్ పొందటానికి అర్హత ఉన్న దివ్యాంగులను వారు పరిశీలించారు. పింఛన్ పొందటానికి అర్హతలు ఉన్న వారి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. పింఛన్ కోసం దరఖాస్తు చేసుకునే విధానంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్యానెల్ లాయర్ వై శ్రీనివాసరావు, పారా లీగల్ వాలంటీర్ సురేష్, సీహెచ్‌వో పున్నారావు, హెల్త్ సూపర్‌వైజర్ రాజశేఖర్, అంగన్‌వాడీలు అషా కార్యకర్తలు పాల్గొన్నారు.



# రైతులకు సూచనలు అందించిన వ్యవసాయ శాఖ అధికారులు

**యడ్లపాడు, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త :** మండల పరిధిలోని జాలాది, జగ్గాపురం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా బుధవారం వ్యవసాయ శాఖ జిల్లా



వనరుల కేంద్రం డిడిఏ ఎం శివకుమారి, డివిజన్ సహాయ సంచాలకులు మస్తానమ్మ, ఏవో సిహెచ్ సరిత పంటలను పరిశీలించి రైతులకు సూచనలు అందజేరు. ఈ సందర్భంగా వారు వివరిస్తూ శనగ పైరు 45నుండి50 రోజులు ఉన్న శనగ పైరుకు బెట్ట పరిస్థితులు ఉన్నందున రైతులు తేలికపాటి నీటి తడులను లేదా స్ప్రింక్లర్ సహాయంతో నీటి తడులు ఇచ్చుకున్న మంచి దిగుబడి తీసుకోవచ్చని లేదా 2శాతం యూరియా ద్రావణాన్ని మరియు 19.19.19లను 1.5-2గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని సూచించారు. మొక్క జొన్న సాగు చేస్తున్న రైతులకు కత్తెర పురుగు నివారణకు మందులు క్లోరిఫైరిఫాస్ 2ఎమ్‌ఎల్ లేదా ఎమామెక్టిన్ బెంజోమెట్ 0.5గ్రాములు లేదా క్లోర్‌ట్రినిప్రోల్‌0.3ఎమ్‌ఎల్ నీటికి కలిపి మువ్వలో మాత్రమే పడే విధంగా పిచికారి చేసుకున్న యెడల సమర్థవంతంగా కత్తెర పురుగు నివారించుకోవచ్చునని తెలిపారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించిన సాయిబాబు


**యడ్లపాడు, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఉన్నవ, యడ్లపాడు, లింగారావుపాలెం, జగ్గాపురం గ్రామాలలోని ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్లను కలిసి తమ ఓటును టిడిపి బలపర్చిన నాయకులకు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా అయన వివరిస్తూ స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అదేశాలను సారంగా ప్రచారం నిర్వహించుతున్నామని తెలిపారు.

# అంబేద్కర్ ఆలోచన క్యాలెండర్ ఆవిష్కరణ

**గురజాల, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:** పట్టణంలోని కోర్టు వద్ద న్యాయవాది కలివెల ప్రభుదాసు బుధవారం అంబేద్కర్ ఆలోచన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు చల్లా రామిరెడ్డి, కె హరిసత్యనారాయణ, చలమరాజు, కోటేశ్వరరావు, శ్యామలాదేవి, జ్ఞానసుందరి, ప్రసాదరావు, ఎస్‌కే సైదా, ఝాన్సీ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# జిజె కిషోర్‌కు మూడు బంగారు పతకాలు

**గుంటూరు స్పోర్ట్స్,ఫిబ్రవరి 12,ప్రభాతవార్త :** స్థానిక గోరంట్లలోని నెక్స్ట్ జెన్ ఇంటర్నేషనల్ స్కూల్లో వ్యాయామ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న జిజె కిషోర్ అనంతపురంలో జరిగిన ఏపి స్టేట్ మాస్టర్ అథ్లెటిక్ పోటీల్లో పురుషుల 65ప్లస్ విభాగంలో మూడు బంగారుపతకాలు సాధించారు.జావిలిన్,హైజంప్,ట్రిపుల్ జంప్ ఈవెంట్‌లో బంగారు పతకాలు సాధించి బెంగళూరులో మార్చి4 నుండి 9వ తేది వరకు జరిగే జాతీయ మాస్టర్ అథ్లెటిక్స్ పోటీల్లో ఆంధ్రప్రదేశ్ జట్టు నుంచి పాల్గొంటున్నారు.జాతీయ పోటీలకు జిజె కిషోర్ ఎంపికైనందుకు గాను స్కూల్ యాజమాన్యం,సీనియర్ క్రీడాకారులు అభినందనలు తెలిపారు.



# అబద్దాలు,మోసాలతో వైకాపా ప్రజల్ని వంచించి రాష్ట్రాన్ని దోచేసి అప్పుల కుప్పగా మార్చింది : దేగల ప్రభాకర్

**గుంటూరు క్రైమ్,ఫిబ్రవరి 12,ప్రభాతవార్త :** అబద్దాలు,మోసాలతో వైసిపి ప్రజల్ని వంచించి రాష్ట్రాన్ని దోచేసి అప్పుల కుప్పగా మార్చారని ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దేగల ప్రభాకర్ ధ్వజమెత్తారు.గుంటూరు అర్బన్ టిడిపి కార్యాలయంలో ప్రభాకర్ విలేకరులతో మాట్లాడారు.2.0అనేది జగన్ చివరి వెర్షన్ కాబోతుందన్నారు.ఏపి ప్రజలు ఫ్యాన్‌పార్టీ అధినేత జగన్‌ను ఇక నమ్మే ప్రసక్తే లేదని ఆయన చెప్పారు.టిడిపి కూటమి ప్రభుత్వం పై రాష్ట్ర ప్రజలకు భరోసా కలిగిందని చెప్పుకొచ్చారు.లండన్ నుంచి దిగగానే జగన్ రెడ్డి చేస్తున్న వ్యాఖ్యలు విడ్డూరంగా ఉన్నాయని ప్రభాకర్ అన్నారు.అవినీతి,విద్వేషమనే కవచాలతో వైసీపీని కాపాడుకుంటున్నారని చెప్పారు.క్రిమినల్ కేసులున్న వారు పాలకులయితే జరిగే నష్టప్రభావం రాష్ట్రం గత ఐదేళ్ళు చవిచూసిందని అన్నారు.హత్యలు చేసి దర్జాగా పాలన సాగించి,తమ తప్పులు కప్పిపుచ్చుకునేందుకకు నిసిగ్గుగా ఎదుటివారిపై బురదజల్లారని మండిపడ్డారు.



# ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలి : ఎమ్మెల్యే యరపతినేని

**పిడుగురాళ్ల, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:** ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలని గురజాల శాసనసభ్యుడు యరపతినేని శ్రీనివాసరావు ఆకాంక్షిచారు. బుధవారం పట్టణంలోని మండల రెవెన్యూ కార్యాలయం వద్ద నిర్వహించిన శ్రీదేవి, భూదేమి సమేత శ్రీవేంకటేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవంలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేంకటేశ్వరస్వామి కరుణా కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నారు. హనుమాన్ దీక్షితులు, ఎస్ రంగనాథ్ సింగరాచార్యులు ప్రత్యేక పూజలు జరిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉన్నం నాగమల్లికార్జునరావు, టీడీపీ పట్టణ అధ్యక్షుడు పాండురంగ శ్రీనివాసరావు, ఆలయ కమిటి అధ్యక్షుడు ఏలూరి రామాంజనేయులు, ప్రధాన కార్యదర్శి అంబటి



హనుమంతురావు, కోశాధికారి మున్నంగి కోటేశ్వరరావు, గౌరవాధ్యక్షురాలు వట్టికొండ పుణ్యవతి, ఉపాధ్యక్షుడు రంగారెడ్డి, కొలిశెట్టి మాధవ, అబి, అంకమ్మరావు, వడ్డవల్లి సాంబశివరావు, కొల్లి రామకృష్ణ, ఆత్మకూరు రాంబాబు, రోళ్ల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం మల్లవోలు గ్రామంలోని శ్రీరాజ్యలక్ష్మి సహిత లక్ష్మీ నరసింహస్వామి 33వ వార్షిక కళ్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# ఘంటసాల మన తెలుగు జాతీకే గర్వకారణం

**గుంటూరు కల్చరల్,ఫిబ్రవరి 12,ప్రభాతవార్త :** లలిత సంగీత ప్రపంచంలో గాయకుడిగా కొట్లాది తెలుగువారి గుండెల్లో గూడుకట్టుకొని సుస్థిరస్థానం సంపాదించిన ఘంటసాల మన తెలుగు జాతికే గర్వకారణమని అవగాహన మనమూ పాడుదాం రండి బృంద సభ్యులు నివాళులర్పించారు.కార్యక్రమంలో రంగస్థల నటుడు,గాయకుడు ఘనశ్యామాచార్యులు మాట్లాడుతూ ఘంటసాల లాగా తెలుగు వారి జీవితాల్లో మమేకమై,వారి జీవితాల్లో దైనందిన భాగంగా మిగిలిపోయిన గాయకులు మరోకరు కానరారన్నారు. 1949నుంచి 1974వరకు వందలాది మరువలేని,మరపురాని గీతాలను భాణీలు సమకూర్చిన ఘంటసాల శతాధిక చిత్రలకు



సంగీత దర్శకత్వం వహించారన్నారు.ప్రముఖ గాయని యార్లగడ్డ లక్ష్మీ మాట్లాడుతూ తమ పాట ఘంటసాల నోట రావాలని ఆరోజుల్లో ప్రతి గేయరచయిత,సంగీత దర్శకుడు,నటుడు తహతహలాడారంటే ఘంటసాల ఎంత గొప్ప గాయకుడో అర్ధమవుతుందన్నారు.అవగాహన సాంస్కృతిక కార్యక్రమాల కోఆర్డినేటర్ బిళ్ళా అశోక్ మాట్లాడుతూ ఘంటసాల స్వరం తెలుగువారికి ఒక వరమన్నారు.కార్యక్రమంలో గాయనీ గాయకులుసాయిబాబు,లక్ష్మీ,రజని,కవులు జమదగ్ని,భాగ్యలక్ష్మిలు ఘంటసాలకు నివాళులర్పించారు.

# అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం

**గుంటూరు విద్య,ఫిబ్రవరి 12,ప్రభాతవార్త :** అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఫిలిప్ మోరిస్ ఇంటర్నేషనల్ కంపెనీ(పిఎంఐ) ఇండియా అనుబంధ సంస్థ,ఐపిఎం ఇండియా,భారతదేశ ఆర్థిక ప్రయోజనాలు,జాతీయ భద్రత,ప్రజారోగ్యాన్ని కాపాడేందుకు కీలకమైన బ్లాక్ మార్కెట్ పొగాకు వాణిజ్యాన్ని నిర్మూలించేందుకు వివిధ రంగాలకు చెందిన అంతర్జాతీయ సహకారానికి పిలుపునిచ్చాంది.ఫిక్కి కాస్కెట్ నివేదిక ప్రకారం అక్రమ వ్యాపారం ఒక ప్రపంచ సంక్షోభంగా పేర్కొంది.ఇది ప్రపంచ స్థూల జాతీయోత్పత్తి లో 3శాతం కన్నా ఎక్కువకు సమానమైన ఏడాదికి 2ట్రిలియన్ డాలర్ల అంచనా వేయబడిన షాడో ఆర్థిక వ్యవస్థను పెంచుతుందని అభిప్రాయపడింది.అక్రమ వ్యాపారం చట్టబద్ధమైన వ్యాపాలను బలహీనపరుస్తుందని,ప్రభుత్వాలకు రావలసి కీలకమైన ఆదాయానికి గండి కొడుతుందని వెల్లడించింది.నేర సంస్థలకు నిధులు సమకూరుస్తూ,వినియోగదారులకు నియంత్రణ లేని ఉత్పత్తులకు అందేలా చేస్తుందని ఆరోపించారు.అక్రమ పొగాకు వ్యాపారం తీవ్రమైన ముప్పు,ఇది ఆర్థిక వృద్ధిని,అభివృద్ధిని అణచివేస్తుంది.నకిలీల నుంచి వినియోగదారులను రక్షించడం,ఉత్పత్తుల అక్రమ రవాణాను,నకిలీని నిరోధించడం చాలా ముఖ్యం,అక్రమ పొగాకు వాణిజ్యానికి వ్యతిరేకంగా పోరాటంలో పిఎంఐ ముందంజలో ఉందని,బ్లాక్ మార్కెట్‌ను అరికట్టాల్సిన తక్షణ అవసరం ఎంతైనా ఉందని ఐపిఎం ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ నవనీల్‌కర్ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# సిఎంఏ,ఇంటర్ ఫలితాల్లో శ్రీమేధ విద్యార్థుల ప్రభంజనం

**గుంటూరు విద్య,ఫిబ్రవరి 12,ప్రభాతవార్త :** ది ఇనిస్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా ప్రకటించిన సిఎంఏ ఫైనల్,ఇంటర్‌ఫలితాల్లో శ్రీమేధ విద్యార్థులు 2ఆలిండియా టాప్ ర్యాంకులతో పాటు అత్యధిక పాస్ పర్సంటేజ్ సాధించారని సంస్థ చైర్మన్ సిఏ అన్నా నందకిషోర్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 20సంవత్సరాలుగా సిఏ,సిఎంఏ కోర్సుల్లో 450కి పైగా ఆలిండియా ర్యాంకులు సాధించా మన్నారు.

-సిఎమ్ఏ ఫైనల్ విభాగంలో షేక్ మహ్మద్ ఆలీ 800మార్కులకు గాను 553మార్కులతో ఆలిండియా 18వ ర్యాంకుసాధించారని తెలియజేశారు.



-సిఎంఏ ఇంటర్ విభాగంలో కె.యోగితారెడ్డి 800మార్కులకు గాను 561మార్కులతో ఆలిండియా 27వ ర్యాంకు సాధించారని తెలియజేశారు.వీరితోపాటు జి.రామ్‌చరణ్ తేజ 442,డి.వెంకట రామిరెడ్డి 437, ఎం.మోక్షిత 431, జి.స్వాతి 430మార్కులు సాధించారన్నారు.ఇంటర్మీడియట్ నుండి సిఏ,సిఎంఏ కోర్సులకు అనుభవజ్ఞులైన అధ్యాపకులచే క్రమశిక్షణతో కూడిన కోచింగ్ అందించడం ద్వారా తమ విద్యార్థులు ఆలిండియా టాప్ ర్యాంకుల సాధించారన్నారు.ఈ ఘనత సాధించడానికి అధ్యాపక,అధ్యాపకేతర బృందం సహకారం ఎంతగానో ఉందని వారికి అభినందనలు తెలిపారు.సిఎంఏ ఇంటర్ పూర్తయిన విద్యార్థులకు ఐసిఎంఏఐ సంస్థ నెలకు రూ.25000/- ఇంటర్న్‌షిప్ ఫీజుతో మంచి అవకాశాలు కల్పిస్తున్నారన్నారు.వాటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని మంచి కామర్స్ ప్రొఫెషనల్ గా ఎదగాలి అని కోరారు.టాపర్లను మరియు ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని,విద్యార్థులను శ్రీమేధ చైరమ్మన్ సిఏ అన్నా నందకిషోర్,డైరెక్టర్ శ్రీలక్ష్మి,అధ్యాపక,అధ్యాపకేతర బృందం అభినందించారు.

# గడపాడు ప్రధాన రహదారికి మహర్దశ

### - ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ప్రత్యేక చొరవతో రూ.12 లక్షలతో అద్వాన రహదారికి కొత్త రూపు

**పెదకూరపాడు, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :** లగడపాడు సత్రం సెంటర్ నుండి కన్నగండ్ల వెళ్ళేందుకు ఎంతో కీలకమైన మార్గం



ఆక్రమణలకు గురై రహదారి కుంచించుకుపోయి గుంతల పడి ప్రమాదభరితంగా ఉన్న మార్గాన్ని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ప్రత్యేక చొరవ తీసుకొని అధ్వాన్నంగా ఉన్న రహదారికి కొత్త రూపునిచ్చారు. మొత్తం 12 లక్షల కేటాయించడంతో ఏడు మీటర్ల మేర సి.సి.రహదారి నిర్మాణం పూర్తి చేసుకుంది. బుధవారం సి.సి.రహదారి నిర్మాణాన్ని పిఆర్ఏఈ రమేష్‌తో కలిసి జిల్లా తెలుగుదేశంపార్టీ కార్యదర్శి అర్తిమల్ల రమేష్ పరిశీలించారు. ఎంతో కీలకమైన మార్గాన్ని గత వైకాపా ప్రభుత్వం గాలికి వదిలేసిందన్నారు. లగడపాడు గ్రామానికి మణిహారంలా ఈ రోడ్డు రూపుదిద్దుకుందన్నారు. సి.సి.రహదారికి నీటి క్యూరింగ్ పనులు జరుగుతున్నాయని నెలాఖరుకి వాహన చోదకులు గ్రామస్తులు హాయిగా రాకపోకలు సాగించవచ్చునన్నారు. కార్యక్రమంలో లగడపాడు గ్రామ పెద్ద, టిడిపి సీనియర్ నాయకులు వట్టికూటి శివయ్య, నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షులు మక్కెన సాగర్, టిడిపి యువ నాయకుడు నెల్లూరు మల్లికార్జున్ ఉన్నారు.

# పుస్తకాలపై మతోన్మాదుల దాడులను ప్రతిఒక్కరూ ఖండించాలి

**గుంటూరు కల్చరల్,ఫిబ్రవరి 12,ప్రభాతవార్త :** తిరుపతిలో ఏర్పాటు చేసిన విశాలాంధ్ర పుస్తక ప్రదర్శనశాల వద్ద కొంతమంది మతోన్మాధులు రెచ్చిపోయి పెరియార్ జీవిత చరిత్ర పుస్తకాలు అమ్మరాదంటూ పుస్తక ప్రదర్శనపై దాడి చేయడం హేయమైన చర్య అని అవగాహన సంస్థ సభ్యుల సమావేశం నిరసించింది.సంస్థ కార్యాలయంలో అభ్యుదయ సాహిత్యంపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ సమావేశం జరిగింది.సమావేశంలో అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ తిరుపతిలో పుస్తక ప్రదర్శనపై జరిగిన దాడా యావత్ అభ్యుదయ భావజాలంపై జరిగిన దాడే అన్నారు.ఒక పుస్తక ప్రచురణ నిలిపి వేయించో,పుస్తకాని చించివేసే ఏర్పాట్ల తోనో భావజాలాన్ని అంతం చేయలేరనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు.పుస్తకం తల్లి లాంటిదని,పుస్తకం పై దాడి తల్లిపై దాడే అన్నారు.వ్యక్తిభావ స్వేచ్ఛకు నిదర్శనం పుస్తకమని అలాంటి పుస్తకాలను విక్రయించకూడదని చెప్పటం సిగ్గుచేటన్నారు.విశ్లేషకులు ఎన్.సదాశివమ్ మాట్లాడుతూ హైదరాబాద్ పుస్తక మహోత్సవంలో ఎన్.వేణుగోపాల్‌పై జరిగిన దాడి,తిరుపతి లో స్టాల్‌లో ఒక పుస్తకాన్ని చించి తగుల పెట్టడానికి చేసిన ప్రయత్నం లాంటివి భావ ప్రకటన స్వేచ్ఛపై మతోన్మాధులే చేస్తున్న దాడుల్లో భాగమేనన్నారు.ప్రగతికాముకులు,లౌకికప్రియులు,శాంతి సామరస్యాలను కోరుకునే వారందరూ ఇటువంటి దుశ్చర్యలను ఐక్యంగా నిరసించాలన్నారు.సమావేశంలో సంస్థ సభ్యులు బి.జనార్ధనరావు, పి.భావన్నారాయణ,వెంకటరత్నం,సింగరయ్యలు ప్రసంగించారు.

# లెదర్ పార్క్ ఏర్పాటుకు స్థల పరిశీలన చేసిన కొరియన్ బృందం

**వినుకొండ,ఫిబ్రవరి12,ప్రభాతవార్త:** పారిశ్రామిక అభివృద్ధిలో భాగంగా మండలంలోని వెంకుపాలెం వద్ద లెదర్ పార్కు ఏర్పాటు కాబోతుంది. ఈ మేరకు పార్కు ఏర్పాటు కోసం సర్వే నెంబర్ 1లో కేటాయించిన 98.20 ఎకరాల రెవిన్యూ భూములను ఏపీఐఐసికి కేటాయించారు. బుధవారం మాజీ ఎమ్మెల్యే మక్కెన, జిల్లా అధికారులతో కలసి కొరియన్ బృందం స్థలాన్ని పరిశీలించారు. ఈ పార్కు



నిర్మాణం వల్ల 30 వేల మంది చర్మకారులకు ఉపాధి లభించనుంది. కూటమి ప్రభుత్వంపై ప్రజలు పెట్టుకున్న నమ్మకానికి అనుగుణంగా వినుకొండ ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ప్రభుత్వ చీఫ్‌విప్, స్థానిక ఎమ్మెల్యే జీ.వీ, నర్సరావుపేట ఎంపి కృష్ణదేవరాయలు నిరంతరం పని చేస్తున్నారని వినుకొండ ప్రాంతానికి మంచి రోజులు వచ్చాయని ఈ సందర్భంగా మక్కెన పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ దస్తగిరి, బీజేపీ నాయకులు లెనిన్, జనసేన నాయకులు నాగశ్రీనురాయల్, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మహాకుంభమేళాలో పుణ్యస్నానం ఆచరించిన జీవీ



**వినుకొండ,ఫిబ్రవరి12,ప్రభాతవార్త:** ఉత్తరప్రదేశ్ ప్రయాగ్‌రాజ్ నందు జరుగుతున్న మహాకుంభమేళాలో ఏపీ ప్రభుత్వ చీఫ్‌విప్ జీ.వీ ఆంజనేయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జీ.వీ పవిత్ర సంగమంలో పుణ్యస్నానం ఆచరించారు. కుంభమేళాలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు.

# రైస్‌మిల్లుపై 6ఏ కేసు నమోదు



**నూజెండ్ల,ఫిబ్రవరి12,ప్రభాతవార్త:** మండలంలోని కొత్తనాగిరెడ్డిపల్లి గ్రామంలోని రైస్ మిల్లుపై రెవిన్యూ అధికారులు బుధవారం దాడులు జరిపారు. 527 బస్తాల అక్రమ రేషన్‌బియ్యం స్వాధీనం చేసుకొని ఈ మేరకు 6ఏ కేసు నమోదు చేశారు. ఇంచార్జి డిఎస్‌వో సుశీల, తహాశీల్దార్ జి. రమేష్‌కుమార్, డిటి బాల వెంకటేశ్వర్లు, వీఆర్వో ఆనంద్ తదితరులు ఈ దాడుల్లో పాల్గొన్నారు.

# ఘనంగా రవ్వారం శ్రీ కొండగురునాధస్వామి తిరునాళ్ళ

**వినుకొండ,ఫిబ్రవరి12,ప్రభాతవార్త:** మండలంలోని రవ్వారం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ కొండగురునాధస్వామి తిరునాళ్ళ అంగరంగ వైభవంగా బుధవారం నిర్వహించారు. భక్తులకు వేకువజాము నుంచి కొండకు చేరుకొని స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు చేశారు. రవ్వారం గ్రామంతోపాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, జిల్లా వాసులు తిరునాళ్ళకు వేలాదిగా పాల్గొని స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. తెదేపా నాయకులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు తిరునాళ్ళ సందర్భంగా స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారి ఆశీస్సులు గ్రామస్తులతోపాటు ప్రతి ఒక్కరిపై ఉండాలని కోరుకున్నారు. వినుకొండ నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం చేపడుతున్న ప్రతి అభివృద్ధి కార్యక్రమం అడ్డంకులు తొలగిపోయి నిర్విరామంగ కొనసాగాలని, పంటలు బాగా పండి రైతన్నలకు మేలు జరగాలని ప్రార్థించారు. అనంతరం వివిధ సామాజిక వర్గాలకు





చెందిన సత్రాల్లో ప్రజలకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. తిరునాళ్ళ సందర్భంగా మూడు భారీ విద్యుత్ ప్రభలను ఏర్పాటు చేసి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఐనవోలు ఎస్ఐ కృష్ణారావు ఆధ్వర్యంలో పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసిన ప్రజలకు, భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా చర్యలు తీసుకున్నారు.

# అగ్రిగోల్డ్ బాధితుల సమస్యలు పరిష్కరించాలి : ముప్పాళ్ళ

**అమరావతి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :** అగ్రిగోల్డ్ బాధితుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం పైసా ఖర్చు చేయాల్సిన అవసరం లేదని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి




ముప్పాళ్ళనాగేశ్వరరావు అన్నారు. బుధవారం అమరావతి జేబి గార్డెన్‌లో రాష్ట్ర అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. అగ్రిగోల్డ్ సంస్థ చేసిన ఆర్థిక మోసానికి సుమారు 600 మంది బాధితులు ఆత్మహత్యకు గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. బాధితులలో ఆత్మవిశ్వాసాన్ని నింపేందుకు రాష్ట్ర వ్యాప్తంగా 33 రోజుల పాటు బస్సు యాత్ర చేపట్టి 150 కు పైగా అసోసియేషన్ సభలు నిర్వహించిందని గుర్తు చేశారు. వేలాది మంది బాధితులను సమీకరించి సాగించిన పోరాట ఫలితమే అగ్రిగోల్డ్ ఆస్తుల అటాచ్మెంట్ అని గుర్తు చేశారు. రెండు రోజుల పాటు జరిగే సమావేశాల్లో రాష్ట్ర నలుమూలల నుంచి ఏజెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ పాల్గొందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంటూరు సిపిఐ కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్, పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి రాంబాబు, హనుమరెడ్డి, అసోసియేషన్ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, పెదకూరపాడు నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి మునగోటి శ్రీనివాసరావు, బైరాపట్నం రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఉర్దూ విద్యార్థుల నమోదు పెంచాలి

### -ఉర్దూ పాఠశాలల ఉప తనిఖీ అధికారి ఎండి ఖాశిం

**పొన్నూరు, ఫిబ్రవరి 12,ప్రభాతవార్త:** ఉర్దూ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచాలని,



అందుకు అవసరమైతే గ్రామస్తుల సహాయం తీసుకోవాలని ఉర్దూ పాఠశాలల ఉప తనిఖీ అధికారి ఎండి ఖాశిం ఆదేశించారు. మండల పరిధిలోని పెద ఇటికంపాడు మండల పరిషత్ ఉర్దూ పాఠశాలను తనిఖీ చేశారు. పాఠశాల రికార్డులను పరిశీలించారు. ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఇటికంపాడు ప్రధానోపాధ్యాయిని నూర్జహాన్‌కు పలు సూచనలు చేశారు. అదేవిధంగా గాజులపాలెంలోని స్పెషల్ మునిసిపల్ ఉర్దూ పాఠశాలను సందర్శించారు. విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. రానున్న ఎఫ్ఏ-4 పరీక్షలకు సిలబస్ పూర్తయ్యే విధంగా చూడాలని, విద్యార్థులను పరీక్షలకు సంసిద్ధులను చేయాలని కోరారు. మొత్తం 42మంది విద్యార్థులు న్నట్లు, అందులో 39మంది హాజరుకావడం, నూరుశాతం మధ్యాహ్న భోజనం చేయడం పట్ల ప్రధానోపాధ్యాయుడిని అభినందించారు. ఉర్దూ పాఠశాలలకు మంచి భవిష్యత్తు ఉందని, ఉర్దూ పాఠశాలలను బోలపేతం చేయాలని, అభివృద్ధి పథంలోకి తీసుకెళ్ళే విధంగా చూడాలన్నారు.


# త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం

**తాడేపల్లి,ఫిబ్రవరి 12,ప్రభాతవార్త :** మాఘమాసం లోని మాఘ పూర్ణిమ,రథసప్తమి,శివరాత్రి పండుగల ప్రత్యేకతపై త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం చేస్తున్నారు.త్రైత సిద్ధాంత ఆదికర్త ఆచార్య ప్రభోధానంద యోగీశ్వరస్వామి రచించిన త్రైత సిద్ధాంత భగవద్గీత,మరియు అనుబంధ గ్రంథాలను మాఘమాసం ప్రత్యేకతని పురస్కరించుకొని గ్రామంలోని ఇంటింటికి తిరిగి ప్రచారం నిరవ్వహిస్తూ మాఘమాసం శుక్ల చతుర్ధశి నాడు శివరాత్రిగా నిర్ణయించారని,పూర్వం నిరాకార పరమాత్మకు గుర్తుగా గర్భగుడి అవసరం లేని నిరాకార పరమాత్మను ఈశ్వరలింగంగా చూపించారని



తెలియజేశారు.అలాగే మాఘపూర్ణిమ భగవంతుని జన్మను తెలియజేస్తుతందని,సాకార భగవంతుడు కి గర్భగుడి ఉంటుందని,సప్త నాడీ కేంద్రాలు గోపురంలోని 7ద్వారాలుగా ఉన్నవి అని రథసప్తమి పండుగ తెలియజేస్తుంది.దేవాలయాలు సగుణోపాసన,నిర్గుణోపాసన వ్యత్యాసాలను తెలియపరుస్తున్నవని,కావున మాఘమాసం లో సగుణ,నిర్గుణ పూజల విశేషత తెలుసుకోవడం వలన ధర్మములేవో,అధర్మములేవో తెలుసుకోగలిగే విచక్షణకు అవకాశం ఉందన్నారు.రథసప్తమి మావన దేహంలోని సప్తనాడీ కేంద్రాల విధానంకు సూచనల అని తెలిపారు.కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం ప్రభోద సేవాసమితి-ఇందూ జ్ఞాన వేదిక గుంటూరు కమిటీ అధ్యక్షులు,సభ్యులు రౌతు శ్రీనివాసరావు,ఆర్.రామకృష్ణ,బి.శివలింగం నాయక్,టి.బ్రహ్మం,పట్టాభి శ్రీను,జె.హరిబాబు,సుబ్బారావు,అంకమ్మరావు,ఏ.అరుణ,షేక్ దిల్‌షా తదితరులు పాల్గొన్నారు.

## రంగ రంగ వైభవంగా శ్రీబాలకోటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం



**అమృతలూరు, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:** గోవాడ గ్రామంలో వేంచేసియున్న శ్రీ బాలకోటేశ్వర స్వామి వారికి మహాశివరాత్రి సందర్భంగా శివరాత్రి ముందు ఆనవాయితీగా నిర్వహిస్తున్న వార్షిక కళ్యాణ మహోత్సవం దేవస్థానంలో మంగళవారం రాత్రి రంగ రంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గోవాడ వాస్తవ్యులు పావులూరి రమేష్ దంపతులు స్వామివారికి తలంబ్రాలు, పట్టు వస్త్రాలు సమర్పించారు. కళ్యాణ మహోత్సవంలో ప్రత్యేక వ్యాఖ్యానితులుగా "ప్రవచన భారతి" బిరుదాంకితులైన వేదాంతం సునీత వేదాంతం బద్రీనాథ్ ఈ మహోత్సవాని పురస్కరించుకొని ప్రత్యేకమైన వ్యాఖ్యానాన్ని చేస్తూ కళ్యాణ ఘట్టాలను భక్తులకు వివరించారు. కళ్యాణ మహోత్సవాన్ని దేవస్థానం అర్చకులు స్వర్ణ శ్రీనివాసశర్మ, శ్రీధర్ శర్మ, నిర్వహించారు. దేవస్థానం ఇఓ అశోక్‌కుమార్ స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించారు. అనంతరం పావులూరి రమేష్ దంపతులు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## రేషన్ సరఫరాపై డీలర్‌లు, ఎండియూ ఆపరేటర్‌లకు సమావేశం



**అమృతలూరు, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:** ప్రభుత్వం సరఫరా చేస్తున్న నిత్యవసర వస్తువులను సకాలంలో సరఫరా చేస్తామని బాపట్ల జిల్లా సివిల్ సప్లయి అధికారి తెలిపారు. స్థానిక తహశీల్థార్ కార్యాలయంలో బుధవారం డీలర్‌లకు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్‌లకు, ఎండియూ ఆపరేటర్‌లకు సమావేశం నిర్వహించి రేషన్ సరకుల సరఫరా గురించి పలు సూచనలు సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో తహశీల్థార్ కె.నెహ్రూబాబు, డిటి శివయ్య, సిఎస్ డిటి, ఎంఎల్ఎస్ పాయింట్ ఇన్‌చార్జ్, తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేసిన ఆర్టీసీ అధికారులు, ఉద్యోగులు



**నరసరావుపేట, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :** నరసరావుపేట ఆర్టీసీ డిపో ఆవరణలో బుధవారం అధికారులు, ఉద్యోగులు రక్తదానం చేశారు. రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా డిపోలోని మెడికల్ డిస్పెన్సరీ లో రక్తదాన శిబిరాన్ని జిల్లా రవాణాశాఖాధికారి ఎన్.శ్రీనివాసరావు ప్రారంభించారు. జిల్లాలోని ఆరు డిపోల నుండి 56 మంది ఆర్టీసీ ఉద్యోగులు రక్తదానం చేశారన్నారు. మెడికల్ ఆఫీసర్ ఎన్.నరసింహారెడ్డి, బ్లడ్ బ్యాంక్ ప్రతినిధి కె.రామేశ్వరి రక్తదాన కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. రక్తదానం చేయడం వలన కలిగే ప్రయోజనాలను తెలియజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న వారికి డాక్టర్ నంద్యాల నరసింహారెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.

## రాష్ట్ర వేర్ హౌసింగ్ కార్పోరేషన్ స్టాండింగ్ కౌన్సిల్‌గా వేణుమాధవరావు



**నరసరావుపేట, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :** రాష్ట్ర వేర్ హౌసింగ్ కార్పోరేషన్ స్టాండింగ్ కౌన్సిల్‌గా నరసరావుపేట పట్టణానికి చెందిన వేణుమాధవరావు నియమితులయ్యారు. ప్రభుత్వం ఈ మేరకు బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. వేణుమాధవ్ రాష్ట్ర హైకోర్టులో వేర్ హౌసింగ్ కార్పోరేషన్ తరపున మూడు సంవత్సరాల పాటు న్యాయసేవలు అందిస్తారు. 1998లో న్యాయశాస్త్రాన్ని పూర్తి చేసిన వేణుమాధవరావు 1999లో న్యాయవాదిగా, బార్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్‌లో నమోదయ్యారు. హైకోర్టు డిజిగ్నేటెడ్ సీనియర్ న్యాయవాది అయిన జి.ఎల్.వి.రమణమూర్తి వద్ద జూనియర్‌గా మెళకువలను నేర్చుకున్నారు. ఈ సందర్భంగా వేణుమాధవరావును పలువురు న్యాయవాదులు అభినందించారు.

## ఏపి ఎలక్ట్రిసిటి ఎంప్లాయీస్ యూనియన్ 1104 ప్లాటినం జూబ్లీ వేడుకలు

**నరసరావుపేట, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :** ఏపి ఎలక్ట్రిసిటి ఎంప్లాయీస్ యూనియన్ 1104 ప్లాటినం జూబ్లీ వేడుకలను బుధవారం స్థానిక జిల్లా విద్యుత్‌శాఖ కార్యాలయ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. గుంటూరు జిల్లా అధ్యక్షులు సి.హెచ్.కొండలు జెండా ఆవిష్కరించారు. సూపరింటెండెంట్ ఇంజనీర్ డాక్టర్ పత్తిపాటి విజయ్‌కుమార్ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాంబొట్ల కార్యక్రమానికి హాజరై అసోసియేషన్ నాయకులకు అభినందనలు తెలిపారు. 1950లో విద్యుత్‌శాఖలో యూనియన్ స్థాపన జరిగిందన్నారు. 75 సంవత్సరాల నుండి ఉద్యోగులు, కార్మికుల సమస్యల పరిష్కారానికి యూనియన్ పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు కోసూరి రవిశంకర్, ఆర్.బంగారయ్య, రవిచంద్ర, రామయ్య, మన్నయ్య, నిత్యానందం, శ్రీనివాసరావు, కార్మికులు పాల్గొన్నారు.

## కిశోరి వికాసంపై విద్యార్థినులకు అవగాహన

**నరసరావుపేట, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో



కిశోరీ వికాసంపై జిల్లా అధికారి ఉమాదేవి అధ్యక్షతన విద్యార్థినులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. రావిపాడు సెయింట్‌మేరీస్ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ ఉమామహేశ్వరి, జిల్లా శిశు సంక్షేమశాఖ జిల్లా అధికారులు కృష్ణారెడ్డి, ప్రశాంతి, కె.శైలజా పాల్గొని మాట్లాడారు. బాల్య వివాహాల వలన కలిగే నష్టాలను వివరించారు. అలాగే గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి అవగాహన కల్పించారు. పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలన్నారు. అంగన్‌వాడీ సెంటర్లలో చిన్నారులకు ప్రభుత్వం అందించే పోషహారాలను తెలియజేసి ప్రభుత్వం అందించే చేయూతను సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచించారు.

## ఆల్‌ఇండియా రేడియోలో కెరిడ్జ్ చిన్నారుల ప్రతిభ



**నరసరావుపేట, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :** ఆల్‌ఇండియా రేడియోలో కెరిడ్జ్ అంతర్జాతీయ పాఠశాల విద్యార్థులు బుధవారం అత్యుత్తమ ప్రతిభ చూపారు. సుమతి శతక పద్యాన్ని విదేశీ భాషల్లో వినిపించారు. ఫ్రెంచ్, జర్మన్, స్పానిష్, ఇటాలియన్, ఇంగ్లీష్, జపనీస్ భాషలలో విద్యార్థులు పాటలు పాడారు. గ్రీటింగ్స్, నెంబర్స్, వారాలు, నెలల పేర్లు పాటల రూపంలో పాడి చూపించారు. ఫ్రెంచ్, జర్మన్ భాషలలో ఆయా గీతాలను ఆలపించి భాష నేర్చుకోవడం సులభమని తెలిపారు. ఫ్రెంచ్ పాటలను తెలుగులో పాడటం అందరిని ఆశ్చర్యపరిచింది. సుమతి శతకంలో వినదగునెవ్వరుచెప్పినా అనే పద్యాన్ని విదేశీ భాషల వినిపించారు. తమ స్కూల్ పేరుతో ఉయ్ ఆర్ ది ఫ్లవర్ ఆఫ్ గ్లోర్డ్స్ అనే పాటను పాడి ఆల్ ఇండియా రేడియోలో తమ నైపుణ్యాలను ప్రదర్శించారు. పాఠశాల ఛైర్మన్ నాతాని వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ బర్నబాస్ చిన్నారులను అభినందించారు.

## వాగ్దేవి కళాశాలలో మూల్యాంకన కేంద్రాన్ని తనిఖీ చేసిన యూజీ కో-ఆర్డినేటర్



**నరసరావుపేట టౌన్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :** వాగ్దేవి డిగ్రీ కళాశాలలో మూల్యాంకన కేంద్రాన్నియూజీ కోఆర్డినేటర్ ఆచార్య నరిశెట్టి కృష్ణారావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. మూల్యాంకన కేంద్రంలో జరుగుతున్న మూల్యాంకనం తీరుతెన్నులను పరిశీలించారు. ఎగ్జామినర్లకు ప్రశ్నా పత్రాలకు సంబంధించిన మార్కులకు అనేక సూచనలు చేశారు. విధి విధానాలను అధ్యాపకులతో చర్చించారు. ఎటువంటి అవకతవకలు లేకుండా నిబంధనలకు అనుగుణంగా మూల్యాంకనం జరుగుతుందని అధ్యాపకులు తెలియజేశారు. పారదర్శకంగా వాల్యూయేషన్ ఉండాలని సెంటర్ యాజమాన్యానికి సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ కె.రాజేంద్రప్రసాద్, అధ్యాపకులు పాల్గొన్నారు.

## శ్రీ గోపయ్య సమేత శ్రీలక్ష్మీ తిరుపతమ్మ తల్లి కళ్యాణం



**రొంపిచర్ల, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన రొంపిచర్లలో బుధవారం శ్రీ గోపయ్య సమేత శ్రీలక్ష్మీ తిరుపతమ్మ తల్లి కళ్యాణం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా స్వామివారికి, అమ్మవారి కి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలను నిర్వహించడంతో పాటు కళ్యాణం జరిపించారు. గ్రామానికి చెందిన పలువురు దంపతులు పీటలపై కూర్చొని పూజాది కార్యక్రమాల్లో పాల్గొన్నారు. గ్రామంతో పాటు పరిసర గ్రామాలకు చెందిన భక్తులు, గ్రామస్తులు, మహిళలు అధిక సంఖ్యలో స్వామివారు, అమ్మవారి కళ్యాణంలో పాల్గొని పూజాది కార్యక్రమాలను నిర్వహించారు. పూజలకు హాజరైన భక్తులకు తీర్ధ ప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు పూజాది కార్యక్రమాలను పర్యవేక్షించారు.

## విజిబుల్ పోలీసింగ్



**తాడేపల్లి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త :** తాడేపల్లి, ఉండవల్లి, బ్రహ్మానందపురం, పెనుమాక గ్రామాల్లో బహిరంగ ప్రదేశాల్లో మద్యం, గంజాయి సేవిస్తున్న వారిపై చర్యలు తీసుకుంటామని ఎస్సై ఖాజావలి హెచ్చరించారు. పలు గ్రామాల్లో, పొలాల్లో బహిరంగ మద్యం సేవిస్తున్న వారికి కౌన్సిలింగ్ చేశారు. గంజాయి తదితర మత్తు పదార్థాలు సేవిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై ఖాజావలి తెలియజేశారు.

## కొరియన్ బృందంతో కలెక్టరు భేటీ

**నరసరావుపేట, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :** కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో బుధవారం కొరియన్ కంపెనీ బృందం సభ్యులతో కలెక్టర్ పి.అరుణ్‌బాబు భేటీ అయ్యారు. బృందం సభ్యులు కలెక్టర్ అరుణ్‌బాబును మర్యాద పూర్వ కంగా కలిశారు.



రాష్ట్ర ఈడిబి రంజిత్ సమావేశంలో పాల్గొన్నారు. వినుకొండ మండలం వెంకుపాలెం వద్ద లెదర్ పార్కు స్థల పరిశీలన గురించి కలెక్టర్‌కు కొరియన్ ప్రతినిధులు వివరించారు. లెదర్ పార్కు ఏర్పాటు గురించి చర్చించారు.

**ముప్పాళ్ళ మండలంలో జాయింట్ కలెక్టర్ పర్యటన**

ముప్పాళ్ళ మండలంలో జాయింట్ కలెక్టర్ సూరజ్‌గనోరే బుధవారం ఆకస్మికంగా పర్యటించారు. నార్నెపాడు గ్రామంలో జరుగుతున్న రీ సర్వేను పరిశీలించారు. సర్వే జరుగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. రైతులకు ముందస్తు సమాచారం ఇవ్వాలన్నారు. రైతుల సమాధానం సంతృప్తిగా ఉండాలన్నారు. గ్రామస్థాయిలో రైతులకు ఫోన్ నెంబర్లు, వాట్సాప్ గ్రూపులలో వ్యక్తి గతంగానూ, వాయిస్ సందేశాలను రీ సర్వేపై సమా చారం ఇవ్వాలని జాయింట్ కలెక్టర్ సూరజ్‌గనోరే సూచించారు.

## ప్రజలకు ఇబ్బంది కలుగకుండ వీధికుక్కల నియంత్రణకు చర్యలు : మునిసిపల్ కమిషనరు



**చిలకలూరిపేట, ఫిబ్రవరి12, ప్రభాతవార్త:** పట్టణంలో ధీర్ఘకాలంగా ప్రజలను ఇబ్బందిపెడుతున్న వీధికుక్కల సమస్యలను మున్సిపల్ కమీషనర్ పి శ్రీహరిబాబు చొరవతో పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటున్నారు. బుధవారం స్నేహ యానిమల్‌వెల్ఫేర్ అసోసియేషన్ హర్యానా ఆధ్వర్యంలో యానిమల్‌బర్త్ కంట్రోల్ యాంటీ రేబిస్ కార్యక్రమాన్ని పట్టణంలోని పురుషోత్తమపట్నం, శాంతినగర్, సుభానినగర్, సుబ్బయ్యతోట తదితర ప్రాంతాలలో చేపట్టారు. ఏజెన్సి సిబ్బంది పట్టుకున్న వీధికుక్కలను ఉన్నతాధికారుల సూచనల మేరకు కుక్కల సంతాన నిరోధానికి యాంటి రేబిస్ టీకాలు వేసేందుకు ఒంగోలు తరలించడం జరుగుతుందని కమీషనర్ పి శ్రీహరిబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటరి ఇన్‌స్పెక్టర్ రమణరావు, సునీత, మేస్త్రీలు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## సాదినేని చౌదరయ్య పాఠశాల 40వ వార్షికోత్సవం

**చిలకలూరిపేటటౌన్, ఫిబ్రవరి12, ప్రభాతవార్త:** పట్టణంలోని సాదినేని చౌదరయ్య పాఠశాల 40వ వార్షికోత్సవం మంగళవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధిగా పాల్గొన్న ధనలక్ష్మీ సంస్థల డైరక్టర్ పేర్ని వీరనారాయణ మాట్లాడుతూ 40 సంవత్సరాలు క్రితం సాదినేని చౌదరయ్య చిలకలూరిపేట ప్రాంతంలో నాణ్యమైన విద్యను అందరికి అందించాలనే సదుద్ధేశంతో ఈ పాఠశాలను ప్రారంభించారని తెలిపారు. అంకితభావంతో పనిచేసే ఉపాధ్యాయులు, సిబ్బందితో విద్యార్థులు మంచి ఫలితాలు సాధిస్తున్నారని తెలిపారు. విద్యార్థులకు మెరిట్ స్కాలర్‌షిప్‌ను అందచేశారు. వివిధ పోటీలలో పాల్గొని విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో ధనలక్ష్మీ గ్రూప్ సంస్థల డైరక్టర్లు సాదినేని హనుమంతురావు, మాదినేని లింగయ్య చౌదరి,పి రాఘవరెడ్డి, డాక్టర్ యం రాజశేఖర్‌బాబు,రాజేంద్ర, డాక్టర్ పేర్ని కృష్ణమోహన్, పఠాన్ ముస్తాఫా, పంగులూరి సుబ్బారావు, పాఠశాల డైరక్టర్ సి ప్రభాకరరెడ్డి, ప్రిన్సిపల్ భాషా, పండరీపురం రోటరిక్లబ్ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. సభ ప్రారంభంలో దివంగత సాదినేని చౌదరయ్య విగ్రహనికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. చిన్నారులు చేసిన సంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను ఆకట్టుకున్నాయి.




## రైతులందరూ ఫార్మర్ రిజిస్ట్రేషన్ పోర్టల్‌లో నమోదు చేయించుకోవాలి

చిలకలూరిపేటరూరల్, ఫిబ్రవరి12, ప్రభాతవార్త: రైతులందరూ తమ వివరాలను ఫార్మర్ రిజిస్ట్రేషన్ పోర్టర్‌లో నమోదు చేయించుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి ఐ మురళి తెలిపారు. బుధవారం మండలంలోని గోవిందపురం, కమ్మవారిపాలెం గ్రామాలలో జరిగిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొని రైతులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫార్మర్ రిజిస్ట్రేషన్లు నమోదు చేయించుకుని రైతుల ఐడి వచ్చిన వారికి మాత్రమే 2025-26నుండి సబ్సిడిలో ఎరువుల విత్తనాలు, పియం కిసాన్ అన్నదాత సుఖీభవలు వర్తిస్తాయని తెలిపారు ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారులు మస్తానమ్మ, మండల వ్యవసాయాధికారి పి శ్రీలత, ఎఈఓ శ్రీనివాసరావు, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## బాపూజి వృద్ధాశ్రమంలో అన్నదానం



**చిలకలూరిపేట, ఫిబ్రవరి12, ప్రభాతవార్త:** పట్టణానికి చెందిన కొడాలి విజయలక్ష్మీ ప్రదమ వర్ధంతిని పురస్కరించుకొని పట్టణంలోని చీరాలరోడ్‌లో గల బాపూజి వృద్ధాశ్రమంలో బుధవారం ఆమె భర్త రమేష్, కుమారుడు అఖిల్, కోడలు అనూష, కుమార్తె అర్చన సోదరుడు పావులూరి లక్ష్మణరావులు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె భర్త కొడాలి రమేష్ మాట్లాడుతూ విజయలక్ష్మీ జ్ఞాపకార్థం 15 రోజులపాటు ఆశ్రమంలో వృద్ధులకు అన్నదానం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వృద్ధాశ్రమ అధ్యక్ష, కార్యదర్శులు రామకృష్ణ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## జెఈఈ మెయిన్స్‌లో చైతన్యలిటిల్స్ విద్యార్థుల ప్రతిభ



**చిలకలూరిపేట, ఫిబ్రవరి12, ప్రభాతవార్త:** పట్టణంలోని గాంధీపేటలో ఉన్న చైతన్యలిటిల్స్ పాఠశాలకు చెందిన విద్యార్థిని జెఈఈ మెయిన్స్‌లో అత్యధిక పర్సంటైల్ సాధించారు. వీరిలో వి కళ్యాణి 99.74 పర్సంటైల్ సాధించగా, సిహెచ్ ఆషిష్ కిరణ్ 99.7 పర్సంటైల్ సాధించారు. కాగా వీరిద్దరిని బుధవారం పాఠశాల ఆవరణలో జరిగిన ప్రత్యేక సమావేశంలో పాఠశాల డైరక్టర్ ఈదర వెంకటగిరీష్‌బాబు, ప్రిన్సిపల్ డివి లక్ష్మీ, ఎఓ రామకృష్ణ, పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

## విద్యుత్ కార్యాలయం వద్ద కార్మిక సంఘం జెండా ఎగురవేసిన డిఈఈ సిహెచ్ రమేష్

**చిలకలూరిపేట, ఫిబ్రవరి12, ప్రభాతవార్త:** పట్టణంలోని సబ్‌డివిజన్ కార్యాలయం ఎదుట బుధవారం 1104



కార్మిక సంఘం 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. దీనిలో బాగంగా కార్మికసంఘం జెండాను గుంటూరు టౌన్2 డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సిహెచ్ రమేష్, డిఈఈ ఆర్ అశోక్‌కుమార్, సిఆర్‌డిఎ కార్యవర్గ సభ్యులు నరసింహరావులు ఎగుర వేశారు. ఈ కార్యక్ర మంలో నియోజకవర్గానికి సంబందించిన ఎఈలు, విద్యుత్‌శాఖ సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా గుంటూరు టౌన్2 అధ్యక్షుడు ఎన్ కోటేశ్వరరావు, కార్యదర్శి కె వెంకటేశ్వం ⸍రావులు మాట్లాడుతూ కార్మికుల సమస్యలను పరిష్కరిం చడంలో యూనియన్ ముందుంటుందని వివరించారు.

## ఎన్ఎస్‌పి కెనాల్‌కు పడిన గండిని పూడ్పించిన అధికారులు



**నాదెండ్ల, ఫిబ్రవరి12, ప్రభాతవార్త:** మండలంలోని ఎండుగుంపాలెం గ్రామ సమీపంలో వెళుతున్న ఎన్ఎస్‌పి కాలువనందు గండి పడింది. ఈ కారణంగా ఆ కాలువలోని నీరు గ్రామంలోని ఎస్‌సి కాలనీలోని రోడ్లుమీదకు ప్రవహించడంతో కాలనీ వాసులు ఇబ్బంది పడ్డారు. ఈ విషయాన్ని ఎస్ఎస్‌పి అధికారుల దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే వారు స్పందించి ఎన్ఎస్‌పి కాలువ గండిని పూడ్చి వేయించి కాలనీలోకి నీరు రాకుండా అడ్డుకున్నారు. దానితో కాలనీ వాసులు ఊపిరి పీల్చుకున్నారు. స్పందించిన అధికారులకు కాలనీవాసులు ధన్యవాదాలు తెలిపారు.

## ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలి : మునిసిపల్ ఛైర్మన్ షేక్ రఫాని

చిలకలూరిపేట, ఫిబ్రవరి12, ప్రభాతవార్త: ఉమ్మడి గుంటూరు,కృష్ణ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో పోటీచేస్తున్న ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించడానికి అందరూ కృషి చేయాలని మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని అన్నారు. బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషిచేస్తున్న మాజీమంత్రి, శాసనసభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావుకు నిరంతరం తోడుగా ఉండే మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను ఎమ్మెల్సీగా గెలిపించుకోవడం ఎంతో అవసరమని అన్నారు. విద్యార్ది దశనుండే అభివృద్ధి కార్యక్రమాలకు ముందుండి మంత్రి స్థాయికి ఎదిగిన రాజేంద్రప్రసాద్ ఎంతో ఆలోచనా పరుడని అన్నారు. ప్రజా సమస్యలపై శాసనమండలిలో తన వాణిని వినిపించగల సత్తా ఉన్నవ్యక్తి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అని రఫాని వివరించారు. నరసరావుపేట పార్లమెంట్ సభ్యుడు లావు శ్రీకృష్ణ దేవరాయలతో పాటు గుంటూరు జిల్లాలో ప్రజల అభిమానం పొందిన వ్యక్తి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అని అన్నారు. చిలకలూరిపేట నియోజకవర్గంలో పట్టభద్రులందరూ కలసి కట్టుగా ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కు ఓటు వేయాలని రఫాని కోరారు.

## స్వచ్ఛతా గ్రీన్ లీఫ్ మొదటి జిల్లా కమిటీ సమావేశం

**బాపట్ల, ఫిబ్రవరి12, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం యొక్క గ్రామీణ నీటిసరఫరా పారిశుధ్య శాఖ, టూరిజం శాఖ తో కలసి "స్వచ్ఛతా గ్రీన్ లీఫ్" విధానానికి సంబంధించి మొదటి జిల్లా కమిటీ సమావేశాన్ని బుధవారం నూతన కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరంలో



నిర్వహించడం జరిగిందని జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు, జిల్లా కలెక్టర్ వారిచే నిర్మితమైన జిల్లా కమిటీ మరియు బాపట్ల డివిజన్, చీరాల డివిజన్, రేపల్లె డివిజన్ కమిటీలతో భేటీ నిర్వహించారు. జిల్లా కమిటీ లో కలెక్టర్ చైర్మన్ గాను, జిల్లా పరిషత్ ముఖ్యకార్యనిర్వాహనాధికారి, జిల్లా పంచాయతీ అధికారి సభ్యులు గాను, గ్రామీణ నీటిసరఫరా పర్యవేక్షక ఇంజనీర్ కన్వీనర్ గాను, జిల్లా టూరిజం అధికారి సభ్య కార్యదర్శి గాను ఉంటారు. డివిజన్ కమిటీ లో రెవిన్యూ డివిజన్ అధికారి చైర్మన్ గాను, డివిజనల్ అభివృద్ధి అధికారి, హెడ్ క్వార్టర్ మండల అభివృద్ధి అధికారి సభ్యులు గాను, గ్రామీణ నీటిసరఫరా ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ కన్వీనర్ గాను ఉంటారన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఈ విధానంలో ఆతిధ్య సేవలు అందించే హోటల్స్, హోమ్ స్టేలు, లాడ్జిలు, ధర్మశాలలు మొదలగు వాటిలో పారిశుధ్య నిర్వహణ, మురుగునీటి నిర్వహణ, ఘన వ్యర్థాల నిర్వహణ, ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ మొదలగు అంశాలకు సంబంధించి, హోటల్స్ లాంటి సంస్థలను గుర్తించి, వాటిలో పని చేసేవారికి, పైన తెలిపిన వ్యర్థాల నిర్వహణ పై శిక్షణ కార్యక్రమములు నిర్వహించుట, మొదటి దశలో ఫిబ్రవరి 28 వ తేదీ నాటికీ జరుగుతుందన్నారు. తర్వాత దశలో మార్చ్ 15వతేదీ నాటికి , సదరు సంస్థలు వ్యర్థ నిర్వహణ సక్రమంగా నిర్వహించడం, తదుపరి వాళ్ళు గ్రీన్ లీఫ్ రేటింగ్ కు సరిపడేలా, వ్యర్థాల నిర్వహణ చేస్తున్నట్లు, డివిజన్ కమిటీటీలకు, తెలియచేయాలన్నారు. తర్వాత దశలో డివిజన్ కమిటీలు ఆయా సంస్థలను తనిఖీ చేసి, అక్కడ జరుగుతన్న వ్యర్థాల నిర్వహణను మూల్యాకనం చేసి, ఆ సంస్థకు గ్రీన్ లీఫ్ రేటింగ్ ను 1 వ లీఫ్, 3 వ లీఫ్, 5 వ లీఫ్ లలో ఒకదాన్ని ఇస్తూ, మార్చ్ 31 వ తేదీలోపు, జిల్లా కమిటీ కు సిఫారసు చేస్తారు. తర్వాత జిల్లా కమిటీ, డివిజన్ కమిటీల సిఫారసులను పరిశీలించి, వాటిలో కొన్నింటికి, ఏప్రిల్ 30 వ తేదీ నాటికి గ్రీన్ లీఫ్ రేటింగ్ ఇవ్వడం జరుగుతుందన్నారు. మొదటి విడతగా ప్రతి డివిజన్ లో హెడ్ క్వార్టర్ మండలం లో ఈ కార్యక్రమం చేపట్టాలని ఆదేశించారు. జిల్లా స్థాయిలో జిల్లా పరిషత్ ముఖ్యకార్యనిర్వాహనాధికారులు, జిల్లా పంచాయతీ అధికారి, గ్రామీణ నీటిసరఫరా పర్యవేక్షక ఇంజనీర్ మరియు డివిజన్ స్థాయిలో రెవిన్యూ డివిజన్ అధికారులు, గ్రామీణ నీటిసరఫరా డి. ఈ. ఈ. లు ఈ కార్యక్రమం విజయవంతం అయ్యేలా బాధ్యత తీసుకోవాలని ఆదేశించారు

## చింతాయపాలెంలో పొలం పిలుస్తోంది

**కర్లపాలెం, ఫిబ్రవరి12, ప్రభాతవార్త:** కర్లపాలెం మండలం, చింతాయపాలెం గ్రామంలో బుధవారం పొలంపిలుస్తోంది కార్యక్రమం సహాయ వ్యవసాయ సంచాలకులు లక్ష్మీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు తప్పనిసరిగా పంట నమోదు చేయించుకొని, ఈకెవైసి, బయోమెట్రీ లేదా ఓటిపి ద్వారా చేయించుకోవాలని సూచించారు. ప్రభుత్వం ప్రతీ రైతుకు ఒక 14 అంకెల రైతు గుర్తింపు సంఖ్య ఇస్తోందని, దీనిని ఉపయోగించి ప్రభుత్వ పథకాలైన అన్నదాత సుఖీభవ, పిఎమ్ కిసాన్ మొదలగు రైతు సంక్షేమ పథకాలకు నమోదు కావొచ్చని సూచించారు. మొదట దశలో సొంత పొలం కలిగిన రైతులకు ఈ గుర్తింపు సంఖ్యను రైతు సేవా కేంద్రాల ద్వారా ఇస్తున్నారని, తర్వాత కౌలు రైతులకు కూడా ఈ గుర్తింపు సంఖ్యను ఇవ్వబోతున్నారని తెలిపారు. దీని కొరకు రైతులు వారి ఆధార్, 1బి మరియు ఆధార్ కు లింక్ అయిన మొబైల్ నెంబర్ ను తమతో తీసుకుని గ్రామ వ్యవసాయ సహాయకులను ఉంటుందని సూచించారు. మినుము మరియు పెసర పైర్లలో రబీ సీజన్లో జింక్ లోపం తరచుగా వస్తుందని, లోపం కలిగిన ఆకులు చిన్నగా, కూడా లేత పసుపు రంగులో ఉండి, విరిచినపుడు పెలుసుగా ఉండి శబ్దం చేస్తూ విరుగుతాయని, దీనిని పల్లాకు తెగులుగా భావించి చాలా మంది రైతులు పురుగు మందులు కొడుతున్నారని తెలిపారు. జింక్ లోపం సవరించడానికి చెలమిన్ జింక్ 200 గ్రా ఎకరాకు పిచికారి చేసుకోవాలని సూచించారు. పొటాష్ ఎరువులైన 13:0:45 లేదా 19:19:19 శాఖీయ మరియు పునరుత్పత్తి దశలలో పిచికారి చేయడం వలన దిగుబడి పెరుగుతుందని, పైరుకు రోగ నిరోధక శక్తిని అందిస్తుందని తెలిపారు. తదుపరి రైతుల పొలాలు పరిశీలించగా వారి చేలలో బంగారు తీగను గుర్తించి, దాని నివారణకు పర్సూట్/వీడ్ బ్లాక్ కలుపు మందును పిచికారీ చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సుమంత్ కుమార్, విస్తరణ అధికారి భాగ్యలక్ష్మీ, ఎమ్‌పిఈవో ధృవ కుమార్, రైతులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో ఆకస్మిక తనిఖీలు



**కర్లపాలెం, ఫిబ్రవరి12, ప్రభాతవార్త:** కర్లపాలెం మండలం పేరలిపాడు ,పెదగొల్లపాలెం సచివాలయాలను పేరలిపాడు పాఠశాలను ఎంపీడీఓ అద్దురి శ్రీనివాసరావు బుధవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ శ్రీనివాసరావు మాట్లాడుతూ సమయపాలన పాటిస్తూ ,సర్వేలన్ని సకాలంలో పూర్తి చేయాలన్నారు. సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ కార్యదర్శులు ,సిబ్బంది ,అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## జనార్ధన స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



**కర్లపాలెం, ఫిబ్రవరి12, ప్రభాతవార్త:** కర్లపాలెం అగ్రహారంలోని జనార్ధన స్వామి దేవాలయంలో పౌర్ణమి సందర్భంగా నామ సప్తాహం కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా ఆండాళ్ తయార్ గోష్ఠి వారిచే హనుమాన్ చాలిసా పారాయణం, నామ సంకీర్తన, విశ్వక్షేన పూజ, పుణ్యాహ వాచన, అఖండ దీపారాధన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బృందావనం శ్రీనివాసాచార్యులు, స్వామి పూర్ణానంద మహరాజ్, విమలానంద మహరాజ్, పెనుమెత్స బాపిరాజు, పార్వతమ్మ ,అప్పలాచార్యులు, వెంకటేశ్వరరెడ్డి తదితర భక్తులు పాల్గొన్నారు

## ఉమ్మడి జిల్లా సమావేశంకు జెడ్పీటిసికి అందని ఆహ్వానం



**పిట్టలవానిపాలెం, ఫిబ్రవరి12, ప్రభాతవార్త:** ఉమ్మడి జిల్లా సమావేశానికి సమాచారం కూడా ఇవ్వలేదని పిట్టలవానిపాలెం జెడ్పిటిసి సభ్యురాలు గోవతోటి సురేఖ అన్నారు. వైసీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బుధవారం నిర్వహిస్తున్న ఉమ్మడి గుంటూరు జిల్లా సమావేశానికి పార్టీని నమ్మిన కార్యకర్తలకి సమాచారం కూడా ఇవ్వలేని పరిస్థితి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు తీసుకువచ్చారని అన్నారు. కార్యకర్తలు ని నమ్ముకుంటే రాబోవు రోజుల్లో పార్టీ కి మంచి జరుగుతుంది అని ప్రజలు భవిస్తున్నారు. ఇటువంటి సంఘటనలు ఇంతకు ముందుకూడా జరగటం తోనే మాజీ శాసన సభ్యునికి ఓటమి ఎదురైనదని అన్నారు. గతంలో కర్లపాలెం ఎంపిపిని కూడా అనేక ఇబ్బందులకు గురి చేసిన వ్యక్తి అదే సామాజిక వర్గానికి చెందిన పిట్టలవాని పాలెం జెడ్పిటిసి సభ్యురాలిని కూడా ఇబ్బందులకు గురి చేయటం దారుణం అని అన్నారు.

## న్యూటన్స్ విద్యార్థులకు మోటివేషన్ క్లాస్



**విజయపురిసౌత్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:** మాచర్ల మండల పరిధిలోని అలుగురాజుపల్లి సమీపంలోని న్యూటన్స్ ఇంజినీరింగ్ కళాశాలలో విద్యార్థులకు మోటివేషన్ క్లాస్ బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్వామీజీ కంఠానందాజీ విద్యార్థులకు మానవతా విలువల గురించి తెలియజేశారు. స్థానిక శ్రీరామకృష్ణసేవాసమితి కన్వీనరు మెట్టు గోవిందరెడ్డి సౌజన్యంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అడిగిన ప్రశ్నలకు స్వామీజీ సమాధానాలు తెలియజేశారు. విద్యార్థి దశ నుంచి మానవతా విలువలు తెలుసుకుని ఆచరించాలని స్వామీజీ తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ జె.శ్రీనివాసరెడ్డి, ప్రిన్సిపల్ జి.జగదీశ్వరరెడ్డిలు పాల్గొన్నారు.

## ధ్యాన సాధనతో జ్ఞానం ఉద్దీపన



**రెంటచింతల, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:** సమాజం పట్ల ప్రేమాస్పద భావాల్ని, సానుకూల దృక్పథాన్ని పెంపొందించేందుకు ధ్యానం అద్భుత ఉపకరణం అని ఎంపీడీఓ సరోజినీదేవి అన్నారు. స్థానిక ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో బుధవారం ఆధ్యాత్మిక ప్రచార వాహనాన్ని ప్రారంభించి మాట్లాడారు. మనిషి వ్యక్తిత్వాన్ని సంపూర్ణంగా వికసింపజేసే ప్రక్రియ ధ్యానం అని పేర్కొన్నారు. జీవితాన్ని ఎలా సద్వినియోగం చేసుకోవాలో ధ్యానం నేర్పిస్తుందన్నారు. కార్యక్రమంలో తహశీల్దారు అర్జున్‌నాయక్, వైద్యులు కృష్ణారెడ్డి, పలువురు ఆధ్యాత్మిక ప్రచార సేవకులు పాల్గొన్నారు.

# 10వ తరగతి,ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

**బాపట్ల,ఫిబ్రవరి12,ప్రభాతవార్త:** ఎస్ఎస్సి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ ఆదేశించారు. ఎస్ ఎస్ సి, ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై అనుబంధశాఖల అధికారులతో జిల్లా స్థాయి కమిటీ సమావేశం బుధవారం స్థానిక కలెక్టరేట్లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ ఎస్ సి, ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు అధికారులు ముందస్తు



ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రభుత్వం ప్రకటించిన మాదిరిగా మార్చి 17వ తేదీ నుంచి 31వ తేదీ వరకు ఎస్ ఎస్ సి పరీక్షలు జరుగుతాయన్నారు. ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:45 గంటల వరకు జరుగుతాయన్నారు. ఈ ఏడాది బాపట్ల జిల్లాలో 16,799 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారని, ఇందుకోసం 103 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ఆరు ఫ్లయింగ్ స్క్వాడ్లు ఏర్పాటు చేశామన్నారు. 1,048 ఉంది ఇన్విజిలేటర్లను నియమించామన్నారు. 26 మంది ఏఎన్ఎం లను పరీక్షా కేంద్రాల వద్ద నియమించాలని ఆదేశించార అపాస్ ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు మార్చి 3 నుంచి 15వ తేదీ వరకు జరుగుతాయన్నారు. ఇంటర్మీడియట్ పరీక్షలకు 10 కేంద్రాలు ఏర్పాటు చేశామని, ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు జరుగుతాయన్నారు. 838మంది విద్యార్థులు ఇంటర్మీడియట్ పరీక్షలకు హాజరవుతున్నారని చెప్పారు. రెండు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను ప్రతి కేంద్రం పర్యవేక్షణ కొరకు అధికారులను నియమించామన్నారు. పోలీస్ బందోబస్తు ప్రత్యేకంగా నియమించాలని పోలీస్ అధికారులను ఆయన ఆదేశించారు. పగటి ఉష్ణోగ్రతలు అధికమయ్యే అవకాశం ఉన్నందున విద్యార్థుల కొరకు తాగునీటి సౌకర్యం, ప్రాథమిక చికిత్స కిట్లు ఏర్పాటు చేసుకోవాలన్నారు. పరీక్షా కేంద్రాలలోని మరుగుదొడ్లు శుభ్రంగా ఉంచాలని, పారిశుద్ధ్య కార్యక్రమాలు ముందస్తుగా చేపట్టాలన్నారు. పరీక్షా కేంద్రాలలోకి మొబైల్ ఫోన్ లు ఎట్టి పరిస్థితులలో అనుమతించేది లేదన్నారు. విద్యార్థులే గాకుండా విధులు నిర్వహించే సిబ్బంది సైతం ఎవరూ సెల్ ఫోన్ లను పరీక్షా కేంద్రాలలోకి వెంట తీసుకురాకూడదని స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రాలలోకి ఫోన్లు తీసుకు వెళ్ళకుండా నివారించడానికి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు. పరీక్షా కేంద్రాల ప్రధాన ద్వారం వద్ద ముందస్తుగా తనిఖీలు చేయాలన్నారు. ప్రశ్నా పత్రాలు లిక్ జరగకుండా అధికారులు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్కడ ఎలాంటి సమస్యలు రాకుండా పోలీస్ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలన్నారు. సమీపంలోని జిరాక్స్ సెంటర్లు మూత వేయించాలన్నారు. మార్చి 11వ తేదీన ప్రశ్నాపత్రాలు బాపట్ల కేంద్రానికి చేరతాయని, స్ట్రాంగ్ రూమ్ లో భద్రపరచాలన్నారు. పరీక్ష కేంద్రాలకు సంబంధించిన ప్రశ్న పత్రాలు పోలీస్ స్టేషన్ లలో భద్రపరచాలన్నారు. స్ట్రాంగ్ రూమ్ కి 24 గంటల పాటు పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలన్నారు. విద్యార్థులకు ఎలాంటి అంతరాయం లేకుండా ఆర్టీసీ బస్సులు నడపాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, జిల్లా విద్యాశాఖ అధికారి పురుషోత్తం, ఇంటర్మీడియట్ బోర్డ్ ఆర్ ఐ ఓ యర్రయ్య, అనుబంధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మార్చి నాటికి టిడిఆర్ బాండ్లు జారీ అయ్యేనా.?

- -వివిధ రకాల సమస్యలతో సతమతమవుతున్న అధికారులు
- -లబ్దిదారుల సహకారం లేదంటున్న అధికారులు
- -అసలు పత్రాలు లేనివారి సంగతేంటి!!
- -మంచినీటి పైప్‌లైన్ నిర్మాణం పూర్తయ్యేనా!

**పొన్నూరు, ఫిబ్రవరి 12,ప్రభాతవార్త:** పట్టణంలో రోడ్ల విస్తరణ 2జరిగి సుమారు రెండేళ్ళు కావస్తోంది....అప్పటి పాలకులు....అధికారులు.... .ప్రత్యేకించి పోలీసు అధికారులు అమితమైన ఉత్సాహంతో భవన యజమానులకు మాయ మాటలు....అలవికాని హామీలు ఇచ్చి....భయపెట్టి విస్తరణ పనులు చేపట్టారు. మూడు నెలల్లోనే రోడ్లు వేస్తాం....కాలువలు కట్టిస్తాం....రెండు వైపులా మంచినీటి పైపు లైన్లు ఏర్పాటు చేస్తాం....రోడ్డుకు ఇరువైపులా విద్యుత్ స్థంబాలు ఏర్పాటు చేస్తాం...వీటన్నింటికి మించి నష్టపోయిన ప్రతి ఒక్కరికి టిడిఆర్ బాండ్లు ఇస్తామని నమ్మబలికి రాత్రికి రాత్రే



అందరూ నిద్రిస్తున్న సమయంలో మైకులో ప్రచారం చేసి....వేకువజాము సుమారు 4గంటలకే ఎవరూ నిద్రలేకవక ముందే ప్రొక్లెయిన్లను తెప్పించి భవనాలను కూల్చే పని చేశారు. ఇక భవన యజమానులు కూడా చేసేదేమీ లేక....జూ హుజూర్ అంటూ వారి మాటలకు తలొగ్గి రోడ్ల విస్తరణను ఆపలేకపోయారు. అంత వరకు బాగానే ఉంది. భవనాలను కూల్చాక పరిస్థితి అందుకు భిన్నంగా తయారైంది. భవనాలను కూల్చాక ముందు వచ్చిన బ్రతిమాలిన, బామాలిన, భయపెట్టిన అధికారులు ఎవరూ భవన యజమానులకు కనబడకుండా పోయారు. నాటి ప్రభుత్వం చెప్పిన వాటర్ పైపులు లేవు.....విద్యుత్ పోల్స్‌లు లేవు....ఇస్తామన్న టిడిఆర్ బాండ్లు లేవు...దీంతో బాధితులు ఏం చేయాలో దిక్కుతోచని స్థితిలోకి వెళ్ళారు. ఇంతలో సార్వత్రిక ఎన్నికల కోడ్ రావడంతో రోడ్డు నిర్మాణ పనులు పూర్తిగా ఆగిపోయాయి. ఈ ప్రదేశాన్ని చూసిన వారికి ఇక్కడ భూ కంపం వచ్చిందేమో, బాంబ్ విస్ఫోటనం జరిగిందేమో అన్నట్లుగా పట్టణం కన్పించింది. ఇక నూతన ప్రభుత్వం వచ్చాక ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ చొరవ తీసుకొని భవన యజమానులు, అధికారులతో రెండు పర్యాయాలు సమావేశాలు ఏర్పాటు చేసి సుమారు ఒక 40మందికి బాండ్లు ఇవ్వడం, రోడ్డు వేయించడం వంటి కార్యక్రమాలు చేపట్టారు. ఇటీవల జరిగిన సమావేశంలో మార్చి నాటికి నష్టపోయిన ప్రతి ఒక్కరికి టిడిఆర్ బాండ్లు ఇవ్వాలని, రెండువైపులా మంచినీటి పైపులైన్ నిర్మాణం చేయాలని, విద్యుత్ పోల్స్ వేసి సమస్యలను పరిష్కరించాలని, అందుకు భవన యజమానులు కూడా సహకరించాలని కోరడం జరిగింది. భవనాలను కూల్చే సమయంలో ఎమ్మెల్యే నరేంద్రకుమార్ ప్రభుత్వ చర్యలను తప్పు పట్టినప్పటికీ అప్పటి ప్రభుత్వం పెడచెవిన పెట్టింది. ప్రస్తుతం అధికారులు మార్చి నాటికి టిడిఆర్ బాండ్లు ఇచ్చేందుకు ఉత్సాహంగా పనిచేస్తున్నప్పటికీ కొంత మంది భవన యజమానుల నుంచి సరైన స్పందన రాకపోవడంతో మరింత ఆలస్యం అయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. కొంత మందికి ఎలాంటి పత్రాలు లేకపోవడం, కొంత మందికి సంబంధించి అన్న దమ్ముల వివాదం ఉండడం, కొంత మంది డాక్యుమెంట్లకు మునిసిపల్ అధికారుల వద్ద ఉన్న విస్తీర్ణానికి తేడా ఉండడం, కొంతమంది పత్రాలు బ్యాంకుల్లో ఉండడం.... ఇలా చెప్పుకొంటూ పోతే అనేక సమస్యలు చుట్టిముట్టి ఉన్నాయి. లబ్దిదారులు కోరుతున్న వాటికి, అధికారులు సమాధానాలు చెప్పలేక తలలు బొప్పికడుతున్నట్లు పలువురు అధికారులు చెప్పున్నారు. ఏది ఏమైనా ఎమ్మెల్యే ఆదేశించిన విధంగా మార్చి నాటికి బాండ్లు ఇవ్వాలన్న లక్ష్యంగా అధికారులు ముందుకు సాగుతున్నారు. వారి లక్ష్యాన్ని పూర్తి చేసే విధంగా భవన యజమానులు సహకరించాలని కోరుకుందాం!

# శ్రీగోపయ్య సమేత లక్ష్మీ తిరుపతమ్మ తల్లి కళ్యాణ మహోత్సవాల్లో ఎమ్మెల్యే మాధవి

**గుంటూరు క్రైమ్,ఫిబ్రవరి 12,ప్రభాతవార్త :** గుంటూరు పశ్చిమ నియోజకవర్గం 25వ డివిజన్ మిర్చియార్డువద్ద,44వ డివిజన్ కొరిటెపాడు వాకింగ్‌ట్రాక్ వద్ద గల శ్రీ గోపయ్య సమేత లక్ష్మీ తిరుపతమ్మ తల్లి కళ్యాణ మహోత్సవాల్లో ఎమ్మెల్యే గళ్ళా మాధవి పాల్గొని స్వామివారు,అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్యే గళ్ళా మాధవికి ఘనస్వాగతం పలికి అర్చకులు



ఎమ్మెల్యేకి వేద ఆశీర్వచనం అందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవి మాట్లాడుతూ స్వామివారు అమ్మవార్ల కళ్యాణ మహోత్సవంలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నారని,ఆ స్వామివారు,అమ్మవార్ల కృప మనందరిపై ఉండాలని,రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.కార్యక్రమంలో గాలం వెంకటేశ్వర్లు,కదిరి సంజయ్,కన్నసాని బాజి,రాజా,యర్రాకుల శ్రీనివాస్,పవన్‌వెంకీ,చెంబెటి మణికుమారి,తుమ్మల నాగేశ్వరరావు,చంద్రగిరి బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే కన్నా

**సత్తెనపల్లి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :** ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ బుధవారం ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. పట్టణంలోని రాఘవేంద్ర బాలకుటీర్, బాబాగురుదేవ్ డిగ్రీ కళాశాల టీచర్లతో ఆయన సమావేశమయ్యారు. ఉపాధ్యాయుల పాత్ర చాలా కీలకమన్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థికి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. గత ఎన్నికల్లో కూటమి విజయం వెనుక ఉపాధ్యాయుల పాత్ర ఎంతో ఉందన్నారు. ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజయం కోసం ఉపాధ్యాయులు పూర్తి మద్దతు ఇవ్వాలని కోరారు. రానున్న రోజుల్లో ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ తెలియజేశారు.

# ఆల్ మైనార్టీ ఎంప్లాయిస్ వెల్‌ఫేర్ అసోసియేషన్ (ఆల్‌యేవా)

గుంటూరు విద్య,ఫిబ్రవరి 12,ప్రభాతవార్త : ఆల్ మైనార్టీ ఎంప్లాయిస్ వెల్‌ఫేర్ అసోసియేషన్ (ఆల్‌యేవా) ఉద్యోగుల సంఘం 2025 డైరీని గుంటూరు జిల్లా రెవెన్యూ అధికారి ఎస్.కె.ఖాజావలి బుధవారం కలెక్టరేట్ కార్యాలయ చాంబర్‌లో ఆవిష్కరించారు.ఈ సంఘం మరింత పురోభివృద్ధికి చెందాలని,మైనార్టీ ఉద్యోగుల సంక్షేమానికి సంఘం కృషిచేయాలని ఆయన కోరారు.జిల్లా రెవెన్యూ అధికారిని ఆల్‌యేవా తరపున సత్కరించారు.కార్యక్రమంలో ఆల్‌మేవా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సయ్యద్ జానీభాషా,గౌరవ సలహాదారు మహ్మద్‌జానీ,జిల్లా అధ్యక్ష కార్యదర్శులు,కార్పొరేషన్ భాషా,జఫరుల్లా,జిల్లా నాయకులు షేక్ ఆయాబ్,ఎస్కె షాబుద్దీన్,రెహమాన్,తాజుద్దీన్,గఫార్‌లు పాల్గొన్నారు.

# సిఎంఎ ఫలితాల్లో ఆలిండియా 1మొదటి ర్యాంకు సాధించిన మాస్టర్ మైండ్స్

**గుంటూరు విద్య,ఫిబ్రవరి 12,ప్రభాతవార్త :** ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్స్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా ప్రకటించిన సిఎంఏ ఫలితాల్లో ప్రముఖ విద్యాసంస్థ మాస్టర్‌మైండ్స్ విద్యార్థులు అఖిలభారత స్థాయిలో ప్రభంజనం సృష్టించారు.



-సిఎంఏ ఫైనల్‌లో మొదటి 10ర్యాంకుల్లో ఆలిండియా 1,2,5ర్యాంకులు సాధించిన ముగ్గురు విద్యార్థులతో పాటు ఆలిండియా 50ర్యాంకుల్లోపు సాధించిన విద్యార్థులు 14మంది ఉన్నారని మాస్టర్ మైండ్స్ అడ్మిన్ అడ్వైజర్ సిఏ మట్టుపల్లి మోహన్ తెలియజేశారు.

-సిఎంఏ ఇంటర్‌లో మొదటి 50ర్యాంకుల్లో ఆలిండియా 4వ ర్యాంక్ (సౌతిండియాలో ఫస్ట్), 10వ ర్యాంకుతో పాటు ఇతర ర్యాంకులు సాధించిన విద్యార్థులు 16మంది ఉన్నారని మోహన్ తెలిపారు.

-సిఎంఏ ఫైన్ మరియు సీఎంఏ ఇంటర్ ఫలితాల్లో ఆలిండియా మొదటి 10ర్యాంకుల్లో 5ర్యాంకులు మాస్టర్ మైండ్స్ విద్యార్థులు కైవశం చేసుకున్నారు.

-సిఎంఏ ఫైనల్ మరియు సిఎంఎ ఇంటర్ ఫలితాల్లో ఆలిండియా మొదటి 50ర్యాంకుల్లో 30ర్యాంకులు మాస్టర్‌మైండ్స్ విద్యార్థులు కైవశం చేసుకున్నారు.

# మాజీ ముఖ్యమంత్రి జగన్‌ను కలిసిన పల్నాడు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు

**కారంపూడి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి జగన్‌ను పల్నాడు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు కొమ్ము చంద్రశేఖర్ బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. పల్నాడు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షునిగా తనను నియమించిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కు పల్నాడు జిల్లా వైకాపా అధ్యక్షులు, మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. పల్నాడు జిల్లాలో దళితులు



వైకాపా వైపు మొగ్గుచూపేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. చంద్రశేఖర్ వవెంట వైకాపా బీసీ నాయకులు బొంకూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# కోడిపందాలు వేస్తున్న 4 గురు అరెస్టు

## -రూ.5 వేలు నగదు-ఒక కోడి-7 బైకులు సీజ్

కొల్లిపర,పిబ్రవరి 12 ప్రభాతవార్త: మండల పరిధిలోని కుంచవరం గ్రామంలో కోడిపందాలు వేస్తున్న 4 గురు వ్యక్తులకు అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి రూ.5 వేలు నగదు..ఒక కోడి..7 బైకులను సీజ్ చేసి స్టేషనుకు తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ కోటేశ్వరరావు తెలిపారు.



# శ్రీవీరాంజనేయస్వామిని దర్శించుకున్న పెదన ఎమ్మెల్యే కృష్ణప్రసాద్

**పొన్నూరు,పిబ్రవరి 12 ప్రభాతవార్త:** పొన్నూరు పట్టణంలో వేంచేసి ఉన్న శ్రీవీరాంజనేయస్వామి వారిని పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ దర్శించుకున్నారు.ఆలమ అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు.



# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,ఫిబ్రవరి 12,ప్రభాతవార్త :** యోగా ద్వారా ప్రతి ఒక్కరికి సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఏఎన్యూ ఇన్‌చార్జ్ వీసి ఆచార్య కె.గంగాధరరావు అన్నారు.వర్సిటీలోని వ్యాయామ కళాశాల యోగ విభాగం ఆధ్వర్యంలో యోగా థెరపిటిక్ ఇంటర్వెన్షన్ అనే అంశంపై రెండు రోజుల జాతీయ వర్క్‌షాప్ ప్రారంభమైంది.కార్యక్రమానికి వర్క్‌షాప్ డైరెక్టర్ వ్యాయామ విద్య కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.జాన్సన్ అధ్యక్షత వహించారు.ముఖ్యఅతిధిగా పాల్గొన్న ఇన్‌చార్జి వీసి మాటాడుతూ మానవ జీవనశైలి మార్పుకు యోగ దోహదపడుతుందన్నారు.గౌరవాతిధిగా పాల్గొన్న జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ బి.కృష్ణవేణి మాట్లాడుతూ నేచురోపతి ద్వారా సహజంగా ఉన్న రుగ్మతలను రూపుమాపవచ్చున్నార.ఇన్‌చార్జ్ ఆచార్య కె.రత్నషీలామణి మాట్లాడుతూ ప్రత ఒక్కరూ యోగా పై అవగాహన పెంచుకోవాలని సూచించారు.ఇన్‌చార్జి రిజిస్ట్రార్ ఆచార్య సింహాచలం మాట్లాడుతూ చిన్నతనం నుంచి యోగాపై దృష్టి సారించినట్లయితే ఉత్తమ ఫలితాలు పొందవచ్చని శారీరక రుగ్మతలు తొలగించుకోవచ్చని పేర్కొన్నారు.కార్యక్రమంలోసాంకేతిక సలహాదారుగా వేదిక్ వెల్‌నెస్ యూనివర్సిటీ రీసెర్చ్ గైడ్ డాక్టర్ కె.సత్యమూర్తి,ఆర్కిటెక్చర్ కళాశాల అధ్యాపకులు ఆచార్య కె.వి.నిరూపమ,విజ్ఞాన్ యూనివర్సిటీ నుంచి శిక్షకులు జి.రాఘవేంద్రరావులు యోగాసనాలు చేశారు.యోగ కోర్స్ కోఆర్డినేటర్ డాక్టర్ డి.సూర్యనారాయణ,అధ్యాపకులు డాక్టర్ జె. రామ్మోహనరావు,వర్క్‌షాప్ కోశాధికారి ఏ.రాధిక,అధ్యాపకులు,పరిశోధకులు,ఉద్యోగులు పాల్గొన్నారు.

# శ్రీనిధిని తప్పుదారి పట్టించిన విచారణ అధికారులు

**కారంపూడి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:** డ్వాక్రాసంఘాలు అభివృద్ధి చెంది ప్రతి గ్రూపులోను సభ్యురాలు ఆర్థికంగా ఎదగాలనే ఉద్దేశంతో ప్రభుత్వం శ్రీనిధి పథకాన్ని ఏర్పాటు చేసింది. గ్రూపులలో ఉన్న సంఘాల సభ్యులకు



తెలియకుండా మండలంలోట 44 లక్షల రూపాయల అవినీతి జరిగినట్లు తెలుస్తుంది. 2023లో మిరియాల, కారంపూడి తదితర గ్రామాల్లో శ్రీనిధి నిధులు మాయమైనట్లు అర్థమవుతుంది. డీఆర్‌డీఏ బాలునాయక్ నిధుల్లో అవినీతికి పాల్పడిన వారిపై విచారణ చేపట్టేందుకు కమిటీలను ఏర్పాటు చేశారు. ఫిబ్రవరి 28 నాటికి గ్రామాల్లో డ్వాక్రా గ్రూపు సంఘాలకు శ్రీనిధి నిధులను ప్రభుత్వ ఖాతాలోకి జమచేసే విధంగా కృషి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో శ్రీనిధి మేనేజరు పి.శ్రీరామ్, వి.సురేంద్రచారి, ఏపీఎం శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# న్యూటన్స్ ఇంజినీరింగ్ కళాశాలలో రోడ్డు భద్రతా ఉత్సవాలు

**మాచర్ల, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:** మాచర్ల మండలం న్యూటన్స్ ఇంజినీరింగ్ కళాశాలలో రహదారి భద్రతా ఉత్సవాలు బుధవారం జరిగాయి. వాహనదారులు రహదారి భద్రతా నియమాలు పాటించి రోడ్డు ప్రమాదాల నుంచి కాపాడుకోవాలని జిల్లా ట్రాన్స్ పోర్టు అధికారి జి.సంజీవ్‌కుమార్, మాచర్ల ఆర్‌డీఓ ఎంవీఐ శేషురెడ్డి తదితరులు మాట్లాడారు. ప్రతిఒక్కరూ హెల్మెట్ వాడాలన్నారు. కేసీపీ ఆధ్వర్యంలో ఆడిటోరియం, సత్యసాయి విద్యావిహార్ పాఠశాల విద్యార్థులు ఈ అవగాహన కార్యక్రమాలకు హాజరయ్యారు.



# ఐఐటి మెయిన్స్ ఫలితాల్లో గుంటూరు ఎస్ఆర్ విద్యార్థుల విజయభేరి

**గుంటూరు విద్య,ఫిబ్రవరి 12,ప్రభాతవార్త :** అత్యంత ప్రతిష్టాత్మకమైన ఐఐటి జేఇఇ మెయిన్స్ 2025 మొదటి విడత పరీక్షల్లో గుంటూరు ఎస్ఆర్ కాలేజీ విద్యార్థులు విజయభేరి మోగించారని జనరల్ మేనేజర్ రాజేంద్రప్రసాద్ అన్నారు.ఈ





సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ వల్లెల నాగసిద్ధార్ధ భౌతికశాస్త్రంలో 100పర్శంటైల్ సాధించడంతోపాటు మొత్తం మీద 99.97పర్శంటైల్ సాధించి ఎస్.ఆర్.కాలేజీ కీర్తిప్రతిష్టతను జాతీయ స్థాయిలో నిలబెట్టారన్నారు.డిప్యూటీ జనరల్ మేనేజర్లు గోవర్ధనరెడ్డి, వెంకట రమణ మాట్లాడుతూ గుంటూరులో ఎస్ఆర్ విద్యాసంస్థలు స్థాపించిన అతితక్కువ కాలంలోనే మంచి ఫలితాలు సాధిస్తూ తల్లిదండ్రులు,విద్యార్థులు తమపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకున్నామన్నారు.కేవలం గుంటూరు బ్రాంచ్‌నుంచి 5గురు విద్యార్థులు 99పైన పర్శంటైల్ సాధించారన్నారు.అదేవిధంగా 98పర్శంటైల్ పైన 10 మంది విద్యార్థులు,95పర్శంటైల్ పైన 50మంది విద్యార్థులు ఉన్నారన్నారు. తాడిపత్రి.తేజస్ ఉద్భవ్‌రెడ్డి 99.83పర్శంటైల్. దేవరగిరి కార్తిక్ సత్యసాయి కుమార్‌రెడ్డి 99.37పర్శంటైల్,కోలిశెట్టి సాయిభవాని సందీప్ 99.36పర్శంటైల్, కటకం నిఖిల్ 99.24పర్శంటైల్, బోరుగడ్డ రాజీవ్‌చరీష్ 99.14పర్శంటైల్ సాధించారని చెప్పారు. కోర్‌డీన్ అరవింద్ మరియు జోనల్ మేనేజర్ పూర్ణచంద్రరావు మాట్లాడుతూ తల్లిదండ్రుల సహకారం,విద్యార్థులు పట్టుదల, అధ్యాపక మరియు మేనేజ్‌మెంట్ సభ్యుల సమిష్టి కృషి వల్లే ఈలాంటి గొప్ప విజయం సాధ్యమైందన్నారు.ఈ సందర్భంగా ఎస్ఆర్ విద్యాసంస్థల చైర్మన్ వరదారెడ్డి,డైరెక్టర్‌లు సంతోష్‌రెడ్డి, మధుకర్‌రెడ్డి,విద్యార్థులు మరియు అధ్యాపకులకు తమ అభినందనలు తెలిపారు.భవిష్యత్తులో కూడా మరిన్ని విజయాలను సాధించాలని ఎస్.ఆర్. విద్యార్థులు ఆ ఘతన సాధిస్తారని ఆశిస్తున్నానని అన్నారు.కార్యక్రమంలో డీన్‌లు అప్పిరెడ్డి, అశోక్‌రెడ్డి,కళాశాల ప్రిన్సిపాల్ సురేష్ మరియు అధ్యాపకులు ఎస్.నాగబాబు ,మోహనరావు, రత్నకుమార్ పాల్గొన్నారు.

# వైకాపా బలోపేతానికి కృషి చేస్తాం

## -వైకాపా అధ్యక్షుల నియామకం

**మంగళగిరి,ఫిబ్రవరి 12,ప్రభాతవార్త :** వైసీపీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాల మేరకు మంగళగిరి నియోజకవర్గ పరిధిలోని మంగళగిరి ,తాడేపల్లి,దుగ్గిరాల మండలాల అధ్యక్షుల్ని నియమిస్తూ కేంద్ర పార్టీ కార్యాలయంలో బుధవారం రాత్రి ఒక ప్రకటన జారీ చేసింది. మంగళగిరి పట్టణం అధ్యక్షులుగా ఆకురాతి





రాజేష్, మంగళగిరి రూరల్ అధ్యక్షునిగా నాలి వెంకట కృష్ణ,తాడేపల్లి పట్టణ అధ్యక్షులుగా బుర్రముక్కు వేణుగోపాల సోమిరెడ్డి,తాడేపల్లి రూరల్ అధ్యక్షులు అమరా వెంకట నాగేశ్వరరావు (నాగయ్య),దుగ్గిరాల మండల అధ్యక్షులు తాడిబోయిన శివగోపయ్యలను నియమించారు.మంగళగిరి నియోజకవర్గంలో నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు మాట్లాడుతూ వైసీపీ అధ్యక్షులు,.మాజీ ముఖ్యమంత్రి,సంక్షేమ పథకాల రథసారధి వైఎస్ జగన్మోహనరెడ్డి తమను నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.తమ నియామకానికి సహకరించిన గుంటూరు జిల్లా పార్టీ అధ్యక్షులు అంబటి రాంబాబు,మంగళగిరి నియోజకవర్గ సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామని,వైసీపీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషిచేస్తామని వారు అన్నారు.

# వాసవీక్లబ్ ఆధ్వర్యంలో ఉచిత ఆయుర్వేద వైద్యశిబిరం

మాచర్ల, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త: వాసవీక్లబ్ మాచర్ల చెన్నకేశవ ఆధ్వర్యంలో మాచర్ల పట్టణంలోని ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరాన్ని బుధవారం నిర్వహించారు. వాసవీక్లబ్ ఇంటర్నేషనల్ జోన్ ఛైర్మన్



ఓరుగంటి చెన్నకేశవరావు మాట్లాడుతూ ఆయుర్వేదం ఆరోగ్యాన్ని కాపాడుతుందన్నారు. ఆయుర్వేద మందులు వాడటం వల్ల జబ్బులు తక్కువ వ్యవధిలోనే ఫలితం వస్తుందన్నారు. మొండి రోగాలైన జబ్బులు, మోకాళ్ల నొప్పులు, చర్మవ్యాధులకు చక్కని పరిష్కార మార్గాలు దొరుకుతాయన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు భవనాశి రవితేజ, బత్తుల వీరబ్రహ్మం, రాజ్‌కుమార్, చుండూరు సత్యనారాయణ, కంభంపాటి యలమంద, కండె శివపార్వతి తదితరులు పాల్గొన్నారు.

# దేవాళ్లమ్మ చెరువును తవ్వేస్తున్న అక్రమార్కులు

**మాచర్ల, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:** మాచర్ల పట్టణంలోని ఆర్టీసీ గ్యారేజీ వెనుక దేవాళ్లమ్మ చెరువులో అక్రమార్కులు మట్టిని పట్టపగలే తరలిస్తున్నారని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గుండాల సైదులు అన్నారు. అక్రమంగా తరలిస్తున్న



వారిపై అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆయన వెంట పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య పనులను పరిశీలించిన మునిసిపల్ కమిషనర్ వేణుబాబు

**మాచర్ల, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:** మాచర్ల పురపాలక సంఘ పరిధిలో జరుతున్న పారిశుద్ధ్య పనులను మున్సిపల్ కమిషనర్ వేణుబాబు బుధవారం పరిశీలించారు. పురపాలక సంఘ పరిధిలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాల్సిన బాధ్యత నరపతిఒక్కరిపై ఉందన్నారు. పురపాలక సిబ్బంది తడి చెత్త, పొడి చెత్త వేర్వేరుగా సేకరిస్తారన్నారు. స్వచ్ఛమాచర్లకు ప్రతిఒక్కరూ సహకరించాలని అన్నారు.



13-2Pg5.qxd:13-2Pg5.qxd 01/01/01 6:21 AM Page 1



# మాఘపౌర్ణమి సందర్భంగా
# 1.83 కోట్లమంది పుణ్యస్నానాలు



## మహాకుంభ్‌నగర్‌లో పెరిగిన భక్తుల రద్దీ
## 46.25 కోట్లకుచేరిన కుంభమేళా భక్తులు

**మహాకుంభ్‌నగర్, ఫిబ్రవరి 12:** ఉత్తరప్రదేశ్ ప్రయాగరాజ్‌లో జరుగుతున్న మహాకుంభ్ మేళాలో మాఘపౌర్ణమి సందర్భంగా భక్తులు పోటెత్తారు. గంగ, యమున సరస్వతి నదులు కలిసే పవిత్ర త్రివేణీ సంగమంలో బుధవారం తెల్లవారుజామునుంచే పెద్ద సంఖ్యలో భక్తులు పవిత్ర స్నానాలు ఆచరిస్తున్నారు. ఈక్రమంలో మధ్యాహ్నం రెండుగంటలవరకూ ఏకంగా 1.83 కోట్లమంది భక్తులు పవిత్ర స్నానాలుచేసినట్లు యూపి అధికారులు వెల్లడించారు. మాఘ పౌర్ణమి స్నానాలు బుధవారం సాయంత్రం 7.22 గంటలవరకూ కొనసాగాయి. సుమారు రెండునుంచి మూడుకోట్లమంది వరకూ పుణ్య స్నానాలుచేస్తారని యుపి ప్రభుత్వం అంచనా వేసింది. మరోవైపు కుంభమేళా ప్రాంతంలో సుమారు 15 కిలోమీటర్లమేర రద్దీనెలకొంది. భక్తులపై యుపిసర్కారు హెలికాప్టర్ల ద్వారా పూలవర్షం కురిపించారు. 25 క్వింటాళ్లపూలను భక్తులపై వెదజల్లారు. భక్తులరద్దీ రోజురోజుకూ పెరుగుతుండటంతో యుపి సర్కారు ప్రయాగ రాజ్ మొత్తం నోవెహికల్‌జోన్‌గా ప్రకటించింది. మాఘపూర్ణిమ మంగళవారం సాయంత్రం 6.55 గంటలకు ప్రారంభం అయి బుధవారం రాత్రి 7.22 గంటలకు ముగుస్తుంది. మంగళవారం తెల్లవారుజామునుంచి ఈ ప్రాంతాన్ని నోవెహికల్ జోన్‌గా ప్రకటించారు. అత్యవసర, నిత్యావసర సర్వీసుల వాహనాలుమాత్రమే అనుమతించారు. దీనితో యాత్రీకులు సంగమం వద్దకు సుమారు 8నుంచి పదికిలోమీటర్లమేర నడవాల్సి వస్తోంది. ఈనెల 8వ తేదీనుంచి మహాకుంభమేళాకు వెళ్లే దారులన్నీ 300 కిలోమీటర్ల వరకూ వాహనాలతో క్రిక్కిరిసిపోయాయి. పౌష్‌పూర్ణిమ సందర్భంగా జనవరి 13వ తేదీ మహాకుంభమేళా ప్రారంభించారు. ఫిబ్రవరి 26 శివరాత్రివరకూ ఈ కుంభమేళా కొనసాగనున్నది. దాదాపు 45 రోజులపాటు జరిగే ఈ మహాకుంభమేళాకు ప్రపంచం నలుమూలలనుంచి సుమారు 55కోట్ల మంది భక్తులువస్తారని యుపిప్రభుత్వం అంచనా వేస్తోంది. అందుకు తగినట్లు ఏర్పాట్లుచేసింది. ఇక అప్పటివరకూ 46.25 కోట్లమంది పుణ్య స్నానాలు ఆచరించారు.

ప్రయాగరాజ్ మొత్తం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసామని కుంభ్‌మేళా డిఐజి వైభవ్‌కృష్ణ చెప్పారు. ఈస్నానంతో కల్పవాసి దీక్ష ముగించుకుని సుమారు 10 లక్షలమంది తిరుగుప్రయాణం అవుతారు. దీనితో వారంతా ట్రాఫిక్ నిబంధనలు పాటించి పార్కింగ్‌స్థలాలు మాత్రమే వినియోగించాలని అధికారులు కల్పవాసీలకు విజ్ఞప్తిచేసారు. సిఎం యోగి ఆదిత్యనాథ్ తన నివాసంనుంచి పరిస్థితని సమీక్షిస్తున్నారు. ఆయనవెంట డిజిపి ప్రశాంత్‌కుమార్, హోంశాఖ ముఖ్యకార్యదర్శి సంజయ్‌ప్రసాద్ సిఎం కార్యాలయ అధికారులున్నారు. మాజీ క్రికెటర్ అనిల్‌కుంబ్లే తన సతీమణితోకలిసి త్రివేణి సంగమంలో పుణ్యస్నానంచేసారు. ప్రయాగరాజ్‌కు ముందురోజే వచ్చిన ఆయన సాధారణ యాత్రికుడిగా పడవపై సంగమం వద్దకు చేరుకుని పూజలునిర్వహించారు.



# రష్యాతో భూభాగం మార్పిడికి సిద్ధమే.. అయితే..!
## ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ

**క్యీవ్, ఫిబ్రవరి 12:** రష్యాతో భూభాగం మార్పిడికి తాము సిద్ధమేనని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ వ్యాఖ్యానించారు. అయితే రష్యా ఉక్రెయిన్ భూభాగాలను విడిచిపెడితే తమ అధీనంలో ఉన్న కుర్స్క్‌ను వారికి అప్పగిస్తామని షరతు విధించారు. వాటిలో ఏఏ భూభాగాలను తిరిగి తీసుకుంటారన్న మీడియా ప్రశ్నలపై తమ భూభాగాలన్నీ ముఖ్యమైనవేనని అన్నారు. ఏవి తిరిగి తీసుకోవాలనే విషయంపై చర్చల అనంతరం నిర్ణయం తీసుకుంటామని అప్పటి వరకూ చూద్దామని బదులిచ్చారు. తాము అనుకున్నది జరగాలంటే రష్యా ఉక్రెయిన్‌ల మధ్య చర్చలుజరిగేలా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కృషిచేయాలనికోరారు. అమెరికాకు చెందిన సంస్థలకు ఉపయోగపడే పునర్నిర్మాణ ఒప్పందాలు చేసుకుంటునానమని జెలెన్‌స్కీ అన్నారు. తమవద్ద అరుదైన ఖనిజనిల్వలు అధికంగా ఉన్నాయని వాటివల్ల అమెరికా కంపెనీలకు ఎక్కువ లాభాలు వస్తాయన్నరు. ఉక్రెయిన్‌లోనూ ఉద్యోగాలు సృష్టించవచ్చని తెలిపారు. 2014లో రష్యా క్రిమియాను స్వాధీనంచేసుకుంది. అనంతరం డోనెస్క్, ఖర్సన్, లుహాన్స్క్, జపోరిజ్జియా ప్రాంతాలను తన నియంత్రణలోకి తీసుకుంది. అయినప్పటికీ వాటిపై మాస్కోకు పూర్తి నియంత్రణలేదు. రష్యా ఉక్రెయిన్‌లమధ్య యుద్ధం ఆపేస్తానని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇప్పటికే పలుమారు పేర్కొన్నారు.

ఈ క్రమంలో ఇటీవలే ట్రంప్ మాట్లాడుతూ ఉక్రెయిన్ ఏదో ఒకరోజు రష్యాలో భాగం కావచ్చు కాకపోవచ్చు అని అన్నారు. రష్యా ఉక్రెయిన్‌లమధ్య పోరాటాన్ని ఆపేందుకు యత్నిస్తున్న తన రాయబారి కీత్ కెల్లాగ్‌ను త్వరలో క్యీవ్‌కు పంపిస్తున్నట్లు తెలిపారు. ఇక అమెరికా ఉపాధ్యక్షుడు జెడీవాన్స్ వచ్చేవారం మ్యూనిచ్‌లో జెలెన్‌స్కీతో భేటీ అవుతారని అక్కడి అదికారి తెలిపారు. ఇటీవలే తాను పుతిన్‌తో ఫోన్‌లో మాట్లాడానని ట్రంప్ తెలిపారు. యుద్ధం కారణంగా అమాయక ప్రజలు చనిపోవడం ఆపాలని పుతిన్‌కోరుకుంటున్నట్లు తెలిపారు. మరోవైపు ఉక్రెయిన్‌కు అమెరికా చేస్తున్న సాయానికి 500 మిలియన్ డాలర్ల డీల్‌నుప్రతి పాదించగా అందుకు వారుసైతం అంగీకరించారని చెప్పారు. తమకు ఖనిజాలు లభిస్తే ఆదేశానికి అవసరమైన వాటిని అందిస్తామన్నారు.

# ప్యాంట్ జేబులో పేలిన సెల్‌ఫోన్

**బ్రాసిలియా(బ్రెజిల్),ఫిబ్రవరి 12:** సాంకేతిక లోపాలతో మొబైల్‌ఫోన్లు కూడా చేతిలో ఉండగానే పేలిపోతున్నాయి. మరీ ముఖ్యంగా ఛార్జింగ్ సమయంలో ఫోన్లు పేలిన ఘటనలుచూసాం. అయితే బ్రెజిల్‌లో ఒక మహిళ ఫ్యాంటుజేబులో సెల్‌ఫోన్ పేలిపోయిన ఘటన సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఆమహిళ తన భర్తతోకలిసి సూపర్‌మార్కెట్‌లో షాపింగ్‌చేస్తోంది.

ఆ సమయంలో సెల్‌ఫోన్‌ను బ్యాక్‌పాకెట్‌లో పెట్టుకుంది ఒక్కసారిగా ఫోన్ పేలడంతో మంటలు వచ్చాయి. ఈ ప్రమాదంలో ఆమె నడుము భాగానికి చేతులకు తీవ్ర గాయాలయ్యాయి. సూపర్‌మార్కెట్ సిసిటివి కెమేరాల్లో ఈ ఘటన మొత్తం రికార్డయి నెట్టింట వైరల్ అయింది.

# నర్సింగ్‌కళాశాలలో ర్యాగింగ్



## ప్రైవేటుపార్టులపై డంబెల్స్ వేలాడదీత
### సీనియర్ల అకృత్యాలు భరించలేక పోలీసులకు ఫిర్యాదు

**కొట్టాయమ్(కేరళ),ఫిబ్రవరి 12:** కేరళలోని ప్రభుత్వవైద్యకళాశాలలో సీనియర్లు చేస్తున్న రాగింగ్ దురాగతం ఎట్టకేలకు బయటపడింది. ఐదుగురు మూడోసంవత్సరం నర్సింగ్ విద్యార్థులను ఇందుకు సంబంధించి జూనియర్లను నెలలతరబడి ర్యాగింగ్‌చేస్తున్నారని ఆరోపణలపై అరెస్టు చేసారు. జూనియర్లను నగ్నంగాచేసి ప్రైవేటు పార్టులనుంచి వ్యాయామం చేసే డంబెల్స్‌ను వేలాడదీయడం, జామెట్రీ బాక్స్‌లోని వస్తువులతో రక్తం వచ్చేటట్లు హింసించడం వంటిచర్యలకు పాల్పడ్డారని పోలీసు దర్యాప్తులో తేలింది. మూడునెలలుగా సాగుతున్న ఈ దురాగతాలతో జూనియర్లు భౌతిక హింసకు గురికావడంతోపాటు మానసిక వేదనకు లోనయినట్లు వారు ఫిర్యాదుల్లో వివరించారు. కొట్టాయంలోని ప్రభుత్వ నర్సింగ్‌కళాశాలలో తిరువనంతపురానికి చెందిన ముగ్గురు మొదటిసంవత్సరం విద్యార్థులు స్థానిక పోలీసులకు ఫిర్యాదులుచేసారు. మూడునెలలుగా గత ఏడాది నవంబరునుంచి తమపై జరుగుతున్న అకృత్యాలను పోలీసులకు మొరపెట్టుకున్నారు. ఈ ఫిర్యాదుతో యాంటిర్యాగింగ్ చట్టం కింద వారిని సస్పెండ్‌చేయడంతోపాటు అరెస్టులుకూడాచేసారు. మొదటి సంవత్సరం విద్యార్థులను బలవంతంగా నగ్నంగా ఉంచి నిలెబట్టేవారని వారి సీనియర్లు ప్రైవేటు పార్టులకు డంబెల్స్ వేలాడదీసేవారని అన్నారు. పదునైన ఆయుధాలతో వారిని గాయపరిచేవారని జామెట్రీబాక్స్‌లోని కంపాస్ సాయంతో మరింతగా హింసించేవారని పోలీసులుసైతం తెలిపారు. గాయాలకు లోషన్లు రాసి మరింత నొప్పి కలిగేటట్లు బాధించేవారని బాధితులు అరుస్తుంటే అలోషన్ కూడా వారినోట్లోపోసేవారని పోలీసులకు వివరించారు.

ఈ దురాగతం మొత్తం చిత్రీకరించి ఎవరికి చెప్పినా తీవ్రపరిస్థితులు ఉంటాయని చెప్పారు. అంతేకాకుండా సీనియర్లు వారినుంచి రెగ్యులర్‌గా సొమ్ములు డిమాండ్‌చేస్తూ లాక్కునేవారని మద్యంకొనుగోలుకు వారే డబ్బులివ్వాల్సి వచ్చేదని, ఎవరు తిరస్కరించినా వారిని కొట్టేవారని పోలీసుల ఫిర్యాదులో వివరించారు. ఒక విద్యార్థి ఈ వేధింపులు భరించలేక ఆతని తండ్రికి చెప్పడంతో పోలీసులకు ఫిర్యాదుచేయాలని ఒత్తిడిచేయడంతో ఇపుడు పోలీస్ కేసు నమోదుచేసారు. ప్రస్తుతం ఐదుగురూ పోలీస్ కస్టడీలో ఉన్నారు. అంతకుముందే 15 ఏళ్ల స్కూలు విద్యార్థిని తోటి విద్యార్థులు వేధించడంవల్లనే ఆత్మహత్యచేసుకున్నాడని ఆతడి తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసిన కొద్దిరోజులకే మళ్లీ ఈ అకృత్యాలు వెలుగులోకి వచ్చాయి.

# రాజ్యసభకు కమల్‌హాసన్?
## సీటు కేటాయించనున్న డిఎంకె



**చెన్నై, ఫిబ్రవరి 12:** సీనియర్ నటుడు కమల్ హాసన్ రాజ్యసభకు వెళ్లనున్నారనే చర్చ తమిళనాట జోరుగా నడుస్తోంది. సార్వత్రిక ఎన్నికల్లో ఇండియా కూటమికి మద్దతు ప్రకటించిన ఆయన డిఎంకె అభ్యర్థుల తరపున ప్రచారం చేశారు. ఆ ఎన్నికల్లో మొత్తం 39 సీట్లను కూటమి కైవసం చేసుకుంది. దీంతో ఆయన్ను పెద్దల సభకు నామినేట్ చేయాలని డిఎంకె భావిస్తోందన్నది ఆ ప్రచారం సారాంశం. ఈ యేడాది జూన్‌లో రాజ్యసభనుంచి ఆరు సీట్లు ఖాళీ కానున్నాయి. అయితే ఎన్నికల్లో మద్దతు ప్రకటించిన కమల్‌ను రాజ్యసభకు పంపే యోచనలో డిఎంకె అధినేత, ముఖ్యమంత్రి స్టాలిన్ ఉన్నారు. తాజాగా బుధవారం తమిళనాడు మంత్రి పికె శేఖర్‌బాబు కమల్‌హాసన్ నివాసానికి వెళ్లారు. ఈ నేపథ్యంలో ఈ ప్రచారం మరింత ఊపందుకుంది. మరోవైపు కమల్ పార్టీ మక్కల్ నీది మయ్యమ్ ప్రతినిధి మురళి అప్పాస్ తమ పార్టీకి ఓ రాజ్యసభ సీటు దక్కబోతోందనే విషయాన్ని దృవీకరించారు. అయితే అది ఎవరనేది పార్టీ అధ్యక్షుడు కమల్‌హాసనే నిర్ణయిస్తారని తెలిపారాయన. శేఖర్‌బాబుతో కమల్ జరిపిన చర్చల సారాంశాన్ని ఆయన మీడియాకు వివరించేందుకు నిరాకరించారు. 2018, ఫిబ్రవరి 21వ తేదీన కమల్‌హాసన్ ఎన్‌ఎంఎంపార్టీని మధురైలో స్థాపించారు. అప్పటి నుంచి ఏ ఎన్నికల్లోనూ ఆ పార్టీ ప్రభావం చూపలేకపోయింది.

2019 సార్వత్రిక ఎన్నికల్లో ఆయన పోటీ చేసినప్పటికీ, ఆశించిన ఫలితం సాధించలేకపోయింది. అయితే ఓటు షేర్ మాత్రం 3.72 శాతం దక్కించుకుంది. మరీ ముఖ్యంగా చెన్నై, కోయంతత్తూరు, మధురైలో భారీగా ఓట్లు పడ్డాయి. అయితే గ్రామీణ ప్రాంతాల్లో మాత్రం ఆ పార్టీ అభ్యర్థులు డిపాజిట్లు కోల్పోయారు. 2021 అసెంబ్లీ ఎన్నికల్లోనూ పోటీ చేసినా ఒక్క సీటు గెలవలేకపోయింది. కోయంబత్తూరులో పోటీ చేసిన కమల్ బిజెపి అభ్యర్థి వనతి శ్రీనివాసన్ చేతిలో ఓటమి పాలయ్యారు. పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసినా ఒక్క సీటు గెలవలేపోయింది.

# రిటైల్ ద్రవ్యోల్బణం 4.31శాతం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12:** రిటైల్‌ద్రవ్యోల్బణం జనవరి నెలలో 4.31శాతానికి దిగివచ్చింది. ఆహార ఉత్పత్తులదరలు తగ్గుముఖం పట్టడంతో ద్రవ్యోల్బణం కూడా కొంతమేర దిగివచ్చింది. వినియోగరంగధరల ఆధారితసూచీ రిటైల్‌ద్రవ్యోల్బణం డిసెంబరులో 5.22శాతం, అదేగత ఏడాది జనవరిలో 5.1శాతంగా నమోదయింది. ఆహార ఉత్పత్తుల విభాగంలో 6.2శాతంగా ఉంది.

డిసెంబరులో 8.39శాతంనుంచి కొంత మేర దిగివచ్చింది. అదే గత ఏడాది జనవరిలో 8.3శాతంగాఉంది. రిటైల్‌ద్రవ్యోల్బణం నాలుగు శాతానికి అటూ ఇటూగా నమోదవుతుందని, రెండుశాం మార్జిన్‌తో అందుబాటులోనే ఉంటుందని ఆర్‌బిఐ ప్రకటించిన సంగతి తెలిసిందే.

# పాక్‌లో నాకు మరణశిక్ష వేస్తారేమో!
## మెటా సిఇఒ మార్క్ జుకర్‌బర్గ్



**వాషింగ్టన్, ఫిబ్రవరి 12:** ఎవరో ఫేస్‌బుక్‌లో పెట్టినపోస్టుకారణంగా పాకిస్థాన్‌లో తనకు మరణశిక్ష విధించాలని చూస్తున్నారని మెటా సిఇఒ జుకర్‌బర్గ్ వ్యాఖ్యానించారు. ఒక పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్న ఆయన ఈ మేరకు వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా పాకిస్థాన్‌లో ఫేస్‌బుక్ సంస్థపై నమోదయిన దావా గురించి వెల్లడించారు. వివిధ దేశాల్లో మనం అంగీకరించని చాలా చట్టాలున్నాయి. పాకిస్థాన్‌లో నాకు మరణశిక్ష విధించాలంటూ ఎవరో దావావేసారు. ఎవరో ఫేస్‌బుక్‌లో దేవుడిని అవమానిస్తూ ఉన్న చిత్రాలను పోస్టుచేయడమే అందుకుకారణం. ఇది ఎక్కడివరకూ వెళుతున్నదో తెలియడంలేదు. ఆదేశానికి అసలు వెళ్లాలని కూడాలేదు. ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. భావప్రకటనస్వేచ్ఛతో పాటు వివిధ దేశాల్లో పాటించే సాంస్కృతిక విలువలపై నిబంధనలున్నాయి. దీనితో యాప్‌లోని చాలా కంటెంట్‌ను అణిచివేయాల్సి వస్తోంది. ఆయా దేశాల ప్రభుత్వాలు సైతం మమ్మల్ని జైలులో పడేసేంత శక్తివంతంగా నిబంధనలు ఉంటాయి. విదేశాల్లో ఉన్న అమెరికన్ టెక్ కంపెనీలను రక్షించడంలో అమెరికాప్రభుత్వం సాయం అందించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. గత ఏడాదిప్రారంభంలో జాతీయ భద్రతా కారణాల దృష్ట్యా ఎక్స్, ఫేస్‌బుక్‌తో సహా పలు సామాజిక మాధ్యమాలపై పాకిస్థాన్ నిషేధం విధించింది బలూచిస్తాన్ లిబరేషన్ ఆర్మీకి చెందిన ఉగ్రవాదులు తమ దేశ వ్యతిరేక కార్యకలాపాలను వ్యాప్తిచేసేందుకు వీటిని ఉపయోగిస్తున్నట్లు పాక్ ఆరోపిస్తూ వీటినినిషేధించింది.

# హైకమాండ్‌కు జవాబిస్తా.. తొందరేమీలేదు!
## హర్యానా మాజీ మంత్రి అనిల్‌విజ్



**చండీగఢ్, ఫిబ్రవరి 12:** హర్యానాలో అధికారంలో ఉన్న బిజెపి మంత్రి అనిల్‌విజ్‌కు పార్టీ హైకమాండ్ సంజాయిషీనోటీస్ జారీచేసింది. హర్యానా బిజెపి అద్యక్షుడు మోహన్‌లాల్ బడోలి, ముఖ్యమంత్రి నయాబ్‌సైనిలపై ఆయన చేసిన వ్యాఖ్యలు పార్టీ విధానం, అంతర్గత క్రమశిక్షణకు విరుద్ధమని పేర్కొంది. ఈ నోటీస్‌కు మూడురోజుల్లో సమాధానం ఇవ్వాలని బిజెపి ఆదేశించింది. బిజెపి హైకమాండ్ మంగళవారం పంపిన షోకాజ్ నోటీస్‌పైమంత్రి అనిల్‌విజ్ స్పందించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ త్వరలోనే పార్టీ హైకమాండ్‌కు జవాబిస్తానన్నారు. బెంగళూరునుంచి తిరిగి వచ్చా. ముందుగా ఇంటికివెళ్తా చన్నీళ్లతో స్నానం చేస్తా, రోటీ తింటా ఆ తర్వాత కూర్చుని షోకాజ్ నోటీసుకు సమాధానం రాసి పంపుతా అని అన్నారు. మరోవైపు బిజెపిలో సీనియర్ నాయకుడు అయిన అనిల్‌విజ్ గతంలోకూడా సొంతపార్టీతోపాటు కొందరు నాయకులపై తీవ్ర విమర్శలుచేసారు. అలాగేవివాదాస్పద వ్యాఖ్యలు చేసారు. ఈ క్రమంలో హర్యానాలో రెండోసారి బిజెపి ప్రభుత్వం ఏర్పడినపుడు ఆయనకు మంత్రి పదవిరాలేదు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ రాష్ట్రపతి కుమారుడు!

**కోల్‌కత్తా, ఫిబ్రవరి 12:** మాజీ రాష్ట్రపతి దివంగత నేత ప్రణబ్‌ముఖర్జీ కుమారుడు లోక్‌సభ మాజీ ఎంపి అభిజిత్ ముఖర్జీ తిరిగి కాంగ్రెస్ పార్టీలోచేరారు. నాలుగేళ్ల తృణమూల్‌కాంగ్రెస్‌లో ఉన్న ఆయన బుధవారం పశ్చిమబెంగాల్ కాంగ్రెస్ ప్రధాన కార్యాలయంలో ఆపార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కాంగ్రెస్ వ్యక్తి కాంగ్రెస్‌లోకే తిరిగి వస్తాడు. అది సహజం. కాంగ్రెస్‌ను వీడటం ఒకపొరపాటు. నేను చింతిస్తున్నా అని అన్నారు. ఇంజినీర్ అయిన అభిజిత్‌ముఖర్జీ రాజకీయాల్లోకి రాకముందు ప్రధాన కార్పొరేట్‌సంస్థల్లో పనిచేసారు. తండ్రిప్రణబ్‌ముఖర్జీ రాష్ట్రపతి అయిన తర్వాత 2012లో బెంగాల్‌లోని జాంగిపూర్‌నుంచి ఎంపిగా ఎన్నికయ్యారు. 2014లో బిజెపి అఖండ విజయం సాధించినపుడు కూడా ఆస్థానం నిలుపుకున్నారు. అయితే 2019 లోక్‌సభ ఎన్నికల్లో టిఎంసికి చెందిన ఖలీలుర్‌రెహమాన్‌చేతిలో ఆయన ఓడిపోయారు. మరోవైపు 2021 బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో తృణమూల్ కాంగ్రెస్ ఘనవిజయం సాధించిన తర్వాత అభిజిత్ ముఖర్జీ ఆపార్టీలోచేరారు. బిజెపిని నిలువరించడం ఒక్క మమతా బెనర్జీకి మాత్రమే సాధ్యమనికితాబునిచ్చారు ఆలా చాలాకాలం కాంగ్రెస్ పార్టీలో ఉన్న తనకు ప్రాథమిక సభ్యత్వం తప్ప ఏ పదవీలేదా ఏపాత్ర ఇవ్వలేదని ఆరోపించారు. అయితే తృణమూల్‌లో కూడా ఆయనకు ఎలాంటి పదవి దక్కలేదు. దీనితో ఆయన మళ్లీకాంగ్రెస్‌పార్టీలోకే వచ్చేసారు.

# అయోధ్య రామాలయ ప్రధాన పూజారి కన్నుమూత



**అయోధ్య, ఫిబ్రవరి 12:** అయోధ్యరామాలయ ప్రధానపూజారి ఆచార్య సత్యేంద్రదాస్(85) కన్నుమూసారు. బ్రెయిన్‌స్ట్రోక్ రావడంతో ఇటీవలే ఆసుపత్రిలో చేరిన ఆయన చికిత్స పొందుతూనే తుదిశ్వాస విడిచారు. కొంత కాలంగా ఆయనకు ఆరోగ్యం సజావుగా లేకపోవడంతో లక్నోలోని ఆసుపత్రిలోచేర్పించారు. సత్యేంద్రదాస్ మధుమేహం, బిపితో బాధపడుతున్నట్లు వైద్యులు తెలిపారు. బ్రెయిన్‌స్ట్రోక్ రావడంతో ఆయన పరిస్థితి విషమించిందని వారం రోజులుగా మృత్యువుతో పోరాడుతూ బుధవారం ప్రాణాలు కోల్పోయారని వైద్యులు తెలిపారు. సత్యేంద్రదాస్ అంత్యక్రియలను గురువారం అయోధ్యలోని సరయూ నది తీరంలో నిర్వహించనున్నట్లు ఆయన శిష్యుడు ప్రదీప్‌దాస్ వెల్లడించారు. 1992 డిసెంబరు 6న బాబ్రీ మసీదు కూల్చివేసిన సమయంలోనూ సత్యేంద్రాస్ తాత్కాలిక రామమందిరానికి పూజారిగా ఉన్నారు. ఆ సమయంలో ఆయనే విగ్రహాలను సమీపంలోని ఫకీర్ మందిర్‌కు తీసుకెళ్లారు. కూల్చివేతల అనంతరం ఆవిగ్రహాలను మళ్లీ రామజన్మభూమికి తీసుకొచ్చి తాత్కాలిక మందిరంలో ఉంచారు. సత్యేంద్రదాస్ 20 ఏళ్లవయసులో నిర్వాణి అఖాడాలో చేరి ఆధ్యాత్మిక దీక్ష తీసుకున్నారు. అయోధ్య రామాలయ ప్రారంభోత్సవం, బాలరాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ సమయంలో కీలకభూమిక పోషించారు. ప్రస్తుతం రామాలయ ప్రధాన పూజారిగా వ్యవహరిస్తున్నారు.

# ఢిల్లీ అల్లర్లలో మాజీ ఎంపి సజ్జన్‌కుమార్‌కు శిక్ష




**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12:** కాంగ్రెస్ మాజీ ఎంపి సజ్జన్‌కుమార్‌కు ఢిల్లీకోర్టు శిక్ష విధించింది. సిక్కువ్యతిరేక అల్లర్లలో సరస్వతి విహార్‌ప్రాంతంలో ఇద్దరు వ్యక్తుల హత్యలో సజ్జన్‌కుమార్‌ప్రమేయం ఉందని కోర్టు అభిప్రాయపడింది. ఆయనకు శిక్ష ఖరారుచేసిన న్యాయమూర్తి తదుపరి వాదనలు ఈనెల 18వ తేదీ వింటామని వాయిదావేసారు. ప్రత్యేక న్యాయమూర్తి కావేరి బవేజా ఇరుపక్షాల వాదనలు విన్న తర్వాత బుధవారం తీర్పు వెలువరించారు. తీహార్ జైలునుంచి సజ్జన్ కుమార్‌ను భారీ బందోబస్తు మధ్య కోర్టులో హాజరుపరిచారు. జస్వంత్‌సింగ్; ఆయన కుమారుడు తరుణ్‌దీప్‌సింగ్‌లను 1984 నవంబరు ఒకటవ తేదీ హత్యచేసిన కేసులో సజ్జన్‌కుమార్‌ను ఆనాడు పోలీసులు నిందితునిగా చేర్చారు.

పంజాబీబాగ్ పోలీస్ స్టేషన్ ఈకేసును రిజిస్టరుచేసినప్పటికీ తర్వాత సిట్ ఈ దర్యాప్తును టేకోవర్‌చేసింది. 2021 డిసెంబరు 16న కోర్టు సజ్జన్‌కుమార్‌పై అభియోగాలునమోదుచేసి కేసునమోదుకు ప్రాథమిక ఆధారాలున్నాయని ఆరోపించింది. సాయుధులయిన గుంపు మారణాయుధాలతో భారీ ఎత్తున హింసకు పాల్పడ్డారని, సిక్కులు నివసించే ప్రాంతాల్లో భారీ ఎత్తున విధ్వంసానికి పాల్పడ్డారని అభియోగాలునమోదుచేసారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ హత్యానంతరం ఈ అల్లర్లు చెలరేగాయి. జస్వంత్ భార్య ఇచ్చిన ఫిర్యాదుపై పోలీసులు కేసునమోదుచేసారు. తనభర్తను, కుమారుడిని హత్యచేయడంతోపాటు తన విలువైన వస్తువులన్నీ దోచుకుపోయారని, తర్వాత తన ఇంటిని తగులబెట్టారని ఆమె ఆరోపించింది. కుమార్‌పై విచారణ చేసిన కోర్టు ఆయన ఈహత్యల్లో ప్రమేయం ఉందనడానికి ఆధారాలున్నాయని ఆయన హత్యలో భాగస్వామి కానప్పటికీ అల్లరిమూకలను ప్రేరేపించి విధ్వంసాలకు పాల్పడటానికి కారకులయ్యారని కోర్టు అభిప్రాయపడింది.

# ఢిల్లీ మేయర్ పదవిపై కన్నేసిన బిజెపి

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12:** దేశరాజధాని ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలుపొందిన బిజెపి ప్రభుత్వం ఏర్పాటుపై శ్రద్ధచూపించింది. దీనికి తోడు ఇపుడు ఢిల్లీ మేయర్‌ను కూడా చేజిక్కించుకునేందుకు కసరత్తులుప్రారంభించింది. ఢిల్లీ కార్పొరేషన్‌ను హస్తగతం చేసుకోవడంద్వారా ట్రిపుల్ ఇంజిన్ ప్రభుత్వం ఏర్పరిచినట్లవుతుందని బిజెపి భావిస్తోంది ఇందుకోసమే ఇపుడు మేయర్ పదవిపై ధృష్టిపెట్టింది. ఆమ్ ఆద్మీపార్టీ గత మేయర్ ఎన్నికల్లో విజయం సాధించింది. కేవలం మూడు ఓట్లమెజార్టీతోనే బిజెపిపై విజయం సాధించింది. ఇపుడు బిజెపి అత్యంత సులువుగా తమ కౌన్సిలర్‌ల నుంచి మేయర్‌ను గెలిచే అవకాశం ఉందని బిజెపి నాయకులు పేర్కొంటున్నారు. ఎంసిడిలో ఉన్న 14 మంది నామినేటెడ్ సభ్యుల్లో ఇపుడు పదిమందివరకూ వస్తారని నేతలు చెపుతున్నారు. ఆప్‌కు నలుగురు మాత్రమే అవకాశం ఉంది. ఆప్‌కు 121 మంది కౌన్సిలర్లు ఉన్నారు. మొత్తం 120మంది కౌన్సిలర్లలో ఎనిమిది మంది ఇపుడు అసెంబ్లీకి ఎన్నికయ్యారు. 2022 ఎంసిడి ఎన్నికల్లో ఆప్ 134 వార్డుల్లో గెలిచింది. బిజెపి 104 మంది సభ్యులే వచ్చారు. ఇపుడు బిజెపి మేయర్‌కనుక వస్తే ఢిల్లీలో ఇకపై ట్రిపుల్ ఇంజిన్ ప్రభుత్వమే నడుస్తుందని బీజెపి నేతలు ధీమా వ్యక్తంచేస్తున్నారు.

13-02pg6exHMNWJQEP.qxd:13-02pg6exHMNWJQEP.qxd 01/01/01 9:03 AM Page 1



# మూడో రోజు ఆద్యంతం ఆసకికరంగా సాగిన ఐఎ అండ్ ఎడి సౌత్ జోన్ టోర్నమెంట్ సెమీ ఫైనల్ మ్యాచ్‌లు

**- తొలి సెమీ ఫైనల్ మ్యాచ్ లో తమిళనాడు జట్టుపై నెగ్గిన కేరళ టీం**

**- రెండో సెమీ ఫైనల్ మ్యాచ్ లో ఆంధ్రాతెలంగాణ జట్టుపై సునాయసంగా గెలుపొందిన కర్ణాటక టీం**

**- నేటిఉదయం 9.30 గం.లకు కర్ణాటక, కేరళ జట్ల మధ్య ఫైనల్ మ్యాచ్**

**విజయవాడ,ఫిబ్రవరి12,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడలోని ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ కార్యాలయం నేతృత్వంలో ఇండియన్ ఆడిట్స్,అకౌంట్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఏసీఏ ఇంటర్నేషనల్ స్టేడియంలో ఐఏ అండ్ ఏడీ సౌత్ జోన్ క్రికెట్ టోర్నమెంట్ 2025 లో భాగంగా మూడో రోజు జరిగిన రెండు సెమీ ఫైనల్ మ్యాచ్ లు ఆద్యంతం ఆసక్తిగా సాగాయి. తొలి సెమీ ఫైనల్ మ్యాచ్ తమిళనాడు, కేరళ జట్ల మధ్య జరగగా, రెండో సెమీ ఫైనల్ మ్యాచ్ ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాల జట్టు, కర్ణాటక రాష్ట్ర జట్ల మధ్య జరిగింది. టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకున్న కేరళ, కర్ణాటక జట్లు సెమీ ఫైనల్ మ్యాచ్ ల్లో విజేతలుగా నిలిచి ఫైనల్ కు చేరడం విశేషం. ఉదయం కేరళ, తమిళనాడు జట్ల మధ్య మ్యాచ్ జరిగింది. తొలుత టాస్ గెలిచిన కేరళ ఫీల్డింగ్ ను ఎంచుకుంది. బ్యాటింగ్ కు దిగిన తమిళనాడు టీం నిర్దేశిత 20 ఓవర్లలో 4 వికెట్లు నష్టపోయి 172 పరుగులు చేసింది. బ్యాట్స్ మెన్ వేదాంత్ భరద్వాజ్ ఈ మ్యాచ్ లో కూడా తన అద్భుతమైన ఫామ్ ను కొనసాగిస్తూ 56 బంతుల్లో 6 ఫోర్లు, 4 సిక్స్ లతో అత్యంత వేగంగా 81 రన్స్ చేశారు. అంకిత్ మిశ్రా 3 ఓవర్లలో 32 పరుగులు ఇచ్చి 2 వికెట్లు పడగొట్టారు. అనంతరం లక్ష్య సాధనకు దిగిన కేరళ జట్టు కేవలం 17.4 ఓవర్లలో భారీ లక్ష్యాన్ని ఛేదించి గెలుపొందింది. కేరళ బ్యాట్స్ మెన్ సచిన్ సురేష్ కేవలం 39 బంతుల్లోనే 5 ఫోర్లు, 3 సిక్స్ లతో 62 పరుగులు చేయగా, అతనికి పోటాపోటీగా ఎంఎస్ అఖిల్ 28 బంతుల్లో 4 ఫోర్లు, 4 సిక్స్ లు కొట్టి 55 పరుగులు చేసి మ్యాచ్ ను విజయపథం వైపు నడిపించారు. తమిళనాడు బౌలర్ విఘ్నేష్ 4 ఓవర్లలో 20 రన్స్ ఇచ్చి రెండు వికెట్లు తీశారు. మధ్యాహ్నం ఆంధ్రా తెలంగాణ వర్సెస్ కర్ణాటక మధ్య జరిగిన మ్యాచ్ లో తొలుత కర్ణాటక టాస్ నెగ్గి ఫీల్డింగ్ ఎంచుకుంది. మొదట బ్యాటింగ్ చేపట్టిన ఆంధ్రప్రదేశ్ , తెలంగాణ జట్టు నిర్దేశిత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 145 పరుగులు చేసింది. ఆంధ్రప్రదేశ్ , తెలంగాణ జట్టు లో బ్యాట్స్ మెన్ ఎస్. తరుణ్ 28 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్ కొట్టి 36 పరుగులు చేశారు. ఆంధ్రప్రదేశ్ , తెలంగాణ జట్టు ను పరుగులు చేయనీయకుండా ఎప్పటికప్పుడు వికెట్లు తీస్తూ కర్ణాటక టీం స్కోర్ ను కట్టడి చేసింది. కర్ణాటక బౌలర్లు ఏఎం. కిరణ్ 4 ఓవర్లలో 28 పరుగులు ఇచ్చి 4 వికెట్లు తీయగా, అర్జున్ గౌడ 3 వికెట్లు తీసి 38 పరుగులు ఇచ్చారు. ఈ క్రమంలో బ్యాటింగ్ కు దిగిన కర్ణాటక టీం మరో 15 బాల్స్ మిగిలి ఉండగానే 17.3 ఓవర్లలో నిర్దేశిత లక్ష్యం ఛేదించి విజయం సాధించింది. కర్ణాటక టీంలో బ్యాట్స్ మెన్ జె.సుచిత్ 38 బంతుల్లో 7 ఫోర్లు, 3 సిక్స్ లతో 64 పరుగులు చేసి టాప్ స్కోరర్ గా నిలిచారు. ఆంధ్రాతెలంగాణ జట్టులో కె.భీమా రావు 3 ఓవర్లలో 29 పరుగులు సమర్పించుకొని 2 వికెట్లు తీశారు. సెమీఫైనల్ మ్యాచ్ లో గెలిచిన కర్ణాటక, కేరళ టీం ల మధ్య గురువారం ఉదయం 9.30 గం.లకు ఫైనల్ మ్యాచ్ జరగనుంది. మొదటి నుండి కర్ణాటక, కేరళ జట్ల ఆటగాళ్లు తమ అత్యుత్తమ ప్రదర్శన చేస్తూ టీంలను గెలిపిస్తూ వచ్చారు. గురువారం జరిగే ఫైనల్ మ్యాచ్ లో విజయం ఏ జట్టును వరిస్తుందో ప్రేక్షకులంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇక సౌత్ జోన్ టోర్నమెంట్ లో గురువారం మధ్యాహ్నం 12.30 గం.లకు జరిగే ముగింపు వేడుకకు మాజీ పార్లమెంట్ సభ్యులు గోకరాజు గంగరాజు ముఖ్య అతిథిగా మంగళగిరి స్టేడియానికి విచ్చేయనున్నారు. అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను అభినందించి వారి చేతుల మీదుగా విజేతగా నిలిచే జట్టుకు ఛాంపియన్ ట్రోఫీని అందజేయనున్నారు.

# రాజకీయాల్లో విలువలు, విశ్వసనీయత ముఖ్యం

## లీడర్ అంటే కేడర్ కాలర్ ఎగరేసేలా ఉండాలి:మాజీ సిఎం జగన్



**విజయవాడ,ఫిబ్రవరి12,ప్రభాతవార్తప్రతినిధి:.** మంచి పాలన అందిస్తే ప్రజలు ఆదరిస్తారు, అన్యాయాలు చేస్తే ప్రజలు గుణపాఠం చెప్పడం ఖాయమని మాజీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి వ్యాఖ్యానించారు. చంద్రబాబు నాయుడుకి ప్రతి వైయస్సార్సీపీ కార్యకర్త తరపున చెబుతున్నా మరలా వచ్చేది జగన్ 2.0 పాలన అన్నారు. చట్టవిరుద్ధంగా అన్యాయాలు చేసే వారెవ్వరినీ వదిలిపెట్టేది లేదన్నారు. తప్పు చేసిన వారిని చట్టం ముందు నిలబెడతామన్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, మున్సిపల్ చైర్ పర్సన్లు, ఇతర స్థానిక సంస్థల ప్రజా ప్రజాప్రతినిధులు, పార్టీ నేతలతో క్యాంపు కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైయస్.జగన్ సమావేశమయ్యారు. ఈ సమావేశంలో జగన్ మాట్లాడుతూ మన పరిపాలనకాలంలో అంటే 20192024 మధ్య జగన్ 1.0 ప్రభుత్వం నడిచింది. చరిత్రలో ఎప్పుడూ చూడని విధంగా, చరిత్ర మార్చిన పాలన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలోనే నడిచింది. మన ప్రభుత్వం రాకమునుపు మేనిఫెస్టో అంటే చక్కటి అబద్దాలను, రంగు రంగు కాగితాలలో ముద్రించి ఎన్నికల్లో పంచడం, ఎన్నికల అయినపోయిన తర్వాత ఆ మేనిఫెస్టోను చెత్తబుట్టలో వేయడం జరుగుతుంది. అలాంటి పరిస్థితుల నుంచి పాలనలో తులసిమొక్కలా వ్యవస్థను మార్చిన పాలన కేవలం వైయస్సార్సీపీ హయాంలోనే జరిగింది. చరిత్రలో మునుపెన్నడూ లేని విధంగా మేనిఫెస్టోను కేవలం రెండే రెండు పేజీలకు కుదించి.. ఈ మేనిఫెస్టో మాకు భగవద్గీత, బైబిల్, ఖురాన్ వంటిదని చెపుతూ... దాన్ని ఎన్నికలు అయిపోయిన తర్వాత ప్రభుత్వ కార్యాలయం, సీఎంఓ, ప్రతి మంత్రి కార్యాలయంలోనూ, ప్రతి కలెక్టర్ కార్యాలయంలోనూ కనిపించే విధంగా ఏర్పాటు చేశామన్నారు.ఇది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మేనిఫెస్టో ఇది అమలు కావాలని. ఏకంగా బడ్జెట్ ప్రవేపెట్టినప్పుడే సంక్షేమ క్యాలండర్ ను కూడా బడ్జెట్ తోపాటు ప్రవేశపెట్టి ఏ నెలలో ఏ పథకం అమలవుతుందో చెప్పి..అలా చెప్పిన తేదీకి బటన్ నొక్కి నేరుగా అక్కచెల్లెమ్మల ఖాతాల్లో డబ్బులు జమ చేసిన చరిత్ర రాష్ట్ర చరిత్రలోనే కాకుండా దేశ చరిత్రలోనే మన పార్టీ హయాంలోనే జరిగింది. అంతగా వ్యవస్థను మార్పు చేశాం.గతంలో ప్రభుత్వ సొమ్ము రూపాయి ఇస్తే, పదిహేనుపైసలు మాత్రమే ప్రజలకు చేరుతుందన్న నానుడి మార్చి.. ప్రభుత్వం ఇచ్చే సొమ్ము లంచాలు, వివక్ష లేకుండా ఏకంగా రూ.2.73 లక్షల కోట్లు బటన్ నొక్కి ప్రజలకు ఇచ్చింది కూడా వైయస్సార్సీపీ ప్రభుత్వమే. ఒకవైపు కోవిడ్ లాంటి పరిస్థితులు ఉన్నా.. రాష్ట్రం అతలాకుతలం అవుతున్న పరిస్థితులు కనిపిస్తున్నా.. కోవిడ్ వల్ల ఆదాయాలు తగ్గిన పరిస్థితులు ఉన్నా, అనుకోని ఖర్చులు పెరిగినా ప్రజలకు మేలు చేసేందుకు ఏ రోజూ సాకులు వెదకలేదు. కారణాలు చూపలేదు. చెప్పిన ప్రతి మాటను ఒక్క వైయస్సార్సీపీ ప్రభుత్వం మాత్రమే నెరవేర్చింది. ఒకవైపు చెప్పిన ప్రతి మాటనూ నెరవేరుస్తూ.. ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతూ మరోవైపు రాష్ట్రంలో కనీవినీ ఎరుగని అభివృద్ధి కూడా చేశాం. గవర్నమెంటు బడులలో నో వేకెన్సీ బోర్డులు వస్తాయని ఎప్పుడూ కలగనలేదు. ప్రభుత్వ బడులు ప్రయివేటు బడులతో పోటీపడతాయని ఎప్పుడూ వినలేదు. తొలిసారిగా చరిత్రను మార్చాం. ప్రభుత్వ బడులలో పిల్లలు అడ్మిషన్లకు నో వేకెన్సీ బోర్డులు వస్తాయని ఎప్పుడూ కలగనలేదు. ఎప్పుడూ కలగననని విధంగా ప్రయివేటు బడులు ప్రభుత్వ బడులతో పోటీ పడే పరిస్థితి వైయస్సార్సీపీ ప్రభుత్వ హయాంలోనే వచ్చింది. ప్రభుత్వ బడుల రూపురేఖలు మారాయి. నాడు నేడు అనే ఉజ్వల కార్యక్రమం ప్రభుత్వ బడులలో మొదలైంది. ప్రభుత్వ బడులన్నీ ఇంగ్లిషు మీడియం, సీబీఎస్ఈ నుంచి ఐబీ వరకు ప్రయాణం మొదలైంది. మూడోతరగతి నుంచి టోఫెల్ క్లాసులు మొదలయ్యాయి. మొట్టమొదటిసారిగా పిల్లల చేతుల్లో బైలింగువల్ పాఠ్యపుస్తకాలు అందుబాటులోకి వచ్చాయి. ఆరోతరగతి నుంచి డిజిటల్ బోధన అందించాం.ఎనిమిదో తరగతి వచ్చేసరికి పిల్లలకు ట్యాబులు అందించాం. ఇవన్నీ వచ్చేసరికి ప్రయివేటు బడులు ప్రభుత్వ బడులతో పోటీ పడాల్సి వచ్చింది.

# పాలకులు మారినా ఆగని ఇసుక దందా

**అమరావతి క్రైమ్, ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఉచిత ఇసుక విధానం కొందరు అధికారులు పెద్దల తీరుతో అభాసుపాలవుతుంది. ఇసుకను సామాన్య ప్రజలకు అందుబాటులో తెచ్చేందుకు కూటమి సర్కార్ ఉచిత ఇసుక విధానాన్ని ప్రవేశపెట్టింది. గతంలో వైసీపీ సర్కార్ సమయంలో ఇసుక కావాలంటే ఇసుక రీచ్ లు కొందరు చేతుల్లో ఉండిపోవడంతో ఇసుక దొరక్క నిర్మాణరంగం కుదేలైపోయింది. ఇష్టానుసారం ఇసుక ధరలు పెంచడంతో కాంట్రాక్టర్లు నిర్మాణ పనులు ఆపేయగా కూలీలు ఉపాధి లేక అర్థాకులతో అలమటించారు . కాదా 8 నెలల కింద టిడిపి జనసేన బిజెపి కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే ఆ సమయంలో సీఎం చంద్రబాబు నాయుడు ఉచిత ఇసుక హామీని నిలబెట్టుకుంటూ జీవో జారీ చేశారు. నామ మాత్రం ఫీజు చెల్లించి సామాన్యులు ,అర్హులైన వారు తగిన పత్రాలు చూపించి ఇసుకను తరలించుకునేందుకు అవకాశం కల్పించారు. ఇసుక రీచ్ లో అప్పటికే నిలువున్న లక్షల టన్నుల ఇసుకను నిర్మాణంగానికి తరలించడంతో కూలీలు ఊపిరిపించుకున్నారు .కాంట్రాక్టర్లు హమ్మయ్య అనుకున్నారు. అయితే ఇసుకను తమ అక్రమ సంపాదన వనరుగా మార్చుకున్న కొందరు తమ హవా ను ఇప్పటికీ చలా స్తున్నారు. వారికి స్థానిక అధికారులు సైతం వంత పాడుతుండడంతో కూటమి సర్కార్ ఆశయం నీరు గారి పోతుంది. అదేవిధంగా దీని ప్రభావం నిర్మాణరంగంపై కూడా పడడంతో దానిపై ఆధారపడి ఉన్న ఎన్నో వేలమంది కూలీలు మేస్త్రీలు తిరిగి పనులు దొరక్క విలవిల లాడుతున్నారు. ఉదాహరణకు తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం వంగలపూడి రీచ్ వద్ద పరిస్థితిని గమనిస్తే ఈ ఇసుక దోపిడీ ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోగలుగుతాం. ఇక్కడ టన్ను సుమారు 57 నుంచి 84 వరకు అమ్మేందుకు ప్రభుత్వ అనుమతి పొందిన కాంట్రాక్టర్ ఏకంగా 250 రూపాయలు వరకు వసూలు చేస్తూ అడ్డగోలుగా సంపాదిస్తున్నాడని తెలుస్తుంది. గత ప్రభుత్వ హయాంలోనే ఈ ఇసుక రీచ్ ను పొందిన కాంట్రాక్టర్ ఇప్పుడు కూడా అడ్డదారిలో రీచ్ ను తన గుప్పెట్లో పెట్టుకున్నాడు అని తెలుస్తుంది. ఇసుక రీచులకు టెండర్లు పిలిచినప్పుడు చక్రం తిప్పిన ఆర్కే అనే సదర బడా బాబు ప్రస్తుతం కూటమి సర్కారులో కూడా తన హవాను కొనసాగిస్తున్నట్లు తెలుస్తోంది . స్థానికంగా పనిచేస్తున్న అధికారులు సదర్ వ్యక్తికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తూ వస్తుండడంతో అతని వ్యాపారం మూడు లారీలు 60 టన్నులు గా కొనసాగుతోంది. ప్రతిరోజు ఈ రిచ్ నుంచి కొన్ని వందల లారీల ఇసుక బయటమార్కెట్కు తరులుతున్నట్లు తెలుస్తోంది . రీచ్ లో జరుగుతున్న ఈ తతంగం పై ఎన్నో ఫిర్యాదులు అందినప్పటికీ స్థానిక అధికారులు పట్టించుకోవట్లేదు అని తెలుస్తోంది. దీంతో పలువురు బాధితులు కలెక్టర్కు ఫిర్యాదు చేయడంతో ఆయన ఆదేశానుసారం రీచ్ పే టాస్క్ ఫోర్స్ అధికారులు దాడి చేసి అనుమతులు లేకుండా బయటకు వెళ్తున్న ఇసుక లారీని అదుపులోకి తీసుకున్నారు. అధికారుల దాడి గురించి ముందుగానే సమాచారం అందుకున్న రీచ్ నిర్వాహకుడు మిగిలిన లారీల్లో లోడ్ చేసిన ఇసుకను రీచ్ లోనే దింపేసి లారీలు అక్కడ నిలిపివేసినట్లు సమాచారం .

ఇద్దరి జిల్లా స్థాయి అధికారుల అండ వంగలపూడి రీచ్ లో జరుగుతున్న తతంగానికి ఇద్దరు జిల్లా అధికారుల అండ దండలున్నట్లు సమాచారం. కొన్నేళ్లుగా ఈ రీచ్ ను తన గుప్పెట్లో పెట్టుకుని ఇసుకను ఆదాయ వనరుగా మార్చుకున్న సదరు ఆర్కే కు లోపాయికారి వ్యవహారాల్లో సదర అధికారులు పాత్ర కీలకంగా ఉంటుందని తెలిసింది. అర్ధరాత్రి సమయంలో సదర్ రీచ్ నుంచి లారీలు బయట ప్రాంతాలకు తరలి ఎందుకు ఈ అధికారులే తమ వంతు సహకారాన్ని అందిస్తున్నట్లు సమాచారం.

## భక్తులకు తప్పని నడక కష్టాలు! -పెరిగిన బస్సులు-చాలని బస్టాండు

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** తిరుమల-తిరుపతి మధ్య డీజిల్‌తో నడిచే బస్సులు 400వరకు , విద్యుత్‌తో నడిచే బస్సులు 70వరకు ఉండటంతో ప్రతిరోజూ రాకపోకలు సాగిస్తున్నాయి. రోజుకు లక్షమంది వరకు భక్తులు తిరుమలకు వస్తుంటే ఇందులో అత్యధికశాతం 50వేలమంది వరకు యాత్రికులు,టిటిడి ఉద్యోగులు, స్థానికులు ఆర్టీసి బస్సుల్లోనే ప్రయాణిస్తున్నట్లు ఆర్టీసి వర్గాల అంచనా. ప్రస్తుతం తిరుమలకు దేశం నలుమూలల నుంచి శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థమ్ వస్తున్న భక్తుల రద్దీ విపరీతంగా పెరిగిపోతుండటం...అందుకు అనుగుణంగా కీలక రవాణాసౌకర్యం కల్పిస్తున్న ఆర్టీసి బస్సుల సంఖ్య ఎక్కువవడంతో తిరుమలలో బస్సులకు బస్టాండు సమస్య ఎదురవుతోంది. ప్రతి నిమిషానికి ఓ బస్సు కొండపైకి వస్తుండటంతో భక్తులను బస్టాండుకు చేర్చడంలో కొన్ని సందర్భాల్లో వంద,రెండవందల అడుగుల దూరంలోనే బస్సులు ఆగిపోతున్నాయి. భక్తుల సంఖ్య అనూహ్యంగా పెరగడంతో తిరుమలలో యాత్రికుల సౌలభ్యంకోసం అంజనాద్రి నగర్ ప్రాంతంలో ప్రధాన బాలాజీబస్టాండు ,అదనంగా వెంకన్న ఆలయానికి సమీపంలో రాంభగీచా బస్టాండు ఉన్నాయి. తిరుమల డిపోతోబాటు చిత్తూరు జిల్లాలోని పుత్తూరు, పుంగనూరు,చిత్తూరు,మదనపల్లి,కుప్పం,శ్రీకాళహస్తి,సత్యవేడు డిపోలకు చెందిన బస్సులు తిరుమల ప్రధాన బాలాజీబస్టాండుకు చేరుతున్నాయి. ఈ బస్టాండు కొన్ని దశాబ్దాల క్రిందట అప్పటి భక్తుల రద్దీకి తగ్గట్లు నిర్మించారు. ఇక్కడ దిగిన భక్తులు తమకు గదుల కేటాయింపుకు సిఆర్ఓ వద్దకు కాలినడకన వెళుతుంటారు.



# అంగరంగ వైభవంగా గిరిప్రదక్షిణ

**ఇంద్రకీలాద్రి, ఫిబ్రవరి 12, ప్రభాత'వార్త' :** ప్రతి పౌర్ణమి పర్వదినాన వేడుకగా నిర్వహించే గిరి ప్రదక్షణ కార్యక్రమాన్ని బుధవారం మాఘ శుద్ధ పౌర్ణమి సందర్భంగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు ఆదిదంపతుల ముందు భజనలు, కోలాట ప్రదర్శనలు, నృత్యాలు ప్రదర్శిస్తూ ఇంద్రకీలాద్రికి గిరి ప్రదక్షణ చేశారు. ఇఒ కె రామచంద్రమోహన్ ముందుగా ఇంద్రకీలాద్రి పాత గాలిగోపురం వద్ద వేంచేసియున్న శ్రీ కామధేను మాత, శ్రీ గణపతి స్వామివార్లకు పూజాదికాలు జరిపిన అనంతరం టెంకాయలు కొట్టి గిరి ప్రదక్షణను ప్రారంభించారు. ఈ సందర్భంగా భక్తబృందాలు ప్రదర్శించిన గజకర్ణ, గోకర్ణ, టక్కు, టమార, పలు దేవతా మూర్తులతో కూడిన ప్రదర్శనలు ఆద్యంతం భక్తిపారవశ్యాన్ని నింపుతూ గిరి ప్రదక్షణ వైభవంగా జరిగింది. శ్రీ స్వామి అమ్మవార్లకు దారిపొడవునా ఆయా ప్రాంత ప్రజలు మంగళహారతుల స్వాగతం పలుకుతూ టెంకాయలు, పూలు పలు పూజా ద్రవ్యాలను సమర్పించి మొక్కుకున్నారు. ఈ సందర్భంగా రథం ముందు ప్రదర్శనలతో అలరించిన కళాకారులను ఇఒ అభినందించి వారికి దుర్గమ్మవారి ప్రసాదాలు, చిత్రపటం అందించారు.

**- లోకరక్షణార్థం సూర్యోపాసన:** దుర్గమ్మవారి ఆలయంలో మాఘమాసం పౌర్ణమి సందర్భంగా సూర్యోపాసన సేవను నిర్వహించారు. ఆదిత్యహృదయం, సూర్యాష్టకం, అరుణ పారాయణం, సూర్యనమస్కారాలు తదితర మంత్రపఠనాల నడుమ పూజాదికాలు నిర్వహించి ధూప, దీప నైవేద్యాలు సమర్పించారు.

# యూనిక్ ఐడి కోసం 4,72459 రైతుల పేర్లు నమోదు

**- వ్యవసాయ సంచాలకులు ఢిల్లీ రావు**

**విజయవాడ,ఫిబ్రవరి12,ప్రభాతవార్తప్రతినిధి:** ..పొలంపిలుస్తోంది కార్యక్రమం వేదిక గా రాష్ట్రములోని వ్యవసాయ అధికారులు రైతులకు యూనిక్ ఐడి విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు పై చేపట్టిన ప్రచార కార్యక్రమం సత్ఫలితాలను రాష్ట్ర వ్యవసాయ సంచాలకులు డిల్లీ రావు మీడియాకు తెలిపారు.సోమవారం నుండి మన రాష్ట్రములో లాంఛనంగా ప్రారంభమైన ఈ కార్యక్రమం మూడవ రోజైన బుధవారం సాయంకాలానికి 4,72459 రైతులలో నమోదు పూర్తి చేసుకుంది. బుధవారం ఒక్కరోజే 2 లక్షల నమోదు మైలు రాయిని దాటింది 2025- 26 సంవత్సరం నుండి ప్రభుత్వ వ్యవసాయ పథకాలైన పీఎం కిసాన్ అన్నదాత సుఖీభవ ,వడ్డీలేని పంట రుణాలు ,పంటల బీమా ,పంట రుణాలు,పెట్టుబడి సాయం ,రాయితీపై వనరులు ,సూక్ష్మ సేద్యం తదితర పథకాలను పారదర్శకంగా అమలుచేయడానికి ,రైతులు ఈ పథకాలలో లబ్ధికి రైతులు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రీ లో విశిష్ఠ గుర్తింపు సంఖ్య (యునిక్ ఐడి) కొరకు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని రైతులను కోరారు.

సొంత భూమి కలిగిన ప్రతి రైతు వారి గ్రామ పరిధి లోని రైతు సేవా కేంద్రం లోని వ్యవసాయ సహాయకులను సంప్రదించి ,ఆధార్ కార్డు ,పొలం పాస్ పుస్తకం ,ఆధార్ లింక్ తో అనుసందానించబడిన ఫోన్ ను కలిగి వుండి,ఆంధ్ర ప్రదేశ్ రైతు రిజిస్ట్రీ పోర్టల్ లో వ్యవసాయ సహాయకులు ద్వారా నమోదు ప్రక్రియ చేసుకుని 11 అంకెలు గల విశిష్ట గుర్తింపు సంఖ్య (యునిక్ ఐడి).ని పొంద వలసినదిగా కోరారు.

# నిర్దేశిత సమయానికి క్యూలైన్లో ప్రవేశించండి

**- సాఫీగా శ్రీవారిని దర్శించుకోండి**



**తిరుమల,ఫిబ్రవరి 12ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండలవేంకటేశ్వరస్వామి దర్శనానికి టోకెన్లు, టిక్కెట్లు కలిగిన భక్తులునిర్దేశిత సమాయానినికి క్యూలైన్లలోనికి ప్రవేశించాలని టిటిడి విజ్ఞప్తి చేసింది. ఈ విషయాన్ని ప్రసారసాధనాలద్వారా,ప్రసారమాధ్యమాల ద్వారా తెలియజేస్తోంది. అప్పటికీ కొందరు భక్తులు తమకు కేటాయించిన సమయానికి ముందే క్యూలైన్ల వద్దకు చేరుకుని అనుమతించాలని సిబ్బందితో వాగ్వాదానికి దిగడమేగాక అసత్యప్రసారాలు చేస్తున్నారని టిటిడి తెలిపింది .దర్శనానికి టోకెన్, టిక్కెట్ కలిగిన భక్తులు సమాయానికి మాత్రమే క్యూలైన్లలోనికి ప్రవేశించాలని టిటిడి కోరింది.

# కుంకీ ఏనుగుల్ని త్వరగా తీసుకురండి

**- సిఎం చంద్రబాబునాయుడు**

**విజయవాడ ఫిబ్రవరి 12 ప్రభాతవార్త ప్రతినిధి:** చిత్తూరువంటి జిల్లాల్లో జనావాసాలు, పంట పొలాలపై ఏనుగుల బెడద నియంత్రణకు చర్యలు చేపడుతున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.చిత్తూరు జిల్లాలో ఎనుగుల దాడులు ఎక్కువగా ఉన్నాయని, వాటిని అడ్డుకునేందుకు కర్ణాటక నుంచి కుంకీ ఏనుగుల్ని త్వరగా తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలని అటవీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అనంతరామును ఆదేశించారు. కుంకీ ఏనుగుల్ని నియంత్రించే విధానాల్లో 15 మంది కర్ణాటకలో శిక్షణ పొందుతున్నారని, త్వరలోనే వాటిని తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకుంటామని అనంతరాము తెలిపారు. 2029 నాటికి అటవీ విస్తీర్ణం ఇప్పుడున్న 29 నుంచి 33 శాతానికి పెంచేందుకు ఏం చర్యలు తీసుకుంటున్నారని సీఎం ప్రశ్నించారు. మంత్రులు, కార్యదర్శుల వర్క్‌షాప్‌లో అటవీశాఖపై సమీక్ష సందర్భంగా గత ఐదేళ్లలో వైకాపా ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల అటవీ ప్రాంతంలో కాంటూర్ ట్రెంచ్‌లు పూడుకుపోయాయని, ట్రెంచ్‌లు తవ్వేందుకు కార్యాచరణ రూపొందించారా అని అడిగారు. గాలి నాణ్యతలో ప్రపంచ ప్రమాణాలతో పోలిస్తే రాష్ట్రం ఎక్కడుంది. గాలి నాణ్యత కొలిచేందుకు మన దగ్గరున్న పరికరాలేంటి. వంటి వివరాలన్నీ తనకు అందజేయాలని సూచించారు. దిల్లీలో వాయు కాలుష్యం, చెత్తతో విసిగిపోయిన ప్రజలు అక్కడ ఇచ్చిన తీర్పుని చూశామని సీఎం వ్యాఖ్యానించారు. ప్రపంచంలోని అత్యుత్తమ నివాసయోగ్యనగరాల తరహా వాతావరణం మన దగ్గరా కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

# ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్(ఆడిట్) గా శరత్ చతుర్వేది



శరత్ చతుర్వేదిబాధ్యతలు స్వీకరించిన వెంటనే ఆయనను అభినందిస్తున్నఎస్. శాంతి ప్రియ

**విజయవాడ,ఫిబ్రవరి12,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్(ఆడిట్) గా శరత్ చతుర్వేది పదోన్నతిపై నియమితులయ్యారు. ఇండియన్ ఆడిట్ అండ్ అకౌంట్స్ సర్వీస్ కు చెందిన శరత్ చతుర్వేది బుధవారం విజయవాడ ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ కార్యాలయంలో ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ (ఆడిట్) గా పదవీ బాధ్యతలు స్వీకరించారు. గతంలో కోల్‌కతాలోని ఆర్డినెన్స్ ఫ్యాక్టరీల డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఆడిట్ గా, అంతకుముందు ఇండియన్ ఆడిట్ అకౌంట్స్ విభాగంలో ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ (ఆడిట్)। గా పని చేశారు. పశ్చిమ బెంగాల్ లోని కోల్‌కతా, ఉత్తర ప్రదేశ్ లోని అలహాబాద్ ల్లో అకౌంటెంట్ జనరల్ (ఎ అండ్ ఇ)గా బాధ్యతలు నిర్వర్తించి గుర్తింపు తెచ్చుకున్నారు.డిప్యూటేషన్ ప్రాతిపదికన సుల్తానేట్ ఒమన్ లో నిపుణుడిగా నియమితులై విశేషమైన సేవలు అందించారు. ఇప్పటివరకు ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ (ఎ అండ్ ఇ) ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ (ఆడిట్) గా ఇన్‌ఛార్జ్‌గా ఎస్. శాంతిప్రియ వ్యవహరించారు. నేటి నుండి శరత్ చతుర్వేది ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ (ఆడిట్) గా పూర్తిస్థాయి బాధ్యతలు నిర్వర్తించనున్నారు.

# ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్2 పరీక్ష హాల్ టికెట్లు విడుదల

**విజయవాడ,ఫిబ్రవరి12,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-2 పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులను అప్రమత్తం చేసింది.వారు హాల్‌టిక్కెట్లు డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించింది.ఈ నెల 23వ తేదీన జరగాల్సిన గ్రూప్2 పరీక్షలకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ హాల్ టికెట్లను బుధవారం విడుదల చేసింది. ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సైట్ నుంచి హాల్‌టిక్కెట్లు డౌన్‌లోడ్ చేసుకోవాలని ఏపీపీఎస్సీ తెలిపింది. 23న ఉదయం 10 గంటల నుంచి 12.30 వరకు, మధ్యాహ్నం 3 గంటల నుంచి 5.30 వరకు పరీక్ష జరగనుంది. కాగా.. పరీక్షా కేంద్రాలకు కేవలం హాల్ టికెట్ మాత్రమే తీసుకురావాలని, వేరే వస్తువులను ఏమీ తీసుకురావొద్దని ఏపీపీఎస్సీ సూచించింది. ఫిబ్రవరి 23వ తేదీ ఉదయం, మధ్యాహ్నం రెండు పేపర్లకు ఆఫ్ లైన్‌లో ఈ పరీక్షలు నిర్వహించనున్నట్లు చెప్పింది. రాష్ట్రంలోని ఉమ్మడి 13 జిల్లా కేంద్రాల్లో ఈ పరీక్షలను నిర్వహిస్తున్నట్లు ఏపీపీఎస్సీ వివరించింది. అసలు అయితే గ్రూప్ 2 మెయిన్స్ పరీక్ష ఈ ఏడాది ప్రారంభంలో అంటే జనవరి 5వ తేదీన నిర్వహించాలని ఏపీపీఎస్సీ నిర్ణయించింది. ఈ మేరకు పరీక్షా తేదీని సైతం ఖరారు చేసింది. కానీ సిలబస్ మార్పుతోపాటు పూర్తి స్థాయి సన్నద్ధత కోసం మరింత గడువు కావాలని అభ్యర్థులుఏపీపీఎస్సీని కోరారు.

ఈ నేపథ్యంలో ఈ పరీక్షా తేదీని ఫిబ్రవరి 23వ తేదీకి మార్చింది. గ్రూప్ 2 మెయిన్స్ పరీక్షకు 92, 250 మంది అర్హత సాధించారు. ఈ నోటిఫికేషన్ ద్వారా మొత్తం 905 ఉద్యోగాలు భర్తీ కానున్నాయి .2023, డిసెంబర్ 7వ తేదీన గ్రూప్ 2 నోటిఫికేషన్‌ను ఏపీపీఎస్సీ విడుదల చేసింది. డిసెంబర్ 21వ తేదీ నుంచి ఆన్ లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని నోటిఫికేషన్‌లో స్పష్టం చేసింది. 2024, జనవరి 10వ తేదీ దరఖాస్తు చేసుకొనేందుకు చివరి తేదీగా నిర్ణయించింది. 2024, ఫిబ్రవరి 25వ తేదీన ఈ గ్రూప్ 2 ప్రిలిమ్స్ పరీక్షను ఏపీపీఎస్సీ నిర్వహించింది. ప్రిలిమ్స్ ఫలితాలు వెలువడిన అనంతరం మెయిన్స్ పరీక్షలు పలు దఫాలుగా వాయిదా పడుతూ వస్తున్న సంగతి తెలిసిందే. చివరకు 2025, ఫిబ్రవరి 23వ తేదీన గ్రూప్ 2 మెయిన్స్ పరీక్షలను నిర్వహిస్తున్నారు.

# ముగ్గురు అంతర్ రాష్ట్ర దోపిడీ దొంగలు అరెస్టు

**- సుమారు రూ 25 లక్షల విలువైన బంగారు ఆభరణాలు, కారు స్వాధీనం**

**- నేరాలను అదుపు చేయడానికి ప్రత్యేక శ్రద్ధ - ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు**

**తిరుపతి కార్పొరేషన్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త** ముగ్గురు అంతర్ రాష్ట్ర దోపిడి దొంగలను అరెస్టు చేసుకుని సుమారు 25 లక్షల రూపాయల విలువైన బంగారు ఆభరణాలు, ఒక కారు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు, బుధవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి అంతర్ రాష్ట్ర దోపిడీ దొంగల అరెస్టు కేసు వివరాలను వెల్లడించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ 18వ తేదీన ఉదయం 12.30, నుండి 23 వ తేదీ 04.20 గంటలకు తిరుమల నగర్, శెట్టిపల్లి పంచాయతి, తిరుపతి రూరల్ మండలం వద్ద ఇంట్లో ఎవ్వరూ లేని సమయంలో రాత్రి వేళ ముందుగా వేసుకున్న పథకంలో భాగముగా ఇంటిలోకి వెళ్ళి బీరువా, ఆలమరలలో ఉన్న బంగారు నగలు, డబ్బులు దొంగిలించుకుని దొంగలు అక్కడి నుండి పారిపోయినారని తిరుచానూరు పోలీస్ స్టేషన్ పరిదిలో తిరుమల నగర్, శెట్టిపల్లి పంచాయతి, తిరుపతి రూరల్ మండలం నందు కాపురం ఉంటున్న ఎస్.వి. రవి ఫిర్యాదు చేయగా, తిరుచానూరు పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడమైనదని అన్నారు. జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు తిరుపతి అడిషనల్ ఎస్పీ నాగభూషణం రావు పర్యవేక్షణలో చంద్రగిరి, డిఎస్పి ప్రసాద్, ఇన్స్పెక్టర్ సునీల్ కుమార్, అరుణ, జగన్నాథ రెడ్డి, సాయినాథ్ చౌదరితో తిరుచానూరు పోలీస్ స్టేషన్ సిబ్బంది బృందాలుగా ఏర్పడి, పాత నేరస్తుల గురించి విచారించి, వారి యొక్క కదలికల పైన నిఘా పెట్టి, 12వ తేది బుధవారం మధ్యాహ్నం 12.30 గంటలకు తిరుపతి కరకంబాడి రోడ్, మంగళం ఆఫీస్ వద్ద పై కనబరిచిన నేరాలు చేయడానికి అలవాటు పడిన అంతర్ రాష్ట్ర ముద్దాయిలను అదుపులోకి తీసుకొని వారి నుండి సుమారు 20 లక్షల రూపాయల విలువైన 277 గ్రాముల బంగారు ఆభరణములు, సుమారు 40,000 రూపాయల విలువైన 550 గ్రాముల వెండి ఆభరణములు, ఒక కారును స్వాదినం చేసుకోవడం జరిగిదన్నారు. ముద్దాయిలు గుంజపోగు సుధాకర్ సాయి కాక డేంజర్ అంథోని, పిల్లే శేఖర్ గిరి, గాజులపల్లి శ్రీనివాసులు రెడ్డి లు కలసి చెడు అలవాట్లుకు అలవాటు పడి, యుక్త వయసు నుండి దొంగతనలు చేయడం మొదలు పెట్టినారు. ఆ క్రమంలో వీరు రాత్రి సమయంలో దొంగతనములు చేస్తూ అలాగే ఒక గ్రూప్‌గా ఏర్పడి ఒదన్నారు.

13-2P□g7exHMNWJQE.qxd:13-2P□g7exHMNWJQE.qxd 01/01/01 9:43 AM Page 1



# 93 లక్షల గృహాలకు డిజిటల్ కనెక్టివిటీ

## మంత్రి శ్రీధర్ బాబు

**హైదరాబాద్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని 93 లక్షల గృహాలను డిజిటల్ కనెక్టివిటీ పరిధి లోకి తీసుకురానున్నట్లు ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. టీ ఫైబర్ ద్వారా ప్రతి ఇంటికి ఇంటర్నెట్ సౌకర్యం కల్పించే బృహత్తర కార్యక్రమాన్ని రాష్ట్రంలో ప్రారంభిం చినట్టు బుధవారం సచివాలయంలో తనను కలిసిన ప్రపంచబ్యాంకు ప్రతినిధి బృందానికి వివరించారు. పైలట్ ప్రాజెక్టు కింద డిజిట లైజేషన్ చేపట్టిన నాలుగు గ్రామాలను ఈ బృం దం సందర్శించి తమ అనుభవాలను మంత్రితో పంచుకుంది. హాజిపల్లి (రంగారెడ్డి జిల్లా), మ ద్దూర్ (నారాయణపేట), సంగుపేట (సంగారెడ్డి), అడవి శ్రీరాంపూర్ (పెద్దపల్లి) గ్రామాల్లో ఇం టర్నెట్ కనెక్టివిటీ వల్ల స్థానికులకు కలిగిన ప్రయో జనాలను ప్రత్యక్షంగా తెలుసుకున్నట్లు వైజాగ్ దేశాయ్, కింబర్లీ జాన్స్ ఆధ్వర్యంలోని ప్రపంచ బ్యాంకు ప్రతినిధి బృందం వెల్లడించింది. మరో మూడేళ్లలో రాష్ట్రంలోని అన్ని గ్రామాలకు కనెక్టి విటీ విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు శ్రీధర్ బాబు వారికి తెలిపారు. రాష్ట్రంలో ఇప్పటికే 32 వేల కిమీ పొడవున ఫైబర్ ఆప్టిక్ కేబుల్ను ఏర్పాటు చేసినట్టు వివరించారు. సమావేశంలో ఐటీ శాఖ డిప్యూటీ సెక్రటరీ భవేశ్ మిశ్రా, టీ ఫైబర్ ఎండి వేణు ప్రసాద్, ప్రపంచబ్యాంకు ప్రతినిధులు ఇషిరా మెహతా, అరుణ్ శర్మ, స్నూ సంజ్ ఎంగ్లుం పాల్గొన్నారు.

# కమ్యూనిస్టులను కలుపుకొని పోవడంలో కాంగ్రెస్ విఫలం

## సిపిఐ మద్దతుతో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైంది:ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

**హైదరాబాద్,ఫిబ్రవరి 12,ప్రభాతవార్త:** కమ్యూనిస్టు లను కలుపుకోవడంలో కాంగ్రెస్ పార్టీ విఫలం అవు తోందని తెలంగాణ సీపీఐ రాష్ట్ర కార్య దర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న పరిణామాలు చూస్తూ కూడా కమ్యూనిస్టులను విస్మరించడం సరికాద న్నారు. సీపీఐ మద్దతుతోనే కాంగ్రెస్ గెలిచిందనే సంగతి మరిచిపోవద్దన్నారు. బుధవారం ఆయన పార్టీ కార్యాలయంలో మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ కాంగ్రెస్ చేసిన పనులను చెప్పుకో వడంలో విఫలం అవుతోందని,రుణ మాఫీ రూ.2 లక్షలు విషయంలో కొంత వైఫల్యం చెందా రన్నారు. ప్రభుత్వంలో ఎవరూ కూడా ఫోన్ కాల్స్ తీయడం లేదని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ పక్షంలో సీపీఐ ముందుకు సాగు తున్నప్పటికి ప్రజాసమస్యలపై తమ గళం విని పిస్తూనే ఉంటామన్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. రానున్న స్థానిక ఎన్నికల్లో పొత్తు కాంగ్రెస్ వైఖరిని బట్టి ఉంటుందన్నారు. ఆ పార్టీ ముందుకు వస్తే వారితో సాగుతామని లేక పోతే సీపీఐ బలంగా ఉన్న చోట్ల కార్యాచరణ రూపొందించు కుంటామ న్నారు. ఇదే సమయంలో బిజెపీ మినహా ఇతర పార్టీలతో పొత్తు పెట్టుకునే అంశాన్ని సైతం పరి శీలిస్తున్నట్లు చెప్పారు.



# సనాతన ధర్మం, ప్రజల విశ్వాసాన్ని గౌరవించాలి

## బిజెపి ఎంపి ఈటల రాజేందర్

**హైదరాబాద్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:** ప్రపం చంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక మేళగా ప్రయా గ్రాజ్లో జరుగుతున్న మహాకుంభమేళాలో మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేం దర్ పాల్గొన్నారు. గంగా, యమునా, సరస్వతీ నదులు సంగమించే త్రివేణి సంగమంలో మాఘ పౌర్ణమి రోజున పవిత్ర స్నానం ఆచరించారు. అంతకంటే ముందు 45మంది ప్రజాప్రతిని ధులతో ప్రయాగ్రాజ్కు చేరుకున్న ఈటలకు నమో ఐడెగోమాతరం ఆల్ ఇండియా ప్రెసి డెంట్ పెరికసురేశ్, కమలేశ్ ఆచార్య స్వామీజీ తదితరులు సాదర స్వాగతం పలికారు. మహా కుంభ కీలక రోజులు కావడంతో మహాకుంభ ఏరియాలో నో వెహికల్ జోన్ ప్రకటించారు. ఈనేపథ్యంలో ఈటల రాజేందర్ సాధారణ పౌరునిలా 18కిలోమీటర్లు నడిచి వెళ్లి ఈ పుణ్య స్నాన కార్యక్రమంలో పాల్గొన్నారు. పలువురు పీఠాధిపతుల ఆశీర్వాదం అందు కున్నారు. అనంతరం కాశీ ఆలయాన్ని సందర్శిం చారు. ఈ సందర్భంగా ఈటెల రాజేందర్ మాట్లా డుతూ భారతీయ సంస్కృతి, సంప్రదాయాలతో పాటు సనాతన ధర్మం, ప్రజల విశ్వాసాన్ని గౌరవించాలని అన్నారు. జాతి మతం కులాలకు అతీతంగా ప్రపం చవ్యాప్తంగా భక్తజనం ఈ మహాకుంభమేళాకు జనసంద్రంగా హాజరవడం భారత దేశ విశిష్టతకు తార్కాణమని ఆయన పేర్కొన్నారు. రాజకీయాలపై రాజేందర్ మాట్లాడుతూ 27 ఏళ్ల తరువాత ఢిల్లీలో బిజెపి ప్రభుత్వం ఏర్పాటైంది. భవిష్యత్తులో తెలంగాణ లోనూ బీజేపీ అధికారంలోకి వస్తుందని ఈటెల ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పెరిక సురేష్ మాట్లాడుతూ గత 27రోజులుగా ప్రయాగ్ రాజ్లో సేవాకార్యక్రమాలు చేస్తు న్నామనీ, రోజు 2వేల మందికి అన్నధానం నిర్వ హిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపిలు డికె అరుణ, బీబీ పాటిల్లతో పాటు నేతలు వేణు గోపాల్రెడ్డి, గిరివర్ధన్రెడ్డి, మధు సూధన్రావు, నందకిశోర్, బద్దం మహిపాల్ రెడ్డి తదితరులు హాజరైయ్యారు.

# బిజెపి కార్యాలయంలో సంత్ రవిదాస్ జయంతి

**హైదరాబాద్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో సంత్ రవి దాస్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. భక్తి ఉద్యమంలో విశిష్టమైన స్థానం సంపాదించిన మహనీయుడు, సామాజిక సమానత్వానికి మార్గదర్శకుడు సంత్ రవిదాస్ మహరాజ్ నేతలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా బిజెపి ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్. కుమార్ ముఖ్య అతిథిగా హాజరై సంత్ రవిదాస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా సామాజిక సమానత్వాన్ని ప్రోత్సహిస్తూ, భక్తి మార్గాన్ని ఆశ్రయించి సమాజ మార్గ దర్శకుడిగా నిలిచిన సంత్ రవిదాస్ తన కీర్తనల ద్వారా కొత్తదారి చూపించారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నేత చింతా సాంబ మూర్తి, ఎస్సీ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యుడు వేముల అశోక్, ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి క్రాంతి కిరణ్, ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు శేఖర్, తదితరులు పాల్గొ న్నారు. సామాజిక సమానత్వం, ఆధ్యాత్మికత, శాంతి కోసం అహర్నిశలు కృషి చేసిన సంత్ రవిదాస్ జీవితం భావితరాలకు స్ఫూర్తిగా నిలు స్తుంది. ఆయన బోధనలు నేటికీ సమాజానికి మార్గదర్శనం చేస్తూనే ఉంటాయన్నారు. భారత ప్రభుత్వం ఆయన సేవలకు గౌరవార్థంగా అనేక అభివృద్ధి పనులను చేపట్టి, భవిష్యత్ తరాలకు ఆయన సందేశాన్ని చాటిచెప్పే విధంగా ముం దుకు సాగుతుందని ఎస్. కుమార్ పేర్కొన్నారు.

# రేపు కులగణన, వర్గీకరణపై టిపిసిసి పవర్ పాయింట్ ప్రెజంటేషన్

## పాల్గొననున్న సిఎం రేవంత్ రెడ్డి, ఎఐసిసి ఇంచార్జ్ దీపాదాస్ మున్షీ

**హైదరాబాద్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:** ఈ నెల 14వ తేదీన కులగణన వర్గీకరణపై టిపిసిసి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇవ్వనుంది. టిపి సిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వ ర్యంలో నిర్వహించే కార్యక్రమంలో అగ్రనేతలు అందరూ పాల్గొంటున్నారు.ఈ సందర్భంగా కులగణనపై నేతలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిం చేందుకు టిపిసిసి ఏర్పాట్లు చేస్తుంది. ఈ కార్యక్ర మంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఏఐసిసి ఇంచార్జ్ ప్రధాన కార్యదర్శి దీపాదాస్ మున్షిలు పాల్గొననున్నారు. గాంధీ భవన్ ప్రకాశం హాల్లో నిర్వహించే ఈ కార్యక్రమంలో నేతలు అందరూ పాల్గొనాలని సూచించారు.ఈ నెల 14వతేదీ మధ్యాహ్నం 2గంటలకు పవర్ పాయింట్ ప్రజెం టేషన్ ఏర్పాటు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్య మంత్రి భట్టి విక్రమార్క ఆధ్వ ర్యంలో ప్రభుత్వం చేపట్టిన ఈ బృహత్తర కార్యక్ర మాలపై సమగ్ర సమాచారం ఇవ్వాలని కాంగ్రెస్ నిర్ణయించింది. ఈ కార్యక్రమంలో ఎంపిలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు,నియోజకవర్గ బాద్యు లు, పోటీ చేసిన అభ్యర్థులు, టిపిసిసి ఆఫీస్ బేరర్లు, డిసిసి అధ్యక్షులు, మాజీ మంత్రు లు, మాజీ ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మె ల్యేలు, కార్యవర్గ ప్రతినిధులు, అధికార ప్రతిని ధులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, మండల కాంగ్రెస్అధ్య క్షులు,నాయకులు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

# ఆలయాల అభివృద్ధికి నిధులివ్వండి

## కేంద్ర మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ను కలిసిన ఎంపి డికె అరుణ

**హైదరాబాద్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:** మా ఆలయాల అభివృద్ధికి నిధులు ఇవ్వాలని కేంద్ర మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ను ఎంపి డికె అరుణ కోరారు. బుధవారం ఢిల్లీలో కేంద్ర సాంస్కృతిక, పర్యాటకశాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్తో డికె అరుణ భేటి అయ్యారు. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా అలంపూర్లోని ఐదవశక్తి పీఠం జోగులాంబ టెంపుల్తో పాటు కురుమూర్తి, మన్నెంకొండ, మల్దకల్ తిమ్మప్ప దేవాల యాల అభివృద్ధికి ప్రసాద్ స్కీం కింద నిధులు ఇవ్వాలని వినతిపత్రం అందించారు. ఎంపి డికె అరుణ ప్రతిపాదనలపై కేంద్ర మంత్రి గజేం ద్రసింగ్ షెకావత్ సానుకూలంగా స్పందించి, నిధులు ఇచ్చేందుకు కృషి చేస్తానని హామి ఇచ్చారని అరుణ తెలిపారు.

# బంగారం కోనుగోలు సమయంలో హాల్మార్క్ను పరిశీలించాలి

## బిఐఎస్ మాజీ అధికారి వీరయ్య

**హైదరాబాద్,ఫిబ్రవరి 12ప్రభాతవార్త :** బంగారం కోనుగోళ్ళ సమయంలో బిఐఎస్ (బిజినెస్ స్టాం డర్డ్స్) సూచించిన హాల్ మార్క్ను తప్పని సరిగా పరిశీలించాలని బిఐఎస్ మాజీ అధిరి ఓ వీరయ్య వినియోగదారులకు సూచించారు. బంగారు ఆభరణాలను నాణ్యతను పరిశీలించే దుకు నగ రంలోని నవాబ్ గార్డెన్లో బంగారు నాణ్యతపై ఒక అవగాహన కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో సుమారు 40 మంది నగల వ్యాపారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంగారు ఆభరణాల కోను గోలు సమయంలో కొంత మంది చేసే మోసాల నుంచి బయటపడేందుకు ఈ హాల్ మార్క్ ఎం తగానో ఉపయోగపడుతుందన్నారు. సరైన బం గారు ఆభరణాలను పొందేకు ఈ హాల్ మార్క్ను బిఐఎస్ తప్పని సరి చేసిందన్నారు. బంగారు ఆభ రణాల కోనుగోలు సమయంలో హాల్ మా ర్కును యూనిక్ ఐడెంటిఫికేషన్ నంబర్ ద్వారా హాల్ మార్కు ప్రామాణికతను సులభంగా గుర్తించ వచ్చని తెలిపారు. బంగారు ఆభరణాలపై బిఎస్ఐ హాల్ మార్కు లేకపోతే కఠిన చర్యలు తీసుకుం టుందన్నారు.

బిఎస్ఐ కేర్ యాప్ లేదా బిఐఎస్ వెబ్సైట్ ద్వారా బంగారు ఆభరణాలకు సంబంధించి ఫిర్యా దులు చేయవచ్చని తెలిపారు.



అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న బిఐఎస్ మాజీ అధికారి వీరయ్య



బుధవారం సిఎం రేవంత్రెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేస్తున్న మంత్రి సీతక్క

# సేవాలాల్ జయంతి ఉత్సవాలకు సిఎంకు ఆహ్వానం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఫిబ్రవరి12:** ఈనెల 15న మహావీర్ సంత్ శ్రీ సేవాలాల్ మహా రాజ్ జయంతి ఉత్సవాలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మంత్రి సీతక్క, గిరిజన సంఘాల ముఖ్య నాయకులు కలిసి ఆహ్వానం అందించారు.

# పత్తి కొనుగోలుకైరోడ్డెక్కిన రైతులు

**హైదరాబాద్, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:** పత్తి కొను గోళ్లు చేపట్టాలని రైతులు ఆందోళనలు చేస్తు న్నారు. రాష్ట్రంలోని ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల తదితర జిల్లాల్లో రైతులు రోడ్డెక్కి ఆందోళనకు దిగారు.

నాలుగు రోజులుగా పత్తి కొనుగోలు చేయడం లేదంటూ ఆసిఫాబాద్ కలెక్టరేట్ ఎదుట స్థానిక రైతులు ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిన్నింగ్ మిల్లుల్లో సీసీఐ ద్వారా పత్తి కొనుగోళ్లు నిలిపి వేయడంతో పెద్ద సంఖ్యలో వాహనాలు నిలిచి పోతున్నాయని, రోజుల తరబడి ఎదురు చూడ టం వల్ల వాహనాల చార్జీల భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. జగిత్యాల జిల్లా ఎం డపల్లి మండలం కొత్తపేటలో రాష్ట్ర రహదారిపై పత్తి రైతులు ధర్నా చేశారు.

ఎండపల్లి మండలం కొత్తపేటలో శాతవాహన జిన్నింగ్ మిల్లులో ఏర్పాటు చేసిన సీసీఐ కొనుగోలు కేంద్రంలో రోజుకో కారణం చెప్పి పత్తి కొనుగోలు చేయడం లేదని రైతులు మండిపడ్డారు. రెండ్రోజుల కిందట ఆన్లైన్లో ఆధార్తో రైతు సాగు చేసిన పంటల వివరాలు సరిపోవడం లేదని నిలిపివేశారని, మంగళవారం సిగ్నల్ కూడా రావడం లేదని కొనుగోలు చేయలేకపోతే ఎలా అని ప్రశ్నించారు. ధర్నాతో ఇరువైపులా కిలో మీటర్ పొడవున వాహనాలు నిలిచిపోయాయి. అలాగే మంచిర్యాల జిల్లా చెన్నూర్ మండలం కిష్టంపేట గ్రామ సమీపంలోని వరలక్ష్మి జిన్నింగ్ మిల్లులో సీసీఐ ఆధ్వర్యంలో పత్తి కొనుగోళ్లు చేపట్టాలని డిమాండ్ చేస్తూ రైతులు చెన్నూర్ మంచిర్యాల ప్రధాన రహదారిపై ధర్నా చేపట్టారు. మూడు రోజులుగా పత్తి వాహనాలతో ఇక్కడే ఉండాల్సి వస్తున్నదని, ఆన్లైన్ పనిచేయడం లేదంటూ సీసీఐ అధికారులు నిరక్ష్యపు సమాధాన మిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని రైతులు మండిపడ్డారు.

# రూ. లక్ష లంచం తీసుకుంటూ ఎసిబి వలకి చిక్కిన దుబ్బాక రెవెన్యూ ఇన్స్పెక్టర్

**దుబ్బాక,ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:** లక్ష రూపాయల లంచం తీసుకుంటూ ఉండగా ఓ అవినీతి రెవి న్యూ అధికారి నరసింహా రెడ్డి ఏసీబీకి అధికా రులకు రెడ్ హ్యాండెడ్గా పట్టుపడ్డాడు. వివరాల్లోకి వెళ్తే.. సిద్దిపేట జిల్లా



దుబ్బాక మండలం అప్ప నపల్లి గ్రామంలో గల భూ సర్వే నంబర్లు 257,259,266, 275,287 గల భూమి రాజి రెడ్డి నుండి కుంభం సుజాత పేరు మీద పట్టా భూమిని వారసత్వంగా మార్చడానికి రూ.10 లక్షలు డిమాండ్ చేశాడు. దీంతో బాధితుడు ఏసీబీని ఆశ్రయించగా బుధవారం సిద్దిపేట పట్టణంలోని బాబు జగ్జీవన్ రామ్ చౌరస్తాలో గల ఓ షాపు వద్ద బాధితుడు నుండి రూ.లక్ష ఆర్ఐ తీసుకుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. ఈ మేరకు నిందితుడి నుంచి రసాయన పరీక్షలో సానుకూలంగా వచ్చాయి నిందితుడిని అధికారులు అరెస్టు చేసి ఏసీబీ కోర్టుకు తర లించారు. ఈ సందర్భంగా ఏసీబీ అధికారులు మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు లంచం అడిగితే 1064 టోల్ ఫ్రీ నెంబర్కి సమచారం అందించి అవినితిని నిరోదించేందుకు కృషి చేయాలన్నారు.

# ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య

**కొంపల్లి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:** ఇంటర్ విద్యా ర్థిని హాస్టల్ రూంలో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం సూర్యాపేట జిల్లా, కృష్ణాపురానికి చెందిన బైసు శ్రీనివాస్, దేవి దంపతులు నగరంలోని బొరబండలోని ఫేస్ 3లో నివాసం ఉంటున్నారు. వారి కూతురు పూజిత (17) బాచుపల్లిలోని ఎస్ఆర్ జూనియర్ కాలేజీలో ఇంటర్ చదువుతోంది. బుధవారం ఉదయం సుమారు 7:30 గంటల సమయంలో హాస్టల్ రూంలో ఉరి వేసుకొని ఆత్మ హత్యకు పాల్ప డింది. దీంతో కాలేజీ సిబ్బంది వెంటనే స్థానికంగా ఉన్న మమత హాస్పి టల్కు తరలించారు. అయితే పూజిత అప్పటికే మృతి చెందిందని డాక్టర్స్ చెప్పడంతో పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించారు. తమ కూతురు మృతి అనుమానాస్పదంగా ఉందని పూజిత తల్లి దండ్రులు ఆరోపిస్తున్నారు. మొదట కాలేజీ సిబ్బంది పూజిత తల్లిదండ్రులకు బాత్రూమ్లో జారీ పడిందని మమత హాస్పిటల్కు రావాలని చెప్పారు. కొద్ది సేపటి తరువాత చనిపోయిందని గాంధీ ఆసుపత్రికి రావాలని చెప్పడంతో తల్లిదం డ్రులు కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీర య్యారు. విద్యార్థి సంఘాలు మాత్రం కాలేజీ యాజమాన్యం ఒత్తిడితోనే పూజిత మృతి చెందిం దని ఆందోళకు దిగారు. కుటుంబ సభ్యుల ఫిర్యా దు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యా ప్తు చేపట్టారు.



పూజిత (ఫైల్)

# కాంగ్రెస్లో చేరిన మాజీ డిఎస్పీ గంగాధర్

## ఇండిపెండెంట్గా పోటీ నుంచి విరమణ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఫిబ్రవరి12:** మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాల పట్టబద్రుల నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉన్న ఎం. గంగాధర్ బుధవారం ఐటీ, పరిశ్రమల మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరా రు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ నుంచి విరమిం చుకున్నట్టు ప్రకటించారు. ఇటీవల డిఎస్పీ పదవికి ఆయన రాజీనామా చేసిన విషయం తెలిసిందే. సీనియర్ కాంగ్రెస్ నేత వి.హనుమంతరావుతో పాటు సెక్రటేరియట్కు వచ్చిన గంగాధర్ కు మంత్రి శ్రీధర్ బాబు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ అధికార అభ్యర్థి డా. వి. నరేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేయాల్సిందిగా మంత్రి ఆయనకు సూచించారు. రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, మానకొండూర్ ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ తది తరులు ఉన్నారు. రాష్ట్రంలో రెండు ఉపాధ్యాయ, ఒక గ్రాడ్యుయేట్ ఎం ఎల్సి స్థానాల ఎన్నికలకు నామినేషన్ల పరిశీలన మంగళవారం పూర్తి కాగా, బుధవారం నుంచి నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం ఇచ్చారు. మెదక్ నిజామాబాద్ ఆదిలాబాద్ కరీంనగర్ జిల్లాల పట్టభద్రుల ఎంఎల్సి స్థా నానికి 68 నామినేషన్లు ఆమోదం పొందగా, 32 నామినేషన్లు తిరస్కరణకు గు రయ్యాయి. అలాగే మెదక్ నిజామాబా ద్ ఆది లాబాద్ కరీంనగర్ ఉపాధ్యాయ నియోజకవర్గానికి 16 నామినేషన్లు ఆ మోదం పొందగా, ఒక నామినేషన్ తిరస్కరణ గురయ్యిందని రిటర్నింగ్ అధికా రి పమేలా సత్పతి వెల్లడించారు. అలాగే వరంగల్ ఖమ్మం నల్లగొండ ఉపాధ్యా య ఎంఎల్సి స్థానానికి 22 నామినేష న్లు ఆమోదం పొందగా, ఒక నామినేష న్ తిరస్కరణకు గురయ్యింది. ఈ మూ డు ఎంఎల్సి స్థానాలకు ఈ నెల 3న నా మినేషన్ల ప్రక్రియ ప్రారంభం కాగా, సోమవారం (ఫిబ్రవరి 10)తో నామినేషన్ల దాఖలుకు గడువు ముగిసింది. అయితే మంగళ వారం(ఫిబ్రవరి 11) నామినేషన్ల పరిశీలన చేపట్టారు. నామినేషన్ల ఉపసంహరణకు 13వ తేదీ వరకు గడువు ఉంది. ఈనెల 27వ తేదీన ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తారు. మార్చి 3వ తేదీన ఓట్ల లెక్కింపు చేపడతారు.



బుధవారం రంగరాజన్ను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తదితరులు

# మేము మీకు అండగా ఉన్నాం ఆందోళన చెందవద్దు

## రంగరాజన్ను పరామర్శించిన సిపిఐ ఎమ్మెల్యే కూనంనేని

**హైదరాబాద్,ఫిబ్రవరి 12: ప్రభాతవార్త:** రామరా జ్యం ఆర్మీ వ్యవస్థాపకుడు వీరరాఘవరెడ్డి దాడికి గురైన చిలుకూరు బాలాజీ దేవాలయ ప్రధాన అర్చకులు రంగరాజన్ను సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు బుధవారం పరామర్శించారు. రంగరాజన్కు ధైర్యం చెప్పి మేమంతా అండగా ఉన్నామని ఆందోళన చెం దాల్సి న అవసరం లేదని ఆయన భరోసా కల్పిం చారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లా డుతూ దాడితో దుండగుల దీనత్వం, మీ ఔన్న త్యం అందరికి అర్థమైందన్నారు. మీరు అంతకు ముందు చేసిన మంచి పనులు వెలుగులోకి వచ్చాయని ఓ దళితుడిని ఎత్తుకుని గుడిలోకి తీసుకెళ్ళడం స్ఫూర్తిదాయకమన్నారు. రామ రాజ్యం ఆర్మీ పేరుతో దాడులకు పాల్పడుతున్న వారు నిజమైన రామ భక్తులు కారని, వారు సూడో భక్తులను విమర్శించారు. మీరే నిజమైన రామభక్తులు, దైవ భక్తులను ఇంకా చెప్పాలంటే నిజమైన హిందువు దేశ భక్తులన్నారు. రామ రాజ్యం ఆర్మీ దాడికి గురైన చిలుకూరు బాలజీ దేవాలయాల ప్రధాన అర్చకులు రంగరాజన్కు సీఎం రేవంత్ రెడ్డితో సహా రాష్ట్రమంత్రులు అంతా రాజకీయాలకు అతీతంగా పరామర్శిం చారు. ఎందరో ప్రముఖులు పరామర్శిస్తూ ధైర్యం చెబుతున్నారు. మరోవైపు రంగరాజన్పై దాడికి పాల్పడిన రామరాజ్యం ఆర్మీ వ్యస్థాపకుడు వీర రాఘవరెడ్డి ఆయన సహాయ బృందాన్ని పోలీసు అధికారులు ఇప్పటికే అరెస్టు చేశారు. రంగ రాజన్పై దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని భక్తులు డిమాండ్ చేస్తున్నారు.

# వరంగల్ వచ్చే ధైర్యం లేక రాహుల్గాంధీ పారిపోయారు: కల్వకుంట్ల కవిత

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఫిబ్రవరి12:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ వరంగల్ వచ్చే ధైర్యం లేక పారిపోయారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. బుధవారం తన నివాసంలో జాగృతి మహిళా విభాగం ఆధ్వర్యంలో నిర్వ హించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రజలకిచ్చిన హామీలపై నిలదీస్తారనే భయంతో రాహుల్ గాంధీ వరంగల్ పర్యటనను రద్దు చేసుకున్నారని ఆరోపించారు. వరంగల్లో రాహుల్ గాంధీ ఇచ్చిన రైతు డిక్లరేషన్ అమలే కాలేదని విమర్శించారు. ఇచ్చిన మాట తప్పితే ప్రజలు ఊరుకోబోరని అన్నారు. మహిళలకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే రాష్ట్రంలో కాంగ్రెస్ నాయకులు ఎక్కడా తిరగలేని పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరించారు. ఇక్కడి కాంగ్రెస్ నాయకులను ప్రజలు నమ్మకం లేక ఎన్నికల ప్పుడు ఢిల్లీ నుంచి నాయకులను తీసుకొచ్చారని విమర్శించారు. సోనియా గాంధీ, ప్రియాంక గాంధీ, రాహుల్ గాంధీ వచ్చి చిలుక పలుకులు పలికారని పేర్కొన్నారు. రేవంత్రెడ్డి ముఖం కాదు. సోనియా, ప్రియాంక, రాహుల్ గాంధీల ముఖం చూసి మహిళలు కొంత వరకు ఓట్లు వేశారు. అధికారంలోకి వచ్చి 14 నెలలు అయినా మహిళలకు రూ.2500 ఇవ్వడం లేదు. సిఎం రేవంత్ రెడ్డి మహిళలకు రూ.35 వేల చొప్పున బాకీ పడ్డారని పేర్కొన్నారు.

# నగరానికి చేరుకున్న కుంభమేళా ప్రయాణికుల మృతదేహాలు, పలువురి నివాళులు

**నాచారం, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :** కుంభమేళాకు వెళ్లి తిరిగొస్తూ రోడ్డు ప్రమాద ఘటనలో మృతి చెందిన వారి మృతదేహాలు హైదరాబాద్ నా చారం బుధవారం సాయంత్రం చేరుకున్నాయి. మరణించిన వారి పార్థివదేహం వద్ద వారి కు టుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిం చారు. భౌతికకాయాలకు కడచూపుగా చూసేం దుకు అధిక సంఖ్యలో వారి కుటుంభ సభ్యులు, మృతుల స్నేహితులు పెద్ద సంఖ్యలో చేరకొని పూల మాలలు వేసి ఘనంగా నివాళుల ర్పిం చారు. మొదట మృతదేహాలను గాంధీ ఆస్పత్రికి తీసుకు వచ్చి పోస్ట్ మార్టం నిర్వహించారు. మృ తదేహాలను స్వస్థలాలకు తరలించేందుకు ప్రభు త్వం 6 అంబులెన్స్లు ఏర్పాటు చేసింది. పోస్ట్ మార్టం అనంతరం కుటుంబ సభ్యులకు మృత దేహాలను అందజేశారు. మృతదేహాలను చూసి కుటుంబ సభ్యులు, బంధువులు బోరున విల పించారు. ప్రమాదంలో మృతి చెందిన నాచారం వాసులు మల్లారెడ్డి, సంతోష్, రవికుమార్, శశికాంత్, డ్రైవర్ రాజు ల చిత్రపటాలకు కార్తికేయ నాగర్ కాలనీ వాసులు పూలమాలలు వేసి నివా ళులు అర్పించారు. మృతులలో ఒకరైన ఆనంద్ కుమార్ చారి మృతదేహం దిల్సుఖ్నగర్ వివేకానంద నగర్లోని తన నివాసం చేరుకుంది. దీంతో ఆనంద్ కుమార్ నివాసం వద్ద విషాద ఛాయలు అలుముకున్నాయి. ఆనంద్ చారి పార్థివ దేహానికి స్థానిక గడ్డిన్నారం కార్పొరేటర్ ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి పూల వేసి నివాళులు అర్పించారు. మరో మృతుడు నాచారం కార్తికేయ నగర్ మల్లారెడ్డి మృతదేహాన్ని ఇంటికి తీసుకురా వడంతో కుటుంబసభ్యులు, కాలనీ వాసులు ధీనంగా రోధిస్తున్నారు. అదే విధంగా డ్రైవర్ రాజు అంత్యక్రియలు ఆయన స్వగ్రామమైన మహబూ బాబాద్ జిల్లా డోర్నకల్ సమీపంలోని మరిపెడ బంగ్లా లో నిర్వహించనున్నారు . రాజు మృతదేహాన్ని నాచారం ఎర్రకుంట లోనీ ఆయన ఇంటి వద్ద నుంచి మరిపెడ బంగ్లా కు తరలిస్తామని కుటుంబ సభ్యులు తెలిపారు. మరో మృతుడు రవికుమార్ మృతదేహాన్ని నాచారం కార్తికేయ నగర్ లోని సాయి జ్యోతి అపార్ట్మెంట్ కు తరలించారు. రవికుమార్ మృతదేహాన్ని చూసి కుటుంబ సభ్యులు, కాలనీవాసులు తీవ్రంగా కన్నీటి పర్యంతమయ్యారు. మృతదేహాలను అం త్యక్రియల నిమిత్తం మల్లాపూర్ స్మశాన వాటిక కు తరలించారు. డ్రైవర్ రాజు మృతదేహానికి తన స్వగ్రామంలో అంత్యక్రియలు జరుపనున్నారు. ప్రయాగ్ రాజ్ కుంభమేళా వెళ్లి తిరిగి వస్తూ చనిపోయిన మృతుల కుటుంబాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. కాగా మరణించిన వారి పార్థివ దేహాలకు స్థానిక కార్పోరేటర్ భర్త, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజన్ శేఖర్, కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గం ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి ఘనంగా నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులతో మాట్లాడారు.



నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గం ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి

# స్వల్ప స్కోరుకే శ్రీలంక పరిమితం

## ఆస్ట్రేలియా పేసర్ నాథన్ అద్భుత బౌలింగ్




**న్యూఢిల్లీ:** రెండు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా ఆస్ట్రేలియాతో జరుగుతున్న తొలి వన్డేలో శ్రీలంక కెప్టెన్ చరిత్ అసలంక సెంచరీతో మెరిశాడు. కొలొంబో వేదికగా బుధవారం జరిగిన ఈ మ్యాచ్‌లో కష్టాల్లో ఉన్న తన జట్టును అసలంక ఒంటిచేత్తో ఆదుకున్నాడు. టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ ఎంచుకున్న శ్రీలంక 55 పరుగులకే సగం వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. ఈ దశలో అసలంక, వెల్లలగే (30), మిగతా టెయిలెండర్ల సాయంతో ఇన్నింగ్స్‌ను నిర్మించాడు. మరో ఎండ్‌లో బౌలర్ ఎషాన్ మలింగను (26 బంతుల్లో 1 నాటౌట్) పెట్టుకుని అసలంక కెరీర్‌లో నాలుగో వన్డే సెంచరీని పూర్తి చేశాడు. అసలంక 112 బంతుల్లో 11 ఫోర్లు, 3 సిక్సర్ల సాయంతో సెంచరీ మార్కును తాకాడు. 127 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద అసలంక తొమ్మిదో వికెట్గా వెనుదిరిగాడు. అదే ఓవర్లో అషిత ఫెర్నాండో డకౌట్ కావడంతో శ్రీలంకఇన్నింగ్స్ 46 ఓవర్లలో 214 పరుగులవద్ద ముగిసింది. అంతకు ముందు శ్రీలంక బ్యాటర్లు వరుసగా పెవిలియన్ బాట పట్టారు. ఓపెనర్లు పథుమ్ నిస్సంక 4, అవిష్క ఫెర్నాండో ఒక్క పరుగుకే ఔటయ్యారు. వన్డౌన్‌లో వచ్చిన కుసాల్ మెండిస్ 19 పరుగులు చేసి పెవిలియన్ చేరాడు. ఆ తర్వాత కమిందు మెండిస్ 5, జనిత్ లియనాగే 11 పరుగులకు ఔటయ్యారు. టెయిలెండర్లు వనిందు హసరంగ 7, మహీశ్ తీక్షణ 2 పరుగులకు ఔటయ్యారు. ఆసీస్ బౌలర్లలో నాథన్ ఇల్లిస్ అద్భుతంగా బౌలింగ్ చేశాడు. ఇల్లిస్ 9 ఓవర్లలో 2 మెయిడిన్లతో 23 పరుగులిచ్చి 2 వికెట్లు తీశాడు. మరో పేసర్ ఆరోన్‌హార్డీ 6 ఓవర్లలో 13 పరుగులిచ్చి అవిష్క ఫెర్నాండో, కుసాల్ మెండిస్ వికెట్లు పడగొట్టాడు. సీన్ అబాట్ 3, స్పెన్సర్ జాన్సన్ 2, మాథ్యూ షార్ట్ ఓ వికెట్ పడగొట్టారు. కాగా, ఈ వన్డేకు ముందు జరిగిన రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌ను ఆస్ట్రేలియా 2-0 తేడాతో క్లీన్‌స్వీప్ చేసింది.

# స్నూకర్‌లో పంకజ్‌కు జాతీయ టైటిల్

**న్యూఢిల్లీ:** భారత స్టార్ క్యూయిస్ట్, ప్రపంచ చాంపియన్ పంకజ్ అద్వానీ తన ఖాతాలో 36వసారి జాతీయ టైటిల్‌ను జమ చేసుకున్నాడు. ఇండోర్‌లో జరిగిన91వ జాతీయ స్నూకర్ చాంపియన్‌షిప్ ఫైనల్లో పంకజ్ 5-1 ఫ్రేమ్‌ల తేడాతో బ్రిజేశ్ దమానిపై నెగ్గాడు. కాగా 15 నుంచి ప్రారంభంకానున్న ఆసియా స్నూకర్ చాంపియన్‌షిప్‌లో పంకజ్‌తో పాటు, బ్రిజేశ్ జాతీయ జట్టు తరఫున ఆడే అవకాశం దక్కించుకున్నారు. అంతర్జాతీయటోరీనల్లో పాల్గొనే అవకాశం ఇచ్చే ఈవెంట్ ఇదొక్కటే కావడంతో తీవ్ర పోటీ ఎదురైంది.



ఆట





# రాయల్ ఛాలెంజర్స్‌కు బిగ్ షాక్

## గాయాల బారిన కీలక ప్లేయర్లు

## ఫామ్‌లో లేని మహిళా ప్లేయర్లు

**న్యూఢిల్లీ:** మరో రెండు రోజుల్లో మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) ప్రారంభం కానుంది. 14 నుంచి ఈ సీజన్ మొదలు కానుంది. డిఫెండింగ్ ఛాంపియన్స్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) గుజరాత్ టైటాన్స్‌తో ఓపెనింగ్ మ్యాచ్ లో తలపడనున్నాయి. అయితే ఈ సారి ఆర్సీబీలో కొంతమంది స్టార్ ప్లేయర్స్ గాయాలబారిన పడటం కాస్త ఆందోళన కలిగించే విషయమే. ఇప్పటికే సోఫీ డివైన్ వ్యక్తిగత కారణాలతో కాస్త బ్రేక్ తీసుకుంది. స్పిన్నర్ సోఫీ మోలినెక్స్ గాయం కారణంగా అందుబాటులో ఉండట్లేదు. కేట్ క్రాస్ కూడా గాయం కారణంగా తప్పుకుంది. ఇక రీసెంట్‌గా యాషెస్ సిరీస్ లో గాయపడి కోలుకున్న ఆల్ రౌండర్ ఎల్లిసె పెర్రీ మళ్లీ జట్టుతో కలిసింది. కానీ ఆమె ఇంకాపూర్తిగా ఫిట్‌నెస్ సాధించినట్లు కనిపించట్లేదు. దీంతో మోలినెక్స్ స్థానంలో చార్లీడీన్(ఇంగ్లాండ్), డివైన్, క్రాస్ స్థానంలో హీథర్ గ్రహమ్, కిమ్ గర్త్ ను తీసుకొచ్చారు. అయితే గాయపడిన ఆటగాళ్ల స్థానంలో మిగతా ప్లేయర్స్‌తో భర్తీ చేసి, పేపర్ మీదబలంగా కనిపిస్తోన్న ఆర్సీబీలో కొంతమంది ప్లేయర్స్ ఫామ్ లో లేకపోవడంకూడా కలవరపెడుతోంది. ప్రధానంగా ఆర్సీబీ 2024 విజయంలో కీలకంగా వ్యవహరించన ఆస్ట్రేలియన్ ఆల్ రౌండర్ ఎల్లిస్ పెర్రీ ప్రస్తుతం అంతగా ఫామ్‌లో కనిపించట్లేదు. రీసెంట్‌గా యాషెస్ సిరీస్‌లో మూడు వన్డేలో కేవలం 76 పరుగులే చేసింది. అందులో ఓ హాఫ్ సెంచరీ ఉంది. మూడు టీ20ల్లో అయితే కేవలం 21 పరుగులే చేసింది. ఒక టెస్ట్‌లో ఒక ఇన్నింగ్స్‌లో 2పరుగులే చేసింది. చూడాలి మరి గాయపడిన ఈ ఎల్లిస్ పెర్రీ పూర్తి స్థాయి ఫిట్‌నెస్ సాధించి, డబ్ల్యూపీఎల్‌లో ఎలాంటి ప్రదర్శన చేస్తుందనేది ప్రశ్న అవుతోంది. ఇక 2024లో 28 ఏళ్ల సబ్బినేని మేఘన ఆరు ఇన్నింగ్స్ లో 168 పరుగులు చేసింది. అందులో ఓ హాఫ్ సెంచరీ ఉంది. అయితే 2022లో చివరిసారిగా అంతర్జాతీయ మ్యాచ్ ఆడిన ఈ రైట్ హ్యాండ్ బ్యాటర్ రీసెంట్‌గా ఫామ్ కోల్పోయింది. సీనియర్స్ ఉమెన్స్ టీ20 ట్రోఫీలో ఏడు ఇన్నింగ్స్‌లో 11.29 యావరేజ్‌తో కేవలం 79 పరుగులు మాత్రమే చేసింది. అందులో 25 తన టాప్ స్కోర్. అలానే సీనియర్ ఉమెన్స్ వన్డే ట్రోఫీలోనూ ఆమె ఏడు ఇన్నింగ్స్‌లో 23.83 యావరేజ్ తో 143 పరుగులు చేసింది. అందులో 41 ఆమె అత్యధిక స్కోరు. అలాగే ఇంగ్లాండ్ బ్యాటర్ డాని వ్యాట్ హోడ్జే ఈ సీజన్ తో డబ్ల్యూపీఎల్ డెబ్యూ ఇవ్వనుంది. ఈమె 2025 యాషెస్ సిరీస్ లో పరుగులు చేయడానికి కష్టపడింది. మూడూ వన్డేల్లో 73 పరుగులు చేయగా, మూడు టీ20ల్లో కేవలం 69 రన్స్ చేసింది. ఒక్క టెస్ట్ లో రెండు ఇన్నింగ్స్ లు కలిపి 24 పరుగులే చేసింది. అలా ప్రస్తుతం ఆమె ఫామ్ లో లేక ఇబ్బంది పడుతోంది.



# మ్యాచ్ ఫిక్సింగ్‌లో.. బంగ్లా మహిళా క్రికెటర్ షోహేలీపై నిషేధం

**న్యూఢిల్లీ:** ఇన్నాళ్లు పురుష క్రికెటర్లకే పరిమితమైన మ్యాచ్ ఫిక్సింగ్ జాడ్యం తాజాగా మహిళా క్రికెట్‌కు సైతం అంటుకున్నట్లుంది. మ్యాచ్ ఫిక్సింగ్‌కు పాల్పడినట్లు తేలడంతో బంగ్లాదేశ్ క్రికెటర్ షోహేలీ అక్తర్‌పై అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) ఐదేళ్ల నిషేధం విధించింది. దీంతో అవినీతి, ఫిక్సింగ్ ఆరోపణలతో నిషేధానికి గురైన తొలి మహిళా క్రికెటర్‌గా 36 ఏళ్ల షోహేలీ నిలిచింది. 2023లో జరిగిన మహిళల టి20 ప్రపంచ కప్ సందర్భంగా బంగ్లాదేశ్, ఆస్ట్రేలియాల మధ్య మ్యాచ్ ఫిక్సింగ్ చేసేందుకు ఆమె ప్రయత్నించినట్లు ఆరోపణలు వచ్చాయి. టోర్నీ ఆడుతున్న బంగ్లాదేశ్ క్రికెటర్‌ను సంప్రదించి ఫిక్స్ చేయాల్సిందిగా కోరినట్లు దీనిపై జరిగిన విచారణలో తేల్చారు. తను చెప్పినట్లు ఆ బంగ్లా క్రికెటర్ హిట్ వికెట్ అయితే 2 మిలియన్ల బంగ్లా కరెన్సీ టాకాలు (ఇండియన్ కరెన్సీలో 17 కోట్ల 36 లక్షల 94 వేల 600 రూపాయలు) ఇస్తానని ఆశ చూపింది.

సదరు బంగ్లా క్రికెటర్ షోహేలీ ప్రతిపాదనను తిరస్కరించడంతో పాటు, వెంటనే ఈ విషయాన్ని ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్‌లోని అవినీతి నిరోధక విభాగం (ఏసీయూ) దృష్టికి తీసుకెళ్లింది. దీనిపై లోతుగా దర్యాప్తు చేపట్టిన అవినీతి నిరోధక విభాగం షోహేలీ మ్యాచ్ ఫిక్సింగ్‌కు ప్రయత్నించినట్లు తేల్చింది. ఐసీసీలోని ఐదు ఆర్టికల్స్‌ను ఆమె అతిక్రమించిందని, దీంతో నిషేధాన్ని విధించామని ఇంటర్నేషలన్ క్రికెట్ కౌన్సిల్ ఒక ప్రకటనలో తెలిపింది.

# స్వర్ణంతో మెరిసిన ఎపి జ్యోతి, యాసిన్

## టిజి నందినికి స్వర్ణం, నిత్యకు కాంస్యం



**న్యూఢిల్లీ:** భారత స్టార్ అథ్లెట్ యర్రాజీ జ్యోతి జాతీయ క్రీడల్లో మరోసారి పసిడి ప్రదర్శనతో అదరగొట్టింది. డెహ్రాడూన్‌లో జరిగిన మహిళల అథ్లెటిక్స్ 200 మీటర్ల విభాగంలో 25 ఏళ్ల జ్యోతి జ్యోతి స్వర్ణ పతకాన్ని సొంతం చేసుకుంది. 200 మీటర్ల ఫైనల్ రేసును జ్యోతి అందరికంటే వేగంగా, అందరి కంటే ముందుగా 23.35 సెకన్లలో పూర్తి చేసి విజేతగా అవతరించింది. ఇక తెలంగాణ అమ్మాయి నిత్య రామరాజ్ (23.76 సెకన్లు) కాంస్య పతకాన్ని కైవసం చేసుకుంది. గత ఆదివారం జ్యోతి 100 మీటర్ల హర్డిల్స్ ఈవెంట్లో వరుసగా మూడోసారి జాతీయ క్రీడల్లో బంగారు పతకం సాధించి హ్యాట్రిక్ నమోదు చేసింది. జిమ్నాస్టిక్స్‌లో భాగమైన మహిళల ట్రాంపోలిన్ ఈవెంట్లో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన షేక్ యాసీన్ స్వర్ణ పతకాన్ని దక్కించుకుంది. ఎనిమిది మంది పోటీ పడిన ఫైనల్లో షేక్ యాసీన్ తన విన్యాసాలతో మెరిపించి 39.790 పాయింట్లతో విజేతగా నిలిచింది. 2022 గుజరాత్ జాతీయ క్రీడల్లో యాసీన్ రజతం నెగ్గింది. కాగా ఏడు క్రీడాంశాల సమాహారమైన మహిళల హెప్టాథ్లాన్ (100 మీటర్ల హర్డిల్స్, హైజంప్, షాట్పుట్, 200 మీటర్లు, లాంగ్జంప్, జావెలిన్ త్రో, 800 మీటర్లు) ఈవెంట్లో తెలంగాణకు చెందిన అంతర్జాతీయ క్రీడాకారిణి అగసార నందిని స్వర్ణ పతకాన్ని దక్కించుకుంది. రెండురోజు జులపాటు జరిగిన ఈ ఈవెంట్లో నందిని మొత్తం 5601 పాయింట్లు స్కోరు చేసివిజేతగా నిలిచింది.

# వాణిజ్యం


# వాళ్లకు పనిచేయడానికి ఆసక్తి లేదు: ఎల్అండ్‌టి చైర్మన్ సెన్సేషన్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12:** ఇంట్లో కూర్చుని ఎంతసేపని భార్య ను చూస్తూ ఉంటారు? ఇంట్లో కంటే ఆఫీసులో ఎక్కువ సమయం ఉంటామని మీభార్యకు చెప్పండి. వారానికి 90గంటలు పని చేయండి. నేను ఆదివారాలు కూడా పనిచేస్తున్నా. ఆ రోజు మీతో పని చేయించలేకపోతున్నందుకు బాధపడుతున్నా. అలా చేయించగలిగితే నాకు చాలా హ్యాపీ అంటూ వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన లార్సెన్ అండ్ టూబ్రో చైర్మన్ ఎస్ఎన్ సుబ్రహ్మణ్యన్ మరోమారు కీలక వ్యాఖ్యలు చేశారు. చెన్నైలో జరిగిన సిఐఐ మిస్టిక్ సౌత్ గ్లోబల్ లింకేజెస్ సమ్మిట్ 2025లో సుబ్రహ్మణ్యన్ మాట్లాడుతూ, సౌకర్యాలకు ప్రాధాన్యత ఇవ్వడం వల్ల నిర్మాణ పరిశ్రమకు కార్మికుల కొరత ఏర్పడుతోంది. భారతదేశంలో కార్మికులు పనిచేయడానికి ఇష్టపడడం లేదు. ప్రభుత్వం అందించే కొన్ని పథకాల కారణంగా కార్మికుల ఆర్థిక వ్యవస్థ బాగానే ఉందని, బహుశా ఈ కారణంగానే వారు పనిచేయడా నికి ఇష్టపడడం లేదని అన్నారు. కార్మికుల కొరత భారతదేశ మౌలిక సదుపాయాల నిర్మాణంపై ప్రభావం చూపుతోంది. ఎల్అండ్‌టి సంస్థకు 4 లక్షల మంది కార్మికులు అవసరం. కానీ అవసరమైన మేర కార్మికులు లభించడం లేదు. అంతేకాకుండా ద్రవ్యోల్బణం కారణంగా కార్మికుల వేతనాలను కూడా సవరించాల్సిన అవసరం ఉందని సుబ్రహ్మణ్యన్‌పేర్కొన్నారు. కార్మికులలో మాత్రమే కాకుండా ఉద్యోగులలో కూడా అదే ధోరణి ఉందని సుబ్రహ్మణ్యన్ అన్నారు. నేను ఎల్అండ్‌టి కంపెనీలో ఇంజినీర్‌గా ఉద్యోగంలో చేరినప్పుడు, మా బాస్ ఢిల్లీలో పనిచేయాల్సి ఉంటుందనిఅన్నారు. దానికి నేను ఒకే చెప్పాను. కానీ ఇప్పుడు ఎవరికైనా ఢిల్లీలో ఉద్యోగం చేయాల్సి ఉంటుందని చెబితే ఉద్యోగాన్నే వదిలేసి వెళ్లిపోతారు అని అన్నారు. వారానికి 90 గంటలు, ఆది వారాలు కూడా పనిచేయాలని చెప్పిన సుబ్రహ్మణ్యన్ వ్యాఖ్యలు గతంలో చర్చకు దారితీశాయి. దీనిపై ఆదార్‌పూనవాలా, ఆనంద్ మహీంద్రా, ఐటిసి సంజీవ్ పూరి వంటి దిగ్గజ పారిశ్రామికవేత్తలు స్పందిస్తూ, వర్క్ లైఫ్ బ్యాలెన్స్ గురించి వివరించారు. గరిష్ట పని గంటలను వారానికి 70, 90 గంటలకు పెంచే ప్రతిపాదనను పార్లమెంట్‌కు కూడా చేరింది. బడ్జెట్‌కు ముందు ఆర్థిక సర్వేలో వారానికి 60 గంటలకుపైగాపనిచేయడం వల్ల, ఆరోగ్యం దెబ్బ తింటుందని, ప్రతికూల ప్రభావాలు ఎదురవుతాయనివెల్లడించారు. రోజుకు 12 గంటలు, అంతకంటే ఎక్కువ సేపు పనిచేస్తే, శారీరక, మానసిక సమస్యలు ఎదురవుతాయని తెలిసింది.



# నష్టాలను వీడని స్టాక్ సూచీలు

**ముంబై, ఫిబ్రవరి 12:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాలను వీడడం లేదు. వరుసగా ఆరో రోజూ సూచీలు నష్టపోయాయి. ఓ దశలో సూచీలు భారీ నష్టాల్లోకి వెళ్లాయి. సెన్సెక్స్ 76 వేలు, నిఫ్టీ 23వేల దిగువకు చేరాయి. అయితే మళ్లీ అంతే స్థాయిలో సూచీలు బలంగా పుంజుకోవడం, స్వల్ప నష్టాలకే సూచీలు పరిమితం కావడం ఇన్వెస్టర్లకు ఊరటనిచ్చే అంశం. రిలయన్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, ఐటిసి వంటి షేర్లు సూచీలపై ఒత్తిడి పెంచగా, హెచ్‌డిఎఫ్‌సి, ఎల్అండ్‌టి, కోటక్ మహీంద్రా బ్యాంకు వంటి షేర్లు సూచీలకు దన్నుగా నిలిచాయి. ఓ దశలో సెన్సెక్స్ దాదాపు 900 పాయింట్ల నష్టంతో 75,388.39 వద్ద కనిష్టానికి చేరి, చివరికి 122.52 పాయింట్లు నష్టపోయి 76,171.08 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 27.80 పాయింట్లు నష్టపోయి 23,044 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ 9 పైసలు క్షీణించి రూ.86.88 వద్ద నిలిచింది. మహీంద్రా అండ్ మహీంద్రా, ఐటిసి, ఇండస్ ఇండ్ బ్యాంకు,



పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, రిలయన్స్ వంటి షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. బజాజ్ ఫిన్‌సర్వ్, టాటా స్టీల్, ఎల్అండ్‌టి, కోటాక్ మహీంద్రా బ్యాంకు, అల్ట్రాటెక్ సిమెంట్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి.

# మిడ్‌వెస్ట్ లిమిటెడ్ ఐపిఒకు సెబి ఓకే


**ముంబై, ఫిబ్రవరి 12:** దేశీయ స్టాక్ మార్కెట్లు అంతర్జాతీయ వాణిజ్య పరిణామాల మధ్య ఇటీవల క్షీణతను చూస్తున్న సంగతి తెలిసిందే. ప్రధానంగా ట్రంప్ టారిఫ్ ప్రకటనలు వ్యాపారాలను ఆందోళనకు గురిచేయటం మార్కెట్లపై ప్రభావాన్ని చూపిస్తోంది. అయితే చిన్న గ్యాప్ తర్వాత ఐపీవోల మార్కెట్ తిరిగి రద్దీగా మారుతోంది. మిడ్‌వెస్ట్ లిమిటెడ్ కంపెనీ హైదరాబాద్ కేంద్రంగా తన వ్యాపారాన్ని కొనసాగిస్తోంది. తాజా ఐపీవో ద్వారా కంపెనీ తన మూలధన అవసరాల కోసం దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి రూ.650 కోట్లను సమీకరించేందుకు మార్కెట్ రెగ్యులేటరీ సంస్థ సెబి నుంచి తాజాగా అనుమతులు పొందింది. వాస్తవానికి కంపెనీ సెబి నుంచి అనుమతుల కోసం సెప్టెంబర్ 30, 2024న పత్రాలు దాఖలు చేసింది. కంపెనీ తన ఐపీవోలో ఫ్రెష్ ఈక్విటీతో పాటు ఆఫర్ ఫర్ సేల్ కూడా ఉంటుందని డీఆర్హెచ్‌పీలో వెల్లడించింది. కంపెనీ ప్రాథమికంగా ఐపీవో నుంచి రూ.650 కోట్లను రైజ్ చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ క్రమంలో రూ.5 ఫేస్ వ్యాల్యూ కలిగిన తాజా ఈక్విటీ షేర్లను విక్రయించటం ద్వారా రూ.250 కోట్లను సమీకరించనుంది. అలాగే మిగిలిన రూ.400 కోట్లను ఆఫర్ ఫర్ సేల్ కింద ప్రమోటర్ల వాటాల విక్రయం ఉంటుందని వెల్లడించింది. ఇదే క్రమంలో కంపెనీ తన ఉద్యోగుల కోసం కొంత వాటాను రిజర్వు చేసింది. అర్హులైన ఉద్యోగులు ఐపీవో బిడ్‌లో పాల్గొంటే వారికి షేర్లను ఇష్యూ ధర కంటే డిస్కౌంట్ రేటుకు అందించనున్నట్లు స్పష్టం చేసింది. కంపెనీ ప్రమోటర్ల వాటా విక్రయాలను పరిశీలిస్తే కొల్లారెడ్డి రామరాఘవ రెడ్డి రూ.360 కోట్ల షేర్లను విక్రయిస్తుండగా, మరో ప్రమోటర్ గుంటక రవీంద్రారెడ్డి రూ.40 కోట్ల విలువైన షేర్లను విక్రయించనున్నట్లు వెల్లడైంది. కంపెనీ ప్రీ ఐపీవో ప్లేస్మెంట్ ద్వారా రూ.50 కోట్లను రైజ్ చేయాలని నిర్ణయించింది. ఇది జరిగితే తాజా ఈక్విటీ ఇష్యూ మరింత తగ్గనుంది. కంపెనీ తాజా జారీ ద్వారా వచ్చిన మెత్తంలో రూ.127.05 కోట్లను అనుబంధ సంస్థ మిడ్ వెస్ట్ నియోస్టోన్ ప్రైవేట్ లిమిటెడ్ విస్తరణకు వినియోగించాలని నిర్ణయించింది. కంపెనీ రెండవ దశ క్వార్ట్జ్ గ్రిట్ అండ్ పౌడర్ ప్రాసెసింగ్ ప్లాంట్ ఏర్పాటు కోసం ఈ మెత్తాన్ని వినియోగించాలని నిర్ణయించింది. కంపెనీ వ్యాపారం, హైదరాబాద్‌కేంద్రంగా పనిచేస్తున్న మిడ్‌వెస్ట్ లిమిటెడ్ కంపెనీ 1981లో స్థాపించబడింది. ఇది గ్రానైట్, మార్బుల్, క్వార్ట్జైట్, క్వార్ట్జ్ వంటి భారీ ఖనిజాలతో సహా సహజ రాతి తవ్వకాలలో విస్తృతమైన నైపుణ్యాన్ని కలిగి ఉంది.





# పెరిగిన ప్రత్యక్ష పన్ను వసూళ్లు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12:** ప్రత్యక్ష పన్నుల రూపంలో ప్రభుత్వానికి పెద్ద ఎత్తున ఆదాయం సమకూరుతోంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు రూ.17.78 లక్షల కోట్ల నికర ప్రత్యక్ష పన్ను వసూలైంది. అంతకు ముందు ఆర్థిక సంవత్సరం ఇదే కాలంలో ఆదాయంతో పోలిస్తే 14.69 శాతం వృద్ధి కనిపిస్తోంది. ప్రత్యక్ష పన్ను కేంద్ర మండలి (సిబిడిటి) విడుదల చేసిన తాజా గణాంకాలను పరిశీలించినప్పుడు, నాన్ కార్పొరేట్ పన్నుల ఆదాయం ఫిబ్రవరి 10 నాటికి 21శాతం పెరిగి రూ.9.48 లక్షల కోట్లకు చేరింది. ఇక కార్పొరేట్ పన్నుల ఆదాయం సైతం అధికమై రూ.7.78 లక్షల కోట్లుగా నమో దైంది. సెక్యూరిటీల లావాదేవీల పన్ను ఇదే కాలంలో 65శాతం పెరిగి రూ49,201 కోట్లుగా ఉంది. పన్ను చెల్లింపుదారులకు ఆదాయపన్ను శాఖ ఈ కాలంలో మొత్తం రూ.4.10 లక్షల కోట్లను రిఫండ్ చేసింది. క్రితం ఆర్థిక సంవత్సరం ఇదే కాలంతో పోలిస్తే రిఫండ్‌లు 42 శాతం పెరిగాయి. ఇక ఫిబ్రవరి 10 నాటికి స్థూల ప్రత్యక్ష పన్నుల ఆదాయం 19 శాతం పెరిగి రూ.21.88 లక్షల కోట్లకు చేరింది.






2024-25 సంవత్సరంలో ఆదాయ పన్ను వసూళ్లు రూ.12.57 లక్షల కోట్లుగా ఉండొచ్చని ప్రభుత్వం ఇటీవలి బడ్జెట్‌లో సవరించిన అంచనాలు పేర్కొనడం విశేషం.

# నిషేధిత చైనా యాప్‌లు మళ్లీ వచ్చేశాయ్!

**చైనా, ఫిబ్రవరి 12:** దేశీయ భద్రత, డేటా గోప్యతపై ఆందోళన కారణంగా నిషేధించిన చైనా యాప్‌లు తిరిగి భారత్‌లోకి వచ్చేశాయి. యాప్‌ల పేర్లు, వెర్షన్లు మార్చి మళ్లీ విడుదలయ్యాయి. ఆ యాప్‌లలో కొన్నింటికి యాజమాన్య హక్కులు మారగా, మరి కొన్ని చైనా కంపెనీలుగానే కొనసాగుతున్నట్లు తెలిసింది. భద్రతా సమస్యల కారణంగా 2020లో దాదాపు 267 చైనా యాప్‌లపై భారత్ నిషేధం విధించింది. సరిహద్దులోని గల్వాన్ వద్ద భీకర ఘర్షణ తర్వాత దేశంలో చైనా ఉత్పత్తులపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో భారత్ ఈ చర్యలు తీసుకుంది. అయితే ఇప్పుడు ఆ యాప్‌ల పేర్లు, వెర్షన్లు మార్చి తిరిగి భారత్‌లో విడుదలయ్యాయి. గతంలో నిషేధించిన యాప్‌లలో 36 అప్లికేషన్లు తిరిగి భారత్‌లోకి వచ్చాయి. వాటిలో కొన్ని బ్రాండింగ్, లోగోల్లో చిన్న మార్పులు చేసి తీసుకొచ్చారు. వీటిలో ఫైల్-షేరింగ్ సర్వీస్ గ్జెండర్, స్ట్రీమింట్ ప్లాట్‌ఫామ్ మ్యాంగో టివి, షాపింగ్ యాప్ టావోబావో, డేటింగ్ యాప్ టాన్‌టాన్, షాపింగ్, ఎంటర్‌టైన్‌మెంట్, ఫైల్ షేరింగ్, కంటెంట్ క్రియేషన్‌కు చెందిన అప్లికేషన్లు ఉన్నాయి. ఈ యాప్‌లన్నీ ఇప్పుడు గూగుల్ ప్లే స్టోర్, ఆపిల్ యాప్ స్టోర్‌లలో డౌన్‌లోడ్ చేసుకొనేందుకు అందుబాటులో ఉన్నాయి. నిషేధిత చైనా యాప్‌లు భారత్‌లోకి తిరిగి ప్రవేశించడానికి వేర్వేరు మార్గాలు ఎంచుకున్నాయి. ప్రముఖ ఫ్యాషన్ రిటైలర్ అయిన షీన్, రిలయన్స్ లైసెన్సింగ్ ఒప్పందం ద్వారా భారత్‌కు తిరిగి వచ్చింది. షీన్‌కు సంబంధించిన వినియోగదారుల డేటా ఇప్పుడు భారత్‌లోనే స్టోర్ అవుతుందని, చైనాస్ మాతృ సంస్థకు యాక్సెస్ లేదని భారత్ ప్రభుత్వం స్పష్టం చేసింది. నిషేధం ఎదుర్కొంటున్నప్పటికీ, నేక యాప్‌లు క్లోన్ వెర్షన్‌లు తెరపైకి వస్తున్నాయి. వాటిని పూర్తిగా బ్యాన్ చేయడం కష్టంగా మారుతోంది.



# రిలయన్స్ ఇండస్ట్రీస్ షేర్లు డౌన్

**ముంబై, ఫిబ్రవరి 12:** దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా ఆరోరోజులుగా నష్టపోతున్నాయి. ఈ క్రమంలో దిగ్గజ హెవీ వెయిట్ స్టాక్





అయిన రిలయన్స్ ఇండస్ట్రీస్ కూడా మంగళవారం సెషన్లలో ఈ స్టాక్ రూ.1234.85 పాయింట్ల వద్ద ముగిసింది. బుధవారం నష్టాల్లోనే ప్రారంభమై, ఇంట్రాడేలో 3శాతానికిపైగా తగ్గి రూ.1193.35 వద్ద యేడాది కనిష్ట విలువను నమోదు చేసింది. కాగా బుధవారం ఒక్కరోజే ఏకంగా 72 లక్షలకు పైగా రిలయన్స్ షేర్లు చేతులు మారినట్లు తెలిసింది. ఎనర్జీ నుంచి టెలికం వరకు పలు రంగాల్లో విస్తరించిన ఈ దిగ్గజ కంపెనీ స్టాక్ తీవ్ర అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొంటోంది. ప్రస్తుతం మాత్రం 2శాతానికి పైగా నష్టంతో రూ.1209 వద్ద ఉంది. కంపెనీ మార్కెట్ విలువ రూ.16.36 లక్షల కోట్లుగా ఉంది. ఇక స్టాక్ యేడాది గరిష్ట ధర రూ.1608.80 కాగా, కనిష్ట ధర రూ.1193.35 నమోదు అయ్యింది. గత 5 రోజుల్లో ఈ స్టాక్ దాదాపు ఆరు శాతానికి పడిపోయింది. నెల రోజులు, ఆరు నెలలు, యేడాది వ్యవధిలో ఇలా పడిపోతూనే వస్తోంది. దీంతో ఈ స్టాక్‌లో పెట్టుబడి పెట్టిన వారు కూడా భారీగా నష్టపోతున్నారని నిపుణులు చెబుతున్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14